
అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ
{ అంతర్జాతీయ బాల కార్మిక
వ్యవస్థ నిర్మూలన పథకం }





# మౌలిక శిక్షణా సంపుటి

# (CORE TRAINING MANUAL)

డా॥ మర్రి చెన్నారెడ్డి మానవ
వనరు అభివృద్ధి సంస్థ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
(Dr.MCR HRDI AP)
రోడ్ నెంబరు 25, జూబ్లీహిల్స్,
హైదరాబాద్ - 500 033

(ఐ.ఎల్.ఓ. ప్రాజెక్టు)
(అవగాహన & సామర్థ్య
నిర్మాణవ్యూహం)

శిక్షణా సంపుటాలు - TRAINING MATERIAL

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన పథకం

(ఐ.ఎల్.ఓ. - ఐపెక్ - ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు)

# మౌలిక శిక్షణా సంపుటి

# (CORE TRAINING MANUAL)

డా॥ మర్రి చెన్నారెడ్డి మానవ వనరు అభివృద్ధి సంస్థ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రోడ్ నెంబరు 25, జూబ్లీహిల్స్

హైదరాబాద్ - 500 033

# తొలిపలుకు

బాలకార్మిక వ్యవస్థ మన సమాజంలో చాలా కాలంగా వేళ్ళూనుకొని వుంది. ఇది నాగరక సమాజంపై ఒక మచ్చగా మిగిలిపోతోంది. ఒకవైపు ప్రభుత్వం మరోవైపు ప్రభుత్వేతర సంస్థలు తమవంతు కృషి చేస్తున్నా, సమస్యకు శాశ్వతమైన పరిష్కారం లభించడంలేదు. నిజానికి ఈ వేళ బాలకార్మికత అనేది భారత జాతిని, మేధావులను వేధిస్తున్న సమస్య. ఇటీవలికాలంలో ఈ అంశంపై 'ప్రపంచ సంస్థలు దృష్టిని సారించాయి. తత్ఫలితమే అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) ఆధ్వర్యంలో వెలువడిన అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ నివారణ కార్యక్రమం (IPEC).

ప్రపంచంలో బాలకార్మికులసంఖ్య భారతదేశంలో అత్యధికం. అందునా ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలిచివుండడం దురదృష్టకరమైన విషయం. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో బాలకార్మిక నిర్మూలన దిశగా కొన్ని కార్యాచరణ పథకాలను ప్రారంభించింది. ఈ పథకాలకు అంతర్జాతీయ అభివృద్ధి నిధుల శాఖ (DFID) (ఇంగ్లండు) చేయూతనిచ్చింది.

ఈ ప్రక్రియలో సమాజంలోని సుమారు 20 లక్షిత బృందాలను (Target Groups) ఎంపిక చేసి వారికి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో సమగ్రమైన, చైతన్యవంతమైన అవగాహనను కల్పించి, ఈ లక్ష్య సాధనలో వారు చక్కగా కృషి చేయడానికి సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమాలను అంతర్జాతీయ కార్మిక సంస్థ రూపొందించింది.

ఈ అవగాహన మరియు సామర్థ్య నిర్మాణ పథకాన్ని అమలు పరిచే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ కార్యాచరణ పథకాన్ని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరు అభివృద్ధి సంస్థ అమలు పరుస్తోంది.

ప్రప్రథమంగా బాలకార్మికుల సంఖ్య అధికంగావున్న అనంతపూర్, చిత్తూర్, ప్రకాశం, విశాఖ పట్నం, మహబూబ్ నగర్ జిల్లాలలో ఈ పథకం ఆయా జిల్లాలలో ఎంపిక చేయబడిన ప్రభుత్వేతర సంస్థల ద్వారా అమలు చేయడం జరుగుతుంది.

అవగాహన మరియు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనేవారికోసం మౌలిక శిక్షణ సంపుటాన్ని (Core Training Manual), పరామర్శ శిక్షణా సంపుటినీ (Reference Material), లక్షితవర్గ కరదీపికలనూ (Hand Books) రూపొందించడం

జరిగింది. ఈ మూడు గ్రంధాలు పరస్పరాశ్రయాలు గనుక వాటిని కలిపి చదువుకోవాలి. ఈ శిక్షణా సంపుటాలు బాలకార్మికత్వ నిర్మూలన విషయంలో శిక్షణనిచ్చేవారికి తగిన సమాచారాన్ని అందిస్తూనే - వారి పాత్ర, విధులు, బాధ్యతలను గురించి కూడా చక్కని అవగాహనను కలిగిస్తాయని ఆశిస్తున్నాము. సమస్య తీవ్రతను గ్రామస్థాయి మొదలు అంతర్జాతీయస్థాయి వరకు అన్ని కోణాల నుంచి విహంగ వీక్షణం చేస్తాయి. అలాగే అంతర్జాతీయ కార్మిక సంస్థ ఈ విషయంలో అమలు పరుస్తున్న పథకాలనూ వాటి వివరాలను మీకందిస్తాయి.

కేవలం శిక్షణ నిచ్చేవారికే గాక బాలకార్మిక సమస్య విషయంలో ఆసక్తిగల ప్రతివారికి ఈ సంపుటాలు చక్కని దిశానిర్దేశం చేస్తాయి. శిక్షణ నిచ్చేవారు తమ లక్ష్యిత వర్గానికి చెందిన సహచరులకు కూడా దిగువస్థాయిలో ఈ విషయంలో శిక్షణ నివ్వవలసి వున్నందున ఇందులో శిక్షణా ప్రణాళిక కూడా చేర్చబడింది.

ఈ పుస్తకము బాల కార్మిక వ్యవస్థ విషయమై సంపూర్ణమైన నివేదికగా భావించతగదు. కేవలము శిక్షణ నిమిత్తమై రూపొందించబడిన మాన్యువల్ మాత్రమే. ఇందులో ఏవైన కూర్పులు, చేర్పులు, లేక సవరణలు అవసరమని భావిస్తే, వాటిని ప్రాజెక్టు మేనేజరు గారికి తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. ఇది శిక్షకులకేకాక, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనమీద ఆసక్తి కల వారందరికి ఉపయుక్తముగా వుంటుందని విశ్వసిస్తున్నాను.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
డైరెక్టర్ జనరల్

# ప్రస్తావన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాలకార్మికత నిర్మూలనానికై సమాజంలో ప్రప్రథమంగా ఆలోచనా ధోరణులలో మార్పు తీసుకు రావలసి ఉంది. దానికై ఆయా వర్గాలలో అవగాహనను కల్పించి ఆ మేరకు సామర్థ్యాలను నిర్మించాలన్న ఆశయంతో అంతర్జాతీయ కార్మిక సంస్థతో డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరు అభివృద్ధిసంస్థ ఒక అవగాహనా ఒప్పందాన్ని నవంబరు 2001 లో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం మేరకు అవగాహనా సదస్సులను, సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమాలనూ, అలాగే ఉపాధ్యాయులకు పునరభ్యసన కార్యక్రమాలను (Orientation Programmes) నిర్వహించవలసి వుంది.

విభిన్నమైన ఈ శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనే వారందరికి తగిన శిక్షణా సమాచారాన్ని విధానపరంగాను, వ్యూహాత్మకంగాను, ఆచరణాత్మకంగాను అందించడానికి ఈ మౌలిక శిక్షణ సంపుటి నిర్మించబడింది. మౌలికంగా ఇది ఇంగ్లీషులో రూపొందించబడింది. ప్రాంతీయ భాషలోనికి దీనిని అనువదించి శిక్షణావేత్తలయిన నిపుణులకు అందజేయబడుతోంది.

ఈ పరామర్శ శిక్షణా సంపుటాన్ని సమర్థవంతంగా నిర్మించిన వి.వి.గిరి జాతీయ శ్రామిక సంస్థ (నోయిడా) వారిని, చక్కగా తెలుగులోనికి అనువదించిన సర్వశ్రీ డా॥ యమ్. లక్ష్మణాచార్యులు (అనువాదకులు, ఎమ్.సి.హెచ్. హైదరాబాద్), తురగా జానకీరాణి (రచయిత్రి), డా॥ పి. చంద్రశేఖర్ (అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు యూనివర్శిటీ), శ్రీ దేవులపల్లి అమర్ (పత్రికా సంపాదకులు), శ్రీ నాగమల్లేశ్వరరావు (ఆకాశవాణి, హైదరాబాదు), శ్రీమతి ప్రేమమాలిని (సాహితీవేత్త), శ్రీ సతీష్ లకు ప్రూఫులను సరిదిద్దిన శ్రీ వి. నారాయణ (జూనియర్ ఫ్యాకల్టీ) ప్రభృతులకు కృతజ్ఞతలు.

ఈ పరామర్శ సంపుటిలో బాలకార్మిక సమస్యకు సంబంధించిన న్యాయపరమైన, విధానపరమైన, కార్యాచరణ పరమైన వివిధ విషయాలు, నియమనిబంధనలు, ఉత్తర్వులు, కార్యాచరణ ప్రణాళికలు పొందుపరచబడ్డాయి. అంతేగాక జాతీయస్థాయిలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలకార్మికత నిర్మూలన విషయంలో రూపొందించిన విధానపరమైన నిర్ణయాలు, నిబంధనలు, గణాంక వివరాలు, బడ్జెట్ కేటాయింపులు వంటి అనేక అమూల్యమైన విషయాలు ఇందులో ప్రస్తావించబడ్డాయి. ఈ వివరాలు అన్నీ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనానికి అంకితభావంతో పనిచేసే శిక్షణావేత్తలకు ఎంతో ఉపకరిస్తాయని ఆశిస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాలకార్మిక వ్యవస్థా నిర్మూలనానికి సార్వత్రిక ప్రాథమిక విద్యా విధానమే సరైన పరిష్కారమని భావించి, తదనుగుణంగా 'జన్మభూమి', 'మళ్ళీ బడికి', 'చదువుల పండుగ', 'అక్షర సంక్రాంతి' వంటి ఆకర్షణీయమైన పథకాలను అమలుపరుస్తోంది. బాలలంతా బడికిపోతూంటే, విద్యార్థులై ప్రతిభామూర్తులైతే ఇక

బాలకార్మికత ఎక్కడిది? భవిత - భద్రం జాతి పురోగతి సుసాధ్యం కదా. అందుకే చదువుకూ బాలకార్మికత నివారణకు మధ్యగల అవినాభావ సంబంధాన్ని ప్రభుత్వం గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా విద్య ప్రాముఖ్యాన్ని నొక్కి చెప్పే భర్తృహరి సుభాషితాన్ని ప్రస్తావించడం సముచితంగా వుంటుందేమో!

శ్లో॥ విద్యానామ నరస్యరూపమతులం ప్రచ్ఛన్న గుప్తం ధనమ్
విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యాగురూణాం గురుః।
విద్యా బంధుజనో విదేశగమనే విద్యా పరదేవతా
విద్యా రాజసుపూజ్యతే నహిధనం విద్యావిహీనః పశుః॥

చివరగా ఒక విన్నపం. ఈ అనువాదం అసలుకు నకలు మాత్రమేకానీ అసలు సిసలైనది కాబోదు. ఇందులోనున్న సమాచారాన్ని సేకరించి ఒక క్రమంలో శిక్షణనిచ్చేవారికి అందించే ప్రయత్నం మాత్రమే మాది. ఎక్కడైనా కొన్ని దోషాలు లేక లోపాలు దొర్లి వుండవచ్చు. సహృదయులైన చదువరులు అలాంటివాటిని మాదృష్టికి తీసుకువస్తే వాటిని మలి ముద్రణలో సరిదిద్దుకుంటామని మనవి చేస్తున్నాము.

ప్రాజెక్టు అమలును నియంత్రించి నిర్వహించే ఉన్నతాధికారసంఘు అధ్యక్షులు, సారస్వత వేత్తలు అదనపు డైరెక్టర్ జనరల్ (శిక్షణ సమన్వయం), శ్రీ ఆవుల చెంగప్ప, ఐ.ఏ.ఎస్. ఈ అనువాద ప్రక్రియలో ఎన్నో మెళకువలను, ఉత్పాదకాలను (Inputs) అందించారు. సంయుక్త డైరెక్టర్ జనరల్ శ్రీ యం.పి. సేఠీ సాంకేతిక సహకారాన్నిచ్చారు. ప్రసిద్ధ రచయిత, సాహితీవేత్త అయిన అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ రావులపాటి సీతారాంరావు, ఐ.పి.ఎస్. దీని రూపురేఖా విలాసాలను సమకూర్చారు. ఆర్థిక సలహాదారు శ్రీమతి ఉషా అశోక్‌కుమార్, ఐ.ఆర్.ఏ.ఎస్. ఆయావిషయాలలో ఎంతగానో సహకరించారు. వీరందరికీ ఈ సందర్భంగా హార్ధిక కృతజ్ఞతలను సమర్పిస్తున్నాము.

సమన్వయ కర్తలు శ్రీ కె. హనుమంతరావు, శ్రీ కె. రంగారావు, శ్రీ వి.వి.ఎమ్. సతీష్, అకౌంటెంట్ కుమారి టి.జి. భారతి అలాగే శ్రీ కె. వెంకటేశ్వర్లు (పరిపాలనాధికారి), శ్రీ ఆనందరావు (సహాయకులు) ప్రభృతులు తమవంతు సహాయసహకారాలు అందించారు. వారందరికి మా కృతజ్ఞతలను తెలుపుతున్నాము.

ఎప్పటికప్పుడు తమ అమూల్యమైన సలహా, సహాయ, సహకారాలందించి కొండంత అండగా వుండి, ఆలంబనను అందించి మమ్ము నడిపిస్తున్న విద్వన్మణి, పరిపాలనాదక్షులు, తాత్వికసంపన్నులు శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ ఐ.ఏ.ఎస్., డైరెక్టర్ జనరల్ గారికి శుభాభివందన చందనాలను సమర్పించుకుంటున్నాము.

డా. చిలకపాటి విజయ రాఘవాచార్యులు
ప్రాజెక్టు మేనేజర్
అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రాజెక్టు (SACB)

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| * | ఉపోద్ఘాతం | |
| . | ప్రతి ఒక్క ఇతివత్తం అభ్యసనానికి సంబంధించిన సమీక్ష | ...9 |
| . | పేటికలు | ...10 |
| . | విజయవంతమైన ప్రయోగాలు | ...11 |
| . | అనుబంధాలు | ... 12 |
| . | తనిఖీ జాబితా | ... 13 |
| . | రిజిస్ట్రేషను | ... 16 |

**ఇతివృత్తం - 1**

శిక్షణా ప్రారంభం

| | | |
|---|---|---|
| 1.1 | సూక్ష్మ ప్రయోగశాల | ...18 |
| 1.2 | పరిచయ సమావేశం | ...22 |
| 1.3 | అంతర్ముఖ పరస్పర ప్రక్రియలు | ...22 |

| | | |
|---|---|---|
| పఠనం - 1 | బృందంలో ఏమి గమనించాలి | ...26 |
| పఠనం - 2 | బృందంలో కార్యక్రమం కొనసాగే విధానాలు | ...35 |

**ఇతివృత్తం - 2**

| | | |
|---|---|---|
| 2.1 | బాలకార్మిక సమస్యకు భావ సౌష్ఠవం కల్పించటం | ...48 |
| 2.2 | బాలకార్మిక సమస్య - పరిమాణం | ...52 |
| 2.3 | బాలకార్మిక సమస్య : రూపాంతరాలు, కారణాలు | ...62 |
| 2.4 | బాలకార్మిక సమస్య : పరిణామాలు | ...71 |

ఇతివృత్తం - 3

బాలకార్మిక సమస్య అపోహలు - వాస్తవాలు ...73

పఠనం - అపోహలు - వాస్తవాలు ...75

ఇతివృత్తం 4

విషయ నివేదన చాతుర్యాన్ని పొందటం ...89

పఠనం - I ప్రభావవంతమైన శిక్షణా కార్యక్రమరూపకల్పనకు ప్రతిపాదనలు ...90

పఠనం II వినే ప్రతిభ - వినడంలో మెళకువలు ...99

పఠనం III మంచి శ్రోత కావటం ఎలా? ...101

ఇతివృత్తం - 5

సృజనాత్మకతను పెంపొందించటం ... 102

ఇతివృత్తం 6

బాలకార్మిక సమస్యకు జాతీయ, అంతర్జాతీయ స్పందనలు

6.1 బాలకార్మిక సమస్య జాతీయ స్పందనలు ...111

6.2 బాలకార్మిక చట్టాలు - వాటి అమలు ...115

6.3 బాలలు - బాలకార్మికులపై అంతర్జాతీయ స్పందనలు ...119

6.4 బాలలు - బాలకార్మికులపై ఆంధ్రప్రదేశ్ స్పందనలు ...125

పఠనం - I ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల మానివేసిన పిల్లలను నూరుశాతం తిరిగి పాఠశాలలో చేర్చుటకు వ్యూహము ...127

పఠనం - II ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికులు పనిచేయుటకు వ్యతిరేకంగా వర్తకసంఘాలు - ముఖ్య ప్రయత్నాలు ...133

పఠనం - III ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక వ్యవస్థ యజమానుల చర్యలు ...135

## ఇతివృత్తం - 7

### విద్య - బాలకార్మిక సమస్య


7.1 విద్య - బాలకార్మిక సమస్య ...139

బాలకార్మిక వ్యవస్థపై డాక్యుమెంటరీ - ఎం.వి.ఫౌండేషన్ ప్రయత్నం ... 144

పఠనం - I విద్య ద్వారా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించటం 1998-2002 ఆంధ్రప్రదేశ్ అజెండా ...146

పఠనం - 2 విద్య - ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.జి.వో.ల పాత్ర ... 152

7.2 అంతర్జాతీయ కార్మిక సంఘంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అంతర్జాతీయ కార్యక్రమం (IPEC) ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్ (APSBP)...154


## ఇతివృత్తం - 8

### క్షేత్రస్థాయిలో నేర్చుకోవటం


8.1 క్షేత్రస్థాయి పనికి సిద్ధం కావటం ...162

8.2 క్షేత్రస్థాయి పనికి మార్గదర్శకాలు ...163

8.3 క్షేత్రస్థాయి అనుభవాలనుంచీ పొందు సమాచారం ...165


## ఇతివృత్తం - 9

### బాలకార్మికవ్యవస్థ - నిర్మూలన వ్యూహాలు


9.1 బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు బహుముఖ వ్యూహాలు ...168

9.2 విజయవంతమైన వ్యూహాలు

పాఠ్యాంశం - 1 బాలకార్మిక సమస్య నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు ...170

పాఠ్యాంశం - 2 జాతీయ బాలకార్మిక పథకాలద్వారా ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికుల పునరావాసం ...172

పాఠ్యాంశం - 3 ఆంధ్రప్రదేశ్‌లో సృజనాత్మక చర్యలు ...175

పాఠ్యాంశం - 4 ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికుల పునరావాసం ...178

విజయవంతమైన వ్యూహాలు -1 బాలకార్మికులు లేని సమాజం కోసం జనసమీకరణ ...181
విజయవంతమైన వ్యూహాలు -2 ఆహార అభద్రత బాలకార్మికులు - మార్కాపురం అనుభవం ...183
విజయవంతమైన వ్యూహాలు -3 సరైనదిశగా ముందడుగు - బాలజ్యోతి అనుభవం ...187
విజయవంతమైన వ్యూహాలు -4 వేసవిపాఠశాలలు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానస్రవంతికి చెందిన సాధారణ పాఠశాలలోని పిల్లల అనుభవం ...188

విజయవంతమైన వ్యూహాలు -5 బాలకార్మికులు లేని జిల్లాల నిర్మాణ దిశగా యత్నాలు - శ్రీకాకుళం దృష్టాంతం ...191
విజయవంతమైన వ్యూహాలు -6 వేల్పూరు అనుభవం - 100 శాతం నమోదు లక్ష్యం ...192

**ఇతివృత్తం - 10**

**సమర్థవంతమైన శిక్షణా కార్యక్రమం రూపకల్పన** - బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ఆంధ్రప్రదేశ్ పరిస్థితి. సమర్థవంతమైన శిక్షణా కార్యక్రమం రూపకల్పనకు చిట్కాలు

10.1 బాలకార్మిక వ్యవస్థ నిరూలనకు సర్వసమగ్రమైన పద్ధతి - ఆంధ్రప్రదేశ్ గురించి ప్రత్యేక ప్రస్తావన ...196

**పాఠ్యాంశం** - విజయవంతమైన ఎం.వి. ఫౌండేషన్ వ్యూహాలు ...197
10.2 సమర్థవంతమైన శిక్షణా పధకానికి రూపకల్పన ...200
**పఠనం** శిక్షణ రూపకల్పనలో సోపానాలు ...201

## ఇతివృత్తం - 11

### అభ్యసన క్రోడీకరణ


| | | |
|---|---|---|
| 11.1 | కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన | ...206 |
| 11.2 | అభ్యసన క్రోడీకరణ | ...208 |
| 11.3 | పునర్భరణ | ...209 |
| 11.4 | బాలకార్మిక సమస్య నిరోధించడానికి, నిర్మూలించడానికి మీరు ఏమి చేయగలరు? | ...210 |
| 11.5 | ముగింపు | ...213 |
| **ఆనుబంధ భాగాల జాబితా** | | **...214** |


"పాఠశాల అందమైన పూలతోట
విద్యార్థులు ఎదుగుతున్న మొక్కలు
గురువు తోటమాలి" - ఫ్రోబెల్

# ఉపోద్ఘాతం

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం మానవాళి ముందున్న అతి ముఖ్యమైన, అత్యవసరమైన సవాల్‌గా గుర్తించారు. అయితే ఈ జటిలమైన సమస్యను అధిగమించడానికి సాధారణమైన వ్యూహం సరిపోదు. దీనికున్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్యాపరమైన కోణాలు పరస్పర ప్రభావం చూపుతుంటాయి. భారతదేశం వంటి దేశంలో సమస్య పెను పరిమాణం దృష్ట్యా, పౌరసమాజం యావత్తూ, ప్రభుత్వం కలసి ప్రయత్నాలు చేయవలసి వుంటుంది. అందువల్ల, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమర్ధవంతమైన ప్రచారం, కార్యాచరణ కావాలి. దీనికి సమర్థులైన వ్యక్తులు కావాలి. వారికి సమస్య గురించి పూర్తిగా అవగాహన, సానుభూతి వుండడమే కాక, వారు ఇతరులకు నచ్చచెప్పగలిగి వుండాలి. దీనికోసం సంబంధిత అంశంలో సరైన శిక్షణ పొంది పరివర్తనా ప్రతినిధులుగా (Change Agents) పని చేసే శిక్షణనిచ్చేవారి బృందాన్ని తయారు చేయడం అవసరం.

బాలకార్మిక సమస్య గురించి వివిధ లక్ష్యిత వర్గాలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనుభవాలను, కలబోసి ఈ కరదీపికను రూపొందించాము. కనుక బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయదలచిన సామాజిక కార్యకర్తలు, వారు శిక్షణ ఇవ్వదలచిన ఇతరుల శక్తిసామర్థ్యాల అభివృద్ధికి ఈ కరదీపిక ప్రత్యక్షంగా దోహద పడుతుంది. పరిశీలన శక్తి, సంభాషణా చాతుర్యం, భావ ప్రసార పటిమ ఈ శక్తి సామర్థ్యాలలో భాగమే. ఈ కార్యకర్తలు, బాలకార్మిక వ్యవస్థకు సంబంధించిన చట్టాలు, ఒప్పందాలు ఈసమస్య నిర్మూలనకు రూపొందించిన వ్యూహాలతో సహా సంపూర్ణ పరిజ్ఞానం, సమాచారం, అవగాహన సంపాదించుకోవడం అవసరం. ఈ దృక్పథంతోనే పరిజ్ఞాన ప్రవర్తనా సంబంధ అంశాలను సమంగా కలిపి ఈ సంపుటాన్ని రూపొందించాము.

వీలైనంత సరళంగా, తేలికగా అర్థమయ్యేలా దీనిని రూపకల్పన చేసేందుకు ప్రయత్నించాము. దీనిని ఉపయోగించేవారికి సులభంగా వుండేలా అంశాలను సంగ్రహ పరచాము. ఎంతో అనుభవంవున్న శిక్షణనిచ్చేవారు, ఇప్పుడే రంగంలో

అడుగిడిన వారు కూడా సమాన స్థాయిలో దీనిని వినియోగించవచ్చు. ఇతివృత్తం వారీగా దీనిని రూపొందించాము. ప్రతి సమావేశం లక్ష్యాలను సవివరంగా పేర్కొనడంతో పాటు, సమావేశంలో అనుసరించిన పద్ధతులు, ఫలితాలు, ఆ సమావేశం నిర్వహణకు అవసరమైన సామర్థ్యాలను కూడా సూచించాము. పరస్పర భాగస్వామ్యంతో కూడిన ఇష్టాగోష్టిపూర్వకమైన పద్ధతులను వినియోగించాము.

తమ సమర్థతలను పెంపొందించుకునేందుకు, శిక్షణలో అవసరమైనప్పుడల్లా సంప్రదించేందుకు ఈ సంపుటి తోడ్పడుతుందని ఆశిస్తున్నాము.

**శ్లో॥ సప్తాహేక్షీతృణం వర్షప్రేక్షీ వృక్షాంశ్చరోపయేత్।**
**పురుషాన్తరవీక్షీతు విద్యాశాలా నివేశయేత్॥**

(చైనీయుల సూక్తికి సంస్కృతీకరణం)

~ కొన్ని వారాలకు పరిమితమైన ప్రయోజనాన్ని ఆశించేవాడు గడ్డి పెంచుతాడు. కొన్ని సంవత్సరాలగురించి మాత్రమేఆలోచించేవాడు చెట్లు నాటుతాడు. కొన్ని తరాల ప్రయోజనాలను ఆకాంక్షించేవాడు విద్యాలయాలు నిర్మిస్తాడు.

~ అందువల్లనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాలకార్మిక సమస్య నిర్మూలనానికి సార్వత్రిక ప్రాథమిక విద్య ఒక్కటే మార్గమని భావించింది.

## ప్రతి ఒక్క ఇతివృత్తం అభ్యసనానికి సంబంధించిన సమీక్ష

ఈ పుస్తకం వివిధ ఇతివృత్తాల ఆధారంగా రూపొందింది. కొత్త ఇతివృత్తాన్ని ప్రారంభించేముందు లోగడ అభ్యసించిన ఇతివృత్తంపై సమీక్ష జరపాలి.

### లక్ష్యాలు

నేర్చుకున్న విషయాలు మరింత ఆకళింపు చేసుకునేలా చూడడం
పరస్పర అభ్యాస ప్రక్రియలను గుర్తించడం
అభ్యాస ప్రభావం పెంపొందించడం

### శిక్షణా పద్ధతి

నిర్దిష్ట ప్రణాళిక లేని సమావేశం.
శిక్షణ పొందేవారు స్వేచ్ఛగా, నిస్సంకోచంగా తమ
శిక్షణానుభవాలను పంచుకునేలా ప్రోత్సహిస్తారు.

### ఫలితం

**ముందు నేర్చుకున్న ఇతిపృత్తం పట్ల మరింత లోతైన అవగాహన.**
**అభ్యసనాన్ని మిగతా శిక్షణ ప్రక్రియలతో సమన్వయ పరచగల సామర్థ్యం**

### సమర్థత

**నిర్దిష్ట ప్రణాళిక లేని చర్చను సుగమం చేసే సామర్థ్యం**

# పేటికలు

* సూక్ష్మ ప్రయోగశాల ప్రణాళిక
* ప్రథమ కర్తవ్యం
* 'బాలకార్మిక' నిర్వచనం
* బాలకార్మికులు - యావత్ప్రపంచంలో పరిస్థితి
* బాలకార్మిక వ్యవస్థ విస్తరణ తీరు
* పనిచేసే పిల్లల సంఖ్యా వివరాలు
* ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం బాల కార్మికుల్లో జిల్లాలవారీగా వివరణ(విస్తరణ) 1991.
* రాష్ట్రంలో బడిలోను - వెలుపలవున్న పిల్లలు (5-14 సం||ల మధ్యవయసు పిల్లలు)
* బాలకార్మిక సమస్యకు కారణాలు
* వివిధ రూపాల్లో బాలకార్మిక వ్యవస్థ
* బాలకార్మిక వ్యవస్థ పర్యవసానాలు
* బాలకార్మిక వ్యవస్థపై అభిప్రాయ ప్రకటనలు
* రాజ్యాంగ సూత్రాలు
* బాలకార్మిక వ్యవస్థపై సంఘాలు, కమీషన్లు
* బాలకార్మిక వ్యవస్థపై భారత ప్రభుత్వ విధానం
* 1987 బాలకార్మిక వ్యవస్థపై జాతీయ విధానం
* 'తొమ్మిది చుక్కల అభ్యాసం
* 1996 డిసెంబరు 10 నాటి సుప్రీంకోర్టు తీర్పు
* బాలల హక్కులు
* ఈ రంగంలో పని చేయడానికి మార్గదర్శక సూత్రాలు

## విజయవంతమైన ప్రయోగాలు

* బాలకార్మికులు లేని సమాజ స్థాపన కోసం ప్రజా ఉద్యమం (సమీకరణ)

* ఆహార భద్రత, బాలకార్మిక వ్యవస్థ-మార్కాపురం అనుభవం

* సరైన దిశగా ఒక అడుగు

* 'బాలజ్యోతిఅవార్డులు-ఒక అనుభూతి'

* హైదరాబాదు నగరంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

* వేసవి పాఠశాలలు : ఆంధ్రప్రదేశ్‌లో బాలలను ప్రధాన విద్యాస్రవంతిలో (మామూలు పాఠశాలల్లో) చేర్చిన ఒక అనుభవం.

* నూటికి నూరు శాతం పిల్లలను బడిలో చేర్చడం (ఎన్‌రోల్‌మెంట్) సాధించడం - వయల్పూరు అనుభవం

"Train up a child in the way he should go; And when he is old, he willnot depart from it" (Old Testament)

"పిల్లలను సరైన మార్గాన నడిచేలా శిక్షణ ఇవ్వండి. వారు పెద్దయ్యాక, ఆ మార్గాన్ని విడువజాలరు..." (పాత నిబంధన)

చదువు, ఆటపాటలు, మంచి ప్రవర్తన సదభ్యాసం వల్ల అలవడుతాయి. పాఠశాలే ప్రథమపౌరశిక్షణాసంస్థ, పిల్లలకు పాఠశాల తల్లిఒడి వంటిది. ప్రభుత్వం నిర్వహిస్తోన్న 'చదువుల పండుగ' ఆశయం బాలలంతా బడికి పోవాలనే ! పనికి కానేకాదు.

# మౌలిక శిక్షణ సంపుటి- అనుబంధాలు

I. ఐ.పి.ఇ.సి(ఐపెక్)-ఎ.పి.ఎస్.బి.పి. పథకం కింద శిక్షణ పొందిన శిక్షణనిచ్చేవారు, విషయనిపుణులు బాలకార్మిక వ్యవస్థపై అభిప్రాయాలు, స్పందనలు (ఎలా ఉండవచ్చునో) ఒక అంచనా.

II. సమర్థుడైన శిక్షకుడు

III. బాలకార్మిక వ్యవస్థ గురించి తరచు తలెత్తే ప్రశ్నలు

IV. నిషిద్ధమైన (వ్యాపకాలు) వృత్తులు

V. నిషిద్ధమైన (కార్ఖానా పనులు) ప్రక్రియలు

VI. నమూనా రిజిస్ట్రేషన్ ఫారం

VII. ప్రయాణ ఖర్చుల భర్తీకోసం నమూనా ఫారం

VIII. అభిప్రాయసేకరణ - నమూనా ప్రశ్నావళి

IX. శిక్షణనిచ్చేవారి పరిశీలనకై మార్గదర్శక సూత్రాలు

X. బాలకార్మిక సమస్య - ప్రపంచ స్థాయి అంచనాలు

## తనిఖీ జాబితా (Check List)

**(శిక్షణకవసరమైన సాధనాలు, పరికరాలు సమకూర్చుకునేందుకు శిక్షకునికి సహాయకారిగా వుండే అంశాల పట్టిక)**

శిక్షణకై తగిన ప్రాంగణం, చోటు వుందా, లేదా అని నిర్ధారించుకోవాలి.

శిక్షణ ప్రదేశం ప్రశాంతమైన స్థలంలో వుండాలి.

విశాలమైన భోజన, వసతి సదుపాయాలుండాలి.

వివిధ రకాలైన సమావేశాలు నిర్వహించడానికి తగిన సంఖ్యలో శిక్షణ గదులు, సమావేశమందిరాలు వుండాలి.

శిక్షణ పొందేవారు సౌకర్యంగా కూర్చునేందుకు అనువుగా హాలు విశాలంగా వుండాలి.

తగినన్ని కుర్చీలు, బల్లలు వగైరా సామగ్రి వుండాలి.

దృశ్య- శ్రవణ పరికరాల (AV) వినియోగానికి అవసరమైన సౌకర్యం వుండాలి.

అమర్చి వుండవలసిన ముఖ్యమైన దృశ్య-శ్రవణ పరికరాలు :

* ఓవర్‌హెడ్ ప్రొజెక్టరు (ఒ.హెచ్.పి.)
* స్లైడు ప్రొజెక్టరు
* ఎల్.సి.డి.ప్రొజెక్టరు
* కంప్యూటరు

ముందుగానే కార్యక్రమావళి నిర్ణయమయ్యేట్లు చూసుకోవాలి.

ప్రతి ఒక్క సమావేశానికి ఉపన్యాసకుడు నిర్ణయమై వుండాలి.

శిక్షణ పొందేవారికి పంచవలసిన శిక్షణా సామాగ్రి కిట్ సిద్ధంగా వుండాలి.

**ఈ పేటికలో వుండవలసినవి**

కార్యక్రమ వివరాలు

పాఠ్యాంశాలు

కలం, కాగితాలు

శిక్షణకు అవసరమైన వివిధ అంశాలు, పరికరాలు తగినన్ని కాపీలు వుండేట్లు చూసుకోవాలి.

**శిక్షణ సామగ్రిలో వుండవలసినవి**

ట్రాన్స్పరెన్సీలు

ప్రశ్నావళి కాపీలు

అభ్యసన విషయాలు

పరిశీలించిన కేసులు

స్లైడులు (గాజు పలకలు)

* శిక్షణనిచ్చేవారికి, శిక్షణ పొందేవారికి అవసరమైన బోధన పరికరాలు సిద్ధంగా వుండేట్లు చూసుకోవాలి. అవి ఏవనగా :

తెల్లని బోర్డు

గుర్తు పెట్టే పెన్నులు (మార్కర్లు)

ఫ్లిప్ ఛార్టులు

సెల్లో టేపులు

కత్తెర

టెస్టరు

ట్రాన్స్పరెన్సీలు, ఒ.హెచ్.పి.మార్కర్లు

* ప్రారంభోత్సవం లేక ముగింపు సభ వుంటే అందులోని ఉపన్యాసకులు నిర్ణయమై వుండాలి.

సర్టిఫికేట్లు సిద్ధం చేసికోవాలి.

సమాచార కరపత్రం ఒకటి ఈ కింది వివరాలనిస్తూ తయారు చేయాలి.

శిక్షణ ప్రదేశం, హాస్టలు మెదలైన వాటిని చేరుకునే మార్గాలు తెలిపే మ్యాపు.

శిక్షణ పొందేవారికి కావలసిన ఆదేశాల కరపత్రం

వైద్య చికిత్స సదుపాయాలు

(శిక్షణకు క్షుణ్ణంగా సిద్ధమయ్యేందుకు ఈ జాబితా తోడ్పడుతున్నప్పటికీ శిక్షణ పొందే వ్యక్తుల తరహా చోటును బట్టి శిక్షకుడు ఆయా పరిస్థితి కనుగుణంగా మలచుకోవాలి)

"The destiny of India is being shaped in its classrooms" - Kothari Commission

"భారతదేశ భవితవ్యం తరగతి గదులలో తీర్చిదిద్దబడుతోంది" - కొఠారి సంఘం.

## రిజిస్ట్రేషను :

శిక్షణలో పాల్గొనేవారి పేర్ల నమోదుతో శిక్షణ కార్యక్రమం ఆరంభమౌతుంది. రిజిస్ట్రేషనుకు అనుసరించవలసిన చర్యలు ఏమిటంటే :-

రిజిస్ట్రేషను కౌంటరులో తగినంతమంది సిబ్బంది వుండేలా చేయాలి.

రిజిస్ట్రేషను కౌంటరు ఎక్కడ వుందో తేలికగా తెలుసుకునేందుకు వీలుగా తగిన రీతిలో సూచికలు ఏర్పాటు చేయాలి.

రిజిస్ట్రేషను ఫారాలు, కార్యక్రమ వివరాలను తెలిపే సామగ్రితో కూడిన కిట్‌లు, ప్రయాణం ఖర్చుల చెల్లింపు ఫారాలు రిజిస్ట్రేషను కౌంటరులో సిద్ధంగా వుంచాలి.

రిజిస్ట్రేషను ఫారం, ప్రయాణ ఖర్చుల చెల్లింపు ఫారాల నమూనాలను చివర్లో (అనుబంధం 6-7 లో) ఇచ్చారు

శిక్షణనిచ్చేవారు, పాల్గొనేవారు రిజిస్ట్రేషను ఫారంలోని అన్ని అంశాలను భర్తీ చేసేలా చూడాలి. రిజిస్ట్రేషను వివరాలను వెంటనే కంప్యూటర్లలోకి ఎక్కించడం మంచిది. రిజిస్ట్రేషను డెస్కు వద్ద కంప్యూటర్ సదుపాయం కల్పిస్తే ఈ పని వేగంగా జరుగుతుంది. పాల్గొనేవారు ఒకసారి రిజిస్ట్రేషను ఫారాలు నింపి రిజిస్ట్రేషను కౌంటరులో తిప్పియిచ్చిన తర్వాత వారికి కార్యక్రమ సామగ్రి కిట్‌లు అందజేస్తారు.

రిజిస్ట్రేషను నిర్వహించేవారు స్నేహపూర్వకంగా, మర్యాదగా ప్రవర్తిస్తూ, వారికి అన్ని విషయాలు ముఖ్యంగా శిక్షణకార్యక్రమానికి చెందిన పూర్వాపరాలన్నీ తెలిసి వుండేలా శిక్షకులు చూడాలి. ప్రయాణం ఖర్చుల చెల్లింపు ఫారాలను రిజిస్ట్రేషను సమయంలో పంపిణీ చేసి, మరుసటి రోజు తిరిగి తీసుకోవచ్చు.

# ఇతివృత్తం - 1

## శిక్షణా ప్రారంభం

1.1 సూక్ష్మ ప్రయోగశాల

1.2 పరిచయ సమావేశం

1.3 అంతర్ముఖ - పరస్పర ప్రక్రియలు

## 1. శిక్షణ ప్రారంభం

శిక్షణను ఆరంభించే పద్ధతిని రెండు దశలుగా రూపొందించవచ్చు :

సూక్ష్మ ప్రయోగశాల కార్యకలాపాలు
పరిచయ/ప్రారంభ సమావేశం

### 1.1 సూక్ష్మ ప్రయోగశాల

శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేవారు సాధారణంగా భిన్నమైన సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక నేపథ్యాలనుండి వచ్చిన వారై వుంటారు. వారిలో స్త్రీ పురుషులు, వేర్వేరు వయస్సులవారు వుండవచ్చు ఈ కారణాలవల్ల వారు పరస్పరం స్వేచ్ఛగా మెలగలేక పోతారు. వారి అభ్యసన ప్రక్రియకు ఇది ఆటంకం కలిగించవచ్చు. అందుచేత వారు ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకునేందుకు ప్రతిబంధకంగా నిలచే ఈ అడ్డుగోడను శిక్షణ కార్యక్రమం మొదట్లోనే కూల్చివేయాలి.

ఈ పనిని వివిధ సూక్ష్మ ప్రయోగశాల కార్యకలాపాల ద్వారా సాధించవచ్చు. ప్రత్యేకంగా ఈ సూక్ష్మ ప్రయోగశాల కార్యకలాపాల లక్ష్యం ఏమిటంటే :

- పాల్గొంటున్నవారి సంకోచాలను తొలగించడం
- పరస్పర సంభాషణల్లో అప్పటికప్పుడు స్పందించేవిధంగా ప్రోత్సహించడం
- అభ్యసన బృందంలో తామూ ఒక భాగమేననే భావం కలిగించడం
- నేర్చుకోబోయే సూక్ష్మ స్థాయి చిత్రాన్ని పాల్గొంటున్న వారికి సమకూర్చడం.

రిజిస్ట్రేషను తర్వాత కార్యక్రమంలో పాల్గొనే అభ్యర్థులందరూ, అక్కడవున్న రిసోర్సు పర్సన్లు (సమాచార నిపుణులు) శిక్షణ కోసం కేటాయించిన గదిలో సమావేశం అవుతారు. ఈ గది వారంతా కలియతిరగడానికి సరిపడేవిధంగా విశాలంగా వుండాలి.

గదిలోని వారంతా ఒకరి ముఖం ఒకరికి కనిపించేటట్టు వలయాకారంలో నుంచోవాలి.

సూక్ష్మ పరిశోధనను నిర్వహించే సమాచార నిపుణులు (రిసోర్సు పర్సను) శిక్షణ బృందంలోని సభ్యులందరికి స్వాగతం పలుకుతారు. కింది కార్యకలాపాలు, అభ్యాసాలను ప్రారంభిస్తారు :

పాల్గొనే సభ్యులందరూ చుట్టూ కలియ తిరిగి ఒక్క నిమిషంలో ఎంతమందిని పలుకరించగలరో అంతమందిని పలకరించాలని చెప్తారు.

అనంతరం పాల్గొంటున్నవారు ఎక్కడివారు అక్కడ నిలవాలని చెప్పి శిక్షకుడు, పక్కపక్కనే వున్న ముగ్గురు కలసి జట్టుగా ఏర్పడాలని సూచిస్తాడు

ఈ విధంగా ఏర్పడిన చిన్నబృందాలు - వారెవరు? ఎక్కడినుండి వచ్చారు - వంటి అంశాలపై చర్చించుకోవాలి. ఈ ప్రక్రియ మూడు నాలుగు నిమిషాలపాటు కొనసాగుతుంది.

ఈ బృందాలు మళ్ళీ చుట్టూ కలియ తిరిగి అక్కడవున్న తెల్లబోర్డుమీద సంతకాలు చెయ్యాలి.

కొన్ని సంతకాలు, పాల్గొంటున్న సభ్యులు వాడిన మార్కర్ల రంగుల ఆధారంగా తిరిగి చిన్నబృందాలను ఏర్పాటు చేస్తారు.

ఈ చిన్న జట్టులోని ప్రతి సభ్యుడు బాలకార్మిక అంశానికి సంబంధించి తన అనుభవాలను జట్టులోని ఇతర సభ్యులతో పంచుకోవాలి.

ఈ బృందం మరొకసారి చుట్టివచ్చి వారి జన్మమాసాల ఆధారంపై (వేర్వేరు నెలల ఆధారంగా కావచ్చు) చిన్న గ్రూపులుగా ఏర్పడతారు.

ఈ చిన్న బృందంలోని ప్రతి సభ్యుడు ముఖ్యంగా బాలకార్మికసమస్యపై శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో తమ తొలి అనుభవాలను పంచుకుంటారు.

పైన పేర్కొన్న కార్యకలాపాలు/ అభ్యాసాలు శిక్షణలోని ప్రధానమైన మూడు అంశాలను ఉదహరిస్తాయి.

తనను తాను అర్ధంచేసుకోవడం

వ్యక్తుల మధ్య సంబంధాలను అవగాహన చేసుకోవడం

సందర్భాన్ని ఆకళింపు చేసుకోవడం

బృందం సభ్యుల పరిస్థితిని, వెనుకటి అభ్యాసాలు, కార్యకలాపాలకు వారినుండి లభించే ప్రతిస్పందనను బట్టి పాల్గొంటున్నవారంతా బెరుకు వీడి మనసు విప్పి బైటపడేంతవరకు ఇదేవిధమైన అభ్యాసాలు, ప్రక్రియ కొనసాగుతాయి.

ఫలితం

ఈ సమావేశం ఫలితం ఏమిటంటే శిక్షణ పొందేవారిని శిక్షణ ప్రక్రియలో సమర్ధవంతంగా పాల్గొనేలా తయారు చేస్తుంది. శిక్షణలో పాల్గొనేవారు శిక్షణ సమయంలోను, తదనంతరం పరస్పరం స్వేచ్ఛగా నిస్సంకోచంగా, సందర్భనికనుగుణంగా తక్షణం స్పందించేలా రూపొందిస్తుంది.

సమర్థత నిశిత పరిశీలన, వినడం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించాలి

## సూక్ష్మ ప్రయోగశాలకు ప్రణాళికను సిద్ధం చేసే సమయంలో ఈ కింది అంశాలను మనసులో పెట్టుకోవాలి:-

సూక్ష్మ ప్రయోగశాలలో ప్రవేశపెట్టిన అంశాలపై ఆ నిర్ధిష్ట కాలవ్యవధిలోనే పూర్తి చర్చలు జరపాలని ఉద్దేశం కాదు. సూక్ష్మ ప్రయోగశాల శిక్షణలో పాల్గొనేవారికి ప్రేరణ కల్పించే విధంగా పని చేయాలి.

సూక్ష్మ ప్రయోగశాలలో కార్యకలాపాలు ఎంతో చురుగ్గా సాగిపోవాలి. ఆ కార్యకలాపాల గమన వేగంతీరుమీద సూక్ష్మ ప్రయోగశాల విజయం ఆధారపడి వుంటుంది.

సూక్ష్మ ప్రయోగశాలలో విభిన్నమైన అంశాలు వుండాలి.

విభిన్న అంశాల వరుసక్రమంతోపాటు సూక్ష్మ ప్రయోగశాలను చాలా ముందుగా రూపొందించాలి. ఉదాహరణకు ఒక సూక్ష్మ ప్రయోగశాల ఒక వ్యక్తికి తనకు సంబంధించిన అంశంనుండి, ఇతరవ్యక్తుల పాత్రలు అటుపై మొత్తం సంస్థలో పోషించవలసిన పాత్రలకు చెందిన అంశాలకు చకచకా సాగాలి. అంశాలను చక్కగా సిద్ధంగా చేసుకుని వివరంగా రాసిపెట్టుకోవాలి.

శిక్షణలో పాల్గొనేవారికి ప్రేరణ కలిగించేందుకు మూసపోసిన పాతపద్ధతులకు భిన్నంగా ఊహకల్పనలు, చిత్రలేఖనం, చిన్న నాటికలు, పాకటం, కళ్ళకు గంతలు కట్టుకుని నడవడం,
ఏకపాత్రాభినయనం వంటి కొత్తదనంతో వున్న విధానాలు వుండాలి.

సూక్ష్మ ప్రయోగశాలలో ఒకరికంటే ఎక్కువమంది శిక్షణనిచ్చేవారు నిమగ్నమైవుంటే, ఒకరితర్వాత ఒకరు వంతులవారీగా అంశాలను నిర్వహిస్తే ఉపయోగకరంగా వుండవచ్చు. ఒక ప్రత్యేక అంశంలో శిక్షణ బాధ్యతలు లేనివారు అందులో పాల్గొనవచ్చు.

## 1.2 పరిచయ సమావేశం

పరిచయ సమావేశాన్ని లాంఛనమైన ప్రారంభోత్సవంతో, ప్రారంభోత్సవం లేకుండానూ కూడా నిర్వహించవచ్చు.

### లక్ష్యాలు

శిక్షణ కార్యక్రమం నిర్వహించే సంస్థ గురించి పరిచయం చేయడం

శిక్షణ కార్యక్రమం నేపథ్యం, లక్ష్యాలు, ఆశించిన ఫలితాల గురించి తెలుపడం

కార్యక్రమ రూపాన్ని చర్చించడం

కార్యక్రమానికి సంబంధించిన వివిధ పూర్వాపరాలను తెలియజెప్పడం

పరిచయ సమావేశానికి లాంఛన ప్రారంభోత్సవం లేనట్టయితే శిక్షకుడు లేదా శిక్షణనిచ్చేవారి బృందానికి పై లక్ష్యాల సాధనకై చర్చను ప్రారంభించాలి. ఒకవేళ లాంఛనంగా ప్రారంభోత్సవం వుంటే ఈ కింది క్రమంలో అంశాలు చోటు చేసుకుంటాయి.

- స్వాగతోపన్యాసం
- కార్యక్రమం గురించి
- ప్రారంభోపన్యాసం
- అధ్యక్షోపన్యాసం
- తుది పలుకులు

## 1.3 అంతర్ముఖ పరస్పర ప్రక్రియలు

### లక్ష్యాలు

తన ప్రవర్తన, ఇతరుల ప్రవర్తనలను రచి చూసి అంతరాన్ని గ్రహించడం

తన శక్తి, బలహీనతలు, ఇతరుల శక్తి, బలహీనతలను తెలుసుకోవడం

కొంతమంది చొరవ ఎందుకు తీసుకుంటారు, కొందరు ఎందుకు తీసుకోరు అనేది అర్థం చేసికోవడం

జట్టు ఇతరులతో జరిపే సంభాషణ విధానాన్ని గమనించడం

జట్టులో తన స్థానాన్ని నిర్ణయించుకోవడం

**విధాన క్రమం**

ఈ లక్ష్యాలను కిందివాటి ద్వారా సాధించవచ్చు :

అనుభవపూర్వకంగా నిర్ధిష్ట వివరాలను ఉత్పన్నం చేయడం

సంభాషణలలో చర్చల ద్వారా వివరాల విశ్లేషణ

అభ్యసించిన దానిని అవగాహన చేసికోవడం

పైన పేర్కొన్న వాటిలో వివిధ ఉప అంశాల్లో

## టాస్కు - ఏ

సంస్థల కార్య సామర్థ్యాన్ని మెరుగు పరచేందుకుగా కింది అంశాలను వాటి ప్రాధాన్యతా క్రమంలో శ్రేణిని గుర్తు పెట్టండి. అన్నిటిలో అత్యున్నత ప్రధానాంశం ఎదురుగా '1' నెంబరు వేయండి, ఆ తర్వాతి ప్రధానాంశం ఎదుట '2' నెంబరు, అల్లాగే 10 వరకు వేయాలి. సంస్థాగతంగా ఈ శ్రేణిని గుర్తించండి. సంస్థలో విధిగా అవసరమైనవి:

| లక్షణాలు | వ్యక్తిగతంగా శ్రేణి | బృందంగా శ్రేణి |
|---|---|---|
| ఉద్యోగులపై కీలక ప్రభావం చూపే నిర్ణయాలు చేయుటంలో వారు పాలు పంచుకునే విధంగా పరిస్థితులు కల్పించడం | ----- | ----- |
| వయస్సు మీరిన వర్గాలలోని ప్రజల్లో అనుత్పాదకులైనవారిని తొలగించేందుకు నిర్ణీత కాలానికి ముందుగా పదవీవిరమణ కార్యక్రమం రూపొందించడం | ----- | ----- |

అన్ని స్థాయిలలో నైపుణ్యాలను మెరుగు
పరచడానికి వృత్తి, సాంకేతిక లేదా సాంఘిక ----- -----
నైపుణ్యాల శిక్షణనివ్వడం

అధిష్ఠానంలోని యాజమాన్యానికీ, మిగతా సంస్థకూ
మధ్య వ్యక్తిగత సంబంధాన్ని పెంపొందిచడం ----- -----

సీనియారిటీని బట్టికాక అర్హతలను బట్టి
ఉద్యోగాలు భర్తీ చేయడం

సూపర్‌వైజర్లుకాని సిబ్బందికిచ్చే ప్రోత్సాహకాల
విధానాన్ని మెరుగు పరచడం ----- -----

ఎప్పటికప్పుడు పాతవారిని తొలగించి
కొత్త సిబ్బందిని నియమించడం ----- -----

సూపర్‌వైజరీ సిబ్బందితోసహా సరిగా పనిచేయని
ఉద్యోగులందరినీ తొలగించడం ----- -----

---

**టాస్క్-ఏ** : అభ్యాసం ద్వారా అనుభవపూర్వకమైన వాస్తవ వివరాలు ఉత్పన్నమౌతాయి

(పట్టిక చూడండి)

ఒక సంస్థ కార్యసామర్థ్యన్ని మెరుగుపరచేందుకు దోహదం చేసే వివిధ లక్షణాలు టాస్క్-ఏ పట్టికలో వున్నాయి.

తాము అనుకుంటున్న విధంగా పైన పేర్కొన్న లక్షణాలకు ఐదు నిమిషాలలోగా శ్రేణిని వెయ్యాలని శిక్షణలో పాల్గొంటున్నవారిని అడగాలి.

పాల్గొంటున్న వారిలో ఇష్టంవచ్చినట్టు నలుగురైదుగుర్ని కలిపి చిన్న బృందాలుగా ఏర్పాటు చేస్తారు.

బృందంలోని సభ్యులందరి ఏకాభిప్రాయం తీసుకుని సంస్థ గుణగణాలకు 20 నిమిషాల్లోగా వరుస వారీ సంఖ్యలు వెయ్యాలని అన్ని బృందాలకు చెప్పాలి.

ఆ తరువాత ప్రతి బృందంనుండి ఒకరిద్దరు ప్రతినిధులను ఎంపిక చెయ్యవలసి వుంటుంది. వీరంతా కలసి ప్రతినిధుల బృందంగా ఏర్పడుతారు.

అప్పుడు వీరు 20 నిమిషాలలోగా బృందంలో ఏకాభిప్రాయం ఆధారంగా పైన పేర్కొన్న అంశాలకు ర్యాంకులు వేయాలని సూచిస్తారు.

పాల్గొంటున్నవారు ప్రతి ఒక్కరు ప్రతి దశలోను జరుగుతున్న ప్రక్రియను జాగ్రత్తగా గమనించాలి.

శిక్షణనిచ్చేవారు బృందం సభ్యులతో కలసి ఈ విధంగా ఉత్పత్తి చేసిన వాస్తవ వివరాలను క్రమపద్ధతిలో పెడతారు.

వ్యక్తిగతంగా తనకుతాను చైతన్యవంతం కావడం

ఇతరుల పట్ల చైతన్యం కలిగించే విధంగా వివరాలను జత పరచడంలో శిక్షణనిచ్చేవారు బృందానికి సహాయం చేస్తారు.

వివరాలను అనుసంధానం చేసి కమ్యూనికేషన్ పద్ధతిని రూపొందించడంలో బృందం సభ్యులకు శిక్షణనిచ్చేవారు తోడ్పడుతారు.

వ్యక్తులు తమకుతాముగా, ఇతరులతో కలసి కట్టుగా చొరవ తీసుకునేందుకు వలసిన నైపుణ్యాలను కూడా ఈ వివరాల ఆధారంగా కనిపెడతారు.

## సహాయకుని పాత్ర

గ్రూపులోని ప్రతివ్యక్తిని నిశితంగా పరికించాలి. అనంతరం మీ సొంత పరిశీలన, శిక్షణలో పాల్గొంటున్నవారి పరిశీలనల ఆధారంగా ఈ కింది అంశాలపై చర్చించాలి.

ఎ. ప్రారంభించినవారు

బి. జట్టును ప్రభావితం చేసినవారు

సి. సహాయం చేసినవారు

డి. జట్టుపై ఎవరి ప్రాబల్యంవుంది?

ఇ. అటువంటి ప్రాబల్యం వల్ల ప్రభావం ఏమిటి?

ఎఫ్. జట్టులో ఎవరిని వదలివేశారు? ఎందువల్ల ?

జి. సంభాషణల విధానం - మొదలైనవి

## ఫలితాలు

తనకు, ఇతరులకు, చురుకైన గ్రహణశక్తిని పెంపొందించడం

బృందంలో చొరవ, ప్రభావితం చేయడం, నిశిత పరిశీలన వంటి నైపుణ్యాలను అర్థం చేసుకునే శక్తిని పెంపొందించడం

(మరింత సమాచారానికై తదుపరి పేజీలలో I & II రీడింగులు చూడండి)

## బృందంలో ఏమి గమనించాలి?

## పాఠ్యాంశం - 1

శిక్షణ ప్రయోగశాలలో నేర్చుకోవడానికి ఒక విధానం ఏమిటంటే నిశితంగా పరిశీలించటం, తమ బృందంలో జరుగుతున్నదేమిటో విశ్లేషిచడం. మనమంతా మన జీవితాలను కుటుంబం, జట్టు, పనిబృందం, పటాలం వివిధ రకాలైన బృందాలుగానే గడిపాము, కానీ ఆ గ్రూపులో ఏం జరుగుతోందన్నది గమనించటానికి గానీ, చర్చించటం, అర్థం చేసుకోవటానికి గానీ ఎంతో అరుదుగా సమయాన్ని వెచ్చించాము. మరింత నిశిత పరిశీలకులుగా తయారు కావడమే ఇక్కడ మన ప్రధాన ధ్యేయాల్లో ఒకటి. దీనివల్ల మనం గ్రూపుల్లో పాల్గొనేటప్పుడు ఇంకా ఎక్కువ సమర్థంగా వుండేందుకు తోడ్పడుతుంది.

కానీ మనం దేనికోసం చూస్తాం? బృందంలో చూడడానికి ఏముంది?

ఆ జట్టులోని వారు ఏమి మాట్లాడుతున్నారని గమనించినప్పుడు మనం మనదృష్టిని మాట్లాడుతున్న విషయసారంపై కేంద్రీకరిస్తాం. ఆ బృందం సభ్యులు తమ సంభాషణలను ఏ విధంగా జరుపుతున్నారని అంటే ఎవరు ఎంత మాట్లాడుతున్నారు, ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారని పరిశీలించినట్టయితే మనం గ్రూపు విధానక్రమంపై దృష్టి సారిస్తున్నాం. కార్యరంగంలోకి రావటానికి ముందు చర్చనీయాంశాలు చాలావరకు 'మంచి నాయకత్వం ఏమిటి?' 'నేను నాకింది వారికి ఏవిధంగా స్ఫూర్తినివ్వగలను' అనే విషయాలకు ప్రాధాన్యం వుంటుంది. అవి భవిష్యత్తులో లేదా గడచిన కాలంలో 'అక్కడ-అప్పుడు' జరిగే అంశాలకు చెంది అస్పష్టంగా వుంటాయి. మనకు ప్రత్యక్షంగా సంబంధం వుండదు. కానీ ఈ గ్రూపు విధానంలో మనం మన బృందం 'ఇప్పుడు-ఇక్కడ' ఏంచేస్తుంది, ప్రస్తుత ప్రవర్తనలను బట్టి ఏవిధంగా పనిచేస్తోంది అని మన కళ్ళతో చూస్తున్నాము. సమస్యను ప్రత్యక్షంగా ఎదుర్కోవడం కష్టం అనిపిస్తే, సభ్యుల మనసుల్లో పరిష్కార విధానం ఏం వుండి వుంటుంది అని వారి సంభాషణల ద్వారా మనకు మంచి చిట్కా దొరుకుతుంది.

ఇంకా సులువుగా చెప్పాలంటే ఆ ప్రక్రియను చూడటం అంటే జట్టులో ఏమి జరుగుతోందనే విషయాన్ని శ్రద్ధగా చూసి, గ్రూపులో జరిగిన ఇతర అంశాలను బట్టి దానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయడం.

| విషయం | ప్రక్రియ |
| --- | --- |
| తమ కర్మాగారంలో అధికారపరమైన సమస్యలున్నాయని ప్రస్తావిస్తే... | లక్షిత బృందంలో నాయకత్వం విషయమై సంఘర్షణ జరుగుతోందని అర్థం |
| కర్మాగారంలో బృందం సమావేశాలు సాధారణంగా అధ్వాన్నంగా జరుగుతాయని అంటే... | తమ బృందం సమావేశాలతో సభ్యులు అసంతృప్తి చెందుతున్నారని అర్థం |
| తమ సహోద్యోగులు ఇతరులకు ఏ మాత్రం సహాయం చేయరని అంటే... | బృందంలో శిక్షణనిచ్చేవారి ధోరణి పట్ల అసంతృప్తి వుందని అర్థం |

## II సమాచారం

సామూహిక ప్రక్రియల్లో అతి తేలికగా పరిశీలించగలిగే అంశాల్లో సంభాషణ సరళి ఒకటి:

ఎవరు మాట్లాడగలుగుతారు? ఎంతసేపు? ఎంత తరచుగా మాట్లాడుతారు?

మాట్లాడే సమయంలో సభ్యులు ఎవరివైపు చూస్తుంటారు?

వారికి మద్దతుగా మాట్లాడేవారెవరు? మొత్తం బృందం మద్దతు ఇస్తుందా?

ఎవరి తర్వాత ఎవరు మాట్లాడుతుంటారు? ఎవరు ఎవరి మాటలకు అంతరాయం కలిగిస్తుంటారు?

ఏ విధమైన ధోరణిలో మాట్లాడుతారు-ఖచ్చితమైన వాక్యాలు, ప్రశ్నలు, కంఠస్వరం, సంకేతాలు, సానుకూలత లేదా వ్యతిరేకత?

బృందంలో చోటు చేసుకుంటున్న అనేక ముఖ్యమైన పరిణామాలు - ఎవరు ఎవరికి దారి చూపుతున్నారు, ఎవరు ఎవరిపై ప్రభావం చూపుతున్నారు వంటివి - గురించి, మన పరిశీలన మనకి తెలియచెప్తుంది.

## III. నిర్ణాయక ప్రక్రియలు

మనకి తెలిసినా, తెలియకపోయినా, బృందాలు అన్ని వేళలా నిర్ణయాలు తీసుకుంటుంటాయి. కొన్ని తమ ముందున్న ప్రధాన సమస్యలను దృష్టిలో పెట్టుకొని, బుద్ధిపూర్వకంగా తీసుకున్నవి కాగా, మరికొన్ని బృందం పద్ధతులు, విధానాలకు సంబంధం లేకుండా, తెలిసీ తెలియక తీసుకున్నవి. ఒక విషయంలో నిర్ణయం తీసుకునేందుకు ఉపయోగిస్తున్న పద్ధతి సరైనదా లేదా, ఆ పద్ధతుల వల్ల సాధించే పరిణామాలు, బృందం కోరుకున్నవేనా లేదా అని అంచనా వేసేందుకు గానూ, బృందంలో నిర్ణాయక ప్రక్రియ ఎలా జరుగుతోందో పరిశీలించడం చాలా అవసరం.

బృందం చేసిన నిర్ణయాలను మార్చడం మహా కష్టమన్నది స్పష్టమే. "అవును, మనమే కదా ఆ నిర్ణయం తీసుకున్నాం?" అని ఎవరన్నా అంటే, అసమ్మతి తెలుపదలచినవారు వెంటనే మౌనం వహించవలసి వస్తుంది. మరోసారి వెనక్కి అడుగులు వేసి, ఆ నిర్ణయం ఎలా తీసుకున్నామో అర్థం చేసికొని, ఆ పద్ధతి సరైనదా కాదా అని మళ్ళీ పరీక్షించుకుంటేనే, ఆ నిర్ణయాన్ని రద్దు చేయడం సాధ్యం అవుతుంది.

బృందాలు నిర్ణయం తీసుకునేందుకు అనుసరించే కొన్ని పద్ధతులు:

**'నీటిలో గులకరాయి' పద్ధతి (ద ప్లాప్)** : "మనని మనం పరిచయం చేసుకోవాలని నేను అనుకుంటున్నాను".... నిశ్శబ్దం (ఇతరులు మాట్లాడక పోవడం వల్ల బృందం నిర్ణయం)

స్వీయ నిర్ధారిత కార్యక్రమావళి: "మనని మనం పరిచయం చేసుకోవాలని నేను భావిస్తున్నాను, నా పేరు జో స్మిత్..." (ఒక వ్యక్తి ద్వారా నిర్ణయం)

**చేయి కలిపే పద్ధతి** : "మనని మనం పరిచయం చేసుకుంటే బాగుంటుందేమో?"
"నిజమే, నా పేరు పీట్ జోన్స్"
(ఇద్దరి ద్వారా నిర్ణయం)

"ఎవరికన్నా అభ్యంతరం వుందా?" లేదా "మేమందరం ఏకీభవిస్తున్నాం"
(అల్ప సంఖ్యాక వర్గం ద్వారా నిర్ణయం-ఒకరు లేదా ఎక్కువ మంది)

అధిక సంఖ్యాకులు-అల్ప సంఖ్యాకుల ఓటింగ్ : (అధిక సంఖ్యాకుల ద్వారా)

**ఏకాభిప్రాయ పరీక్ష :** బృందంలో వ్యతిరేకత వున్నదా అని పరీక్షించడం, అసమ్మతి ప్రకటించేవారు, నిర్ణయాన్ని అమలు చేయరాదని పట్టుదలతో వున్నారా అని నిర్ధారించడం; ఏకగ్రీవ నిర్ణయం కాకపోయినా, మౌలికంగా అందరూ అంగీకరించడం.

ఈ ప్రక్రియలో కొన్ని పేచీలున్నాయి. ఉదాహరణకి పోలింగ్ ప్రక్రియ ప్రజాస్వామికమని పరిగణిస్తాము కనుక, కొన్ని నిర్ణయాలు ప్రజాస్వామికంగా తీసుకున్నవని అనిపించవచ్చు. నిజానికి ఆ నిర్ణయాలు స్వంత కార్యక్రమావళి ద్వారానో 'చేయి కలిపే పద్ధతి' ద్వారాగో జరిగి వుండవచ్చు. ఆ దశలో, అప్రమత్తంగా వున్న సభ్యుడెవరో జరుగుతున్నదేమిటో గ్రహించి, నిర్ణాయక ప్రక్రియ గురించి బృందం స్పష్టంగా వుండాలని పట్టుపడతారు. నిజానికి, నిర్ణాయక ప్రక్రియ ఏ విధంగా వుండాని అనే నిర్ణయం ఒక్కటే, బృందం పనితీరుకి అతి ముఖ్యమైన సంకేతంగా వుంటుంది.

## IV. పనుల ద్వారా లేదా నిర్వహణ పరంగా వుండే ప్రవర్తన - వ్యక్తిగతమైన ప్రవర్తన

బృందం లక్ష్యం లేదా విధి ఏమిటి అనే దృక్కోణం నుంచి బృందం సభ్యుల ప్రవర్తనను గమనించవచ్చు. ఒక సభ్యుడు ఏదైనా వ్యాఖ్య చేసినప్పుడు, అతడు బృందం సమిష్టి లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నాడా (పని), సభ్యుల మధ్య పరస్పర సంబంధాలను మెరుగు పరచేందుకు ప్రయత్నిస్తున్నాడా (నిర్వహణ) లేదా బృందం సమస్యలతో సంబంధం లేకుండా తన వ్యక్తిగత అవసరం లేదా లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాడా (వ్యక్తిగతంగా) అనే ప్రాథమిక అంశాన్ని పరిశీలించాలి.

బృందం తన పని పూర్తి చేయడానికి సంబంధించిన ప్రవర్తన ఈ విధంగా వుంటుంది :

**ప్రారంభం :** పనులు లేదా లక్ష్యాలను ప్రతిపాదించడం; సమిష్టి సమస్యను నిర్వచించడం; సమస్య పరిష్కారానికి పద్ధతులను లేదా ఆలోచనలను సూచించడం...

**సమాచార, అభిప్రాయ సేకరణ** వాస్తవాలు అడిగి తెలుసుకోవడం, సమిష్టి భావన గురించి సమాచారం సేకరించడం;అంచనా సేకరణ, విలువ గురించి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు కోరడం

**సమాచార, అభిప్రాయ ప్రకటన :** వాస్తవాలు చెప్పడం, సమిష్టి విషయం గురించి సమాచారం ఇవ్వడం, కొన్ని విషయాల గురించి గట్టి విశ్వాసం వ్యక్తం చేయడం, సలహాలు, సూచనలు ఇవ్వడం

**స్పష్టీకరణ, విస్తార వివరణ:** సూచనలను విశ్లేషించడం, అయోమయం తొలగించడం, పదాలు నిర్వచించడం, ప్రత్యామ్నాయాలూ పరిష్కారాలు సూచించడం

**సారాంశ సమీక్ష :** సంబంధిత ఆలోచనా శకలాలను కలిపి క్రోడీకరించడం, బృందం చర్చించిన తర్వాత సూచనలను మరోసారి ప్రకటించడం, బృందం ఆమోదం లేదా తిరస్కారం కోసం తుది నిర్ణయాన్ని ప్రకటించడం...

**ఏకాభిప్రాయ సాధన పరీక్ష :** బృందం నిర్ణయానికి చేరువగా వస్తున్నదేమో అడిగి తెలుసుకోవడం, నిర్ణయం విషయం నిర్ధారించుకునేందుకు ప్రయోగాత్మకంగా ప్రశ్నలు వేయడం

బృందం పనితీరు సమర్థవంతంగా వుండడం, పనికి అనువైన వాతావరణం వుండి, సభ్యుల వనరులను గరిష్ట స్థాయిలో వినియోగించుకునేందుకు, అంటే బృందం నిర్వహణకు వీలు కల్పించే పరస్పర సంబంధాలు - ఈ అంశాలకు

సంబంధించి ఈ క్రింది ప్రవర్తనా తరహాలు వుంటాయి:

**సామరస్య సాధన** అసమ్మతి పరిష్కారానికి ప్రయత్నాలు, ఉద్రిక్తత తగ్గించడం, విభేదాలు ఏ విషయంలో వస్తున్నాయో తరచి చూసేలా సభ్యులను ప్రోత్సహించడం

**మార్గదర్శకత్వం** పరస్పర భావ ప్రసారానికి అవకాశాలు పెంపొందించటం, అందరి భాగస్వామ్యానికి వీలు కల్పించడం, అభిప్రాయాలు పంచుకునేందుకు ఉపయోగకరమైన ప్రక్రియలను సూచించడం

**ప్రోత్సాహం** ఇతరుల పట్ల స్నేహ పూర్వకంగా, ప్రతిస్పందన చూపడం, ఇతరుల పాత్రను ఆమోదించిన విషయాన్ని ముఖ కవళికలు లేదా వ్యాఖ్యల ద్వారా తెలియచేయడం

**రాజీ** తన భావాలు లేదా హోదా విషయంలో అభిప్రాయభేదం వచ్చినప్పుడు, రాజీ ప్రతిపాదించడం, తప్పు వుందని అంగీకరించడం, బృందం సమైక్యత, పెరుగుదల కోసం మార్పు

ప్రమాణాల నిర్ధారణ, పరీక్ష :బృందం ప్రక్రియలతో సంతృప్తి చెందిందా లేక కొత్త ప్రక్రియలను సూచిస్తోందా అని నిర్ధారించడం, ప్రక్రియలను పరీక్షించేందుకు అందుబాటులో వున్న ప్రత్యక్ష, అంతర్గత నిబంధనల గురించి తెలియచెప్పడం

ప్రతి బృందానికి రెండు రకాల ప్రవర్తన అవసరమే. నిర్వాహణా పరంగా వుండే ప్రవర్తనకూ, లక్ష్య సాధనకూ మధ్య సమతూకం సాధించాలి.

**V. భావ సంబంధమైన అంశాలు:** వ్యక్తిగతంగా, భావోద్వేగంతో కూడిన ప్రవర్తనకున్న కారణాలు

పని చేసేందుకు, లక్ష్య సాధన, నిర్వహణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి బృందం చేసే ప్రయత్నాల గురించి ప్రక్రియలను ఇంతవరకు తెలుసుకున్నాం. అయితే, బృందంలో అంతర్గతంగా, సామూహిక జీవన

స్రవంతిలో ఒడిదుడుకులు కల్పించే అంతర్‌ప్రవాహం మరొకటి వుంటుంది. ఇది పనికి ఆటంకం కలిగిస్తుంది. దీనివల్ల ఉత్పన్నమయ్యే భావ ప్రసారాలు, భావుక ప్రవర్తన పనికి అంతరాయం కలిగించి, సమర్థవంతంగా సాగుతున్న పనిని ధ్వంసం చేస్తాయి. బృందాలు చాలా సార్లు ఈ అంతర్ స్రవంతిని పట్టించుకోకుండా వుండడం వల్ల, లక్ష్యసాధన జరగకపోవడమే కాక, వ్యక్తిగతమైన అవసరాలమేరకు నడచుకొనే వ్యక్తుల పెరుగుదలకు కూడా భంగం కలుగుతుంది. సమర్థవంతమైన బృందం జరుగుతున్న దైమిటో గ్రహించి, కారణాలను గుర్తించి, అంతర్గతంగా వున్న ఈ భావ ప్రవాహాన్ని బృందం లక్ష్య సాధనకు తోడ్పడే దిశలోకి మళ్ళించాలి. ఈ మౌలికమైన సమస్యలు, భావ సంబంధమైన అంశాలు ఏమిటి?

**గుర్తింపు :** ఈ బృందంలో నేనెవరిని? నా స్థానం ఏమిటి? ఇక్కడ ఆమోదయోగ్యమైన ప్రవర్తన ఏమిటి?

**లక్ష్యాలు, అవసరాలు** నాకు బృందం నుంచి ఏం కావాలి? బృందం లక్ష్యాలకు, నా లక్ష్యాలకు మధ్య సమతౌల్యాన్ని సాధించవచ్చునా? నేను బృందానికి ఏమివ్వగలను?

**అధికారం, నియంత్రణ, ప్రాబల్యం** మనం చేసే పనిని ఎవరు నియంత్రిస్తారు? నాకెంత శక్తి, ప్రాబల్యం వున్నాయి?

**సన్నిహితత్వం** ఒకరికొకరం ఎంత సన్నిహితం కాగలం? ఏ మాత్రం వ్యక్తిగతం కావచ్చు? ఒకరికొకరం ఏమాత్రం నమ్మగలం? అంతకంటే ఎక్కువ స్థాయిలో విశ్వాసం సాధించగలమా? ఈ సమస్యలకు స్పందనగా ఎటువంటి ప్రవర్తన గోచరిస్తుంది?

**పరస్పరాధారం** బృందంలో అధికారానికి ప్రతినిధిగా వున్నవారిని ఎవరినైనా వ్యతిరేకించడం, ప్రతిఘటించడం.

**పోరాటం అదుపు చేయడం** తమ తమ పెత్తనాన్ని ప్రకటించుకోవడం, ఇతరులను పట్టించుకోకుండా తాము చెప్పేది జరగాలనడం.

**ఉప సంహారణ :** మానసికంగా బృందంనుంచి ఉపసంహారించుకొని, ఇబ్బందిని కలిగిచే భావాలను త్రుంచేయడానికి ప్రయత్నించడం.

**మద్దతు కూడ గట్టుకోవడం :** ఒకరిద్దరు సహచరులను చేరదీసి, పరస్పరం మద్దతు పలికి, కాపాడే ఉప బృందాన్ని తయారు చేయడం.

ఒక బృందంలో గోచరించే ఘటనలు ఇవే కావు. బృందం ఏం చేస్తోంది, పరిశీలకుడి అవసరాలు, ప్రయోజనాలు మొదలైన అనేక అంశాలను బట్టి పరిశీలించవలసిన విషయం నిర్ధారణ అవుతుంది. అయితే, ముఖ్యమైన విషయం ఏమిటంటే, మన పరిశీలనా శక్తిని పెంపొందించుకోవటంవల్ల, సామూహిక ప్రవర్తనను అర్థం చేసుకునేందుకు అవసరమైన సమాచారం పొంది, బృందంలో మన సామర్థ్యాన్ని మెరుగు పరచవచ్చు. సాధారణంగా బృందంలో 'సభ్యుడు/పరిశీలకుడిగా' పని చేయగలవారు అందరికంటే ఉపయోగకరంగా వుంటారు.

వీరు బృందం లక్ష్య సాధనలో సహాయపడడమే కాక - బృందం ఏ విధంగా పని చేస్తోందో 'మూడోకంటితో' పరిశీలించగలుగుతారు. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని, సభ్యులు వారి వారి ధోరణిలో ఉపయోగించడం వల్ల వచ్చే సమస్యలు, నిర్వహణ సమస్యల, పరిష్కారానికి తగిన సమయాల్లో వాడుకోవచ్చు.

****

పాఠ్యాంశం II

## బృందంలో కార్యక్రమం కొనసాగే విధానాలు

ముందుకు సాగేలోపుగా పైన ఉదహరించిన రెండు ప్రధాన భావనల మధ్యవున్న తేడాలను స్పష్టం చేసుకోవాలి.

ఒక బృందంలోని సభ్యులు మాట్లాడుతున్న అంశం ఏమిటో పరిశీలిస్తే దానిని 'విషయసారం' అనుకోవచ్చు. బృందం చర్చిస్తున్న విషయశీర్షిక, అందుకు సంబంధించిన భావాలు, వారి అభిప్రాయాలు అన్నమాట. బృందంలోనివారు ఎలా ఆ విషయాన్ని మాట్లాడుతున్నారు, ఎవరితో ఎవరు ముచ్చటిస్తున్నారు, ఎంతసేపు, వీరు చెప్పినదానికి అవతలి వారి స్పందన ఏమిటి అనేవి పరిశీలించడమే కార్యక్రమం కొనసాగే 'విధానం'గా పరిగణించాలి. ఇలాంటి పరిశీలన ఉద్దేశం ఒక వ్యక్తి వ్యవహారం ఏమిటో చూడడం కాక అతడు దానిని ఏ విధంగా నడుపుతున్నాడో తెలుసుకోవడం. చేపట్టిన ప్రక్రియల గురించి తెలిసికొంటే స్పష్టంగా ఫలితాలివ్వని కార్యకలాపాలను తొలగించి తలపెట్టిన పని నెరవేరడానికి అవసరమైన ప్రక్రియలను బృందం వారు చేర్చగలుగుతారు.

తప్పని సరిగా పరిశీలించవలసిన ప్రక్రియలు చాలా వున్నాయి. వాటిల్లో అతి ముఖ్యమైనవి కింది పట్టికలో ఉన్నాయి. బృందం చేస్తున్న పని పరిశీలనకు, అందుకు అవసరమైన మీ ప్రత్యేక నైపుణ్యాన్ని పెంచడానికి ఇవి మార్గదర్శకంగా వుండగలవు. ఇందులో సామర్థ్యం పెరిగిన కొద్దీ మరిన్ని అంశాలు పరిశీలించడం మీకు అలవడుతుంది.

## నాయకత్వం

ఒక బృందంలో నాయకత్వ లక్షణాలతో ప్రయత్నం జరుగుతున్నదా, లేదా అనేది గుర్తించవలసిన ఒక ప్రధానాంశం. ఒక వ్యక్తి మరొకరి ఆలోచనాసరళిని గానీ, ప్రవర్తనా విధానాన్ని గానీ మార్చడానికి చేసే ప్రభావిత ప్రక్రియనే సాధారణంగా 'నాయకత్వ లక్షణం' అంటారు. ఒక బృందంలో ఇటువంటి వ్యక్తులు చాలామంది నిమగ్నమై వుండవచ్చు. ఇందుకు ప్రేరణ ఒక వ్యక్తిని లాంఛనప్రాయంగా జట్టు నాయకుడిగా పేర్కొనడంగానీ తమకుతాముగానే ఎవరైనా జట్టుని ముందుకు నడిపించే చొరవ తీసుకునే తమ చొరవతోగానీ, ఎలాగైనప్పటికీ ఒక బృందంలోని సభ్యులు స్వయంగా తీసుకునే తమ చొరవతోగానీ, నియామకమైన వ్యక్తి విషయంలోగానీ ఆ నాయకత్వ స్థానాన్ని సాధించడం లేదా నిలబెట్టుకోవడమనేది గమనించవలసిన సంగతి. ఏం జరుగుతున్నదో మరింత బాగా ఆకళింపు చేసుకోవాలంటే ఏ సభ్యులు ఒకరినొకరు ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారో, ఎలా ప్రయత్నిస్తున్నారో మనం పరిశీలించాలి. ఈ సమస్యకు ఈ కింది ప్రశ్నలు మార్గసూచికలుగా వుండవచ్చు.

### 1) నాయకుడనగా ఎవరు?

ఏ. ఒక బృందంలో నాయకునిగా ఎవరు వూనుకుంటున్నారు?

బి. ఒకే ఒక వ్యక్తా ? లేక ఒకరికంటే ఎక్కువమందా?

సి. కొందరు సభ్యులు ఒకరినొకరు సమర్థించుకుంటున్నారా?

డి. నాయక పాత్ర విషయంలో తగాదా ఏమైనా వున్నదా ? ఆ తగాదా ఎంత తీవ్రంగా వున్నది?

ఇ. అతడు ఆ బృందం అధ్యక్షుడా లేక లాంఛన ప్రాయంగా పేర్కొన్న నాయకుడా లేక మరే ఇతర సభ్యుడా?

ఎఫ్. ప్రత్యేకించి నాయకునిగా ఎంచదగిన ప్రవర్తనను మీరు గుర్తించగలరా?

### 2) ప్రభావితం చేస్తున్న పద్ధతులేమిటి?

ఏ. సభ్యులు ఒకరిపైనొకరు పలుకుబడి ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారా?

బలవంత పద్ధతులను నమ్ముకొంటున్నారా? ప్రత్యేక నైపుణ్యం వున్నదా? లాంఛనప్రాయంగా అధికారం వున్నదా వ్య క్తగత సుగుణాలున్నవా?

బి. వ్యక్తులను బట్టి ఈ పద్ధతులు మారుతున్నాయా?

సి. నాయకుడు ఏ విధంగా వ్యవహరిస్తున్నాడు? ప్రజాస్వామికంగానా? అధికారికంగానా?

డి. స్నేహితులు, మిత్రులు కలసికట్టుగా ఒక అభిప్రాయాన్ని (పాయింటును) ముందుకునెట్టడానికి కలిసి ప్రయత్నిస్తున్నారా? ఈ మిత్రుల జట్లు మారుతున్నాయా?


### 3) నాయకత్వ స్థానంలో వున్నవారి ప్రయత్నాల పర్యవసానాలేమిటి?

ఎ. నాయకుల యత్నానికి సభ్యులు ఏవిధంగా స్పందిస్తున్నారు?
బి. జట్టులో పొందిక వున్నదా?
సి. సమావేశంలో నెలకొన్న వాతావరణం, ధోరణి ఎలావున్నాయి?

## సమాచార, భావ ప్రసారాలు

మనుష్యులు ఒకరితో ఒకరు మాట్లాడుకునే విధానం గమనించడం అనేది బృందం అవలంబిస్తున్న ప్రక్రియల్లో అత్యంత సులువైంది. మన చర్యలకు ప్రాధమికమైన ఉరవడి కలిగించే విషయంలో ఇది ముఖ్యమైనది. సమాచార మార్పిడి భావం, అర్థం, ప్రసరణం అనేవి సామాజిక వ్యవస్థ నిర్మాణానికి అత్యంత ప్రధానాంశాలు. వ్యక్తులను, వారి సంభాషణ, కార్యకలాపాలను పరిశీలించడం సులువే అయినా మొత్తం ప్రక్రియ తేలికైన విషయంగా అనుకోకూడదు. పదాల ఎంపిక, గొంతులోని ధ్వని, శారీరకమైన కదలికలు, సంజ్ఞలు, (సమయానుకూల) ఉచిత కాలనిర్ణయం వీటన్నిటి కలయికలు మొదలైన వాటి దృష్ట్యా సమాచార, భావ ప్రసరణ ప్రక్రియ ఎంత క్లిష్టమైనదో బోధపడుతుంది. వీటిలోని సూక్ష్మ వ్యత్యాసాలు ఎంత బాగా గ్రహిస్తే, అంత బాగా మనం స్వీకరించిన సందేశాలకు అర్థాలు చెప్పుకుని తిరిగి స్పష్టమైన సందేశాలు అందించ గలుగుతాము.

మనకు అందిన వర్తమానాలు అధ్యయనం ఆరంభించాలంటే పరస్పరం సమాచారం అందించుకొంటున్న వైనం తెలుసుకోవాలంటే వారు ఉపయోగిస్తున్న విధానాలు నెట్‌వర్కులు గమనించాలి. అనేక సామాన్యమైన నమూనాలు సాధారణంగా కనిపిస్తూవుంటాయి. అన్ని ఛానళ్ళు, చక్రం, వృత్తం విధానాలు 1 వ నంబరు చిత్రంలో చూపబడినవి.



అన్ని చానళ్ళనుండి　　　　చక్రం　　　　వృత్తం

మొదటి చిత్రం: మాన్యమైన సమాచార, భావ ప్రసార వలయాలు (Nets)

అన్ని ఛానల్సు పద్ధతిలో ప్రతి ఒక్కరూ, మిగిలిన ప్రతి ఒక్కరితో ప్రతిస్పందనలు సాగించవచ్చు; కొనసాగిస్తారు కూడా. చక్రం, వృత్తాల విషయంలో, బాణంగుర్తులు సూచిస్తున్న ప్రత్యేక సభ్యులతోనే సంభాషించవలసి వస్తుంది. కాబట్టి ఎవరితో ఎవరు ముచ్చటిస్తున్నారు, సందేశాలు ఒక దిశగానే కాక రెండు దిశలా ప్రసరిస్తున్నాయా లేదా అని గమనించి నమూనా సమాచార ఛానలును రూపొందిచవచ్చు.

వీటిల్లో ప్రతి ఒక్క పద్ధతికూడా, ఒక జట్టు తన పనిని నెరవేర్చడంలో చూపే సమర్థతపైనా, జట్టులోని సభ్యులు తమ పాత్ర నిర్వహించడంలో తీసుకొనే సమయం పైనా ప్రభావం చూపుతాయనేది మనం గమనించవలసిన ఆసక్తికరమైన విషయం. ఒక్కో పద్ధతిలోను ఎటువంటి విభేదం ఉంటుందనేది మీరూహించగలరా?

## చానెలు వినియోగం :

ఎ) ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు? ఎంతసేపు? ఎంత తరచుగా?

బి) సమాచార, భావ ప్రసారణ ఏ క్రమంలో సాగడం కనిపిస్తున్నది? ఎవరు చర్చ ప్రారంభిస్తారు, ఎవరు జవాబు ఇస్తున్నారు?

సి) వ్యక్తులు మాట్లాడుతున్నప్పుడు ఎవరి వంక చూస్తున్నారు?

డి) ఒక సమయంలో ఒకటి కంటే ఎక్కువ ఛానెళ్ళు ఉపయోగిస్తున్నారా? ఎప్పుడు?

ఇ) ఎవరిని విడిచి పెట్టేశారు?

సమాచార, భావ ప్రసారాల నాణ్యత ఎలావున్నది?

ఎ) సందేశాలు స్పష్టంగా వున్నాయా?

బి) సభ్యులు ఒకరు చెప్పేది మరొకరు వింటున్నారా?

సి) సందేశాలు ఏవిధంగా చెప్తున్నారు? ఆత్మాధిక్యతతోగానీ, తన అంతస్థుకు తక్కువనే భావంతోగానీ మాట్లాడుతున్నారా? అందరినీ అదుపు చేసే పద్ధతిలోనా? లేక తటస్థంగానా?

డి) మాట్లాడుతున్నప్పుడు ప్రతిస్పందనలు ఏమి వినవస్తున్నాయి? తమను తాము సమర్థించుకుంటున్నారా? అడిగిస్తున్నారా? సహాయకరంగా వున్నారా? సమస్యలు వస్తే పరిష్కరిస్తున్నారా?

## నిర్ణయాలు తీసుకోవడం:

బృందాలు సదా నిర్ణయాలు తీసుకుంటాయి. వారు తీసుకునే నిర్ణయాలు స్పష్టంగా గుర్తించడానికి వీలుగా వుంటాయని, సభ్యుల మనోగత భావాలకనుగుణంగా వున్నాయని ఆశిద్దాం. దురదృష్టవశాత్తూ సాధారణంగా పరిస్థితి ఇలా వుండదు. ఉదాహరణకు తక్కువ వ్యవధిలో ఏదో ఒక పని చేయాలని తలపెట్టినట్టయితే తత్ఫలితంగా మరో పని చేయరాదని నిర్ణయించినట్టవుతుంది. కొన్ని నిర్ణయాల వల్ల మరికొన్ని బలైపోవడాన్ని ఆర్థిక శాస్త్రవేత్తలు 'కాలోచిత ఖర్చులుగా' జమ కడతారు. ఒక కార్యక్రమం కోసమని నిధులు, వనరులు కేటాయించాలని ఒప్పందపడితే, మరో ఇతర కార్యక్రమానికి వనరులు కేటాయించరాదనే నిర్ణయంగా అనుకోవలసి వస్తుంది. ఇటువంటి ప్రత్యామ్నాయ, సమయోచిత నిర్ణయాలు తరచుగా ఎవరి దృష్టికీ రావు,

నిర్ణయాల విషయంలో మరో అంశం ఏమిటంటే అసలు వాటిని ఎలా తీసుకోవాలని నిర్ణయించడమే, ఏదో ఒక లక్ష్యాన్ని చేరుకోవడానికి బృందాలను ఏర్పాటు చేస్తారు. వారు చేయవలసిన పని ఏదో నిర్ణయించవలసి వుంటుంది. ఇవి చాలా తేటతెల్లంగా వుండే నిర్ణయాలు. ఐతే వీటిని పలు రకాలుగా ఆలోచన చేసి నిర్ణయించాలా అనేది బృందం అనుకుంటుంది. కానీ ఆ సంగతి మాత్రం అంత స్పష్టంగా వుండదు. తీసుకున్న నిర్ణయం కంటే కూడా అది అలా నిర్ధారించారనేది ఎంతో ముఖ్యం. ఉదాహరణకు ఎవరూ మాట్లాడక, మౌనంగా వుంటే అది అంగీకారంగా తరచూ భావిస్తుంటాము. 'మీరేమీ అనకపోతే మీరు మా ప్రతిపాదనకు అనుకూలంగా వున్నారన్న మాట' కానీ ఇలాంటి ఊహ సాధారణంగా పొరపాటే. "సరే, మనమంతా, ఇలా చేద్దామని ఒక అంగీకారానికి వద్దాం...." కానీ ఆ వెనువెంటనే సభ్యులు మనసులో ఏదో వుంచుకున్నట్టు, సందేహాలు, అభ్యంతరాలు, ప్రశ్నలు వున్నట్టు మాట్లాడ్డం ఆరంభిస్తేనో! ఈ జట్టు నాయకుడు, మౌనాన్ని అంగీకారంగా, ఒప్పుకోలుగా భావించాడు, దురదృష్టవశాత్తూ ఇటువంటి సందర్భాల్లో చేసిన నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకొనే బాధ్యత దానిని సమర్ధించని వారిపైన లేక అర్థంచేసుకోని వారిమీద పడుతుంది.

ఒక నిర్ణయం చేసేటప్పుడు అందులో అంతర్భాగమైన పద్ధతులను సభ్యులు గుర్తించలేకపోయినప్పుడు ఫలప్రదమైన నిర్ణాయకవిధానం అమలు జరగక, అవరోధాలు ఏర్పడతాయి. ఒక నిర్ణయం తీసుకొనేటప్పుడు, అందుకు అనుసరించిన పద్ధతులను గురించి తెలియక పోవడం, అందులోని ఔచిత్యాన్ని బేరీజు వేయడంగానీ, అవసరమైతే మార్చడానికిగానీ చాలా కష్టమైపోతుంది. ఒకసారి ఒక నిర్ణయం తీసుకున్నాక దానిని వెనుకకు తీసుకోవడం చాలా కష్టం. బృందాల పని తీరును చక్కగా గమనించే పరిశీలకుడు, వారు నిర్ణయాలు తీసుకుంటున్న పద్ధతిని గుర్తించడం, ఆ విధానాలను అభివర్ణించడం కూడా ఈ కార్యక్రమంలో ముఖ్యమైన భాగం.

## స్పందనరాని సందర్భంలో (నీటిలో గులకరాయి-'ప్లాప్' పద్ధతి)

ఎవరో ఒకరు ఒక ఆలోచనని సూచిస్తారు దానిని గురించి ఎవ్వరూఏమీ అనకుండానే మరొకరు మరోసూచన చేస్తారు. ఈ విధంగా బృందానికి ఒక

ఆలోచన నచ్చి దానిపైన వారు పని మొదలు పెట్టినాక సాగుతుంది. తోసిపుచ్చిన ఆలోచనలన్నీ కూడా ఒక విధంగా బృందం తీసుకున్న నిర్ణయాల కిందికే వస్తాయి. ఐతే, ఆ ఆలోచనలను తాము సమర్థించరాదని వారు నిర్ణయించినట్టు అన్నమాట. అంటే మొదట ఆలోచన చెప్పిన మనిషి తన మాట 'వమ్ము' పోయిందని 'నీటిలో గులకరాయి' వలె చప్పుడు చేసి 'ప్లాప్' మని మునిగిందని అనుకుంటాడు.

## అధికార నిబంధన ప్రకారం నిర్ణయం

చాలావరకు బృందాలు ఒక అధికారాలున్న వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటారు. అంటే ముందుగానే ఛైర్మను లేక అధికారంలో వున్న వారెవరో నిర్ణయాలు తీసుకుంటారనేది స్పష్టమైవుంటుంది. బృందంలో ఆలోచనలు పుట్టవచ్చు. స్వేచ్ఛగా చర్చించవచ్చుగానీ అవన్నీ విన్నటువంటి ఛైర్మను తాను ఫలానా చేయాలని నిర్ణయించినట్టు చెప్పవచ్చు. ఈ పద్ధతి ఎంతో సమర్ధవంతంగా వుంటుంది. ఐతే అది ఎంతవరకు ఆచరణసాధ్యంగా వుంటుందనేది, అధ్యక్షుడు తగినంత శ్రద్ధగా విన్నాడా లేదా, సరైన సమాచారాన్ని పొంది దాని ఆధారంగా నిర్ణయం తీసుకుంటున్నాడా అనే సంగతి ఆధారపడివుంటుంది. ఇంతేకాకుండా, బృందం తదుపరి దశకు చేరుకొనడం లేదా నిర్ణయాలను అమలు పరచడం వరకు వచ్చేసరికి అధికారిక పద్ధతులవల్ల బృందం ప్రమేయం అత్యల్ప స్థాయిలో వుంటుంది. ఆ విధంగా బృందం నిర్ణయాన్ని అమలు జరపడంలో ఉన్న శక్తివంతమైన లక్షణం వీగిపోతుంది.

## అల్పసంఖ్యాకుల నిర్ణయం

ఏదో ఒక నిర్ణయం విషయంలో తమను పక్కదారిలో వుంచేస్తున్నట్టుగా అనిపిస్తుందని, బృందంలోని సభ్యులు చేసే అతి సామాన్యమైన ఫిర్యాదుల్లో ఒకటి, ఈ భావం ఎందుకు వస్తుందంటే బృందంలోని ఒకరో, ఇద్దరో, ముగ్గురో ఒక చర్యకు దారితీసేట్లు తమ ఆలోచనలను కొన్ని పక్కటెత్తుల ద్వారా చొప్పిస్తే అవే నిర్ణయాలుగా చెలామణి ఔతాయి. అవి అధిక సంఖ్యాకుల ఆమోదాన్ని పొందినవి కావు. అల్పసంఖ్యాకుల పెత్తనం సామాన్యంగా ఎలా వుంటుందంటే ఇద్దరో అంతకంటే ఎక్కువమందో సభ్యులు ఏ పని చేయాలన్న విషయంలో

త్వరగా, బలంగా ఒక అంగీకారానికి వచ్చేస్తారు. వీరు మొత్తం బృందంపైన "ఎవరైనా అభ్యంతరం చెబుతున్నారా?" ఒక ప్రశ్నను విసరి, ఒకటి రెండు సెకన్లలోగా ఎవరూ నోరెత్తకపోతే, "సరే, ముందుకు సాగుదాం" అంటూ ముందుకే నడుస్తారు. మౌనం అంటే అంగీకారమనే ఉచ్చు ఇక్కడ కూడా బిగిసి పోతుంది.

## అధిక సంఖ్యాకుల నిర్ణయ పద్ధతి : ఓటింగు లేక పోలింగు

మనకు సామాన్యంగా తెలిసిన ఇతర నిర్ణాయక పద్ధతుల విషయానికొద్దాం. ఈ పద్ధతి ఏ బృందం విషయంలోనైనా వర్తిస్తుందని మనం అంగీకరిస్తాం. ఎందుకంటే ఇది మన రాజకీయ విధానం గనుక. కొంతసేపు చర్చసాగాక, ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పోలింగు ద్వారా తెలిసికొని, అత్యధికులు ఒక ఆలోచనను సమర్థిస్తే అదే ఆ బృందం వారి నిర్ణయంగా తీసుకుంటాం. మరో పద్ధతి మరింత వ్యవహారికం. ఒకటి రెండు ప్రత్యామ్నాయాలు చెప్పి వాటికి అనుకూలంగాను, ప్రతికూలంగాను ఓట్లు వేయమని లేదా తటస్థంగా వదలివేయమని ప్రకటించడం.

## ఏకాభిప్రాయంద్వారా నిర్ణయం

అన్నిటికంటే బృందాల చర్చల్లో ఉపయుక్తమైనదీ, సమయం అవసరమైనదీ అయిన పద్ధతి నలుగురి ఆమోదాన్ని పొందడం. ఈ విధానం ఎలా పనిచేస్తుందని చూస్తే అధిక సంఖ్యాకులు సమర్థించే నిర్ణయాన్ని స్పష్టంగా అర్థం చేసికొని సమర్థించగలిగి వుండి కూడా స్వీకరించని సభ్యులు ఈ కోవలో చేరుతారని నిర్వచించవచ్చు. ఇదొక మానసిక స్థితి.

## సర్వజన సమ్మతమైన నిర్ణయం

హేతుబద్ధంగా చూస్తే అతి నిర్దుష్టమైన పద్ధతి ప్రతి ఒక్కరూ చేపట్టవలసిన చర్యల గురించి ఖచ్చితంగా అంగీకరించటం. కానీ సాధించడానికి ఇది ఏమాత్రం సాధ్యంకాని నిర్ణయ పద్ధతి. కొన్ని రకాలైన కీలకమైన నిర్ణయాలకు ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించడం అవసరమేకానీ అతి ముఖ్యమైన వాటికి

ఏకాభిప్రాయం, అది నిజంగానే ఎక్కువమందికి సమ్మతమైతే అది సరిపోతుంది.

## బృందంలోని సభ్యుల పాత్ర

బృందంలో లెక్కకు మించినన్ని ప్రవర్తనా వ్యత్యాసాలు కనిపించవచ్చు. కొందరు అన్నిటా వ్యవహర్తలుగానే వుండవచ్చు. అంటేవారు చేయవలసిన పని లక్ష్యాలు నిశ్చయించడానికి ప్రయత్నిస్తారు. ఆ పనికి అవసరమైన సమాచారాన్ని ఒక పద్ధతిలో అమరుస్తారు. బృందం యావత్తూ కలసి పూర్తిచేయవలసిన పనిని ముందుకు తోయాలని చూస్తారు. దీనిని 'లక్ష్య సాధన మొగ్గుగా' గల పాత్ర ప్రవర్తన సాధారణంగా పేర్కొంటారు. బృందంలో ఐకమత్యం, పొంతనా ఉండేట్లు తమ దృష్టిని నిలపడం, ప్రోత్సాహం కలిగించడం, పరస్పర సంభాషణ పెంపు చేయడం, తగాదాలు మధ్యవర్తిత్వంతో పరిష్కరించడం వంటివి మరొక రకం ప్రవర్తనలా వుంటాయి.

దీనిని పరిపోషక ప్రవర్తనగా పేర్కొంటారు. ఈ ప్రవర్తన ఒక బృందం శక్తి సామర్థ్యాలు, కార్యనిర్వహణ చక్కగా సాగేందుకు ఉపయోగపడగా'లక్ష్యసాధన' గురించి పట్టించుకొనే బృందం సమస్యలను తీర్చడం లేదా తమ జట్టుకు ఇచ్చిన పనిని పూర్తిచేయడం పైననే దృష్టిని నిలుపుతారు.

చిట్టచివరగా మరొక రకమైన వ్యక్తిగత ప్రవర్తన బృందాన్ని గమనించవచ్చు. అది ఏ ఇతర బృందం పనివైపు మొగ్గు చూపకుండా తన సొంత అవసరాలను తీర్చుకొనడంవైపు మళ్ళివుంటుంది. బృందం చేస్తున్న పనికి సంబందించకపోవడమే దీని ప్రత్యేకత. మిగిలినవన్నీ సంబంధం కలిగివుంటాయి. అలాగని భావించవద్దు. ఆ వ్యక్తిగత ప్రవర్తన ముఖ్యంకాదు. అది బృందం చేస్తున్న పనిలో ఏమీ తేడా కలిగించదు. పైన వర్ణించిన మూడురకాల పాత్రలు- లక్ష్యసాధన, పరిపోషకత, వ్యక్తిగత-చాలా బృందాల్లో వుంటాయి. అంతేకాక కొందరు సభ్యులు ఒక్కోరకం పాత్రకు ప్రాధాన్యం ఇస్తూ అందులో నైపుణ్యం చూపిస్తారు. ఇతర సభ్యులు వివిధ రకాల పాత్రలు వహించవచ్చు. ఐనప్పటికీ బృందం తన సంపూర్ణశక్తిని పెంపొందింప చేసుకుంటూ, సమర్థవంతంగా పని చేయాలంటే 'లక్ష్యసాధన','పరిపోషక' పాత్రలను రెండింటిని నిర్వహిస్తూండాలి. వాటిని సమయోచితంగా

నిర్వహించాలి. ఈ విధంగా చూసినప్పుడు ఒక్కొక్కసారి హాస్యం ముఖ్యం కావచ్చు. బృందంలో మాటామాటా పెరిగినప్పుడు, సంఘర్షణ రేకెత్తినప్పుడు సభ్యులందరి దృష్టినీ ధ్యేయంవైపు మళ్ళించాలన్నా, ఏ పనికై వచ్చారో అది మరుగున పడుతుంటే హాస్యం ఉపయోగించవలసి వస్తుంది. వ్యక్తిగతంగా వారు అనుసరిస్తున్న పాత్ర వైఖరిలోని మానసికావేశాలను మనం మార్చలేము, పట్టించుకోకుడా వుండలేము. వాళ్లు వాస్తవంగా బృందానికి పనికి వచ్చేవారైతే వారి ఆవేశకావేశాలను ఎదుర్కొని పరిష్కరించాలి. ముందు అభివర్ణించిన మూడురకాల పాత్రలు కాకుండా మరెన్నో చెప్పుకోవలసిన ప్రత్యేక పాత్రలు వున్నాయి. అవి ఏమిటంటే

'లక్ష్యసాధనకై' మొగ్గు చూపే పాత్ర

ఎ. ప్రేరకుడు కొత్త లక్ష్యాలు, విధానాలు, ప్రత్యక్ష చర్యలను గురించి సూచనలు చేయడంలో ముందుంటాడు. ఒక సమస్యకు వుండే పరిమితులను విశ్లేషించి, బృందం తన పనిని పూర్తి చేయడానికి మునుముందుకు సాగి పోవడంలో సాధనంగా వుపయోగపడతాడు.

బి. సమాచారాన్నిసరిదిద్ది సిద్ధం చేసే వ్యక్తి ఇతరుల సమాచారాన్ని అడిగి తీసుకుని, ఇతరులకు అందించి ఉన్న సమాచారం సరైనదా కాదా అని సరి చూస్తాడు. బృందంలోని సభ్యుల అభిప్రాయాలు, విలువలు వెలికితీసుకురావడానికి ప్రయత్నిస్తాడు. తదుపరి వాటిని లక్ష్య సాధనల్లో చొప్పించగలుగుతాడు.

సి. సంగ్రహకర్త ఉన్న సమాచారాన్ని మరింత సంక్లిష్టమైన రూపంలో వర్గీకరించడానికి అతను బృందానికి సహాయపడతాడు. బృందంలోని వారివద్దవున్న సమాచారాన్ని మరింత అర్థవంతంగా వుండడానికి, వారి ఆలోచనలను స్పష్టం చేస్తూ, విశదీకరిస్తూ కొత్త రూపాల్లో వాటిని పునరుద్ఘాటించి, సంగ్రహపరిచి సంగ్రహకర్తగా సహాయపడగలుగుతాడు. బృందం లక్ష్యాలకు అనుగుణంగా వారి దృక్పథాన్ని మళ్లించడంలో సహాయపడతాడు.

**డి. వెలకట్టేవారు (Evaluator)** బృందం సమర్పించిన అంశాలను ఆచరణీయత, తార్కికత, నైతికత వంటి పరీక్షలకు లోను చేసి చూస్తాడు. బృందం అవసరాలను, లక్ష్యాలను, సంకల్పాలను అవి తీరుస్తున్నవా లేదా అని చూస్తాడు.

### పరిపోషక పాత్ర ప్రవర్తన

**ఎ. ప్రోత్సాహకుడు** ఇతరులు చెప్పేదానితో అంగీకారం తెలుపుతూ, వారి భావాలు ఆమోదిస్తూ వారినుండి తోడ్పాటు పొందడానికి ప్రయత్నిస్తాడు. ఇతరుల పనిని మెచ్చుకుంటూ వారి భావాలను ఆమోదిస్తూ బృందం నిమగ్నతను పెంపొందించడానికి ప్రయత్నిస్తాడు.

**బి. సామరస్యసాధకుడు** అభిప్రాయభేదాలను పరిష్కరించి, తగాదాలను తీరుస్తూ చేసే ప్రయత్నాలకు అతను నాయకత్వం వహిస్తాడు. ఘర్షణలు వచ్చినప్పుడు ఉద్రిక్తతలను సడలిస్తూ ప్రవర్తించాలి.

**సి. సయోధ్య పరిచే మధ్యవర్తి** ఒక సంఘర్షణలో చిక్కుకున్నప్పుడు వారిని సమాధాన పరుస్తూ తన హోదాను మరచి బృందంలో సామరస్యం నిలపడానికి సాధారణంగా లొంగిపోతుంటారు.

**డి. పహారాదారు / త్వర పెట్టువాడు** సమాచార ప్రసరణను అతను సులభతరం చేస్తాడు సభ్యులు పాల్గొనేటట్లు చేయడంగానీ నిరోధించడంగానీ అతని ప్రవర్తన ద్వారా సాధ్యమౌతుంది.

సంగ్రహంగా చెప్పాలంటే, బృందం స్వభావం, వారి చైతన్య ధోరణులను ఎంత చక్కగా పరిశీలించి అర్థంచేసుకోగలిగితే, మేనేజరుకి అంతగా ఎనలేని మేలు జరుగుతుంది. ఈ ఎరుక అతనికి ఘర్షణలకు దారితీసే కారణాలు పసిగట్టడంలో ఉపయోగపడుతుంది. బృందం నిర్ణయానికి రాగల సహాయసహకారాలు, బృందం సభ్యులను ప్రభావితం చేయడానికి అవలంభించవలసిన వ్యూహాలు కూడా అతనికి తెలుస్తాయి. నాయకత్వ పోకడలు, భావ ప్రసరణ పద్ధతులు, నిర్ణాయక విధానాలు, పాత్రనిర్వహణలు

వంటి విషయాలను గురించిన పరిజ్ఞానం వుండడంవల్ల అజమాయిషీ పనిని మెరుగుగా నిర్వహించడానికి అవసరమైన సమాచారం లభిస్తుంది.

(ఆధారం ఫెడరిక్.ఈ.ఫించ్ మొదలగువారు 'మేనేజింగ్ ఫర్ ఆర్గనైజేషనల్ ఎఫక్టివ్‌నెస్: ఎన్ ఎక్స్‌పెరిమెంటల్ ఎప్రోచ్' మెక్‌గ్రాహిల్, 1976)

శ్లో|| అమంత్రం అక్షరం నాస్తి
నాస్తి మూలో అనౌషధం |
అయోగ్యో పూరుషో నాస్తి
యోజకస్తత్ర దుర్లభః ||

# ఇతివృత్తం - 2

2.1 బాలకార్మిక సమస్యకు భావసౌష్టవం కల్పించడం

2.2 సమస్య పరిమాణం

2.3 బాలకార్మిక సమస్య : రూపాంతరాలు, కారణాలు

2.4 బాలకార్మిక సమస్య - పర్యవసానాలు

## 2.1 బాలకార్మిక సమస్యకు భావ సౌష్టవం కల్పించడం

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన క్రమంలో కృషి చేస్తున్న సామాజిక కార్యకర్త ఎవరైనా, బాలకార్మిక వ్యవస్థ, దానికి సంబంధించిన వివిధ సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వుండాలి.

### సమావేశం లక్ష్యాలు :

బాలుడు/బాలిక, బాలల చేత పని, బాలకార్మిక వ్యవస్థ అనే పదాలకు వివిధ జాతీయ, అంతర్జాతీయ చట్టాల నిర్వచనాలను చర్చించడం.

బాలకార్మిక సమస్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి అర్థం చేసుకోవడం.

### విధానం :

- శిక్షణనిచ్చేవారు చొరవ తీసుకుని ప్రారంభించే చర్చద్వారా ఈ సమావేశంలో అభ్యాసం జరుగుతుంది.
- బాలలు, బాలకార్మికులు అనే పదాలకు తమ స్వంత నిర్వచనాలను వివరించేలా శిక్షణనిచ్చేవారు సభ్యులను ప్రోత్సహిస్తారు.
- ఈ పై ప్రక్రియలనుంచి ఆవిర్భవించే ముఖ్యమైన అంశాలను సక్రమంగా నమోదు చేసి, మళ్ళీ చర్చ ప్రారంభించేందుకు ఉపయోగించాలి.
- అప్పుడు శిక్షణనిచ్చేవారు వివిధ జాతీయ, అంతర్జతీయ చట్టాలు, ఒప్పందాల్లో పేర్కొన్న వివిధ నిర్వచనాలను వివరిస్తారు.
- ఆ తర్వాత, వివిధ నిర్వచనాల ఆధారంగా చర్చ ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికవ్యవస్థ నిర్మూలనకు జరిపే పోరాటంలో వాటి ఉపయోగంగురించి చర్చించాలి.

### బాలకార్మికసమస్య నిర్వచనం

ఇంట్లో పనిలో సహాయం, గృహరంగంలో పరిశ్రమ లేదా పొలంలో పనినుంచి వేతనాలకోసం చేసే పనివరకు వివిధ కార్యకలాపాల్లో పిల్లలను నియోగిస్తారు.

బాలకార్మిక సమస్యకు, బాలల సామాజికరణ ప్రక్రియలో సహజంగా భాగమైన కార్యకలాపాలకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలి. సహజ సామాజీకరణ ప్రక్రియలోనైతే పిల్లలు తమకు ఇచ్చిన పరిమితమైన పనులను, బాల్యంలో ఇతర కార్యకలాపాల్లో కలిపి చేస్తారు.

పిల్లల సామాజిక, విద్యా జీవితాలు నిర్లక్ష్యానికి గురికాగా, పని అనేది భరించరాని బరువుగా ప్రమాదంగా పరిణమించవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, పని పెనుభూతమై, పిల్లలకు అతిశ్రమ కలిగించి, వారు ఆరోగ్యంగా పెరిగేందుకు, మంచి భవిష్యత్తు కలిగివుండేందుకు అవకాశాలను దెబ్బదీస్తుంది. ఈ స్థితిలోనే పిల్లలపని దోపిడీగా, దాడిగా పరిణమిస్తుంది. మరోవిధంగా చెప్పాలంటే, విద్య, ఆటలు, విశ్రాంతికి, మానసిక, శారీరక, ఆధ్యాత్మిక, మేధాపరమైన పెరుగుదలకూ సంబంధించిన పిల్లల హక్కులను కాలరాసేదే బాలకార్మిక సమస్య.

బాలకార్మిక సమస్యను అర్థంచేసుకునేందుకు ఇది స్థూలప్రాతిపదిక కాగా, అవసరాన్ని బట్టి బాలకార్మిక సమస్యకు వివిధ నిర్వచనాలు మారుతుంటాయి. బాలకార్మిక సమస్య, బాలల పనికి మధ్యతేడా వున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న పిల్లల సంఖ్య సమస్యను బాలకార్మిక ప్రాధాన్యతాంశంగా పరిగణించడం అనివార్యమని సూచిస్తోంది.

## నిర్వచనాలు

"వేతనం సంపాదించడమనే వ్యవహారం లేదా సంపాదనలో పాలు పంచుకోవడం లేదా కుటుంబ పోషణ అనేవాటికి, పిల్లల ఎదుగుదల, చదువు అనే వాటికి మధ్య ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంఘర్షణ వచ్చినప్పుడు కలిగే ఫలితము బాలకార్మిక వ్యవస్థ (సాంఘిక శాస్త్ర ఎన్‌సైక్లోపీడియా)

"పిల్లలు పరిపక్వత పొందక మునుపే పెద్దలవలె జీవించడం, ఎక్కువ గంటలు, తక్కువ వేతనాలతో తమ శారీరక, మానసిక ఆరోగ్యాలకు భంగం కలిగించే పరిసరాలమధ్య పని చేయడం, కొన్ని సార్లు తమ కుటుంబాలనుండి వేరు కావడం మేలైన తమ భవిష్యత్తుకు సావకాశమిచ్చే అర్థవంతమైన విద్య,

శిక్షణావకాశాలను తరచుగా కోల్పోవడం - ఇవన్నీ బాలకార్మికతలో ఇమిడి వున్నాయి." (అంతర్జాతీయ కార్మిక సంస్థ - ఐ.ఎల్.ఓ)

"ఐదు-పదిహేడు సంవత్సరాల మధ్య వయస్కులైన బాలుడు/బాలిక, సాక్ష్యం ఇచ్చినా ఇవ్వకపోయినా పారితోషకం పొందదగిన/ పనిలో వున్నప్పుడు కుటుంబంలోగానీ బయటగానీ రోజులోని ఏ సమయంలోనైనా విరామం లేకుండా వున్నప్పుడు ......"
(మూలం : ఆపరేషన్స్ రిసెర్చ్ గ్రూప్ (ఓ. ఆర్. జి.) బరోడా కార్యస్థానం .
బడిలో లేని పిల్లలందరూ కార్మికులే. బడిలో లేకపోవడమనేదే అతి ప్రమాదకరమైన, దుర్భరమైన పరిస్థితులలో అతి నికృష్టమైన బాలకార్మిక సమస్య గాను, బాలల సమగ్ర వికాసం, అభివృద్ధికి చేటు తీసుకుని రావడంలోను సమానంగా చేయాలి. (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము)

మనదేశంలో 1881 కర్మాగారాల చట్టం, అందులో తర్వాత చేసిన సవరణలతో సహా ప్రారంభమై, దాదాపు అన్ని చట్టాలు, పనిలో నియామకానికి కనీస వయస్సు, వేతనాలు, పనివేళలవంటి యితర అంశాలతో పాటుగా నిర్ధారణగా పేర్కొన్నాయి. కార్మిక కార్యకలాపాలను వర్తించేచట్టాన్ని బట్టి, ఆయా చట్టాలలో వయస్సుని బట్టి బాలకార్మిక సమస్య నిర్వచనం మారుతూ వుంటుంది. కానీ బాలకార్మికులకు సంబంధించిన 1986 బాలకార్మిక నిషేధ, నియంత్రణ చట్టం 14 సంవత్సరాలు పూర్తగాని ఏ వ్యక్తిని గానీ, బాలకార్మికుడు గానే నిర్వచించింది. ఇది అన్ని తరహాల పిల్లల చాకిరీకి వర్తిస్తుంది.

ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ప్రకటన (1989) అంతర్జాతీయ కార్మిక సంస్థ 182వ మహాసభ, అతి నికృష్టమైన బాలకార్మికరూపాలకు సంబంధించి, 18 సంవత్సరాలు పూర్తికాని వ్యక్తిని బాలకార్మికుడుగా నిర్వచించాయి.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాలకార్మిక సమస్యను ఏ విధంగా నిర్వచించింది?

బడికి వెళ్ళని 5-14 మధ్య వయస్సుగల పిల్లలందరికీ వర్తించే విధంగా విశాల ప్రాతిపాదికపైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరి వున్నది. 5-14 మధ్య వయస్సు గల పిల్లలంతా బడిలో వుండవలసినవారే. బాలల హక్కుల ప్రకటన (29 ఆర్టికలు) ప్రకారం ప్రతిబాలుడు/బాలికకు చదువుకునే హక్కున్నది. తమ విద్యా హక్కును, కోల్పోయిన పిల్లలందరూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 'బాలకార్మికవ్యవస్థ' నిర్వచనం పరిధిలోకి వస్తారు. పిల్లలు బడిలో లేకపోయినట్లయితే అది ప్రమాదకరమైన, దుర్భరమైన పరిస్థితులలో సాగే అతి నికృష్ట బాలకార్మికవ్యవస్థకు, పిల్లల సంపూర్ణ వికాసానికి, అభివృద్ధికి చేటు తేవడంతోనూ సరిసమానంగా భావించాలి. అంతర్జాతీయ నిబంధనలకు సంబంధించి, మనదేశంలో చేసిన నిర్వచనాలలో దానిని అత్యంత విశాలమైనదిగా పరిగణించవచ్చును.

## ఫలితాలు

* బాలుడు / బాలిక, బాలలచేత పని, బాలకార్మిక వ్యవస్థ అనే పదాల పట్ల స్పష్టమైన అవగాహన

* వివిధ పదాల అర్థాన్ని, ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు జరిగే ప్రయత్నాలకు అనువర్తింపచేయడం

## సమర్థతలు

* జాతీయ, అంతర్జాతీయ చట్టాలూ, ఒప్పందాల్లో పేర్కొన్న వివిధ నిర్వచనాలను సంపూర్ణంగా, క్షుణ్ణంగా తెలుసుకోవడం

* భిన్న భావాల్లో, పదాల్లో అర్థాలను సమానంగా ఆకళింపు చేసుకొనే శక్తి

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనాన్ని ఆమోదించే దిశగా చర్చను మళ్ళించగలిగే సామర్థ్యం

## 2.2 బాలకార్మిక సమస్య పరిమాణం

### లక్ష్యం

బాలకార్మిక సమస్య విస్తృతి, విస్తరణ గురించి సమాచారాన్ని

* భౌగోళిక స్థాయి
* జాతీయ స్థాయి
* రాష్ట్రస్థాయి
* జిల్లా స్థాయిల్లో అందించడం

**విధానం :** శిక్షణనిచ్చేవారు చొరవ తీసుకుని ప్రారంభించే చర్చ ద్వారా ఈ సమావేశంలో అభ్యాసం జరుగుతుంది.

* బాలకార్మిక సమస్య ఎంతమేరకు, ఏ స్థలాల్లో చోటు చేసుకుంది అనే విషయమై ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి గురించి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేందుకు శిక్షణనిచ్చేవారు సభ్యులను ప్రోత్సహిస్తారు.

* ఈ విధంగా ఆవిర్భవించిన సమాచారాన్ని నమోదు చేసి, ప్రదర్శించాలి. శిక్షణనిచ్చేవారు అప్పుడు ప్రామాణికమైన అధికారిక అంచనాలనుంచి సమాచారాన్ని అందిస్తారు.

* ఈ రెండు రకాల సమాచారంలో ఏవన్నా వ్యత్యాసాలు వుంటే, వాటి గురించి చర్చించి, సమస్య పరిమాణం గురించి సమిష్టి అవగాహన ఏర్పడేలా ప్రయత్నిస్తారు.

### ఫలితాలు:

* బాలకార్మిక సమస్య పరిమాణం గురించి స్పష్టమైన అభిప్రాయం
* వివిధ పదాలు, సమస్యలో వివిధ కోణాలను, ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన పోరాటానికి వర్తింపచేయడం


## సామర్థ్యాలు :

* వివిధ అంతర్జాతీయ, జాతీయ చట్టాల్లో వున్న వివిధ పదాలూ, భావాల గురించి క్షుణ్ణమైన పరిజ్ఞానం.

* భిన్నంగా వున్న ఆలోచనాధారాల మధ్య సమన్వయం కూర్చి ఆకళింపు చేసుకునే శక్తి

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నిర్వచనాన్ని ఆమోదించే దిశగా చర్చను మళ్ళించగలిసే సామర్థ్యం


బాలకార్మిక సమస్య
భౌగోళిక పరిస్థితి
(మిలియన్‌లలో)




**ఆధారం: అంతర్జాతీయ కార్మిక సంస్థ, 2002**


## బాలకార్మికుల జనాభా విస్తరణ

5-14 సం॥ మధ్య వయస్సులోని వారు 203.0 మిలియన్లు అందులో



## బాలకార్మిక సమస్య అతి హేయమైన రూపాలు

**భౌగోళిక స్థాయిలో పరిస్థితి (మిలియన్లలో)**




అక్రమంగా పిల్లల అమ్మకం

బలవంతపు, వెట్టి చాకిరీలో పిల్లలు

సాయుధ పోరాటంలో పిల్లలు

వ్యభిచారం, అశ్లీల వ్యాపారాల్లో పిల్లలు

అక్రమ కార్యకలాపాల్లో బాలలు


## భారతదేశంలో బాలకార్మికులు అధికంగా గల రాష్ట్రాలు

| రాష్ట్రం | శాతం |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 14.5 |
| ఉత్తర్ ప్రదేశ్ | 12.5 |
| మధ్యప్రదేశ్ | 12.0 |
| మహారాష్ట్ర | 9.5 |
| కర్ణాటక | 8.7 |
| బీహార్ | 8.3 |
| రాజస్థాన్ | 6.9 |
| పశ్చిమ బెంగాల్ | 6.3 |
| తమిళనాడు | 5.1 |
| గుజరాత్ | 4.6 |
| ఒరిస్సా | 4.0 |

ఆధారం: 1991 జనాభా లెక్కలు

## భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాలలో బాల కార్మికుల విస్తరణ

### మొత్తం పిల్లలతో పోలిస్తే పని చేసే బాలల (5-14) నిష్పత్తి




ఆధారం జనాభా లెక్కలు - 1991

## ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో మొత్తం పిల్లల్లో బాలకార్మికుల శాతం

| బాలకార్మిక సమస్య స్థాయిని బట్టి రాష్ట్రాల జాబితా | జిల్లాలు | మొత్తం పిల్లల సంఖ్య (5- 14) | మొత్తం బాలకార్మికుల సంఖ్య (5- 14) | బాలకార్మిక జనాభాశాతం |
|---|---|---|---|---|
| 1. | మహబూబ్‌నగర్ | 851059 | 124617 | 14.6 |
| 2. | కర్నూలు | 797313 | 112037 | 14.1 |
| 3. | విజయనగరం | 499201 | 62627 | 12.5 |
| 4. | గుంటూరు | 990160 | 118275 | 11.9 |
| 5. | కరీంనగర్ | 745825 | 87563 | 11.7 |
| 6. | ఖమ్మం | 587129 | 67015 | 11.4 |
| 7. | నిజామాబాద్ | 513061 | 58184 | 11.3 |
| 8. | అనంతపూర్ | 824068 | 92255 | 11.2 |
| 9. | మెదక్ | 594926 | 65000 | 10.9 |
| 10. | శ్రీకాకుళం | 556035 | 59955 | 10.8 |
| 11. | ప్రకాశం | 701121 | 73920 | 10.5 |
| 12. | వరంగల్ | 722125 | 75090 | 10.4 |
| 13. | నల్గొండ | 737027 | 74410 | 10.1 |
| 14. | ఆదిలాబాద్ | 560019 | 55253 | 9.9 |
| 15. | పశ్చిమగోదావరి | 848504 | 83397 | 9.8 |
| 16. | కృష్ణా | 881895 | 81247 | 9.2 |
| 17. | నెల్లూరు | 563664 | 51443 | 9.1 |
| 18. | విశాఖపట్టణం | 784831 | 70130 | 8.9 |
| 19. | చిత్తూరు | 755612 | 62730 | 8.3 |
| 20. | కడప | 557337 | 43762 | 7.9 |
| 21. | తూర్పుగోదావరి | 1122556 | 75970 | 6.8 |
| 22. | హైదరాబాదు | 791448 | 14930 | 1.9 |
| | ఆంధ్రప్రదేశ్ మొత్తం | 16655656 | 1661940 | 10.0 |

(ఆధారం: 1991 జనాభా లెక్కలు)

## 1991లో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం బాలకార్మికుల్లో జిల్లావారీ జాబితా

| వ.సం | రాష్ట్రం/జిల్లాలు | మొత్తం బాలకార్మికులు | శాతం |
|---|---|---|---|
| | ఆంధ్రప్రదేశ్ | 1,661,940 | 100.00 |
| 1 | శ్రీకాకుళం | 59,955 | 3.61 |
| 2 | విజయనగరం | 62,627 | 3.77 |
| 3 | విశాఖపట్నం | 70,130 | 4.22 |
| 4 | తూర్పుగోదావరి | 75,970 | 4.57 |
| 5 | పశ్చిమగోదావరి | 83,397 | 5.02 |
| 6 | కృష్ణా | 81,247 | 4.89 |
| 7 | గుంటూరు | 1,18,275 | 7.12 |
| 8 | ప్రకాశం | 73,920 | 4.45 |
| 9 | నెల్లూరు | 51,443 | 3.10 |
| 10 | చిత్తూరు | 62,730 | 3.77 |
| 11 | కడప | 43,762 | 2.63 |
| 12 | అనంతపూర్ | 92,255 | 5.55 |
| 13 | కర్నూల్ | 1,12,037 | 6.74 |
| 14 | మహబూబ్‌నగర్ | 1,24,617 | 7.50 |
| 15 | రంగారెడ్డి | 52,160 | 3.14 |
| 16 | హైదరాబాద్ | 14,930 | 0.90 |
| 17 | మెదక్ | 65,000 | 3.91 |
| 18 | నిజామాబాద్ | 58,184 | 3.50 |
| 19 | ఆదిలాబాద్ | 55,253 | 3.32 |
| 20 | కరీంనగర్ | 87,563 | 5.27 |
| 21 | వరంగల్ | 75,090 | 4.52 |
| 22 | ఖమ్మం | 67,015 | 4.03 |
| 23 | నల్గొండ | 74,410 | 4.48 |

**(ఆధారం: జనాభా లెక్కల రిజిస్ట్రార్ జనరల్ : భారతదేశంలో పనిచేస్తున్న పిల్లలు-1991 జనాభా లెక్కల విశ్లేషణ, న్యూఢిల్లీ, 1998)**

## ఆంధ్రప్రదేశ్‌లో బడికి వెళ్ళే పిల్లలు / వెళ్ళని పిల్లలు (5-14)

| వ. సం | జిల్లా పేరు | మండలాల సంఖ్య | 5-14 వయసుల్లో మొత్తం పిల్లలు | బడికి వెళ్ళే పిల్లలు (5-14) | బడికి వెళ్ళని పిల్లలు (5-14) | క్రమం తప్పి వెళ్ళే పిల్లలు | మొత్తం పిల్లలు (బడికి వెళ్ళనివారు) |
|---|---|---|---|---|---|---|---|
| | డిపిఇపి I జిల్లాలు | | | | | | |
| 1 | విజయనగరం | 34 | 423736 | 368652 | 55084 | 34709 | 89793 |
| 2 | నెల్లూరు | 46 | 369634 | 271852 | 97782 | 28596 | 126378 |
| 3 | కర్నూలు | 54 | 684497 | 557544 | 126953 | 120284 | 247237 |
| 4 | కరీంనగర్ | 58 | 659695 | 598320 | 61375 | 38150 | 99525 |
| 5 | వరంగల్ | 51 | 632255 | 552885 | 79370 | 45954 | 125324 |
| | మొత్తం | 243 | 2769817 | 2349253 | 420564 | 267693 | 688257 |
| | డిపెప్ II జిల్లాలు | | | | | | |
| 6 | శ్రీకాకుళం | 38 | 487788 | 424290 | 63498 | 14877 | 78375 |
| 7 | విశాఖపట్నం | 42 | 480889 | 399182 | 81707 | 52528 | 134235 |
| 8 | గుంటూరు | 57 | 703708 | 615301 | 88407 | 108170 | 196577 |
| 9 | ప్రకాశం | 56 | 534533 | 476018 | 58515 | 83196 | 141711 |
| 10 | చిత్తూరు | 70 | 677525 | 622558 | 54967 | 16430 | 71397 |
| 11 | కడప | 50 | 477622 | 437368 | 40254 | 28227 | 68481 |
| 12 | అనంతపూర్ | 63 | 601774 | 530915 | 70859 | 28284 | 99143 |
| 13 | మహబూబ్‌నగర్ | 64 | 770874 | 459486 | 311388 | 46894 | 358282 |
| 14 | రంగారెడ్డి | 37 | 692274 | 646796 | 45478 | 40757 | 86235 |
| 15 | మెదక్ | 45 | 563962 | 485725 | 78237 | 34487 | 112724 |
| 16 | నిజామాబాద్ | 38 | 426706 | 368901 | 57805 | 35089 | 92894 |
| 17 | ఆదిలాబాద్ | 52 | 485075 | 426758 | 58317 | 35065 | 93382 |
| 18 | ఖమ్మం | 48 | 490378 | 411787 | 78591 | 33328 | 111919 |
| 19 | నల్గొండ | 59 | 643417 | 555279 | 88138 | 54073 | 142211 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | మొత్తం | 719 | 8036525 | 6860364 | 1176161 | 611405 | 1787566 |
| | జిల్లాలు | | | | | | |
| 20 | తూర్పుగోదావరి | 59 | 910131 | 859821 | 50310 | 141989 | 192299 |
| 21 | పశ్చిమగోదావరి | 49 | 669675 | 601495 | 68180 | 66165 | 134345 |
| 22 | కృష్ణా | 50 | 677705 | 610224 | 67481 | 27489 | 94970 |
| 23 | హైదరాబాద్ | 16 | 1042876 | 866895 | 175981 | 95358 | 271339 |
| | | 174 | 3300387 | 2938435 | 361952 | 331001 | 692953 |
| | మొత్తం | 1136 | 14106729 | 12148052 | 1958677 | 1210099 | 3168776 |

(ఆధారం: విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2001)

*శైశవేభ్యస్త విద్యానామ్*
*- బాల్యంలో చదువుకోవాలి*
*-మహాకవి కాళిదాసు*

## 2.3 బాలకార్మికసమస్య : రూపాలు, కారణాలు

బాలకార్మిక సమస్యనుసమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, బాలకార్మిక సమస్యలో వివిధ రూపాంతరాలు, వాటి కారణాలు తెలుసుకోవడం అవసరం.

ఆ ప్రకారం, ఈ సమావేశంలో:

* బాలకార్మికసమస్య రూపాంతరాలు, కారణాలను గురించి పరిజ్ఞానం, అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా నిర్ణయించారు.

### విధానం

* ఈ సమావేశంలో, శిక్షణనిచ్చేవారు చొరవ తీసుకుని పెద్ద బృందానికీ, చిన్న బృందానికీ చర్చలు ప్రారంభించడం ద్వారా అభ్యాసం జరుగుతుంది.
* బాలకార్మికసమస్యకు ఉన్న వివిధ రూపాల గురించి తమ పరిజ్ఞానాన్ని, అవగాహనను ఇతరులతో పంచుకునేలా శిక్షణనిచ్చేవారు ప్రోత్సహిస్తారు.
* ఈ చర్చద్వారా వెలికి వచ్చిన వివిధ రకాల బాలకార్మికసమస్య గురించి శిక్షణనిచ్చేవారు బోర్డుపై వ్రాస్తారు.
* బాలకార్మికసమస్యకు దారి తీసే వివిధ కారణాలపై చర్చించేందుకు చిన్న బృందాలను ఏర్పాటు చేస్తారు.
* సాధారణ, సమిష్టి అవగాహన ఆధారంగా ప్రతి చిన్న బృందం వివిధ రకాల బాలకార్మికసమస్యకు కారణాలగురించి చర్చిస్తుంది.
* ప్రతి చిన్న బృందంలో నిర్ధారించిన కారణాల గురించి ఆ బృందం ప్రతినిధి వివరిస్తాడు - వీటిపై పెద్ద బృందంలో చర్చ జరుగుతుంది.

### ఫలితం

బాలకార్మిక సమస్య రూపాలు, కారణాల గురించి స్పష్టమైన అవగాహన

## సమర్థతలు

* లోతైన విషయ పరిజ్ఞానం
* వివిధ రకాల బాలకార్మిక సమస్యలలో భేధాలను గుర్తించగలిగి, వాటిని కారణాలతో ముడిపెట్టి చూడగల శక్తి.

## బాలకార్మిక సమస్య రూపాంతరాలు

వారు చేసే పని స్వభావాన్ని బట్టి బాలలు పనిచేసే చోట్ల పరిస్థితులు మారుతూ వుంటాయి. పనుల్లో ఉన్న పిల్లలను స్థూలంగా ఇలా వర్గీకరించవచ్చు.

* కుటుంబానికి చెందిన స్వంత పొలాల్లో తల్లిదండ్రులతో కలసి పనిచేసే బాలల విషయంలో శ్రమ దోపిడీకి అవకాశాలు తక్కువే, కానీ చదువుకోవడం తదితర విషయాల్లో పిల్లలు తమ హక్కుల్ని కోల్పోవచ్చు. ఐతే, చిన్న కమతాలున్న ఇళ్ళలో ఆర్థిక సమస్యల / సంక్షోభం కారణంగా కుటుంబానికి చెందిన పొలాల్లో పని చేసే పిల్లల పరిస్థితులు మునుపటివలె లేవు. భుక్తికోసమే వ్యవసాయం చేసే రోజుల్లో పిల్లల మీద వత్తిడి వుండేది కాదు. కాని ఇప్పటి రోజుల్లో చిన్న కారు రైతుల మీద పడుతున్న విపరీతమైన ఆర్థిక వత్తిడుల వల్ల (మార్కెట్ అనుకూల వ్యవసాయం అంతకంతకూ ఎక్కువవుతుండడం వల్ల) బాలలపై వత్తిడి తీవ్రతరమైపోతోంది. సకాలంలో వర్షాలు కురవకపోయినా, ఆర్థిక సంక్షోభం ఏర్పడినా దారుణంగా దెబ్బతినేది వ్యవసాయదారుల్లోని నిరుపేద వర్గాలేనన్నది అందరికీ తెలిసినదే. అందువల్ల ఆ వర్గాలకు చెందిన పిల్లలు కూడా బాగా నష్టపోతున్నారు.

* వ్యవసాయరంగంలో ఇతరుల వద్ద వెట్టిచాకిరీ చేస్తున్న పిల్లలు కూలి ముట్టినా ముట్టకపోయినా రోజులో ఎన్నో గంటలు పని చేయవలసి వుంటుంది. స్వేచ్ఛవుండదు. ఆడుకునేందుకు, విశ్రాంతికి, చదువుకునేందుకు వారికి ఏ హక్కులు వుండవు. (జీతగాళ్ళు, గాసగాళ్ళు)

* ఇళ్ళలోనే జరిగే ఉత్పాదనా కార్యక్రమాల్లో పనిచేసే పిల్లలు (అంటే బీడీల తయారీ, తివాసీల నేత, రత్నాలకు సానపెట్టే పని వగైరా). ఇలాంటి గృహ

పరిశ్రమల్లో తమ ప్రాథమిక హక్కుల్ని కూడా వదులుకుని, కుటుంబ సభ్యుల్లో ఒకరుగా పనిచేసే పిల్లలు ఎన్నో రకాలుగా తీవ్ర నష్టాలకు గురవుతారు. అంతేకాక అటువంటి గృహ / కుటీర ఉత్పాదన కార్యకలాపాల్లో పని చేసే పిల్లలు వెట్టి చాకిరీకి గురయ్యే అవకాశం వుంది.

* ప్రమాదకరమైన పనుల్లో పనిచేస్తున్న పిల్లలు తక్కువ జీతాలకే పని చేస్తుంటారు. చాలా సందర్భాల్లో ఆ జీతాలను వారి తల్లిదండ్రులకో, కాంట్రాక్టర్లకో చెల్లిస్తూవుంటారు. ఒక ప్రక్క చదువుకునేందుకు అభివృద్ధికి సంబంధించిన హక్కుల్ని కోల్పోవడమేకాక, ఇలాంటి పనుల్లో బాలలు ఎన్నో ఆరోగ్య సమస్యలకు గురవుతారు. (తాళాల పరిశ్రమ, గాజు పరిశ్రమ వగైరా)

* ఉన్న ఊరికి, తల్లిదండ్రులకు దూరంగా వేరోచోట పనిచేసే పిల్లల ఆలనా పాలనా చూసే వారు లేక, శారీరకంగానూ, లైంగికంగానూ వేధింపులకు గురవుతూ వుంటారు. తక్కువ వేతనాలకే అనేక గంటల పాటు పని చేస్తూంటారు. (ఇళ్ళలో పనివారు)

* నియత / సామాన్య ఉత్పాదక రంగంలో బాలకార్మికులు (వ్యవస్థీకృతమైన కర్మాగారాల వంటి వాటిలో ఉత్పాదన) ఈ ప్రాంతంలో అరుదుగా కనిపిస్తారు. వారి సంఖ్య 10 శాతం మించదు. అనియత ఉత్పాదనారంగాల్లోనే (వికేంద్రీకరించిన యూనిట్లు) పిల్లలు అధిక సంఖ్యలో పని చేయడం కనిపిస్తుంది.

# బాలకార్మిక సమస్య  వివిధ రూపాలు

## వ్యవసాయరంగం

గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలను వ్యవసాయంలోనూ, అనుబంధ కార్యకలాపాల్లో వ్యక్తిగత కార్మికులు గానో, కుటుంబ శ్రమలో భాగంగానో నియమిస్తుంటారు. వేతనాలు వుండీ, లేక వారు :

* వలస కూలీలు *అదృశ్య శ్రామికులు * వెట్టిచాకిరీలో పని చేస్తుంటారు.

## ఉత్పత్తి రంగం

ఇంట్లోనే చేపట్టే వివిధ ఉత్పాదక ప్రక్రియల్లో పిల్లలను నియోగిస్తుంటారు. ఇత్తడి సామాన్లు, తాళాలు, అగ్గిపెట్టెలు, టపాసుల తయారీ, వజ్రం కోత, మణులను సానపెట్టడం, గాజు వస్తువుల తయారీ, తివాచీలు, పలకల తయారీ మొదలైన పనుల్లో పిల్లలు చాలాసార్లు అతి హేయమైన పరిస్థితుల్లో, దోపిడీకి గురవుతుంటారు. వారు :

* వలస కూలీలు *అదృశ్య శ్రామికులు *వేతనాలపై కూలీలు

* స్వయం ఉపాధి కల్పించుకున్న కార్మికులుగా పనిచేస్తుంటారు.

## సేవారంగం

*స్వయంగా ఉపాధి కల్పించుకొన్న పనివారు * అదృశ్య శ్రామికులు

*వేతనాలు ఇచ్చే పని

పిల్లలు కుటుంబ శ్రమలో భాగంగా, వేతనం గడించే వారిగా, కొన్ని సార్లు వలస కూలీలుగా పని చేస్తుంటారు. చాలా సార్లు, వారు వెట్టి చాకిరీలో బందీలైపోయి, కనిపించకుండా వుండిపోతుంటారు. ఆర్థిక వ్యవస్థలోని మూడురంగాల్లో - వ్యవసాయ, ఉత్పత్తి, సేవా రంగాల్లో - ఈ బాలశ్రామికులు కనిపిస్తారు.

## అదృశ్య కార్మికులు

- పిల్లలు అసంఘటిత లేక అవ్యవస్థీకృత రంగాల్లో పనిచేస్తారు.
- వారు చట్టాల పరిధిలోకి రారు
- దేశంలోని మొత్తం బాలకార్మికుల్లో గణనీయమైన శాతంలో వీరు వున్నారు.
- ఈ బాలకార్మికుల్లో అధికశాతం బడికి వెళ్ళరు.

## వలస కూలీలు

- పిల్లలు తమ కుటుంబాలతో కలసి, లేదా తాము ఒక్కరే గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణ ప్రాంతాలకు, చిన్న పట్టణాలు / నగరాల నుంచి పెద్ద నగరాలకు వలస పోతుంటారు.

- మెరుగైన ఉపాధి అవకాశాల కోసం లేదా వెట్టి చాకిరీనుంచి తప్పించుకునేందుకు వలస పోతారు.

## వెట్టి చాకిరీలో పిల్లలు

- అప్పులు, చెల్లింపుల బదులుగా తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలను యజమానులకు అప్పగిస్తారు.
- అప్పులపై వడ్డీ రేట్లు మరీ అధికంగా వుండి, చెల్లించవలసిన మొత్తం ప్రతి ఏడు పేరుకుపోయి, అప్పు తీర్చడం దాదాపు అసాధ్యమైపోతుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికులు ఉన్న రంగాలు

1. వ్యవసాయం
2. వ్యవసాయ కూలీలు
3. పశువుల కాపరులు
4. ఆడపిల్ల ఇంట్లో తోబుట్టువుల సంరక్షణ
5. గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్ల
6. జీడిపప్పుల తయారీ
7. రాళ్ళు కొట్టడం
8. చిన్న టీ దుకాణాలు
9. రహదారుల పక్కన దుకాణాలు
10. మద్యం దుకాణాలు
11. చిన్న హోటళ్ళలో పారిశుధ్య పని
12. స్కూటర్ మరమ్మత్తు
13. మోటార్ వాహన పరిశ్రమలో వెల్డింగ్ మొ॥ చిన్న పనులు
14. రిట్రేడింగ్ పని
15. సంకర పత్తి పెంపకం కేంద్రాలు
16. ఇంట్లో ఆడపిల్లలు పని వాళ్ళుగా
17. అటవీ ఉత్పత్తులు సేకరించే గిరిజన బాలలు
18. చిన్న దుకాణాల్లో సహాయకులు
19. రొయ్యల పరిశ్రమ
20. ఇంటి కప్పు పెంకుల పరిశ్రమ
21. ఇటుకల తయారీ
22. వాహనాల గ్యారేజీ
23. పత్తి గింజలు తీయడం
24. సున్నపు బట్టీలు
25. పొగాకు వర్గీకరణం
26. పత్తి కోయడం
27. పలక క్వారీలు

28. భవన నిర్మాణం
29. రోడ్ల నిర్మాణం
30. నూలు నేత
31. స్పిన్నింగ్ మిల్లులు
32. బీడీ పరిశ్రమ
33. గనులు
34. పట్టుదారాలు చుట్టడం, నేత
35. నదీ గర్భంనుంచి ఇసుక వెలికితీత
36. చేపలు పట్టడం
37. పత్తి గింజల తయారీ కర్మాగారాలు
38. పత్తి గింజల పెంపకంలో ఆడపిల్లలు
39. హైదరాబాద్ పాతనగరంలో గాజుల తయారీ
40. ట్యాంకు బండ్‌పై శీతల పానీయాల అమ్మకం
41. వీధి బాలలు
42. చెత్తకాగితాలు ఏరుకునేవారు
43. సెవెన్ సీటర్ ఆటోలు ! ఇతర రవాణా వాహనాల్లో పని

## పిల్లలు కార్మికులుగా ఎందుకు మారుతున్నారు?

బాలకార్మికసమస్యకు కారణాలు అనేకం. పిల్లలను పనులు చేసేందుకు నిర్బంధిస్తున్న సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కారణాలు ఎన్నో వున్నాయి. వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. గిరాకీకి సంబంధించినవి, సరఫరాకు సంబంధించినవి.

సరఫరాకు సంబంధించిన అంశాలు ఎలాంటి పరిస్థితుల్లో కుటుంబాలు పిల్లలను పనిలో పెడుతున్నాయో వివరిస్తాయి.

గిరాకీకి సంబంధించిన అంశాలు యజమానులు పనిలో పెట్టుకునేందుకు పిల్లలనే ఎందుకు ఎంపిక చేసుకుంటారో వివరిస్తాయి.

### సరఫరాకు సంబంధించిన కారణాలు

#### ఆర్థికమైనవి...

* దుర్భలమైన పిల్లల కుటుంబ పరిస్థితులు
* తల్లిదండ్రులకు కనీస వేతనాలైనా లభించకపోవడం
* గ్రామాలలో జీవనోపాధి లభించక, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వలస పోవడం
* పెద్దలలో నిరుద్యోగం
* పిల్లలు వృద్ధాప్యంలో ఆదుకుంటారనే (సామాజిక భద్రత) ఆలోచన వల్ల కుటుంబాలు పెద్దవి కావడం
* కనీస ప్రాథమిక పౌరసేవలుగానీ, ప్రాథమిక శిశు సంరక్షణా సదుపాయాలు కానీ లభించకపోవడం (తేలికగా మంచినీరు దొరికే సౌకర్యం)

### సామాజికమైనవి....

- తల్లిదండ్రుల్లో నిరక్ష్యరాస్యత
- కొన్ని వర్గాల ప్రజల సామాజిక హోదా ఇంకా దిగువ స్థాయిలోనే కొనసాగుతుండడం (బాలకార్మికుల్లో చాలా మంది షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందినవారే)
- 14 సంవత్సరాలు వచ్చేవరకు నిర్బంధ విద్య లేక పోవడం
- విసుగెత్తించే, అనాసక్తికరమైన విద్యాబోధన

### సాంస్కృతికమైనవి.....

- పిల్లలకు కుటుంబంలోని (వృత్తి) నైపుణ్యతలు నేర్పించే సంప్రదాయం
- ఆడపిల్లలు చిన్నతనంనుంచే పనిపాటల్లో నిమగ్నంకావాలని, వారికి చదువు అక్కరలేదని, బాలికల పట్ల సమాజంలో నెలకొని వున్న వైఖరి. (ఆడపిల్ల చదువుకు పెట్టుబడి పెట్టడం, పొరుగువారి పొలానికి నీరు పెట్టడం లాంటిదని గ్రామాల్లో ఒక సామెత వుంది)
- పిల్లలను పనిలో పెట్టడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి తల్లిదండ్రులకు తెలియకపోవడం.

### గిరాకీకి సంబంధించిన కారణాలు

- పిల్లలపై అజమాయిషీ చేయడం తేలికని, వారికి తక్కువ జీతాలు చెల్లించవచ్చునని యజమానులు నైపుణ్యతను అవసరంలేని/తక్కువ నైపుణ్యం సరిపోయే పనుల్లోకి, తక్కువ పరిజ్ఞానంతో జరిగే విసుగెత్తించే పనుల్లోకి పిల్లలను పెట్టుకునేందుకు మొగ్గు చూపుతారు.
- సంస్కృతి పరమైన కట్టుకథలను యజమానులు సృష్టించి వ్యాప్తిచేస్తారు.
- పనిచేయడం వల్ల పిల్లలకు లభించే ఆర్థిక ప్రోత్సాహకాలు
- వయోజనులకు కార్మిక చట్టాలను (కనీస వేతనాలు, వంటి ఇతర చట్టాల కింద లభించే చట్టపరమైన ప్రయోజనాలు) అమలు చేయకపోవడం
- బాలకార్మికసమస్యను నిర్మూలించేందుకు తగినన్ని చట్టపరమైన నిబంధనలు లేకపోవడం, అమలులో యంత్రాంగం తగినంతగా లేకపోవడం

- ప్రభుత్వాధికారుల్లో ఈ విషయంలో చిత్తశుద్ధి కానీ ధృఢ సంకల్పంగానీ లేకపోవడం.

## 2.4 బాలకార్మిక సమస్య - పరిణామాలు

బాలకార్మిక సమస్యవల్ల పిల్లలు, కుటుంబం, సమాజం ఎదుర్కోవలసి వచ్చే ప్రతికూల పరిణామాలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి, సానుభూతి, సంవేదన పెంపొందించడం ఈ సమావేశం లక్ష్యం.

### విధానం

- శిక్షణనిచ్చేవారు చొరవ తీసుకుని ప్రారంభించే చర్చలో సభ్యులు పాల్గొనడం ద్వారా ఈ సమావేశంలో అభ్యాసం జరుగుతుంది.

- పెద్ద బృందంలో సభ్యుల అభిప్రాయాలను, ఊహలను శిక్షణనిచ్చేవారు సేకరిస్తారు.

- ఈ చర్చలో తేలిన అంశాలను శిక్షణనిచ్చేవారు బోర్డుపై రాస్తారు.

- బాలకార్మికసమస్యవల్ల పిల్లలకు, కుటుంబానికీ, సమాజానికీ వాటిల్లే నష్టాల గురించి చర్చించేందుకు చిన్న బృందాల ఏర్పాటు చేస్తారు.

- సమిష్టి అవగాహన ప్రాతిపాదికగా ప్రతి చిన్న బృందం పరిణామాల గురించి చర్చింస్తుంది

- సర్వసభ్య సదస్సులో, ప్రతి బృందంలో జరిగిన చర్చల సారాంశాన్ని, ఆయా బృందాల ప్రతినిధులు వివరిస్తారు.

- చర్చకు వీలు కల్పిస్తూ శిక్షణనిచ్చేవారు , ఆ తర్వాత బాలకార్మిక సమస్యవల్ల పరిణామాలను సమీక్షిస్తారు లేదా సారాంశం చెప్పమని సభ్యుల్లో ఒకరిని కోరతారు.

## ఫలితం

బాలకార్మిక వ్యవస్థ నివారణ, నిర్మూలనకి సంబంధించి సమర్థవంతమైన వ్యూహాల రూపకల్పన చేసే విధంగా సానుభూతిని, ఆలోచనాధోరణిని, ఆందోళన పెంచడం

## సమర్థత

బాలకార్మిక వ్యవస్థ వల్ల జరిగే వివిధ ప్రతికూల పరిణామాలు గురించి సమగ్ర పరిజ్ఞానం, అవగాహన

జగతిపై హితవుగా చరియించువాడే
పగలేక మతిలోన బ్రదికినవాడు
తెగిసకలము నాత్మ తెలిసినవాడే

-అన్నమయ్య

శైశవేభ్యస్త విద్యానామ్
(మహాకవి కాళిదాసు)
బాల్యంలో చదవాలి. చదువుతూ ఎదగాలి.

# ఇతివృత్తం - 3

## బాలకార్మిక వ్యవస్థ - అపోహలు, వాస్తవాలు

# బాలకార్మిక వ్యవస్థ : అపోహలు, వాస్తవాలు

**లక్ష్యాలు** బాలకార్మిక వ్యవస్థను సమర్థించేందుకు, వ్యవస్థ శాశ్వతంగా కొనసాగేలా చూసేందుకు అనేక అపోహలను సృష్టించి, ప్రచారంలో పెట్టారు. ఈ అసత్యాలు, వాస్తవాలను మరుగున పడవేసి, బాలకార్మిక సమస్య నివారణ, నిర్మూలనకు జరిపే ప్రయత్నాలను ఆటంక పరచి, నిర్వీర్యం చేస్తున్నాయి. ఈ సమస్యను సరైన దృక్పథంతో అర్థంచేసుకొని సామాజిక కార్యకర్తలు విశ్వాసం, ధృఢ నిశ్చయంతో పోరాటం జరిపేందుకు ఈ అపోహలను తొలగించడం ఎంతో ముఖ్యం.

ఆ ప్రకారమే ఈ సమావేశంలో అపోహలను తొలగించి, వాస్తవాలను వెలుగు తీసుకురావడంపై దృష్టి కేంద్రీకరించాలి.

**విధానం**

* ఈ సమావేశం లక్ష్యాలను సాధించేందుకు సమిష్టి కార్యక్రమ పద్ధతిని అవలంబించాలి
* అంతకు ముందు రోజు ఇచ్చిన నియమిత కార్యాలను, అభ్యాసాలను, చర్చ ప్రారంభించేందుకు, చిన్న బృందాల విభజనకు ప్రాతిపదికగా వాడాలి.
* బాలకార్మిక సమస్యకు సంబంధించి అపోహలనీ, వాస్తవాలనీ సభ్యులు తమ అభ్యాసాల్లో గుర్తించిన వాటినీ నమోదు చేయాలి.
* నలుగురు లేదా అయిదుగురు సభ్యులతో చిన్న బృందాలు ఏర్పాటు చేయాలి. ఉత్సాహంగా, ప్రబలంగా చర్చ జరిగేందుకు అనువుగా, భిన్నాభిప్రాయాలు వున్న సభ్యులు ప్రతి బృందంలో వుండేలా చూసుకోవాలి.
* చర్చించేందుకు, అపోహలు, వాస్తవాల గురించి అంగీకారానికి వచ్చేందుకు బృందాలకు 30 నిమిషాలు సమయం ఇవ్వాలి.

* ప్రతి బృందంలో ప్రతినిధి, తమ బృందం అభిప్రాయాలను పెద్ద బృందానికి వివరిస్తాడు
* అపోహలను వాస్తవాలుగా సభ్యులు భావించిన / పొరబడిన పక్షంలో శిక్షణనిచ్చేవారు, వివిధ శాస్త్రీయ అధ్యయనాలనుంచి సంగ్రహించిన అంకెలు, వాస్తవాలతో వారి అపోహలను తొలగించాలి.

ఫలితం

బాలకార్మిక వ్యవస్థ గురించి సభ్యుల్లో వున్న అపోహలను తొలగించి, వాస్తవాలను తెలియచెప్పడం

**సామర్థ్యాలు**

బాలకార్మిక వ్యవస్థ వాస్తవాలకు సంబంధించి ప్రామాణికమైన సంఖ్యలు, గణాంకాల పరిజ్ఞానం

* అపోహలు తొలగించగలిగే సమర్థత
* సునిశిత పరిశీలన, సమర్థవంతమైన భావ ప్రసార నైపుణ్యాలు

పాఠం

బాలకార్మిక వ్యవస్థ గురించి కొన్ని అపోహలు, వాస్తవాలు

ఈ పాఠ్యాంశంలో కొన్ని అపోహలు, వాటివెనుక నిజాలు పొందుపరచాము:

**"స్పర్ధయా వర్ధతే విద్యా"**

**పోటీ వుంటేనే విద్య వృద్ధి చెందుతుంది**

# అపోహలు వాస్తవాలు

ఈ పఠనం నందు ఎంపికచేసిన కొన్ని అపోహలు వాటి కారణాలు, వాస్తవాలు వివరించడం జరిగింది. అవి,

అపోహ

**1. పిల్లలను పనిలో పెట్టుకుని యజమానులు వారికి ఉపకారం చేస్తున్నారు**

వాస్తవం

యజమానులకు లాభాపేక్ష తప్ప మరో విషయం తెలియదు. వారికి ఏ విధమైన ఖర్చు లేకుండా పిల్లల శ్రమ దోపిడీ చేస్తుంటారు. "తక్కువ వేతనాలతో పని చేసేందుకు పిల్లలు దొరుకుతారు. కనుక, వ్యవసాయం వంటి కొన్ని రంగాలు బాలకార్మికులపై ఆధార పడుతుంటాయి. ఆరేళ్ళు వయస్సు కూడా రాకముందే, వేతనాలు లేకుండానో, అతి తక్కువ మొత్తానికో తమ తల్లిదండ్రుల వెంట పని చేస్తూ పిల్లలు, పసి వయస్సులోనే కార్మిక రంగంలోకి ప్రవేశిస్తారు. గృహరంగం, ముఖ్యంగా మధ్య తరగతి, చెప్పుకోదగిన స్థాయిలో బాలకార్మికులను నియోగిస్తుంది. రోజువారీ ఇంటి పనులకోసం పిల్లలను నియమించడంలో చాలా స్వార్థం వుంది. గంటల తరబడి పనిచేస్తూ, తక్కువ జీతాలు ఇచ్చినా మారు మాట్లాడని పిల్లల శ్రమ ఆధారంగా బీడీ పరిశ్రమ, గ్లాసుల తయారీ, తివాచీ నేత, వజ్రాలు, రాళ్ళను సాన పట్టడం, అగ్గిపెట్టెలు, టపాసుల పరిశ్రమలు వర్ధిల్లుతున్నాయి. వీటిలో మణులూ, ఆభరణాలూ, తివాచీలు, ఇత్తడి, హస్తకళలు, చేనేత వస్త్రాలు, అగరొత్తులు, తేయాకు మొదలైనవి మన దేశం ఎగుమతి చేసే ఉత్పత్తుల్లో ప్రధానమైనవి. బాలకార్మికులను నియోగించడం వల్ల ఈ పరిశ్రమలు పోటీ పడేందుకు వీలు కలుగుతుంది. బాలల శ్రమ వెనుక ఇంత ఆర్థక వ్యవస్థ వున్నందువల్ల, బాలలను పనిలో పెట్టుకోవడంలో ఎన్నో స్వార్థశక్తుల కుట్ర వుంది."

అపోహ

**2. బాలకార్మిక సమస్యకు పేదరికం ఏకైక ప్రధాన కారణం**

వాస్తవం

"పేదరికానికి ఎన్నో కారణాలున్నాయి. తక్కువ ఆదాయం, తక్కువ స్థాయి

నైపుణ్యం, ఆస్తులు లేక పోవడం, విద్య, శిక్షణ అవకాశాలు అందుబాటులో లేకపోవడం వల్ల, అనారోగ్యం, పౌష్టికాహార లోపంతో పాటు ఆహార భద్రత, నివాస సదుపాయం లోపించడం జరుగుతుంది. కాబట్టి, పేదరికానికి తక్కువ ఆదాయానికి మించిన కారణాలు, లక్షణాలు ఎన్నో వున్నాయి." (4 వ మహిళా ప్రపంచ మహాసభ, బీజింగ్, 1995, జాతీయ పత్రం, భారత దేశం (ముసాయిదా), భారత ప్రభుత్వం, 1994)

పేదరికం అనేది సామాజిక - సాంస్కృతిక నిర్లక్ష్యానికి ప్రత్యక్ష రూపం. బాలకార్మికులు అధిక సంఖ్యలో వున్న తివాచీ, అగ్గిపెట్టెలు, ఇత్తడి వస్తువులు, గాజు, గాజులు, తాళాలు, పలక, విలువైన రత్నాల పరిశ్రమలూ, తేయాకు తోటల వంటి చోట్ల నిర్వహించిన అనేక అధ్యయనాలు ఈ విషయాన్ని సూచిస్తాయి. ఈ పరిశ్రమల్లో పనిచేసే పిల్లల్లో అత్యధిక భాగం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, ఇతర వెనుకబడిన తరగతులు, ముస్లిం కుటుంబాలకు చెందిన వారని తెలుస్తుంది. చిన్న, సన్నకారు రైతులు, భూమిలేని వ్యవసాయ కూలీలు, వృత్తి పనివారిలో అధిక భాగం కూడా ఈ వర్గాలవారేనని వెల్లడైంది. శారీరక శ్రమ ప్రధానంగా అవసరమైన వృత్తులపై జీవనోపాధికై ఆధారపడే వర్గాలనుంచే, భారతదేశంలో అధిక శాతం బాలకార్మికులు వున్నారంటే, బాలకార్మిక సమస్య ఎంత విస్తృతమైన, క్లిష్టమైన, విభిన్నమైన సామాజిక మాతృకలోనుంచి ఆవిర్భవిస్తుందో స్పష్టమౌతోంది. ప్రధానమైన ఉత్పాదక వనరులు, ఆస్తుల పంపకం విషయంలో అసమానతలతో కూడిన సాంఘిక వ్యవస్థలో అణచివేతకు గురైనవి ఈ వర్గాలు. ఈ వర్గాల వారే, నగరాలకు వలస వెళ్ళి, నానాటికీ పెరిగిపోతున్న అవ్యవస్థీకృత రంగంలో చేరుతున్నారు."

బాలకార్మికులు పేద కుటుంబాలకు చెందిన వారన్నది నిజంకాగా, బాలకార్మిక వ్యవస్థ దారిద్ర్యాన్ని శాశ్వతం చేస్తుందన్నది కూడా వాస్తవమే. అతి దారుణమైన పరిస్థితుల్లో మనగలిగి, పని చేసే బాలలు, నైపుణ్యం లేని, నీరసించిన వయోజనులుగా పెరిగినప్పుడు, వారి శ్రమను బాల్యంలో దోచుకున్న పరిశ్రమలే వారికి పని ఇవ్వవన్నది సత్యం. పైపెచ్చు, బాలకార్మికులకు అతి తక్కువగా వేతనాలు ఇస్తారు. కొన్నిసార్లు అసలు ఇవ్వరు. బాలకార్మికులు పెద్దవాళ్ళ వేతనాలను కూడా తగ్గించి, వయోజన నిరుద్యోగానికి కారణమౌతారు.

పిల్లలను కార్మిక వర్గంనుంచి ఉపసంహరించి, సార్వత్రిక, నిర్బంధ ప్రాథమిక విద్యా వ్యవస్థ స్థాపనకోసం భౌగోళికంగా జరుగుతున్న ప్రయత్నాలు వాటి ఫలితాలు భారతదేశంలో కనుపించకపోవడం గమనార్హం. భారతదేశం కంటే ఎంతో తక్కువ స్థాయి ఆదాయం వుండే జాంబియా, ఐవరీకోస్ట్, ఘనా, లిబియా, జింబాబ్వే వంటి అనేక ఆఫ్రికా దేశాల్లో కూడా మనకంటే మెరుగైన ఫలితాలు సాధించారు. (భారత దేశంలో పిల్లలు, ప్రభుత్వం, మైరాన్‌వైనర్, ఆక్స్‌ఫర్డు యూనివర్శిటీ ప్రెస్, న్యూఢిల్లీ, 1991).

అపోహ

**3. పిల్లలు పని చేయక పోతే, వారు, వారి కుటుంబ సభ్యులు ఆకలి వాత పడతారు**

వాస్తవం

పిల్లలతో సహా కుటుంబ సభ్యులందరూ పని చేసిన సందర్భాల్లో కూడా పస్తులుండడం జరుగుతుంటుంది. ధరల విధానం, తక్కువ ఆదాయం, కొనుగోలు సామర్థ్యం లేకపోవడం, ఆదాయాల్లో వ్యత్యాసం, ఆహార పంపిణీలో అసమానతలు, ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆహారోత్పత్తి అందుబాటులో లేకపోవడం, భూమి యాజమాన్యంలో అసమానతలు మొదలైన అనేక కారణాల వల్ల ఆకలి పరిస్థితులు
తలెత్తుతాయి.

"1961-1991 మధ్య కాలంలో రైతుల సంఖ్య తగ్గిపోగా, వ్యవసాయ కూలీల సంఖ్య పెరిగింది. గిరిజనులతో సహా జనాభాలో విస్తారమైన భాగంనుంచి భూమి అన్యాక్రాంతం అయిపోతుందనడానికి ఇది సూచన. భూమి పంపకంలో అసమానతలు చోటు చేసుకున్నాయని కూడా దీని ద్వారా స్పష్టమైంది. బాలకార్మిక వ్యవస్థలో కూడా ఈ మార్పులు ప్రతిఫలించాయి. "తమ స్వంత పొలాల్లో పని చేసే పిల్లల కంటే, ఇతరుల పొలాల్లో పనిచేసే పిల్లల సంఖ్య పెరిగి పోయింది."

తమ భూమికి, జీవనోపాధికి దూరమైన గ్రామీణ పేదలు, పట్టణ

ప్రాంతాలకు వలస పోతారు. రేషన్‌కార్డు పొందేందుకు నివాస స్థలం గురించిన సాక్ష్యాలు చూపాలి కనుక, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే ఆహార సబ్సిడీ కూడా వారికి కష్టతరమౌతుంది. వ్యవస్థాగత పరివర్తన కార్యక్రమం, నూతన ఆర్థిక విధానాలవల్ల పరిస్థితి మరింత దిగజారింది. ఉదాహరణకి, SAP కింద ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన చౌక ధర దుకాణాలను తగ్గించారు. ఎగుమతులపై దృష్టి కేంద్రీకరించడం కూడా మరో ఉదాహరణ. "నూలు దారాల ధరల పెంపుదల, నూలు దారాలను నిరంతరం ఎగుమతి చేయడంవల్ల, అసాధారణ స్థాయిలో ధరలు పెరిగి, చేనేత కార్మికులు, వారి సహకార సంఘాలపై పెను భారం పడింది. చిన్న పరిశ్రమలు మూతబడడంతో, చేనేత కార్మికులు ఆకలి చావుల గురించి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలనుంచి వార్తలు అందాయి."

అపోహ

**4. పేదవారికి ఎక్కువమంది పిల్లలు వుండడం వల్ల బాలకార్మిక సమస్య తలెత్తుతుంది**

వాస్తవం

ప్రజలే దేశానికి సంపద. అయితే, వారి శక్తి సామర్థ్యాలను, సాధించగలిగే విజయాలను కాక, వారి సంఖ్యపైనే దృష్టి కేంద్రీకరించడం మనకు అలవాటు. ఇందువల్ల, సందేహాస్పదమైన తర్కంతో కూడిన ఒక వాదన ప్రచారంలో వుంది. జనాభా పెరుగుదల వల్ల పేదరికం పెరిగి బాలకార్మిక సమస్య తలెత్తుతుందన్నది ఈ వాదన. కుటుంబంలో సభ్యుల సంఖ్యను నొక్కి చెప్తూ, వారి మౌలిక హక్కుల ఉల్లంఘనను విస్మరిస్తున్నారు. ఉదాహరణకు, దారిద్ర్య సూచితో " ఎన్ని కేలరీల మేరకు కుటుంబం ఆహారం తీసుకుంటుందనే కొలుస్తారు కానీ, విద్య, ఆరోగ్యం, ఇతర విషయాల్లో వారికి అందకుండా పోతున్నదేమిటో పట్టించుకోరు." అందువల్ల బాలకార్మిక సమస్యకు కారణం కేవలం జనాభా పెరుగుదలేనని అనడానికి లేదు. "1971 నుంచి పిల్లల జనాభా పెరుగుదల తగ్గుముఖం పడుతూ వచ్చింది. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే భారత దేశం మొత్తంలో పిల్లల సంఖ్య తగ్గినప్పటికీ రాష్ట్రాల మధ్య భేదం అతి ఎక్కువగా కొనసాగుతుంది." అన్న వాస్తవం ఈ

విషయాన్ని ధృవీకరిస్తుంది. ఉదాహరణకు, కేరళలో బాలకార్మికుల సంఖ్య అతి తక్కువగా వుంది. "మానవ వనరులపై పెట్టుబడి పెట్టడం, రాజకీయ నిబద్ధత, గ్రామీణ ప్రాంతాల్లో మార్పు భూసంస్కరణలు, పటిష్టమైన, సమర్థవంతమైన పంచాయత్‌ల" వల్ల ఇది సాధ్యమైంది.

అపోహ

5. పిల్లలను బడికి పంపడం కంటే పనికి పంపడమే మంచిదని తల్లిదండ్రులు భావిస్తారు

వాస్తవం

"కార్మిక రంగం నుంచి పిల్లలను ఉపసంహరించి, పెద్ద ఎత్తున బడిలో చేర్పించడం ద్వారా ప్రభుత్వేతర సంస్థలు, బాలకార్మిక వ్యవస్థ కొనసాగింపును సమర్థించేందుకు తరచూ ఉపయోగించే "పేదరిక వాదనను పటాపంచలు చేశాయని" బాలల హక్కుల జాతీయ సలహా సంఘం అభిప్రాయపడింది.

"పిల్లలకు పని చేయడం తప్పితే మరో ప్రత్యామ్నాయం లేదన్న భావన ఏ మేరకు పాతుకుపోయిందంటే, ప్రత్యక్షంగా సహాయకార్యక్రమాలు అమలు చేసే సంస్థల్లో సామాజిక కార్యకర్తలు కూడా, బాలకార్మికులను బడిలో చేర్పించాలని వారి తల్లిదండ్రులకు చెప్పేందుకు ముందు జంకేవారు. రోజంతా పిల్లలను బడికి పంపడానికి వారు అంగీకరించరనీ, తద్వారా కుటుంబ ఆదాయం తగ్గుతుందన్న విషయాన్ని ఆమోదించలేరనీ వారు భయపడేవారు. అయితే, పనికి విద్య ప్రత్యామ్నాయంగా విద్యను వ్యక్తులూ, సమాజం ఆమోదించడం అనుకున్నంత కష్టంకాలేదు. తమ పిల్లలను పనికి పంపకుండా వున్నందుకు కుటుంబాలకు పరిహారంగా చెల్లించవలసి వస్తుందన్న అభిప్రాయం కూడా తప్పని తేలింది. వేతనం ఇవ్వని సందర్భాల్లో కూడా దీర్ఘకాలికమైన ఫలితాలు సాధించారు. పిల్లలను బడిలో చేర్చే విషయంలో తల్లిదండ్రుల ప్రతిఘటనకంటే కూడా, వారిని

బడిలో చేర్చేందుకు సంబంధించిన పాలనాపరమైన నియమాలను పూర్తిచేయడం కష్టతరమైంది. పుట్టిన తేదీ ధృవపరచే పత్రాలు, అంతకు ముందు బడినుంచి బదిలీ సర్టిఫికేట్ (కొంతమంది పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్చిన సందర్భాల్లో) మొదలైనవి, పిల్లలను చేర్పించడంలో పెద్ద ఆటంకాలుగా పరిణమించాయి.

ఏది ఏమైనప్పటికీ "అందరికీ ప్రాథమిక విద్య అనే లక్ష్యం సాధించడమంటే, సార్వత్రికంగా సదుపాయాలు కల్పించడం, బడిలో చేర్పించి, కొనసాగేలా చూడడమేకాదు. సార్వత్రికంగా విద్యా బోధనలో, అభ్యాసంలో కూడా నాణ్యత సాధించడం అవసరం." ("సార్వత్రిక ప్రాథమిక విద్యలో సమస్యలు " పరమేష్ ఆచార్య, ఇకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ, డిసెంబరు 3, 1994)

అపోహ

### 6. పిల్లలు పని చేయడానికి ఇష్టపడతారు

వాస్తవం

పిల్లలు పనిచేయడం తమకు ఇష్టం అని ప్రకటిస్తే, మరో ప్రత్యామ్నాయం వుందన్న విషయాన్ని వారు అర్థంచేసుకోలేకపోవడమే. ఈ ఇష్టానికి కారణం అని గ్రహించాలి. బడి లేక పోవడం లేదా బడిలో ప్రవేశం లభించకపోవడం, పొంతన లేని పాఠ్యాంశాలు, ఉపాధ్యాయుల దుర్భాషలు, వారు పెట్టే శారీరక హింస మొదలైన కారణాల వల్ల పిల్లలు పని చేయవలసి వస్తుంది. సంపాదన వుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది కనుక, పిల్లలు తమకు మెరుగైన పని వాతావరణం కావాలనీ, తమ శ్రమకు గౌరవం ఇవ్వాలనీ మాత్రమే డిమాండ్ చేస్తారు. అయితే సరైన పని వాతావరణం కల్పించడం అనే అంశం, బాలల హక్కుల సాధన ప్రాముఖ్యాన్ని తగ్గించకుండా చూడాలి. పిల్లల్లో పని పట్ల ఆసక్తి, పెద్దవాళ్ళు తమ పరిస్థితిని ఏ మాత్రం మెరుగుపరచలేరన్న అపనమ్మకాన్ని ప్రతిఫలిస్తుంది. విశ్లేషించి చూస్తే, బాలకార్మిక సమస్య, సాంఘిక నిరాసక్తత. బాల కార్మికుల దుస్థితి పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని అర్థమౌతుంది.

అపోహ

**7. ప్రమాదకరం కాని వృత్తుల్లో పిల్లల్ని పని చేయించడంలో తప్పేమీ లేదు.**

వాస్తవం

ప్రమాదకరమైన పరిశ్రమలు అని పేర్కొన్నప్పుడు, మనం ఏ పరిశ్రమలోనూ అంతర్గతంగా, కార్యకలాపాల పరంగా వున్న ప్రమాదం గురించి ప్రస్తావించడంలేదు. అందువల్ల, 'ప్రమాదకరం' అనే పదాన్ని కొంత తరచి చూడాలి. ప్రమాదకరమైన పరిశ్రమలు అని అభివర్ణించినప్పుడు, పరిశ్రమలో బాలలకు ప్రమాదకరమైనవి ఏవి అనే విషయం గురించే ప్రస్తావిస్తున్నాం. ఈ ప్రకారం చూస్తే, పిల్లలకు అభివృద్ధి, విద్య, వైద్య సదుపాయం, వినోదం, ఆటలకు వున్న హక్కులను కాలరాచి, దీర్ఘకాలంపాటు వారి చేత పని చేయిస్తే, సాధారణంగా ఏమాత్రం హాని చేయని పనులు కూడా వారికి ప్రమాదకరంగా పరిణమిస్తాయి. ప్రమాదకరం, ప్రమాదకరం కానిది లేదా సురక్షితమైనది అన్న పదాలు వయోజనుల ఉపాధికి సంబంధించి, పారిశ్రామిక వృత్తులు, ప్రక్రియల గురించి వాడుకలో వున్నాయి.

ఈ అర్థాన్ని బాలకార్మికులకు వర్తింపచేస్తే, వ్యవస్థీకృత రంగంలో బాలకార్మిక సమస్య నిర్మూలనకు జరిగే ప్రయత్నాలకు భంగం కలగడంతో పాటు, బాలల మౌలిక హక్కుల ఉల్లంఘనను విస్మరించినట్లవుతుంది. పైపెచ్చు, పరిశ్రమ, వృత్తి ఎలాంటివైనప్పటికీ బాలకార్మికులకు సంబంధించినంతవరకు శ్రమ దోపిడీ జరుగుతోందన్నది నిస్సందేహమైన నిజం కాబట్టి, బాలకార్మిక సమస్య పరిష్కారం అనేది, ప్రాధాన్యతాంశం. వారు ఏ రకమైన వృత్తిలో వున్నారు అనేది ప్రాతిపాదిక కాజాలదు. టీ దుకాణాలు, ఫలహార శాలలు, ఇంట్లో పాచిపని వంటి 'ప్రమాదకరం కాని' పనుల్లో కూడా పిల్లలు శారీరక, మానసిక, లైంగిక వేధింపుకు గురయ్యే అవకాశం వుంది. గాలి పారకుండా మూసివున్న, చీకటి గదుల్లో పని చేయడం వల్ల పిల్లల ఆరోగ్యం, పెరుగుదల దెబ్బతింటాయి. నిరంతరాయంగా పని చేయడం వల్ల పిల్లలు తీవ్ర నిస్సత్తువ, అలసట చెందవచ్చు, ప్రాణాలు కూడా కోల్పోవచ్చు.

అపోహ

**8. పని చేయడం వల్ల పిల్లలకు భవిష్యత్తుకు అవసరమయ్యే నైపుణ్యం సమకూరుతుంది**

వాస్తవం

బాలకార్మికులకు ఇచ్చే పనులు అతి సామాన్యమైనవి, సరళమైనవి. ఇవి లేబుల్ అంటించడం, నింపడం, చుట్టడం, సామాను మోయడం, తరలించడం వంటి వైవిధ్యం లేని పునరావృతమయ్యే పనులు. అందుకని, పిల్లలు చేసే నడుంవిరిగే చాకిరీకి 'నైపుణ్యం' అని పేరు పెట్టడం అమానుషం. తీవ్రమైన శారీరక శ్రమ, దుమ్ము, విషవాయువులు, రసాయనాలను పీల్చుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని, వారి జీవనకాలం తగ్గిపోయి, వారి అభివృద్ధి కుంటుపడుతుంది. సరిదిద్దలేనంతగా నష్టం జరిగిపోతుంది.

ఉదాహరణకు "ఆడవాళ్ళు ఒక చోట కూర్చుని మాత్రమే పని చేస్తారన్న అపోహ వల్ల, అగ్గిపెట్టెల కర్మాగారంలో, ఆడపిల్లలను చాలా గంటల పాటు ఒకే స్థానంలో కదలకుండా కూర్చోపెడతారు. దీనివల్ల రుతుపరమైన సమస్యలు తలెత్తి, గర్భసంచి దెబ్బతినే ప్రమాదం వుంది. పైగా, ఆడపిల్లలు బెరుకు కొద్దీ, ఈ సమస్యలను దాచి పెడతారు." (జి. శాంత, CACL, 1994). వజ్రాలు, విలువైన రాళ్ళు సానపెట్టే పరిశ్రమలో, ముప్పై ఏళ్ళు వచ్చేలోపుగానే కంటిచూపు మందగిస్తుంది. బాలల సంక్షేమం, అభివృద్ధికి వున్న అవకాశాలను నాశనం చేయకుండా తర్వాతి దశలో నైపుణ్యాలను పెంపొందించే శిక్షణ ఇవ్వవచ్చును. ఇష్టమైన వృత్తి విద్య అభ్యసించి, ఆకళింపు చేసుకునే శక్తి పెద్ద పిల్లల్లోనే వుంటుందనేది తెలిసినదే.

అపోహ

**9. సంప్రదాయ హస్తకళల పరిరక్షణకు బాలకార్మిక వ్యవస్థ అవసరం**

వాస్తవం

సంప్రదాయ పరిరక్షణ అనే వాదన కొన్ని వాస్తవాలను మరుగున పడేస్తుంటుంది. నిజానికి, దీని పేరిట వెట్టి కార్మికులుగు, కూలీకి పని చేసే శ్రామికులుగా వుండే పిల్లలకు, హస్తకళ మెళకువలు నేర్పనే నేర్పరు. ఒక కళను కానీ, చేతి పనిని కానీ పిల్లలకు నేర్పడం అనేది, వారి పెంపకంలో భాగంగా వారి విద్యాభ్యాసంతో పెనవేసినట్లుగా వుండాలి. పైగా "గతంలో కొన్ని కుటుంబాలకు మాత్రమే తెలిసిన ఈ కళలు, ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాల వల్ల ఇప్పుడు అందరికీ అందుబాటులో వున్నాయి. వీటిలో కుండలు చేయడం, తివాచీ, తాళాల తయారీ, విలువైన వజ్రాలను సానపట్టడం మొదలైనవి వున్నాయి. పైపెచ్చు, నూతన సాంకేతిక పరిజ్ఞానం ఈ నైపుణ్యాల్లో చాలా వాటిని నిరుపయోగంగా, అసంబద్ధంగా మార్చివేసింది.

ఉత్పత్తి భారీ స్థాయికి చేరుకోవడంతో, వృత్తి పనివారు కర్మాగారంలో కార్మికులుగా రూపాంతరం చెందారు."

అపోహ

**10. పిల్లలు వేగంగా పని చేస్తారు. తివాచీల తయారీ వంటి కొన్ని పరిశ్రమల్లో చకచకా పని చేసేందుకు వారి లేత చేతులు అవసరం.**

వాస్తవం

"బాలకార్మిక వ్యవస్థ అనివార్యమనీ, పిల్లలు పెద్దలకంటే అందమైన తివాచీలు నేయగలరన్నది ఉట్టి అపోహేననీ, తివాచీ ఉత్పత్తిదారుడు వి. ఆర్. శర్మ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు." (ఇండియన్ ఎక్స్‌ప్రెస్, 1987, జూన్ 16). 'లేత చేతుల' గురించి వాదనలో ఏమాత్రం నిజం లేదని మద్రాసు అభివృద్ధి అధ్యయన సంస్థ, కేంద్రప్రభుత్వం కోరిన మేరకు నిర్వహించిన అధ్యయనంలో కనుగొంది.

అగ్గిపెట్టెల తయారీకి సంబంధించిన 17 ప్రక్రియలను పరీక్షించగా, చకచకా సమన్వయంతో పని చేయడం అవసరమైన చిన్న పనుల్లోనే పిల్లలను నియోగించారనీ, దీనికి పెద్దలకు లేని, పిల్లలకు మాత్రమే వుండే ప్రత్యేక నైపుణ్యం ఏదీ అవసరం లేదనీ స్పష్టమైంది. వాస్తవానికి, ఈ పనుల్లో పెద్దవాళ్ళను కూడా నియోగించడమే కాక, వారు పిల్లలకంటే ఎక్కువ వేగంతో అగ్గిపెట్టెలు తయారు చేస్తున్నారనీ తెలిసింది. సర్వే జరిపిన కర్మాగారాలన్నింటిలో పెద్దలకంటే, బాలకార్మికుల సంఖ్య తక్కువగానే వుంది. కాబట్టి, పెద్దలు ఆ పనులు చేయలేరనో, లేదా తక్కువ వేగంతో, సమర్థతతో పని చేస్తారనో చెప్పి, పిల్లల 'లేత చేతులను' పనిలో పెట్టవలసిన అవసరం ఏ మాత్రం లేదూ. 'లేత చేతుల' వాదన ఎట్టి పరిస్థితుల్లో ఆమోదయోగ్యం కాదు.

అపోహ

**11. బాలకార్మికులు లేకపోతే పరిశ్రమలు కుప్పకూలుతాయి.**

వాస్తవం

బాలకార్మికుల స్థానంలో వయోజనులైన కార్మికులను నియమిస్తే ఒక పరిశ్రమలో కలిగే లాభం గురించి చేసిన అధ్యయనాల ఫలితాలను అంతర్జాతీయ కార్మిక సంస్థ ఒక సదస్సులో వెల్లడించింది. అధ్యయనంలో భాగంగా తివాచీ, ఇత్తడి హస్తకళలు, అగ్గిపెట్టెల తయారీ, వజ్రాల పాలిషింగ్ పరిశ్రమలు మొదలైనవాటిని పరిశీలించారు. ఉత్పత్తికి సంబంధించిన ఆర్థిక కోణాన్ని విశ్లేషిస్తే, పిల్లల స్థానంలో పెద్దలను నియమించడంవల్ల, ఉత్పత్తికయ్యే ఖర్చులో కేవలం 4 నుంచి 7 శాతం పెరుగుదల మాత్రం వుంటుందని వెల్లడైంది. ఖర్చులో నామమాత్రంగా వున్న ఈ పెంపుదలను, పరిశ్రమ స్వయంగా భరించినా, వినియోగదారుడికి పంపిణీ చేసినా, ఉత్పత్తి అమ్మకం ధరలో నష్టంపూడుతుంది. చిన్న తరహా, అవ్యవస్థీకృత రంగంలో పరిశ్రమల్లో బాలకార్మికుల అధిక నియోగం వల్ల ఈ పరిశ్రమలు పోటీని సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతున్నాయి. అయితే, స్త్రీలు, పిల్లల శ్రమను దోచుకునే అవసరంలేకుండా, ఈ పరిశ్రమలకు వెసులుబాటు కల్పించేలా, పారిశ్రామిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు చేయవచ్చు. తివాచీ పరిశ్రమలో

ఉత్పత్తి దారుడికి, ఎగుమతిదారుకి మధ్య, నేత కార్మికుడికి నిపుణుడికీ మధ్య పెద్ద సంఖ్యలో దళారీలు వుండడం అనేది ప్రధాన సమస్యల్లో ఒకటి. మగ్గాల యజమానులు, నేత పనివారితో కూడిన సహకారసంఘాలు ఏర్పాటు చేసి, మార్కెట్‌లోకి వారికి నేరుగా ప్రవేశం వుండేలా వీలు కల్పించే ప్రయత్నం చేయవచ్చు.

అపోహ

**12. బాలకార్మికులు ఉత్పత్తి చేసే వస్తువులపై అంతర్జాతీయంగా నిషేధం విధిస్తే, బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం ఆగిపోతుంది, పిల్లల హక్కుల పరిరక్షణ జరుగుతుంది**

వాస్తవం

అంతర్జాతీయంగా నిషేధం విధించాలన్న ప్రతిపాదన అభివృద్ధి చెందిన దేశాలనుంచి ఉత్పన్నమైంది. ఇది ఎగుమతి రంగానికే వర్తిస్తుంది. కానీ, భారతదేశంలో బాలకార్మికుల్లో కేవలం 8 శాతం పిల్లలే ఎగుమతి రంగంలో వున్నందువల్ల, బాలకార్మిక సమస్యను దేశీయ సమస్యగానే పరిగణించాలి. మానవ హక్కుల విషయాలను, వాణిజ్యంతో ముడిపెడితే, పరిరక్షణ వాదులైన అభివృద్ధి చెందిన దేశాలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుంది. ఈ సామాజిక నిబంధనలు, స్థూల నిషేధాల వల్ల, బాలకార్మికుల పునరావాసం జరిగే అవకాశమేదీ లేదు.

అపోహ

**13. బాలకార్మిక సమస్య నిషేధించే చట్టాలు ఈ సమస్య పరిష్కారానికి సరిపోతాయి.**

వాస్తవం

బాలకార్మిక సమస్య నిషేధించే చట్టాలు, చివరికి ఈ వ్యవస్థకు చట్టబద్ధత కల్పించి

సమస్యను సంక్లిష్టం చేసే ప్రమాదం వుంది. ఉదాహరణకి 1986 బాలకార్మిక (నిషేధం, నియంత్రణ) చట్టం, భారత రాజ్యాంగంలోని 14, 21, 23, 24 అధికరణాలను ఉల్లంఘిస్తోంది. ప్రమాదకరమైన పనుల్లో పిల్లలను నియమించరాదనీ, శ్రమ దోపిడీ, అన్యాయానికి గురి చేయరాదనీ, ఈ అధికరణాలు రక్షణ కల్పించగా కనీస వయస్సు నిర్దేశించకుండా, కొన్ని వృత్తులూ, ప్రక్రియల్లో మాత్రమే పిల్లల నియామకాన్ని నిషేధించడం ద్వారా ఈ చట్టం ఆ రక్షణను తొలగిస్తుంది.

పైగా "అన్ని చట్టాలను రూపొందించినా, వాటి అమలు పట్ల శ్రద్ధ వహించలేదు. ఖచ్చితంగా అమలు చేసే పద్ధతి లేక, నిబంధనలను అతి తేలికగా విస్మరించడం జరిగుతోంది. 1986 బాలకార్మిక నిషేధ చట్టం కింద, 1990-1993 మధ్య కాలంలో కేంద్ర స్థాయిలో కేవలం 537 తనిఖీలు నిర్వహించారు, 1203 సందర్భాల్లో అవకతవకలు కనుగొనగా, 7 సార్లు మాత్రమే నేర విచారణ జరిగింది, 5060 ఉల్లంఘనలు జరుగగా, 772 మందికి మాత్రమే శిక్ష పడింది....

ఈ చట్టాల పరంపర వ్యవసాయానికీ, రిటైల్, టోకు వాణిజ్యం, ఫలహార శాలలు మొదలైన సేవా వృత్తులకు వర్తించదు కనుక, మొత్తం బాలకార్మికుల్లో 8 శాతం మందికి మాత్రమే ఇవి వర్తిస్తాయి. బాలకార్మిక సమస్య పరిష్కారానికి అవసరమైన రాజకీయ సంకల్పం సాధారణంగా పూర్తిగా లోపిస్తుంటుంది. కార్మిక శాఖ మంత్రి గత మూడు మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసినా, చాలా ప్రగతి సాధించినట్లేనని చెప్పవచ్చు.

ఇక అధికరణం 45 మేరకు, 14 సంవత్సరాలవరకు పిల్లలకు నిర్బంధ విద్య అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. విద్యా సదుపాయాలు కల్పించే దిశగా అనేక రాష్ట్రాలు ప్రశంసనీయమైన చర్యలు తీసుకున్నప్పటికీ, అర్థాంతరంగా బడి మానేసే పిల్లల సంఖ్యను ఏ మాత్రం తగ్గించలేకపోయాయి.

అపోహ

**14. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం సాధ్యం కాదు**

వాస్తవం

"సమస్య చాలా పెద్దది, కానీ భరించశక్యం కానీ పెను సమస్య కాదు. ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బాలకార్మిక సమస్య పరిష్కారానికి పేదరికం అడ్డుగోడ కాలేదన్న విషయం గమనించాలి. ఇక్కడ, బాలకార్మిక సమస్య కొనసాగడానికి కారణం వనరులు లేకపోవడం కాదనీ, చిత్తశుద్ధి, సంకల్పలోపమేననీ దీనిని బట్టి స్పష్టమౌతుంది. ఈ పరిస్థితి కొనసాగకూడదు." (ఎం.సి. మెహతా వర్సెస్ తమిళనాడు రాష్ట్రం మొ॥ వారి రిట్ పిటీషన్ నం.465 పై 1986 లో సుప్రీంకోర్టు తీర్పు).

"సమగ్రమైన దృక్పథం ఆలవరచుకొని పిల్లలను మనుష్యులుగా, వ్యక్తులుగా చూడాలి... బాలల హక్కుల ప్రాధాన్యాన్ని గుర్తించి, ఈ ప్రాధాన్యం ఆధారంగా, బాలల అభివృద్ధికి సమర్ధవంతమైన చర్యలు తీసుకోవలసిన సమయం వచ్చింది. ఈ ప్రాధాన్యతాంశం అర్ధరహితమైన వాగుడుగానో, అప్పుడప్పుడు వల్లించే మంత్రంగానో మిగిలిపోకూడదు. మన జాతీయ విధానాలు, కార్యక్రమాలు, బడ్జెట్ కేటాయింపులు, ప్రభుత్వ వ్యవహారం, ప్రజాజీవనాల ప్రణాళికలో ఈ సమస్య పట్ల ఆందోళన ప్రతిఫలించాలి." (బాలకార్మిక చట్టం, కార్యాచరణ ప్రణాళిక అమలుకి సంబంధించిన ప్రత్యేక బృందం).

అపోహ

**15. యుక్తవయస్సు వచ్చిన ఆడపిల్లలు పత్తి విత్తనాల చేనులోకి అడుగు పెడితే చేను కలుషితమై, పంట వ్యర్ధమైపోతుంది.**

వాస్తవం

యజమానులకు లాభంతోనే ప్రమేయం. అందువల్ల, తక్కువ వేతనాలకో, వేతనాలు ఇవ్వకుండానో పసి పిల్లలచేత పని చేయించుకునే దురుద్దేశంతో వారు

సమాజంలో ఈ అపోహ కలిగించారు. ఒకే పనిని మళ్ళీ, మళ్ళీ చేసే శక్తి సామర్థ్యాలు చిన్న పిల్లలకు వుండడంవల్ల, వారి వద్దనుంచి ఎంతో పనిని తీసుకోవచ్చు. రజస్వల అయిన పిల్లలు, కాని పిల్లల వలన ఒకే విధమైన ప్రభావం వుంటుందని కనుగొన్నారు. పైపెచ్చు, వయోజనులైన కార్మికుల సహాయంతోకూడా సంకరజాతి పత్తి గింజలను ఉత్పత్తి చేయవచ్చునని క్షేత్ర అనుభవాల ద్వారా తెలిసింది.

> **వేడుకతో జదివితే వేదశాస్త్రసంపన్నుడౌ**
>
> **జాడతో నూరకుండితే జడుడౌను**
>
> **వోడక తపసియైతే వున్నతోన్నతుడౌ**
>
> **కూడక సోమరియైతే గుణహీనుడౌను**
>
> ... అన్నమాచార్య సంకీర్తనం

## ఇతివృత్తం - 4

విషయ నివేదన చాతుర్యాన్ని పొందటం

## విషయ నివేదన చాతుర్యాన్ని పొందడం

లక్ష్యం : శిక్షణలో ఫలిత సాధకత శిక్షణనిచ్చేవారి పరిశీలనాశక్తిపైన, శిక్షణ ప్రక్రియలకు సంబంధించిన సమాచారాన్ని, వాస్తవ వివరాలను అందించే సామర్థ్యంపైనా ఆధారపడి వుంటుంది. తదనుసారం ఈ సమావేశ రూపకల్పన కింది అంశాలను పెంపొందించే రీతిలో జరిగింది.

* పరిశీలన
* విషయ సమర్పణ
* అభిప్రాయాలు తిరిగి రాబట్టుకునే నైపుణ్యాలు

* శిక్షణలో పాల్గొనే ప్రతి ఒక్కరు (అతను/ఆమె) తను ఎంచుకున్న అంశంపై సుమారు ఐదు నిమిషాలు మాట్లాడాలని శిక్షణనిచ్చేవారు ప్రకటిస్తారు. పాల్గొనేవారంతా ఆ ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తూ వినాలి.
* ప్రతి ఒక్కరు మాట్లాడిన తర్వాత, శిక్షణనిచ్చేవారు వారి సమర్పణపై సభ్యులంతా తమ అభిప్రాయాలు తెలపాలి.
* శిక్షణనిచ్చేవారు కూడా సమర్పణల సమయంలో మౌఖికంగా, ఇతరత్రా వెలువడిన అభిప్రాయాలలో తాను గమనించిన అంశాలను తెలుపుతారు.

### ఫలితం

* ఫలవంతమైన విషయ సమర్పణ చేసేందుకు అవసరమైన అంశాలను గుర్తించగలగడం
* పరిశీలనా పటిమను పొందడం
* ప్రతిస్పందన ఇచ్చేందుకు, పొందేందుకు నైపుణ్యాలను సాధించడం

### సామర్థ్యాలు

* నిశిత పరిశీలకునిగా, మంచి సంభాషణా చాతుర్యంగలవానిగా, అభిప్రాయాలు వ్యక్తం చేయడం, తిరిగి రాబట్టడంలో సమర్థవంతమైన అభ్యాసకునిగా వుండాలి.
* శ్రోతగా వినే నైపుణ్యాలపై శిక్షణనిచ్చేవారు పఠనసామగ్రిని సమకూరుస్తారు. శిక్షణలో పాల్గొనేవారంతా ఆ సామగ్రిని చదివి మరుసటిదినం పునశ్చరణ సమావేశంలో ఇతరులతో పంచుకునేందుకై నోట్సు తయారు చేయాలి.

## శిక్షణా విషయ సమర్పణకు మార్గదర్శక సూత్రాలు

## ప్రభావవంతమైన శిక్షణాకార్యక్రమ రూపకల్పనకు ప్రాతిపాదికలు

### 1. లక్ష్యాలు, సంసిద్ధత

బృందాన్ని సంసిద్ధం చేయడంలో ఏ తరహా ప్రకటనలు చేశారు?
లక్ష్యాలను తెలిపారా?
లక్ష్యాలను గురించి వివరించారా? ప్రశ్నలకు సమయం ఇచ్చారా?
ఏ లక్ష్యాలను చేరుకున్నట్లు కనిపిస్తోంది ?
ఆశించిన లక్ష్యాలు నెరవేరాయా?

### 2. సూచనలు

సూచనలు సరిపోయినాయా?
ఒకేసారి లెక్కకుమించి సూచనలిచ్చారా?
ప్రశ్నలకు సమయం ఇచ్చారా?
సూచనలను వెంటనే ఆచరణలో పెట్టారా? సూచనలకు, వాటి ఆచరణకు మధ్య్య కార్యకలాపాల జోక్యం వల్ల ఆటంకం కలిగిందా?

### 3. చిన్న ప్రసంగాలు:

సమర్పించిన సిద్ధాంతాలు లేదా ప్రసంగాలు అర్థంచేసికోవడానికి తేలికగా వున్నాయా?
ప్రసంగాలు స్పష్టమైన స్థూల దృష్టి కలిగి వున్నాయా?
అటువంటి ప్రసంగాలు తగినవేనా?
ప్రసంగాలు వివరణలతో, అలరింపుతో కూడి వున్నాయా, లేక ప్రసంగించినవారు బిగ్గరగా ఏకబిగిన చదువుతూ పోయారా?
ఉదాహరణలు సందర్భోచితంగా, స్పష్టంగా వున్నాయా?
అంశాలను కూడగట్టేందుకు సారాంశం చెప్పారా?
ప్రసంగం ప్రారంభం / నిష్క్రమణ సాఫీగా జరిగిందా?

వక్త ఆశించిన ప్రయోజనాన్ని నెరవేర్చాడా?

4. **ప్రాసెసింగుకు వీలు కల్పించడానికి ఎటువంటి పద్ధతులు అవలంబించారు?**

ప్రతిస్పందనలను కోరారా? ఏవిధంగా?
చర్చలో నిర్దిష్ట ప్రాధాన్యతాంశాలను గుర్తించేందుకు ప్రశ్నలు సహాయపడినాయా?
సరిపోయిందా?
ముఖ్యమైన అంశాలను చర్చించారా?
ముగింపు సాధించారా?
ప్రాసెసింగును తగిన సమయంలో చేశారా? తగినన్ని సార్లు చేశారా?
నేర్చుకున్న విషయాలు తమతమ కార్య స్థలాలకు అనువుగా వున్నవా అనే విషయాన్ని చర్చించారా? ప్రాసెసింగు తర్వాత
ప్రక్రియను ఏ విధంగా అమలు చేశారు?

5. **కాలపరిమితులు :**

కేటాయించిన కాలవ్యవధులను సరిగా ఎంపిక చేశారా?
సమయ పరిమితులేమిటో తెలియజేశారా? అవ స్పష్టంగా వున్నాయా?
కాలపరిమితులను పాటించారా? మించి పోయారా? సాగదీశారా?
సమయాన్ని వృధా చేశారా? మరింత సమర్ధమైన విధంగా ఇంకేమైనా చేసి వుండవచ్చా?

6. **వేదిక ఏర్పాటు:**

శిక్షణనిచ్చేవారు గదిలో వున్న చోటు బాగున్నదా? అందరికీ కనిపిస్తున్నారా?
ఎక్కువ గోల లేకుండా సభ్యులను నియంత్రణ చేశారా?
తగినంత స్థలం వున్నదా? మరీ ఎక్కువగా వున్నదా?
వెలుతురు చాలినంత వున్నదా?
గదిలో ఎక్కువ వేడి లేకుండా హాయిగా వుందా?
అమర్చిన ఉపకరణాలు పని చేస్తున్నాయా? ఏర్పాటు బాగుగా చేశారా?
సౌకర్యంగా వున్నదా?
దృశ్యశ్రవణ పరికరాలను సరైన స్థానంలో పెట్టారా? సరిగ్గా వాడారా?
పనిచేస్తున్నాయా?

7. **పాల్గొనేవారు, సిబ్బంది:** **పాల్గొంటున్నవారిలో**

లోగడ పరిచయం వున్నవారి ఉప బృందాలను ఏ విధంగా ఉపయోగించారు? లేదా

పెద్ద గ్రూపులో ఎలా వినియోగించారు? (వేర్వేరు బృందాలు, అనేక బృందాలలోకి విడగొట్టి పంపారా మొదలైనవి).

సభ్యులు ఏమేరకు ఒకరితో ఒకరు మరింత పరిచయమయ్యారు? ఇది ఎట్లా జరిగింది?

పాల్గొంటున్నవారిలోని అనుభవం, నైపుణ్యాలకు వివిధ స్థాయిలలో ఏ విధంగా గుర్తింపు లభించింది లేదా వాటిని పరిగణనలోకి తీసుకున్నారు?

సిబ్బంది నేపథ్యాలు, వారికి గల అనుభవం రూపకల్పనలో ఎలాంటి ప్రభావం చూపాయి?

శిక్షణనిచ్చేవారి మధ్య పాత్ర విభజన ఏవిధంగా జరిగింది? ఈ విభజన శిక్షణ రూపకల్పనకు అనువుగా వుందా, ఆటంకంగా వుందా?

8. **సామగ్రి:**

అందుబాటులో వున్న వనరులను వినియోగించుకున్నారా? (మానవ వనరులు, సామగ్రి, కరపత్రాలు మొ॥)

ఎంచుకున్న సామగ్రి శిక్షణ రూపకల్పనకు అనుగుణంగా వుందా?

సామగ్రి తగిన నాణ్యత కలిగి వున్నదా?

సామగ్రి సిద్ధంగా వుందా? పంపకం పద్ధతి ప్రకారం జరిగిందా?

పోస్టర్లు స్పష్టంగా కనిపించే చోట వున్నాయా, చదవడానికి వీలుగా వున్నాయా?

9. **ప్రణాళిక, వాతావరణం:**

ఆశించిన లక్ష్యాల దృష్ట్యా, ప్రణాళిక అర్థవంతంగా వుందా?

పాల్గొంటున్న వారి ఆశలు ఏమిటి?

కాల పరిమితులు?

సదుపాయాలు?

పాల్గొంటున్న వారి మధ్య పరస్పర పరిచయం?

పాల్గొంటున్నవారు గతంలో పొందిన శిక్షణ అనుభవం?

అందుబాటులో వున్న వుద్యోగులు?

పాల్గొనేవారి సంఖ్య?

అందుబాటులో వున్న సామగ్రి?

శిక్షణ పూర్తి చేయడానికి అవకాశాలు?

విషయం నిరాటంకంగా కొనసాగిందా?

ప్రణాళికలో నిరంతరాయత వుందా?

ప్రణాళిక ప్రగతి తుది లక్ష్యాల దృష్ట్యా అర్థవంతంగా వుందా?

ప్రణాళిక మరీ క్లిష్టంగా వుందా?

ప్రణాళిక అమలులో వెసులుబాటు వుందా? మార్పులు చేశారా? ఎటువంటివి?

ప్రణాళికలో తప్పుడు అంశాలున్నాయా? పాల్గొనేవారు తమని మోసపుచ్చుతున్నారని భావిస్తున్నారా?

కార్యక్రమంలో ఎటువంటి వాతావరణం కల్పించారు?

పాల్గొంటున్నవారు విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారా?

హాస్యం కలిగించేదా? సౌలభ్యంగానా? ఉత్సాహంగానా?

## శైలికి సంబంధించిన విషయాలు:

1. **మాటతీరు**... అవసరమైనంత బిగ్గరగా వుందా? మరీ బిగ్గరగా వుందా?

మాట్లాడే ధోరణి మరీ వేగంగా వుందా? మరీ నిదానంగానా?

శబ్దాల లయ, హెచ్చు తగ్గుల్లో వైవిధ్యం వుందా?

మాటలు స్పష్టంగా పలికారా?

కంఠస్వరం ఆమోదయోగ్యంగా వున్నదా? ఆసక్తికరంగా వుందా?

విసుగనిపించిందా? కఠినంగా వున్నదా? మృదువుగా వున్నదా?

## 2. ప్రసంగంలో ముఖ కవళికలు:

కళ్ళువంక ముఖాలలోకి చూడటం చాలా?

ముఖం మీద భావాలు ఆసక్తి కలిగించాయా? బిగుసుకుపోయినట్టు వుందా? విసుగ్గా అనిపించిందా?

వస్త్రధారణ పద్ధతి చక్కగా వుందా? దృష్టి మళ్ళించేదిగా వుందా?

వ్యక్తి కూర్చోవడం, నిలుచోవడం లేదా కదలిక తీరు ఆత్మవిశ్వాసాన్ని

సూచించిందా? భయపడినట్టు వుందా?

ఆ వ్యక్తి ఆసక్తితో చెప్తున్నట్టు కనిపించాడా?

## 3. నోటి పలుకు తీరు

పదాలు స్పష్టంగా వున్నాయా? సులభంగా వున్నాయా? మరీ కఠినంగా లేవు కదా? అతికినట్టు వున్నాయా? మరీ పొడుగ్గా లేవుగా? ఒకే సారి మరీ ఎక్కువ కాదు కదా? ఒక మాట మళ్ళీ మళ్ళీ వాడారా?

శిక్షణలో పాల్గొంటున్నవారి రోజు మాట్లాడే భాషలో చెప్పారా? మదింపు చేసేదిగా వున్నదా?

తిట్లతో వుందా? అర్థంకాని మాటలతో నిండివుందా? ప్రొఫెసర్‌లాగా మాట్లాడాడా?

ప్రసంగ కర్త నోట్సు చూడకుండా మాట్లాడాడా? ప్రసంగ పాఠాన్ని కంఠస్థం చేసినట్టు కనిపించాడా?

## 4. జోక్యాలు:

గాంభీర్యం, చమత్కారం సమపాళ్ళలో వున్నాయా? చెప్తున్న అంశానికి, పాల్గొంటున్న సభ్యులకు తగినట్టుగా వున్నాయా?

ప్రశ్నలకు సమాధానం ఏవిధంగా చెప్పారు?

సహకారాన్ని ఏ విధంగా కోరారు?

వివాదాలు లేదా అతి తెలివితేటల సందర్భంలో ఏ విధంగా వ్యవహరించారు?

చెప్పేది అర్థమయ్యేలా కావలసిన చోట ఏకపాత్రాభినయం, మోడలింగ్ వంటి పద్ధతులను అవలంభించారా?

ఎటువంటి జోక్యాలు ఎక్కువ చోటు చేసుకున్నాయి? బృందం పరమైనవా? విశ్లేషణతో కూడినవా? ఆమోదం తెలియ జేసేవా? నైపుణ్యంతో మార్గదర్శకతను సూచించేవా? సానుభూతితో కూడినవా? జోక్యాలు సమయానుకూలంగా సాగాయా?

మాట్లాడేటప్పుడు వివరిస్తూ చెప్పారా? లేక వక్త ఏకబిగిన బిగ్గరగా చదివాడా?

## 5. సహ సమన్వయ కమిటీలు

సిబ్బందిని పరిచయం చేశారా? బాగా కనిపించేటట్టు వున్నారా? గుర్తు పట్టేటట్టు వున్నారా?

సహ బోధకుడు వున్నారా? జట్టుగా వున్నారా? సిబ్బంది పరస్పరం సహకరించుకున్నారా?

బోధకులు సమర్థులుగా పద్ధతి ప్రకారం నడుచుకున్నట్టు విషయ పరిజ్ఞానం వున్నవారిగా సిద్ధమైవచ్చినట్టు కనిపించారా? సిబ్బందిని కార్యకలాపాల్లో భాగస్వాములను చేశారా? శిక్షణలో పాల్గొనే వారి పట్ల ఆసక్తిని వ్యక్తం చేశారా?

సభ్యులను ఏ విధంగా నియంత్రణ చేశారు? సిబ్బంది చూసీచూడనట్టు వదిలేశారా?

బోధకులు తమ ప్రసంగంలో వ్యక్తిగత విషయాలకు వెళ్ళారా? తమ ఉనికిని, అనుబంధాన్ని, నిజాయితీని ప్రదర్శించారా?

## మార్గదర్శక సూత్రాలను ఎలా ఉపయోగించుకోవాలి?

ఒక శిక్షణ కార్యక్రమం లో సహాయకుడు ఒక నిర్దిష్ట పరిధిలో శ్రద్ధ పెట్టి అభ్యసించేందుకు వీలుగా బృందంలోని సభ్యులకోసం రూపొందించిన ప్రణాళికాబద్ధమైన సంఘటనలను (నిర్మితమైన అనుభవాలు) వరుసక్రమంలో సమర్పిస్తాడు.

ఇంతకు పూర్వం పేర్కొన్న మార్గదర్శకసూత్రాలు బోధకుని బోధనా నైపుణ్యాలను మెరుగు పరచేందుకు ఉపయోగపడతాయి. శిక్షణ నిచ్చేవారు (లేదా సహశిక్షకులు) ఈ మార్గదర్శక సూత్రాలను ఉపయోగించుకునే కొన్ని విధానాలను కింద సంక్షిప్తంగా పేర్కొనడం జరిగింది.

### I. శిక్షణకై విషయ నివేదికను సిద్ధంచేసుకోవడం

ఎ. సహ బోధకునికి ఏ అంశాలు అత్యంత ప్రధానమైనవో, ఏ అంశాల్లో అతడు/ ఆమె మరింత మెరుగు పరచడానికి ప్రయత్నిస్తున్నారో లేదా అభిప్రాయసేకరణ కావాలనుకుంటున్నారో, మంచి విషయ సమర్పణ అంటే వారి

సిద్ధాంతాలేమిటో ఒకరితో ఒకరు సంప్రదించి, చర్చించుకోవాలి.

బి. శిక్షణకు ముందుగానే అన్ని అంశాలను సిద్ధంగా వున్నాయో లేదో సరిచూసుకుని చెక్ చేసుకోవాలి.

సి. అలవాటుకోసం తాను శిక్షణలో పాల్గొంటున్నట్లు భావించి ముందుగానే ప్రాక్టీసులో సహబోధకుని విషయసమర్పణ ఎలా వున్నదీ మదింపు చేయాలి.

## II. శిక్షణ సమయంలో బోధనపై అభిప్రాయాలను నమోదు చేయాలి

బోధన విధాన రూపకల్పనలో అభిప్రాయ సేకరణను పొందు పరచటం ఎంతో ఉత్తమం.

మార్గదర్శక సూత్రాలను ఏ విధంగా ఉపయోగిస్తారు, అభిప్రాయాలను ఎవరు సేకరిస్తారు,

ఫారాలు నింపడానికి శిక్షణలో పాల్గొనే సభ్యులకు లేదా పరిశీలకులకు ఎంత సమయం కేటాయిస్తారు, గుణదోషాలను బేరీజు వేసేందుకు ఎంత సమయం ఇస్తారు తదితర విషయాలను నిర్ణయించాలి.

ఎ. సహబోధకులు ముఖ్యమనుకున్న అంశాలపై అప్రమత్తంగా వుండాలి.

బి. ప్రతి అంశానికి ప్రత్యేకంగా ఉదాహరణలు ఇవ్వాలి. లేదా సంఘటనలను ఉదహరించాలి.

సి. ప్రతి విషయాన్ని సమర్పించిన తీరును వర్ణిస్తూ విశేషణ పదాలు, ప్రతిస్పందనలతో కూడిన పట్టికను తయారు చెయ్యవలసిందిగా శిక్షణలో పాల్గొనే సభ్యులకు చెప్పాలి.

(విశేషణ పదాలతో కూడిన జాబితాను ముందుగానే చదివితే సభ్యులంతా ఆ మాటలను గుర్తుపెట్టుకుని మానసికంగా సిద్ధమవుతారు. ఆ జాబితాను అప్పటికప్పుడు కూడా తయారు చేయవచ్చు)

## III. ప్రతిస్పందన కోరడం

సభ్యులు తమ ప్రతిస్పందనను లిఖిత రూపంలో కానీ, పెద్ద బృందంలో చర్చ లేదా చిన్న బృందంద్వారా ప్రాతినిధ్యం ద్వారా తెలియచేయవచ్చు. సమన్వయకర్తలకు తగిన నైపుణ్యం లేకపోతే మౌఖికంగా ఇచ్చే ప్రతిస్పందనను వినడం కష్టం అనిపించవచ్చు. మౌఖిక ప్రతిస్పందనను గ్రహించేందుకు కొన్ని నియమాలు:

### ఎ. శ్రద్ధగా వినడం వల్ల ప్రతిస్పందన బాగుంటుంది

శిక్షణనిచ్చేవారు మాట్లాడే సమయం పెరిగేకొద్దీ, ప్రతిస్పందన తగ్గిపోతుంది, సభ్యుల వ్యాఖ్యలు మందగిస్తాయి. కార్యక్రమం, పాల్గొనేవారిపై ఎటువంటి ప్రభావం చూపిందనే విషయం అర్థంచేసుకోవడం కష్టమౌతుంది. ప్రతి సభ్యుడి స్పందన తెలుసుకున్నామని నిర్ధారించుకునేందుకు, వీలైనంత విస్తృతంగా వ్యాఖ్యలు కోరడం మంచిది. అనవసర వివరణ ప్రతిస్పందనను అణచివేస్తుంది.

### బి. స్నేహపూర్వకంగా వ్యవహరిస్తే ప్రతిస్పందన బాగుంటుంది

ప్రతిస్పందన అందుకుంటున్న సమయంలో సమన్వయకర్త, ఒక వేళ విమర్శలు వస్తే - అది తన పట్ల వ్యక్తిగత విమర్శలు కావనీ, తన విషయ సమర్పణ నైపుణ్యాన్ని విమర్శిస్తున్నారనీ గ్రహించుకోవాలి. ప్రతిస్పందనకు జవాబు లభించలేదంటే, దానిని సమన్వయకర్త వాస్తవంగా పరిగణించి, ఆమోదించాడని అనుకోరాదు. తాను విన్న దానిలో 95 శాతాన్ని కానీ కేవలం 5 శాతాన్ని కానీ ఆమోదించే అవకాశం వున్న సర్వే కార్యక్రమాన్నే ప్రతిస్పందన సమావేశం అంటారనీ గుర్తించాలి. పాల్గొన్న సభ్యులు చెప్పే వాటిని విని, వారు తనను విమర్శిస్తున్నారా లేదా, తన శిక్షణకు ప్రతిస్పందిస్తున్నారా అని నిర్ణయించే హక్కు సమన్వయకర్తదే, ఆ స్పందన కొత్త విషయాలు తెలిపేదిగా, ఉపయోగకరంగా వుందా లేదా, ఆ ప్రతిస్పందన ఆధారంగా మార్పులు తీసుకురావడం సమర్థనీయమా కాదా అనే విషయాన్ని సమన్వయకర్తే నిర్ణయించాలి.

## సి. ప్రతిస్పందన వచ్చేలా ప్రోత్సహించేందుకు పద్ధతులు

1. సానుకూల, ప్రతికూల స్పందనలు కోరడం
2. విషయసమర్పణలో ఏదన్నా ఒక అంశం గురించి ప్రత్యేకంగా స్పందన కోరడం
3. అవసరమైన చోట స్పష్టీకరణ కోరడం
4. ఒక సభ్యుని ప్రతిస్పందన ఇతరుల అభిప్రాయాన్ని ప్రతిఫలిస్తోందా లేదా అని నిర్ధారించేందుకుగాను ఒకరి స్పందనను ఇతరుల వాటితో పోల్చి చూడడం (ఒకే అంశంపై మరికొన్ని వ్యాఖ్యలు కోరడం)
5. చర్చనీయాంశాలపై వచ్చిన ప్రతిస్పందనపై మాత్రమే వ్యాఖ్యానం చేయాలని సభ్యులను కోరడం
6. సమన్వయకర్త మౌనం వహించిన సందర్భాల్లో సభ్యులు తమ తోటి వారిని హేళన చేయడం, విమర్శించడం చేయరాదని వారిని కోరడం.
7. సభ్యులు చేస్తున్న వ్యాఖ్యలను వెంటనే నమోదు చేయాలి. దీనివల్ల సమాచారాన్ని గుర్తించి, పోగొట్టుకోకుండా వుండేందుకు, సమన్వయ కర్త నిరుపయోగమైన ప్రతిస్పందన ఇవ్వకుండా వుండేందుకు వీలవుతుంది.

శ్లో॥ స్వగృహే పూజ్యతే మూర్ఖః
స్వగ్రామే పూజ్యతే ప్రభుః।
స్వదేశే పూజ్యతే రాజా
విద్వాన్ సర్వత్ర పూజ్యతే ॥

**- మూర్ఖుడు తన యింటనే గౌరవించబడతాడు. ప్రభువు తన గ్రామంలోనే ఆదరించబడతాడు. రాజు తన రాజ్యంలో మాత్రమే ఆరాధించబడుతాడు. అయితే విద్వాంసుడు అన్ని చోట్ల పూజించబడుతాడు.**

## వినే ప్రతిభ - వినడంలో మెళకువలు

వినడం అనేది నైపుణ్యంతో కూడుకున్న విషయం. దీనిపై ఎంతో చర్చ జరుగుతుంటుంది. వినడం అంటే తల పంకించడం, సమయం గడపడం కాదు. అవతలి వ్యక్తి అంటున్నదేమిటో తమకు అర్థం అవుతోందని నిర్ధారించుకోవడం. బృందంలో ఇది సాధారణంగా జరుగదు. తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు పోటీ పడేవారు, అంతకు ముందు మాట్లాడిన వారి ఉద్దేశం ఏమిటో, వారి మాటలకు అర్థం ఏమిటో తెలుసుకునేందుకు క్షణకాలం కూడా ప్రయత్నించరు.

శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేవారు తమ అభిప్రాయాలను బిగ్గరగా ప్రకటించేందుకు శిక్షణనిచ్చేవారు అనుమతించరాదు. ఈ అభిప్రాయాలు వాస్తవాలు ఆధారంగా కలిగి వుండాలి, వాస్తవాలను సవాల్ చేసి, తరచి చూసి, వివరించాలి. బృందంలో సభ్యుడెవరైనా తన అంతరాంతరాల్లోనుంచి వెలువడిన అభిప్రాయమంటూ ఒక వ్యాఖ్య చేస్తే, దానిని కూడా వివరించవలసి వస్తుంది.

## శ్రద్ధగా వినడానికి, వింటున్నట్లు కనిపించడానికి:

- మాట్లాడుతున్న వ్యక్తి కళ్ళలోకి సూటిగా చూడడం
- తల పంకించడం
- ఆ వ్యక్తికి ఎదురుగా కూర్చోవడం
- ముఖంలో హావభావాలు కదపక పోవడం
- అసహనంగా చేతులు కదపకపోవడం
- గడియారం వైపు చూడక పోవడం
- ముఖంపై చేతులు పెట్టుకోకపోవడం
- తాము విన్నట్లుగా ధృవీకరించేందుకు ఫ్లిప్ ఛార్ట్‌లో పాల్గొన్నవారి అభిప్రాయాలను నమోదు చేయడం (తమ వ్యాఖ్యలను లిఖిత పూర్వకంగా నమోదు చేయకపోతే బృందం సభ్యులు ఆగ్రహించవచ్చు. బాధ పడవచ్చు ) మొదలైనవి అవసరం.

వింటున్న విషయాన్ని మాటలతో ధృవీకరించడం మరీ ముఖ్యం.

అవతలి వ్యక్తి దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి ఇది ప్రయత్నం అంటే

- అవగాహనను, సానుభూతి వ్యక్తం చేయడం (ఉదా । "మీరు చెప్పింది కరెక్టే ।" "అది కొంచెం సమస్యలా అనిపిస్తుందే" " అది మీకు ఆశ్చర్యంగా, అనూహ్యంగా అనిపించి వుంటుంది కదూ ।")
- సూటి ప్రశ్నలు అడగటం
- విషయాన్ని మరింత స్పష్టంగా అర్థంచేసుకునేందుకు, పునరావృతం చేయడం (అంటే, గత ఆరునెలలుగా ఈ సేవలు 80 శాతం మేరకే ఫలితం చూపాయని మీరు అంటున్నారన్న మాట)
- వ్యాఖ్యను పూర్తిగా తరచి చూసేంతవరకు తీర్పరితనానికి పోకపోవడం
- ప్రతి ఒక్కరి దృక్కోణాన్ని వాస్తవంగా ఆమోదించడం - బృందంలో సభ్యుడి అభిప్రాయాన్ని తిరస్కరించకపోవడం
- ఎట్టి పరిస్థితుల్లో వెటకారం, హేళన చేయక పోవడం
- అభిప్రాయాలు వ్యక్తం చేసినందుకు సభ్యులకు కృతజ్ఞతలు చెప్పడం.

శ్లో॥ జయంతితే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః।
నాస్తితేషాం యశఃకాయే జరామరణజంభయమ్॥

పాఠ్యాంశం III

## మంచి శ్రోత కావడం ఎలా?

1. మాట్లాడడం మానివేయడం
 మీరే మాట్లాడుతుంటే వినడం సాధ్యంకాదు.
 పోలోనియస్ (హామ్లెట్): 'ప్రతి వ్యక్తికీ నీ చెవులను
 అప్పగించు, నీ గాత్రం మాత్రం కొందరికే ఇవ్వు'
2. మాట్లాడే వ్యక్తికి సానుకూలత కల్పించండి:
 స్వేచ్ఛగా, నిస్సంకోచంగా మాట్లాడేలా ప్రోత్సహించండి. దీనినే సానుకూల వాతావరణం అంటారు.
3. మీరు వినాలన్న ఆసక్తితో వున్న విషయాన్ని వక్తకు తెలిసేలా చూడండి.
 ఆసక్తి వున్నట్లుగా కనిపించండి. ఆ భావం కలిగించండి. ఎవరైనా మాట్లాడుతున్నప్పుడు మీరు మీ ఉత్తరాలు చదువుకోవడం బాగుండదు.
 వ్యతిరేకించాలన్న ఉత్సుకతతో కాక అర్థం చేసుకోవాలన్న ఆసక్తితో వినండి.
4. దృష్టి మళ్ళించే వస్తువులు, విషయాలను తొలగించండి.
 కాగితంపై పిచ్చి గీతలు గీయడం, బల్లపై దరువు వేయడం, కాగితాలు సర్దడం చేయకండి. తలుపు వేస్తే, బయట శబ్దాలు కొంత తగ్గుతాయేమో?
5. వక్త దృక్కోణాన్ని చూడడానికి ప్రయత్నించండి
6. సహనంతో వినండి.
 వక్తకు సహాయం ఇవ్వండి. అంతరాయం కలిగించవద్దు.
 తలుపు వైపు అడుగు వేయడం, నడిచి వెళ్ళిపోవడం చేయకండి.
7. అసహనంతో చిరాకు పడకండి.
 కోపం వచ్చిన వారు ప్రతి పదాన్ని తప్పుగా అర్థంచేసుకుంటారు.
8. వాదనలు, విమర్శలు తగ్గించండి
 దీనివల్ల వక్తలు ముడుచుకుని పోయి, మాట్లాడడం మానివేయవచ్చు లేదా కోపం తెచ్చుకోవచ్చు. వాదించకండి, వాదనలో మీరు గెలిచినా, ఓటమికూడా మీదే అవుతుందని గుర్తుంచుకోండి.
9. చర్చతో ప్రమేయం వున్న ప్రశ్నలడగండి.
 ఈ ప్రశ్నలు వక్తను ప్రోత్సహించి, మీరు శ్రద్ధగా వింటున్న విషయాన్ని ధృవీకరిస్తాయి.
10. మీరు మాట్లాడడం మానివేయండి.
 ఈ మార్గదర్శక సూత్రాన్ని మొదట చెప్పి, మళ్ళీ చివరలో పునరావృతం చేయడానికి కారణం - ఇది అతి ముఖ్యమైనది, ఇతర సూత్రాలన్నీ దీనిపై ఆధారపడివున్నాయి. కనుక. మీరే మాట్లాడుతూ వుంటే మంచి శ్రోత కావడం సాధ్యం కాదు.

ఇతివృత్తం - 5

సృజనాత్మకతను పెంపొందించటం

## సృజనాత్మకతను పెంపొందించడం

బాలకార్మికసమస్య అనేది అత్యంత సంకీర్ణమైన సమస్య.
దీన్ని మామూలుగా మూస పోసిన పద్ధతిలో పరిష్కరించడం కష్టం. ఈ సమస్యను సమర్థతతో పరిష్కరించాలంటే సృజనాత్మకమైన, కల్పనాత్మకమైన స్పందనలు ఎంతైనా అవసరం. కాబట్టి బాలకార్మికసమస్యను నివారించి నిర్మూలించడానికి అవసరమయ్యే వ్యూహాలను రూపొందించి అమలు చేయాలంటే సృజనాత్మక శక్తిని ప్రతి ఒక్కరిలో ఇనుమడింప చేయాలి.

బాలకార్మిక సమస్య అన్న సమస్య గురించి ఈ తరగతుల్లోని శిక్షణ అభ్యర్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించటమే ఈ తరగతి ముఖ్యోద్దేశ్యం

### ఉద్దేశం:

సృజనాత్మక ఆలోచనను, శక్తిని అభివృద్ధి చేయటం

## శిక్షణా విధానం

- శిక్షణ అభ్యాసాల ద్వారా అనుభవపూరిత అభ్యాసన
- అభ్యాసమునకు సంబంధించి ఒక కాగితం పంచడం జరుగుతుంది

  శిక్షణ - అభ్యర్థులంతా వారిచ్చిన 9 చుక్కలను, నిరంతరాయంగా పెన్ను ఎత్తకుండా 4 సరళ రేఖలతో మాత్రమే కలపాలి.
- ఈ అభ్యాసాన్ని పూర్తి చేయటానికి శిక్షణ - అభ్యర్థులకు 5 నిమిషాలు వ్యవధి ఇస్తారు.
- ఆ తరువాత శిక్షణ - అభ్యర్థులనందరినీ చిన్న బృందాలుగా విడదీయడం జరుగుతుంది. అలా చేయటం వల్ల అభ్యాసనా ఫలితాలను వారే పరిశీలించుకుని సృజనాత్మకతతో ఈ సమస్యను పూరించేలా ఉంటుంది.
- ఈ అభ్యాసాన్ని పూర్తి చేయటానికి ఈ బృందాలకు 15 నిమిషాల వ్యవధి ఇస్తారు.

- ఆ తరువాత ప్రతి బృందం నుండి ఒక ప్రతినిధి వచ్చి సమస్య పరిష్కారానికి వారు రూపొందించిన సృజనాత్మక ఆలోచన ఏమిటో చెప్పాలి.
- ఒకవేళ ఏ ఒక్క బృందం వారు కూడా ఈ పనిని జయప్రదంగా పూర్తిచేయలేని పక్షంలో శిక్షణనిచ్చేవారు ఈ సమస్యను పరిష్కరించి, వారు అనుసరించిన సృజనాత్మక మార్గాలేమిటో నొక్కి చెప్తారు.
- ఆ తరువాత శిక్షణ - అభ్యర్థులు అభ్యాసనా ప్రక్రియలో వారి వారి
- ఆలోచనలను అనుభవాలను, భావాలను, పరస్పరం పంచుకుంటారు. అటు పిమ్మట, శిక్షణనిచ్చేవారు వీటినే ఆధారంగా చేసుకుని, క్షేత్ర స్థాయిలో వాటిని సృజనాత్మకంగా ఉపయోగిస్తారు.

## ఫలితాలు

- సృజనాత్మక ఆలోచనా సరళిలో, శక్తిలో అభివృద్ధి.

## సామర్థ్యాలు

- కల్పనాత్మకంగా సమస్యలను పరిష్కరించగలిగే సమర్థత
- బాలకార్మిక సమస్యకు తమ అభ్యాసానికి సంబంధం కలిపే సమర్థత

## 9 చుక్కల అభ్యాసన

ఈ కింద ఇవ్వబడిన 9 చుక్కలను 4 సరళరేఖలతో, పెన్ను ఎత్తకుండా 5 నిమిషాల్లో కలపాలి.



## సృజనాత్మకతను అభివృద్ధి చేయడం

### సృజనాత్మకత అంటే ఏమిటి ?

- సృజనాత్మకత నుండి ఉత్పన్నమయ్యేది
- ఏ ఉత్పత్తి లేదా శోధన వినూత్నంగా ఉంటుందో, అంతేకాక అది ఉపయుక్తంగా, సుసంగతంగా, గిట్టుబాటుగా, విశిష్టంగా విలువైనదిగా వుండేటటువంటిది. ప్రస్తుతం ఉన్న ఉత్పత్తులకన్నా, సృజనాత్మక కృషితో వెలువడిన ఏ ఉత్పత్తైనా సరే అత్యంత విశిష్టమైనదిగాను, వైవిధ్యమైనదిగాను ఉండి ఉండాలి.
- క్లిష్టమైన, అస్పష్టమైన, సందిగ్ధమైన సమస్యలన్నిటికీ విశిష్టమైన నూతన
- పరిష్కార మార్గాలను రూపొందించడానికి మానవులకు అవసరమయ్యే మానసిక పునశ్చరణ, సామర్థ్యాలే ఈ సృజనాత్మకత.

## సృజనాత్మకతలోని అంశాలు

- ప్రస్తుతం నెలకొన్న ఏ విధమైనటువంటి సమస్యకు/పరిస్థితికి/విషయానికి అనుగుణంగా ఎన్ని రకాల సుసంగతమైన భావాలను సాపేక్షంగా వెంటవెంటనే అందించగలిగే సమర్థత - దీన్నే భావ సహజత్వం అంటారు.
- అభిప్రాయాలను / ఆలోచనలను మార్చే నైపుణ్యం, ఒక ప్రసక్తి నుండి మరో ప్రసక్తికి మారటం, సమస్యలకిచ్చే పరిష్కార మార్గాలని మార్చటం - దీన్ని భావ సరళత్వం అంటారు.
- ప్రశ్నలకు అసాధారణమైన, వినూత్నమైన, విలక్షణమైన సమాధానాలనిచ్చే సమర్థత, పరిస్థితులు, సమస్యలు, సంఘటనల అర్థవివరణ - దీన్నే సహజ ప్రకర్ష అంటారు.
- క్లిష్టమైన, సందిగ్ధమైన సమస్యలు/పరిస్థితులను సవాలు చేసి వాటికి పరిష్కార మార్గాలను వెతికే సామర్థ్యం, వాటిని విశ్లేషించి, ఏకీకృతం చేసి, స్పష్టీకరించి, పరిష్కరించటం - దీన్ని క్లిష్టతర పునశ్చరణ అంటారు.

## సృజనాత్మక వ్యక్తుల లక్షణాలు

- ధృఢమైన కుతూహల భావం
- నిర్మొహమాటమైన, స్వతంత్రమైన ఆలోచనా వివేచనా శక్తి
- విషయాలని అసాధారణ ధోరణిలో చూసే సామర్థ్యం
- ప్రత్యక్షంగా కనిపించే వ్యతిరేకతలను, ప్రతివాదాలను స్వీకరించి సమన్వయించటం
- అస్పష్టత పట్ల సహనం
- తీవ్రమైన అర్థ వివేచన, అంతర్నిహిత శక్తిని పెంపొందించుకోవటం
- బలమైన స్వతంత్ర ప్రతిపత్తి భావం
- వర్గ నియంత్రణలకి, ప్రామాణికాలకి బద్ధులు కారు.
- పట్టుదల, ప్రేరణ కలిగిన వారు
- పెంపొందిన ఊహాత్మక, కల్పనాత్మక శక్తి కలవారు
- ఎన్నో రకాల ఆలోచనలను, దృష్టికోణాలను ఉత్పన్నం చేసే సామర్థ్యం
- సరళత్వం, సహజత్వం కలగటం

* దృష్టిని సారించి కేంద్రీకరించే సామర్థ్యం

## సామూహిక సృజనాత్మకత

* ఒక్కవ్యక్తిలో లేని వైవిధ్యమైన అనుభవాలను, నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని సామూహిక చర్చల ద్వారా ఒకే చోట చేర్చవచ్చు.

* వ్యక్తికన్నా సామూహిక బృందాలే తప్పులను శోధించటానికి కాని, నివారించటానికి కానీ తొలగించటానికి కానీ సామర్థ్యాన్ని కలిగి వుంటారు.

* సామూహిక బృందాల్లో పరస్పర అభ్యాసక, సభ్యుల ప్రేరణ వల్ల ఒక సమస్యను కలసికట్టుగా పరిష్కరించటం వల్ల సమీకృత ఫలితాలు వస్తాయి.

* ఒక వ్యక్తి ఇచ్చిన పరిష్కారానికంటే ఒక బృందం సమకూర్చిన పరిష్కారాన్నే ఎక్కువ మంది ఆమోదిస్తారు.

* సలహాలను/పరిష్కారాలను అమలు పరచటంలో సామూహిక బృందాలలోని వారి ప్రమేయం ఉన్నట్లైతే వారు వాటిని మరింత ఉత్పాదదాయకంగా, సమర్ధవంతంగా అమలు పరుస్తారు.

## సృజనాత్మకత - పోటీ వనరుల్లో ఒకటి

* ఎదుగుదలకు, అభివృద్ధికి, కార్యనిర్వహణ మెరుగు పరచటానికి కొత్త అవకాశాలను శోధించాలి.

* క్లిష్టమైన సమస్యలను కల్పనాత్మక దృక్పథంతో, అంతర దృష్టితో తక్కువ వ్యయంతో విశ్లేషించి పరిష్కరించాలి.

* సంస్థల పటిష్ఠమైన పనితీరుని విస్తరిస్తూ అన్ని కార్య విధుల విభాగాల్లో వాటిని సమన్వయించాలి.

* సంస్థ యాజమాన్యంలో పరస్పరం కార్యవిధులను సంఘటిత పరచటానికి బలపరచడానికి తోడ్పడాలి.

* యాజమాన్యంలో సంపూర్ణ నాణ్యత నియంత్రణ, సమయ పాలన, వంటి సృజనాత్మక విధానాలను ప్రణాళికలు వేసి అమలు చేసి వాటి ఉపయుక్తతను పెంచటానికి తోడ్పడాలి.

* సంస్థల పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాల పటిష్టతను బలపరుస్తూ సాంకేతిక నూతన కల్పనలతో, ఉత్పత్తి మెరుగుదలలో యాజమాన్యానికి తోడ్పడాలి.

* ఉత్పత్తి అభివృద్ధి ప్రక్రియను దశలవారీగా ఆరంభంనుంచి మార్కెట్‌లో ప్రవేశ పెట్టటం, దాని వాణిజ్య ఉత్పత్తి వరకు అన్నిటినీ కుదించి వేయాలి.

## సృజనాత్మక మెళకువలు

* మేధోమధనం (Brain storming)
* ప్రతికూలంగా మేధోమధనం
* చెక్‌లిస్ట్ మెళకువ
* లక్షణాల పట్టిక తయారు చేయడం
* వాక్య రచనా సంబంధంగా (Synectics)
* భాషా విషయక (మార్ఫలాజికల్) విధానం
* డెల్ఫి విధానం
* మాండలిక పద్ధతి
* జన్యుశాస్త్ర అభ్యాసన విధానం

* ప్రజలు - వారు పని చేసే ప్రదేశాల్లో వారు వారి పనిని అర్థవంతంగా, సవాలుగా, కార్యసాధనకై, అభివృద్ధికై పాటుపడేలా చేస్తుంది.

* సాంకేతిక విజ్ఞానం - ఇప్పటికే సాధించిన వాటిని మెరుగు పరుస్తూ

నాణ్యత, ఉత్పత్తి, నూతన కల్పనల్లోని కార్యనిర్వాహక సమస్యలను పరిష్కరించడం.

* బహిరంగ సమాచార మార్పిడీ, పాల్గొనడం, సహకారం, పరస్పరాభివృద్ధి విషయాలకు సంబంధించి సంస్థ విధానాలు, స్వరూప స్వభావాలు.
* ఖర్చు తగ్గింపు, నష్టాల నివారణ, ఉత్పత్తులు/సేవల మీద పెరిగిన విలువ, పెరిగిన అమ్మకాలు, ఆదాయం (సంస్థ ఉత్పత్తుల సేవల అత్యున్నత నాణ్యతతో వినియోగదారులు సంతృప్తి పొందటం) విషయాలకు సంబంధించి సంస్థ ఆర్థిక పరిస్థితి.

## శిక్షణ, సృజనాత్మక నైపుణ్యాన్ని ఉపయోగించటంలో గల ఉద్దేశాలు

* కార్య నిర్వహణలోని కొరతలను సరిదిద్దటం
* కొత్త ఉత్పత్తులు, విధానాలకు సంబంధించి సృజనాత్మక, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించటం
* కొత్త విధానాలను సమర్థవంతంగా రూపొందించి, అమలు పర్చటం
* కార్య సిబ్బందిని గురించి ప్రణాళిక రూపొందించి/బదలాయింపులకు సంసిద్ధపరచడం
* వ్యక్తిగత, సంస్థ దృక్పథంలో చూసి వారి మధ్య నిజమైన అనుకూలత కోసం, ఉద్యోగుల భవిష్య ప్రణాళికను రూపొందించటం
* సంస్థలు, పర్యావరణ అనుకోని పరివర్తనలు తట్టుకోగలగటానికి కార్యసిబ్బందిని, ముఖ్యంగా యాజమాన్య సాంకేతిక స్థాయిల్లో తయారుచేయటం.
* భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని వస్తున్న మార్పులకు, కదలికలకు ధోరణులకు అనుగుణంగా అర్థవివేచనను పెంపొందించటం
* సమస్య పరిష్కారంలో, నూతన కల్పనల్లో సృజనాత్మక మెళకువలను ఉపయోగించటంలో ఉద్యోగుల్లో పోటీ భావాన్ని పెంపొందించటం

## శిక్షణనిచ్చేవారి శైలి, సృజనాత్మకతను పెంపొందించే పద్ధతులు

* బహిరంగమైన, స్వరూప స్వభావాల వికేంద్రీకరణను రూపొందించడం
* సృజనాత్మక ప్రయోగానికి ప్రాముఖ్యత నిచ్చే ఒక సంస్కృతిని పెంపొందించడం
* ప్రయోగాత్మక స్వభావాలని ప్రోత్సహించడం
* విజయ గాథల ప్రచారం
* ఓటమిని కూడా ఆమోదించే పరిస్థితిని కల్పించడం
* అన్ని స్థాయిల్లో సమర్థవంతమైన, భావ ప్రసరణకు ప్రాముఖ్యం ఇవ్వడం
* కొత్త చర్యలు చేపట్టటానికి వనరులను అందుబాటులో తీసుకురావడం
* కొత్త ఆలోచనలను తేలిగ్గా ఖండించి వేయకుండా చూడడం
* వనరుల కేటాయింపులో అధికారుల పెత్తనాన్ని తొలగించడం
* విజయం సాధించిన వారికి తగు ఆర్థికపరమైన, ఆర్థికేతర బహుమతులను అందివ్వటం
* నష్టం కలిగించే అవకాశాన్ని, ప్రశ్నించటాన్ని సమర్థించే ఒక కార్పొరేట్ సంస్కృతిని అందించటం
* యాజమాన్య జోక్యాన్ని తగ్గించటం
* నిఘా/ మూల్యంకనంనుంచి/స్వేచ్ఛ కలిగించటం
* ఆఖరి గడువులను సడలించడం
* కొత్తకార్యకలాపాలని చేపట్టడానికి బాధ్యతలను అప్పగించటం

## ఇతివృత్తం - 6

# బాలకార్మిక సమస్యకు జాతీయ, అంతర్జాతీయ ప్రతిస్పందనలు

6.1 బాలకార్మిక సమస్యకు జాతీయ ప్రతిస్పందనలు

6.2 బాలకార్మిక చట్టాలు - వాటి అమలు

6.3 బాలలు - బాల కార్మికులపై అంతర్జాతీయ ప్రతిస్పందనలు

6.4 బాలలు - బాలకార్మికులపై ఆంధ్రప్రదేశ్ ప్రతిస్పందనలు

## 6.1. బాలకార్మిక సమస్య - జాతీయ ప్రతిస్పందనలు

బాలకార్మిక సమస్య అనేది భారతదేశంలో చాలాకాలం నుంచీ విధానసూత్రీకరణలో సంపూర్ణ భాగంగానే ఉంది. ఏదైనా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలంటే ప్రభుత్వ విధానం యొక్క పరిణామమును దానియొక్క వివిధ భాగాలను పరిశీలించటం అవసరం. ఈ విధానాలను విమర్శనాత్మక దృష్టితో అర్థం చేసుకోవాలి. వానిలోని బలాల ఆధారంగా నమూనా నిర్మించటం ద్వారా మరింత లక్ష్యవంతమైన, ఫలవంతమైన ప్రజాభాగస్వామ్యానికి వీలవుతుంది. దానికి తగినట్లుగా ఈ విభాగము యొక్క లక్ష్యం ఈ క్రింద అంశాలను విమర్శనాత్మక అంతర్దృష్టితో పరిశీలించటం.

* బాలకార్మిక సమస్యకు సంబంధించిన రాజ్యాంగ సంబంధవివరాలు.
* విద్యకు సంబంధించి రాజ్యాంగ వివరాలు
* బాలకార్మిక సమస్యపై వివిధ కమిటీలు, కమీషన్‌ల ప్రధాన సూచనలు
* జాతీయ బాలకార్మిక విధానం 1987.

### పద్ధతి

ప్రసంగము, చర్చ పద్ధతి (లెక్చర్ కమ్ డిస్కషన్)

### ఫలితము -

భారతదేశంలో బాలకార్మిక సమస్యకు సంబంధించి ప్రస్తుతం అమలులోని ప్రభుత్వ విధానమును విమర్శనాత్మకముగా గ్రహించటం.

### సామర్థ్యం

జాతీయ బాలకార్మిక విధానం 1987, రాజ్యాంగ పర అంశాలకు సంబంధించిన విజ్ఞానము గ్రహించటం.

### రాజ్యాంగ సంబంధ వివరాలు

బాలకార్మిక సమస్యను ఎదుర్కోవటంలో భారతదేశం సకారాత్మక విధానమును అనుసరిస్తోంది. బాలలకు సంబంధించి ప్రత్యేకంగా బాలకార్మికులకు సంబంధించి భారతదేశ రాజ్యాంగం ఈ క్రింది అధికరణలను కలిగి ఉంది.

### అధికరణ 23

వెట్టిచాకిరి, బలవంతపు శ్రామికత్వంలను నిషేధించటం:-

బలవంతపు వేధింపులు, కార్మికులను నీచంగా చూడటం వంటి ఇతర పద్ధతులను నిషేధించారు. ఎవరైనా ఈ నిబంధనను అతిక్రమిస్తే చట్టం ప్రకారం అది శిక్షార్హమైన నేరం.

### అధికరణ 24

కర్మాగారాల వంటి చోట బాలకార్మికులను నిషేధించటం, కర్మాగారం, గనులు లేదా ఇతర ప్రమాదకరమైన పనులలో 14 సం॥ లోపు బాలలను నియమించరాదు

### అధికరణ - 39(ఇ) (ఎఫ్)

రాజ్యముచేత నిర్ణీత విధాన సూత్రాను అనుసరింప చేయటం.

రాజ్యము యొక్క విధానమును ఈ క్రింది విధంగా నిర్దేశించవచ్చు.

39(ఇ) ఏ విధమైన ఆర్థిక అవసరాలకారణంగా కార్మికుల, బాలుర, ఆరోగ్యధృఢత్వాలకు హాని కలుగరాదు. వారి వయస్సుకు, ధృఢత్వానికి తగనటువంటి రీతిలో వారిచేత బలవంతంగా పనిచేయించరాదు.

39(ఎఫ్) బాలురు చక్కగా వృద్ధి చెందటానికి తగిన అవకాశాలను సౌకర్యాలను కల్పించి, ఆరోగ్యకరమైన వాతావరణంలో వారి స్వేచ్ఛ, గౌరవాలు పరిరక్షించబడాలి. బాల్యం యవ్వనం ఏ విధమైన పీడనకు గురికాకుండా సంరక్షించబడాలి. నైతిక వాస్తవిక అభివృద్ధికి దోహదపడేలా బాలురకు సరైన అవకాశాలు కల్పించబడాలి.

### నిబంధన

బాలలకు నిర్బంధోచిత ప్రాధమిక విద్య కల్పించుట.

రాజ్యాంగం అమలులోనికి వచ్చిన పది సంవత్సరాల లోగా దేశంలోని బాలలందరకు 14 సంవత్సరాలు నిండువరకు నిర్బంధోచిత విద్యను అందించాలి.

### నిబంధన 51 (సి)

అంతర్జాతీయ శాంతి భద్రతల కల్పన కోసం ప్రభుత్వం ఈ క్రింది విధంగా పాటు పడాలి.

అంతర్జాతీయ చట్టాలను ఒప్పందాలను గౌరవిస్తూ ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందించాలి.

## బాలకార్మిక వ్యవస్థపై కమిటీలు, కమీషన్‌లు

బాలల పని పరిస్థితులపై అనేక కమిటీలు, కమీషన్‌లు దృష్టి సారించాయి. బాలలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రూపొందించిన కార్మిక చట్టాల అమలుకు సూచనలు చేసాయి.

## కార్మిక వ్యవస్థపై రాయల్ కమీషన్ - 1929:-

*బీడీ పరిశ్రమ, నేత పరిశ్రమ, కంబళ్ళు, అగ్గి పెట్టెలు, మందుగుండు సామాగ్రి తయారీ వంటి ఉత్పత్తి కర్మాగారాలలో దేశంలో చాలా ప్రాంతాలలో సాధారణంగా కనిపించే బాలకార్మికులపై నివేదిక.

*తేయాకు తోటలలో పనిచేసే బాలకార్మికులపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. యజమానులు బాలకార్మికుల విద్యకు అవసరమైన కనీస సదుపాయాల కల్పనలో భాగస్వాములు కావాలని సిఫారసు చేసింది.

*పది సంవత్సరాలలోపు బాలలు పనిచేయుటను వేతన పుస్తకాలతో వారి పేర్లు చేర్చుటను చట్టపరంగా నిషేధించాలని సూచించింది.

*బాలలు పనిగంటలతర్వాత కూడా పనిచేయుటను, ఇంటి వద్ద చేయుటకు పని ఇవ్వటాన్ని నిషేధించాలని సూచించింది.

## కార్మిక వ్యవస్థపై శాసన కమిటీ - 1944

*యుద్ధ సమయాలలో చిన్న తరహా పరిశ్రమల్లో బాలకార్మికుల సంఖ్య పెరగటాన్ని గమనించింది.

*తమిళనాడులోని అగ్గిపెట్టెల పరిశ్రమ, రాజస్థాన్‌లోని సిమెంట్ పరిశ్రమ, కేరళలోని నూలు వడుకు పరిశ్రమ, కాశ్మీర్‌లోని కంబళ్ళ పరిశ్రమలలో బాలకార్మికుల స్థితిగతులపై ప్రత్యేక పరిశీలనలు చేసింది.

*బాలలను పరిశ్రమలలో నియామకాలకు దూరంగా ఉంచేందుకు తీసుకోవాల్సిన సకారాత్మక చర్యల గురించి సిఫారసు చేసింది.

## గురుపాద స్వామి కమిటీ - 1979

*బాలకార్మికవ్యవస్థలో అనేక కోణాలపై దృష్టి సారించింది.

*బాలకార్మిక శాసనాల పరిస్థితి, పనితీరులపై పరిశీలన జరిపింది. నిఘావిభాగమును పటిష్టం చేయవలసినదిగా సూచించింది.

*బాలకార్మిక శాసనమును నెలకొల్పవలెనని సూచించింది.

## బాలకార్మిక వ్యవస్థపై భారతప్రభుత్వ దృష్టి (2005 సం॥ నాటికి)

*ప్రమాదకరమైన వృత్తులు, తయారీలలో ఏ పిల్లవాడు కూడా పనిచేయకూడదు.

* యన్. సి.యల్.పి. (NCLP) పునరావాస కేంద్రాలలోనున్న పిల్లలను ప్రధాన జన జీవన స్రవంతిలోకి తేవాలి.

* బాలకార్మిక వ్యవస్థ ఉన్న జిల్లాలను బాలకార్మిక వ్యవస్థలేని "స్వేచ్ఛా జిల్లాలుగా" మార్చాలి.

## దృష్టి - వ్యూహము

- యన్. సి. యల్. పి. ల సామర్థ్యం పెంచటం
- అన్ని స్థానిక వనరులను సమీకరించటం, అదుపులోనికి తెచ్చుకోవటం.
- విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం.
- బాలకార్మిక వ్యవస్థ తగ్గించుటకు, పూర్తిగా నిర్మూలించుటకు జన సమూహములను ప్రోత్సహించుట.
- అన్ని సాంఘిక భాగస్వాముల కేంద్రీకరణ సాధ్యమగునట్లు చూడటం.

## జాతీయ కార్మిక విధానం - 1987

- బాలకార్మికవ్యవస్థకు సంబంధించి చట్టాలు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించింది.
- ప్రభుత్వం అమలు చేయు సాధారణ అభివృద్ధి కార్యక్రమాల్లో సాధ్యమైన చోట బాలకార్మికులకు లాభం కలిగేలా దృష్టి కేంద్రీకరించాలి.
- బాలకార్మికులు ఏఏ రంగాలలో పూర్తికాలం, అర్థకాలం పనిలోనే ఉంటున్నారో వానిని గుర్తించి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

## జాతీయ బాలకార్మిక ప్రాజెక్టులు : విధానము

- పనినుంచీ విముక్తి చెందిన బాలల పునరావాసం
- బాలలు పనిలోకి వెళ్ళటాన్ని నిషేధించటం
- సేవల కేంద్రీకరణ

## 6.2 బాలకార్మిక చట్టాలు - అమలు

కేవలం చట్ట హక్కులు మాత్రమే అమలు చేయుటకే వీలున్న హక్కులు కావున బాలల హక్కులకు సంబంధించిన వారెవరైనా బాలల హక్కులకు సంబంధించి శాసనాలు, వానికి సంబంధించిన తీర్పులు తెలుసుకొని ఉండాలి.

### ఈ విభాగం యొక్క లక్ష్యం:

- బాలకార్మిక వ్యవస్థకు సంబంధించి ప్రస్తుతం అమలులోనున్న చట్టాలను తెలియ చేయటం.

- బాలకార్మిక వ్యవస్థకు సంబంధించి న్యాయ వ్యవస్థ ప్రకటనలపై విమర్శనాత్మకంగా అర్థం చేసుకొనేటట్లు రూపొందించుట

- చట్టాల అమలులో అడ్డంకులు, చిక్కులు అర్థం అగునట్లు చేయుట

- చట్టాలను ప్రభావవంతంగా అమలు చేయుటలో సామాజిక కారణల పాత్రను గుర్తించుట

### విధానము:

-పరస్పర చర్చ

- - బాలకార్మిక వ్యవస్థపై అమలులోనున్న శాసనాలపై వారి అవగాహనను ఇతర శిక్షితులతో పంచుకోవలసిందిగా శిక్షణలో పాల్గొన్న వ్యక్తులను కోరాలి.

- వానిని నమోదు చేసి చర్చకు పెట్టాలి.

- చర్చను బాలకార్మిక చట్టాల అమలు దానికి సంబంధించిన అంశాలపై కొనసాగించాలి.

-శిక్షకుడు ప్రస్తుతం చట్టాల అమలు స్థాయిపై శిక్షితులను ఆహ్వానించి వారి భావాలను పంచుకోవాలి.

- వచ్చిన సమాచారమును శిక్షకుడు క్రోడీకరించాలి.

-బాలకార్మిక చట్టాల అమలులో ఎదురయ్యే అవరోధాలను అధిగమించటానికి శిక్షకుడు తగిన వ్యూహాలను రూపొందించాలి.

- న్యాయవ్యవస్థ తీర్పులపై పరస్పర చర్చలకోసం చిన్న సమూహాలను ఏర్పాటు చేయాలి.

- చర్చలలోని ముఖ్యవిషయాలను ఫ్లిప్ చార్టులపై పొందుపరచాలి. ప్రతి సమూహంనుంచీ ఒక వ్యక్తి వాటిని నివేదించాలి.

- ప్రతి నివేదికపై శిక్షణలో పాల్గొన్న వారినుంచీ విమర్శనాత్మక స్పందనలను ఆహ్వానించాలి.

-శిక్షకుడు(లు) విమర్శనాదృష్టితో తగిన సూచనలు చేయాలి.

-శిక్షకుడు(లు) అభ్యసనను సంఘటితం చేయాలి.

### ఫలితము:-

-బాలకార్మిక సమస్యకు సంబంధించి న్యాయవ్యవస్థ తీర్పులు చట్టానికి సంబంధించిన ప్రకటనలకు సంబంధించిన పరిజ్ఞానం పెరుగుతుంది.

- బాలకార్మిక వ్యవస్థకు సంబంధించి చట్ట విషయాల అమలులో వివిధ కోణాలను క్షుణ్ణంగా అర్థంచేసుకోవచ్చు.

### సామర్థ్యము:-

-న్యాయ వ్యవస్థ ప్రకటనలు, శాసన ప్రకటనలపై విజ్ఞానముతో పాటు క్షుణ్ణంగా అర్థంచేసుకోగల పరిజ్ఞానం వస్తుంది.

- బాలకార్మిక వ్యవస్థ చట్టాలను ప్రభావవంతంగా అమలు చేయుటకు సంబంధించి విమర్శనాత్మకంగా అర్థంచేసుకోవటం వాస్తవ పరిస్థితుల అనుభవం

### బాలకార్మిక వ్యవస్థపై సుప్రీంకోర్ట్ తీర్పు (10. డిసెంబరు 1996)

- నిర్ణీత కాలంలో బాలకార్మిక వ్యవస్థపై సర్వే

- బాగా ప్రమాదకరమైన వృత్తులలోనున్న బాలకార్మికులను ఆయావృత్తులనుంచి విముక్తి కలిగించేందుకు ప్రాధాన్యం

- బాలకార్మికులను నియమించిన ప్రతి యజమాని ఒక్కో కార్మికునికి 20,000/- చొప్పున అభివృద్ధి పునరావాస నిధికి చెల్లించాలి.

-వారి తల్లిదండ్రులు, సంరక్షకులకు ప్రత్యామ్నాయ ఉపాధిమార్గం చూపాలి.

- అలా చేయని పక్షంలో బాలకార్మిక అభివృద్ధి పునరావాస నిధికి ప్రతి ఒక్కరికి రూ. 5,000/- చొప్పున చెల్లించాలి.

- బాలకార్మిక అభివృద్ధి పునరావాస నిధిలోని 25,000 రూపాయలపై వచ్చు ఆదాయం (వడ్డీ)ని బాలకార్మికుని తండ్రి/ సంరక్షకునికి ఇస్తారు.

-బాలకార్మికులు ఒక గంట విశ్రాంతితో కలిపి ఆరు గంటలకన్నా ఎక్కువ పని

## ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక చట్టాల అమలు:

బాలకార్మిక వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లోని కార్మిక సమస్యలలో ప్రధానమైనదిగా ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ గుర్తించింది. బాలకార్మిక వ్యవస్థ నియంత్రణ - నిషేధ చట్టం 1986ను అమలు చేయు బాధ్యత కార్మిక శాఖకు అప్పగించారు. పని నుంచి విముక్తి చేయబడిన బాలకార్మికుల పునరావాస కార్యక్రమాలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షిస్తుంది.

బాలకార్మిక వ్యవస్థ వలన నష్టాలను గురించి అధికారులు, కార్మిక సంఘ నాయకులు, ప్రభుత్వేతర సంస్థలకు అవగాహన కల్పించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అవసరం గూర్చి వివరించాలి. శాఖాధికారులకు, కార్మిక సంఘునాయకులకు, నిర్వహణ ప్రతినిధులకు కార్మిక శాఖ అవగాహన సదస్సులు నిర్వహించాలి. న్యాయ శాఖ, యన్. జి.వో.లు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, కర్మాగారాల శాఖల అధికార్లకు కూడా నిర్వహించాలి. 1988 వ సం॥నుంచీ మార్చి 2000 వరకు బాలకార్మిక సమస్యపై వివిధ జోన్‌లలో 1525 మంది పాల్గొన్న 7 సమావేశాలు (వర్క్ షాప్)లు జరిగాయి.

దుకాణములు, ఇతర ఉద్యోగాలలోని బాలకార్మిక వ్యవస్థపై కేంద్ర చట్టాలతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక చట్టాన్ని కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్ దుకాణముల చట్టం, 1988 ప్రకారం 14 సం॥లోపు బాలలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏవిధమైన పని ఇవ్వకూడదు.

w.p. సంఖ్య (c)465 సం॥1986 తేదీ.16-12-1996 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1997 ఏప్రిల్, మే నెలల్లో సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం ఒక సర్వే చేపట్టటం జరిగింది.

దానిప్రకారంప్రమాదకరవృత్తులలో పని చేస్తున్న బాలకార్మికులు 7769 మరియు సాధారణ వృత్తులలోని కార్మికుల సంఖ్య 39,000 అని గుర్తించింది. ప్రమాదకర పరిశ్రమలలోనున్న బాలకార్మికులకు ఒక్కొక్కరికి విచారణతోపాటు 20,000 రూపాయలు డిపాజిట్ చేయవలసినదిగా యజమానులకు డిమాండ్ నోటీసులు పంపబడెను. గత 3 సంవత్సరాల్లో కార్మిక శాఖ బాలకార్మిక సమస్యపై అనేక

చర్యలను తీసుకుంది. అవి.

| క్రమ సంఖ్య | సంవత్సరం | నిర్వహించిన తనిఖీల సంఖ్య | ఉల్లంఘనలు | బాలకార్మికుల సంఖ్య | అభియోగాల సంఖ్య | శిక్ష పడిన వారి సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 1. | 1997 | 41,159 | 15,025 | 40,988 | 11,770 | 5619 |
| 2. | 1998 | 13,018 | 3,011 | 3,055 | 3,011 | 3594 |
| 3. | 1999 | 18,176 | 2,948 | 5,788 | 1,576 | 857 |
| | మొత్తం | 72,353 | 20,984 | 49,827 | 16,357 | 10,070 |

పై తనిఖీలతోపాటు బాలకార్మికుల విముక్తి పునరావాసం కోసం కనీస వేతన చట్టం 1948 ని కూడా ఉపయోగించాలనే విధానాన్ని శాఖ అనుసరిస్తోంది. సాధారణంగా బాలకార్మికులకు నిర్ణయించిన వేతనాలకన్నా తక్కువగా చెల్లిస్తున్నారు. బాలకార్మికులను కనుగొన్నప్పుడు బహిరంగన్యాయస్థానాలను ఏర్పాటు చేస్తున్నారు. వీనికి యజమానులతో పాటు పిల్లల తల్లిదండ్రులను కూడా పిలుస్తున్నారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులు బాలలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి ధృవపత్రాన్ని సమర్పించాలి. కానీ యజమానులను బాలలకు ఇచ్చిన వేతనానికి కనీస వేతనానికి మధ్యవున్న తేడా మాత్రమే చెల్లించవలసినదిగా కోరుతున్నారు. యజమాని పిల్లలను పాఠశాలలో చేర్చకపోతే పదిరెట్లు జరిమానా విధించటమేకాక సంబంధిత న్యాయస్థానాలలో విచారణ కూడా ఎదుర్కోవాలి.

బాలలకు ఉద్యోగంలో తీసుకోవటాన్ని ఇది అడ్డుకుంటుంది. బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా యజమానులలో చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తుంది.

1999వ సం॥లో రాష్ట్రంలో నిర్వహించిన బహిరంగ న్యాయస్థానాల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

- ఫైలు చేసిన కేసుల సంఖ్య - 9,846
- బాలకార్మికుల సంఖ్య - 10,402
- చెల్లింపు - రూ॥ 94,94,632

- పరిష్కరించిన కేసుల సంఖ్య - 5562

- నష్ట పరిహారంతో పాటు పొందిన మొత్తం - 90,22,937 రూపాయలు

- పాఠశాలలో చేర్చబడిన బాల కార్మికుల సంఖ్య - 7,158

పై విధంగా ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక చట్టాల అమలు ద్వారా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై దృష్టి కేంద్రీకరించారు. జాతీయ బాలకార్మిక ప్రాజెక్ట్‌ల ద్వారా ప్రాధమిక విద్య అవకాశాలు పథకాలు అమలు ద్వారా పునరావాస కల్పనపై దృష్టి కేంద్రీకరించారు.

## 6.3 బాలలు, బాలకార్మికులపై అంతర్జాతీయ స్పందనలు

అణగదొక్కబడిన, దోపిడీకి గురి అయిన బాలల రక్షణకు అంతర్జాతీయ సమాజం నుంచి స్పందన పెరుగుతోంది. ఎందుకంటే అంతర్జాతీయ ఉపకరణాలు సభ్యదేశాలచే అమలు చేయబడుతున్నాయి. బాలలతో సంప్రదింపులు చేసేవారు సంప్రదాయాలు, సిఫారసులు, బాలలకు సంబంధించి ఇతర శాసన ఉపకరణాలు, వాటి స్థితి గతులు ఆమోదం అమలు మొదలైన విషయాలలో ప్రవేశం కలిగి ఉండాలి. ఈ విధానం యొక్క లక్ష్యాలు:-

- బాలకార్మిక వ్యవస్థ కు సంబంధించి అంతర్జాతీయ చట్టం - దాని ఉపకరణాలకు సంబంధించిన విషయాలు శిక్షణకు వచ్చినవారికి తెలియ చేయడం.

- వాని ఆమోదము స్థితిగతుల పట్ల విమర్శనాత్మకముగా పరిశీలించుట

- సంప్రదాయాలకు సంబంధించి ఉన్న వివిధ అవకాశాలను విమర్శనాత్మకంగా అర్థంచేసుకొనుట

-ఆమోదము ప్రభావవంతంగా అమలు చేయుటకు సంబంధించి సాంఘిక అంశాల పాత్రను గుర్తించటం

- బాలలను దోపిడీ నుంచి రక్షించుటకు సమాజం ఏ విధంగా కృషి చేస్తోంది ప్రజాభిప్రాయాన్ని ఎలా సమీకరిస్తోంది అనే విషయాలు పరిశీలించుట.

## విధానము:-

- ఈ విభాగమును పరస్పర ఉపన్యాసము (ఇంటరాక్టివ్ లెక్చర్) ద్వారా నిర్వహించాలి.

- బాలకార్మిక సమస్యకు సంబంధించి అంతర్జాతీయ ఉపకరణాల పట్ల తమ అవగాహనను సంక్షిప్తంగా పంచుకోవలసినదిగా శిక్షకుడు శిక్షితులను కోరాలి. వీనిని నమోదు చేసి చర్చకు చొరవ తీసుకోవాలి.

- వివిధ ఐక్యరాజ్య సమితి సంస్థలు నిర్ణయాల పట్ల వారి ప్రస్తుత అవగాహన పరిశీలించాలి.

- అమలు, ఆమోదంల స్థాయిలపై చర్చను కొనసాగించాలి.

- శిక్షకుడు శిక్షణకు కావల్సిన వారిని ఆహ్వానించి ఆమోదము, ఆమోదించబడిన చట్టాల ప్రస్తుత పరిస్థితి గురించి వారి అవగాహనను పంచుకోవాలి.

- శిక్షణకు వచ్చినవారు చెప్పిన విషయాలు సమీకరించి, అవసరమైన విషయాలు చేర్చాలి.

-శిక్షకుడు అమలులోని ఆటంకాలను గణాంకాల ద్వారా ఆమోదింపబడిన ప్రభావవంతముగా అమలు చేయబడిన వాని ద్వారా తెలియచేయాలి.

- ఈ ఆటంకాలను అధిగమించటంలో సాంఘిక కారణాల పాత్ర ఏమిటో చర్చద్వారా గుర్తించాలి. వాని ఆధారంగా జాతీయ ప్రభుత్వ ప్రయత్నాలను ప్రభావితం చేయాలి. బాగా అమలు జరిగేటట్లు చూడాలి.

## ఫలితము:-

-వివిధ అంతర్జాతీయ న్యాయసూత్రాలు, బాలలకు సంబంధించిన ఉపకరణాలు, ప్రత్యేకంగా బాలకార్మిక సమస్యపై చైతన్యం పెరుగును.

- వివిధ సంప్రదాయాలు, సిఫారసులు, ఆమోదములను అవగాహన చేసుకొనే స్థాయి పెరుగును.

- బాలకార్మిక సమస్యపై స్పృహ పెరుగును.

## సామర్థ్యము:-

బాలలకు సంబంధించి అంతర్జాతీయ ఉపకరణాల పట్ల అవగాహన, విజ్ఞానము.

## బాలల హక్కులు (ఐక్యరాజ్యసమితి ఆమోదితం)

బాలలహక్కుల తీర్మానం (1989), ఐక్యరాజ్యసమితి ఆమోదంపొందటం ప్రపంచంలోని బాలలందరికి చెందిన ఒక చారిత్రాత్మక సాధన. దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలు కలిసి ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం బహుశా ఇదే. భారతదేశం కూడా ఈ తీర్మానమును ఆమోదించింది.

బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి తీర్మానం బాలలకు పౌర, రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులను దృఢంగా అమలు చేయాలని చెప్పింది. బాలలను దోపిడీనుంచీ, ప్రమాదకర పనులనుంచీ రక్షించాలనే రాజ్యాంగంలోని నిబంధన 32ను అన్ని స్థితులలోని అందరు బాలలకు అన్వయించాలి. ఇది బాలకార్మికవ్యవస్థను ఇలా నిర్వచించింది. "ఏదైన ప్రమాదకరమైన పని, బాలల విద్యను ఆటంక పరచునది, బాలల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపేది, భౌతిక, మానసిక, నైతిక, సాంఘిక అభివృద్ధికి హానిచేసేది". అనగా బాలకార్మిక వ్యవస్థను అంతం చేసినంత మాత్రాన బాలలను ప్రమాదకర పరిస్థితులనుంచీ బయటపడవేసినట్లు కాదు. బాలల అభివృద్ధి, భాగస్వామ్యములకు భద్రత కల్పించాలి. బాల్యం అనేది కేవలం హానికి గురి కాగల స్థాయి మాత్రమే కాదు నిర్మాణాత్మక స్థాయి కూడా. నిధులలేమి ఉన్నప్పటికీ బాలకార్మికులకు తగిన రక్షణ చర్యలు చేపట్టటం ప్రభుత్వాల యొక్క విధి.

బాలల విద్య, రక్షణకు సంబంధించి బాలల హక్కుల తీర్మానం (సి. ఆర్. సి.) లోని కొన్ని ముఖ్య నిబంధనలు ఈ క్రింద పేర్కొనబడినవి:

**నిబంధన 27** బాలల భౌతిక, మానసిక, బౌద్ధిక, నైతిక, సాంఘిక అభివృద్ధికి తగిన స్థాయిలో జీవించేందుకు బాలలందరకు హక్కు ఉందనే విషయం గుర్తించాలి.

**నిబంధన 28** బాలలకు గల చదువుకొనే హక్కును, ఈ హక్కును

సాధించుకోవటంలో సమాన అవకాశాల ప్రాతిపాదికగా ప్రత్యేకించి ఈ క్రింద విషయాలను గుర్తించాలి.

ఎ) ప్రాథమిక విద్యను నిర్బంధంగాను, ఉచితంగాను అందరికీ అందించాలి.

బి) వివిధ స్థాయిలలోనున్న ద్వితీయ స్థాయి విద్య (సెకండరీ ఎడ్యుకేషన్)ను సాధారణ, సాంకేతిక విద్య అభివృద్ధిని ప్రోత్సహించాలి. బాలలందరికీ అందుబాటులోనుండేటట్లు చూడాలి. అవసరమైనచో ఆర్థిక సహాయం చేయటం వంటి చర్యలు చేపట్టాలి.

సి) ఉన్నత విద్యను వారి స్థాయిని బట్టి అందరికీ అందించాలి.

డి) విద్యా సంబంధ, వృత్తి సంబంధ సమాచారం, శిక్షణ బాలలందరికీ అందుబాటులోనుండేలా చూడాలి.

ఇ) పాఠశాలలో విద్యార్థులు ప్రతి రోజు హాజరయ్యేలా చూడాలి. పాఠశాలమానివేసే విద్యార్థుల సంఖ్య తగ్గించాలి.

**నిబంధన 32**

1. ఆర్థిక దోపిడీనుంచీ, ప్రమాదకరమైనవిగా భావించే పనులనుంచీ, బాలల భౌతిక, మానసిక, బౌద్ధిక, నైతిక, సాంఘిక అభివృద్ధికి హానిచేసేవిగానున్న అలాంటివానినుంచీ రక్షణ పొందు హక్కు బాలలకు వుంది అనే విషయం గమనించాలి.

2. ప్రస్తుత అధికరణను అమలు చేయుటకు శాసన, పాలన, సాంఘిక, విద్యా సంబంధ విషయాల్లో చర్యలు తీసుకోవచ్చు. ఇతర అంతర్జాతీయ ఉపకరణాల ఆధారంగా ఈ క్రింద చర్యలు తీసుకోవాలి.

ఎ) పనిలోకి పంపేందుకు కనీస వయస్సును నిర్ణయించాలి.

బి) ఉద్యోగానికి (పనికి) సంబంధించి తగిన విధంగా పని గంటలు, ఉద్యోగం యొక్క షరతులు నిర్ణయించుట.

సి) ప్రస్తుత నిబంధనను ప్రభావవంతంగా అమలు చేయుటకు తగిన విధంగా జరిమానాలు విధించాలి.

## బాలకార్మిక వ్యవస్థ - ఐ.యల్.ఒ. ముఖ్య నిబంధనలు

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.యల్.ఒ.) బాలకార్మికవ్యవస్థపై చర్చించేందుకు ముఖ్యమైన అంతర్జాతీయ ఉపకరణాలను సమకూర్చింది. ఈ నిబంధనలను భారతదేశం ఇంకా ఆమోదించలేదు. ఐనప్పటికీ ఈ నిబంధనలలోని చాలా అంశాలు మనము ఇంతకుముందు చూసినట్లుగా భారత ప్రభుత్వ బాలకార్మిక విధానంలో గ్రహించ బడినవే, అవి:

## అంతర్జాతీయ కార్మిక సంస్థ కనీస వయస్సు నిబంధన, 1973 (నెంబరు 138)

కనీస వయస్సు నిబంధన 1973 (నెం. 138) దానితో పాటునున్న సిఫారసు నెంబరు 146 లు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఐ.యల్.ఒ. యొక్క నూతన, వివరణాత్మక ఉపకరణాలు. అవి బాల కార్మిక వ్యవస్థను ఎదుర్కోవటానికి జాతీయవిధానం, శాసనము ప్రోత్సాహానికి, మెరుగు పరచుటకు ఐ.యల్.ఒ. రూపొందించిన కార్యాచరణ ప్రణాళికకు మూలస్థంభాలవంటివి.

- ఈ నిబంధన అన్ని రకాల ఆర్థిక పనులకు, బాలలు వేతనాలపై నియమించినా నియమించబడకపోయినా అన్వయించబడుతుంది.

- ప్రాథమికంగా కొన్ని రంగాలను అభివృద్ధి చెందుతున్న దేశాలు నిబంధనల నుంచీ మినహాయించాయి.

-పరిమితరంగాలలోని ప్రత్యేక, గణనీయమైన సమస్యల అన్వయింపు మినహాయింపబడినది.

- విద్య, శిక్షణ, కళాత్మక ప్రదర్శనలలో ప్రత్యేక మినహాయింపులు

- ఈ నిబంధన ప్రకారం కనీస వయస్సు అనేది పాఠశాల విద్య పూర్తి అయ్యే వయస్సుకు తగ్గరాదు. అది ఎట్టి పరిస్థితులలోను 15 సంవత్సరాలకు తగ్గరాదు.

- అభివృద్ధి చెందుతున్న దేశాలు కనీసవయస్సును 15 బదులుగా 14 ఉండుటను అనుమతించినవి.

## తీవ్రమైన బాలకార్మిక సమస్యపై - ఐ.యల్.ఒ. నిబంధన 182

బాలలను అత్యంత తీవ్రమైన ప్రమాదకరపనులు, దోపిడీనుంచీ రక్షించటానికి రూపొందించిన నూతన అంతర్జాతీయ న్యాయ సూచిక తీవ్రమైన బాలకార్మిక సమస్యపై ఐ.యల్.ఒ. నిబంధన 182. ఇది అంతర్జాతీయ కార్మిక సమాఖ్య సభ్యులందరిచేత ఏకగ్రీవంగా ఆమోదింపబడినది. మానవత్వానికి మాయని మచ్చ వంటి తీవ్రమైన బాలకార్మిక సమస్యను అంతమొందించుటకు అంతర్జాతీయ సమాజం అంగీకరించిన నిబంధన 182వ నిబంధన.

## ఈ నిబంధన ముఖ్య అంశాలు:-

- 18 సం॥లోపు ఉన్న బాలలందరూ తీవ్రమైన బాలకార్మిక సమస్య నుంచీ రక్షణ పొందాలి.

-తీవ్రమైన బాలకార్మిక సమస్యనుంచీ బయటపడటం అంటే బాలకార్మికులు బానిసలుగా నుండరాదు, సేవకులుగా ఉండరాదు, పీడింపబడకూడదు, ఏ పిల్లవాడు కూడా యుద్ధ పోరాటాలలో పాల్గొనాలని బలవంతం చేయకూడదు. వ్యభిచారం, అసభ్య చిత్రాలకు పిల్లలనుపయోగించరాదు. మాదక ద్రవ్యాలతో సహా ఎటువంటి నేరాలకు పిల్లలనుపయోగింపకూడదు. బాలలయొక్క ఆరోగ్యం, భద్రత, నైతికతకు, హాని కలిగే ఎలాంటి పని చేయించరాదు.

## 6.4 బాలలు - బాల కార్మిక వ్యవస్థపై ఆంధ్రప్రదేశ్ స్పందనలు

"బాలకార్మిక వ్యవస్థ కొనసాగటాన్ని ఈ సభ ఏకగ్రీవంగా ఖండిస్తోంది. బాలలు ఏ రకమైన పనిలోనున్నా మాన్పించి వారిని రాష్ట్రపౌరులుగా తీర్చిదిద్దాలి. రాష్ట్రంలో 2004 వ సంవత్సరంలోపుగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించుటకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది"

(ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆమోదించబడిన తీర్మానం)

బాలకార్మిక వ్యవస్థను ఎదుర్కోవటానికి కృతనిశ్చయంతోనున్నరాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొదటి వానిలో ఒకటి. పాఠశాల మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలకు పంపుతున్నారు. ఈ సమస్యలను ఎదుర్కోవటానికి ప్రభుత్వం అనేక విధానాలను చర్యలను రాష్ట్రంలోని అన్ని స్థాయిలలో తీసుకుంటోంది. బాలకార్మిక సమస్యను ఎదుర్కోవటానికి, పాఠశాల మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలకు పంపుటకు సాంఘిక కార్యకర్తల ప్రమేయం ఉండేటట్లు చూస్తున్నారు. ప్రభుత్వ విధానాలు, చర్యలు, లక్ష్యాలను అర్థం చేసుకొనుటకు ఈ క్రింద అంశాలను విమర్శనాత్మకంగా అంతఃదృష్టితో పరిశీలించటం ఈ సమావేశ లక్ష్యం.

- బాలకార్మిక సమస్యను ఎదుర్కోవటానికి ప్రభుత్వ విధానాలు, నిబద్ధత పట్ల శిక్షణకు వచ్చిన వారు తెలుసుకొనునట్లు చేయుట.

- పాఠశాలమానివేసిన పిల్లలందరినీ ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకు రావటంలో సాంఘిక కార్యకర్తలయొక్క పాత్రను గుర్తించటం.

- ఆంధ్రప్రదేశ్‌ను బాలకార్మిక రహిత రాష్ట్రంగా చేయుటకు పౌర సమాజము యొక్క కృషిని ఎలా సమీకరించాలో పరిశీలించటం.

### విధానము:-

- ఈ విభాగమును పరస్పర ఉపన్యాసవిధానం (ఇంటరాక్టివ్ లెక్చర్) ద్వారా నిర్వహించాలి.

-బాల కార్మిక సమస్యకు సంబంధించి ప్రస్తుతం అమలులోనున్న విధానాలు, పథకాల పై వారి అవగాహనను పంచుకోవలసినదిగా శిక్షకుడు శిక్షణ పొందువారిని కోరాలి.

- శిక్షితుల స్పందనలు నమోదుచేసి మిగతావారికి కూడా తెలియ చేయాలి. ప్రభుత్వంలోని వివిధ భాగాలు తీసుకొంటున్న చర్యలు వారికి తెలిసేలా చర్చను ప్రారంభించాలి.

- తర్వాత ఏ విభాగంలోనైతే వారి అవగాహన సరిపోలేదని శిక్షకుడు భావిస్తాడో ఆ విభాగంలో తగిన అదనపు సమాచారమును అందించాలి.

- ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌ను బాలకార్మికులు లేని రాష్ట్రంగా చేయుటను గురించి చర్చను కొనసాగించాలి.

- శిక్షణకు వచ్చినవారు చర్చించగా వచ్చిన సమాచారమును క్రోడీకరించాలి. అవసరమైన చోట్ల అదనపు సమాచారం చేర్చాలి. శిక్షకులు ఈ సమాచారమును సకారాత్మకంగా సమ్యక్ దృష్టితో పొందుపరచాలి.

## ఫలితవము:

### బాలలకు సంబంధించి ప్రభుత్వ జోక్యము

-బాలలకు సంబంధించి వివిధ ప్రభుత్వ పధకాలలో ప్రభుత్వం యొక్క నిబద్ధత ఏమిటి అనే విషయం అర్థం చేసుకొనేస్థాయి పెరుగును.

-దేశంలో వివిధ సాంఘిక కార్యకర్తలు తీసుకుంటున్న చర్యలపై అవగాహన పెరుగును.

### సామర్థ్యం:-

బాలలకు సంబంధించి వివిధ పథకాలు, దృక్పధాలపై విజ్ఞానము, వాటిని అర్థం చేసుకోవటం వాని ఫలితాలు తెలుస్తాయి.

### శిక్షణా సమయం తర్వాత

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2020ను చదవవలసినదిగా శిక్షణకు వచ్చిన వారికి సూచించాలి. రాష్ట్రంలో విద్య యొక్క పాత్ర, సాంఘిక కార్యకర్తలు తీసుకొన్న చర్యలపై సమాచారం రూపొందించాలి. దానిని తర్వాత రోజు చర్చకు తీసుకోవాలి.

## ఆంధ్ర ప్రదేశ్‌లో పాఠశాలమానివేసిన పిల్లలను నూరు శాతం తిరిగి పాఠశాలలో చేర్చుటకు వ్యూహము

"దృష్టిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పేదరికం పూర్తిగా నిర్మూలించబడిన, ఎక్కడైతే ప్రతి స్త్రీ, పురుషుడు, పిల్లలు కేవలంకనీస అవసరాలు మాత్రమేగాక పూర్తి సంతోషవంతమైన జీవితం కొనసాగించు అవకాశం ఉండి, కఠోర శ్రమ, నిజాయితీ, క్రమశిక్షణ, కలసి పనిచేసే దృక్పధం అనే విలువలపై నిర్మించబడిన విద్యార్జన గల విజ్ఞానవంతమైన సమాజం అయి ఉండాలి."

దీనిని సాధించుటకు విద్య అనేది తాళంచెవి వంటిది. 2005 నాటికి వయోజన అక్షరాస్యతకు, ప్రాధమిక విద్య సర్వత్రా అందుబాటులోనికి తేవటానికి మాప్రభుత్వం నిబద్ధతతో ఉంది. ఈ లక్ష్య సాధనను దృష్టిలోనుంచుకొని 10వ తరగతివరకు పాఠశాల విద్యను నిర్బంధం చేయాలనే శాసనం తీసుకురావాలనే ఉద్దేశం ఉంది. పైలక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్ర చరిత్రలోనే ఇంతవరకు జరగని విధంగా విద్యా సంస్థలను అధిక స్థాయిలో నెలకొల్పుతోంది. ఈ కార్యక్రమం ప్రకారం ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక ప్రాధమిక పాఠశాల, ప్రతి 5 కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల ఉంటుంది. బాలికలు పాఠశాలకు వెళ్ళుటను ప్రోత్సహించుటకు, విద్యనభ్యసించుటకు, వారి రక్షణకు "బాలికా సంరక్షణా పథకము"ను ప్రారంభించాము.

(15 ఫిబ్రవరి 2002న ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డా॥ సి. రంగరాజన్ గారి (ప్రారంభ ఉపన్యాసం).

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ సెక్రెటరీ , డి.పి.ఇ.పి., రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్‌లు యన్.సి.యల్.పి. ప్రాజెక్టు అధికారుల (PD) సమావేశమును నిర్వహించి, ప్రస్తుతం అమలులోనున్న ప్రాజెక్టును సమీక్షించారు.

యన్.సి.యల్.పి. , విద్యాశాఖలు రెండు ఉండునట్లు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించెను. ఈ ప్రణాళిక అమలు చేయునప్పుడు పై రెండు శాఖల మధ్య ఎలాంటి ప్రతివాదముగానీ, ఒకరు చేసిన పని మరొకరు చేయటం వంటివి ఉండకూడదని హెచ్చరించెను.

మండలాల ఎంపిక, కార్యాచరణ ప్రణాళిక తయారీ వంటివి జిల్లాలచే తయారు చేయబడును. జాతీయ బాలకార్మిక ప్రాజెక్ట్, డి.పి.ఇ.పి. కార్యకర్తలు పరస్పర అవగాహన ఆధారంగా సమర్ధవంతంగా అమలుచేయొచ్చు.

ఈ క్రింది అంశాలను దృష్టిలో నుంచుకొని మండలాలను ఎన్నిక చేసారు.

1) బాలకార్మికుల సాంద్రత

2) షెడ్యూల్ తెగలు ఎక్కువగానున్న మండలాలు

3) అమలుకు అనువుగా నున్నవి.

4) మండలాలలో ఆఫీసు సిబ్బంది సహకారం.

## వంద శాతం నమోదుకు విధానాలు - 8-14 సం|| మధ్య బాల కార్మికులను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావటం:-

పాఠశాలలలో నూరుశాతం విద్యార్థుల నమోదుకు, 8-14 సంవత్సరాల మధ్య గల బాల కార్మికులను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకు రావడం.

1. స్వచ్ఛందంగా సేవలకు అందుకొందుకు ఏ వ్యక్తులైతే, సంస్థలైతే ఆసక్తి చూపుతున్నారో వారిని తీసుకోవటంద్వారా జిల్లా స్థాయి కమిటీలను పటిష్ఠం చేయటం.

2. మండల స్థాయిలో, నివాస స్థాయిలోను ముఖ్య సంఘాల (కోర్ కమిటీ)ను స్థాపించటం. ప్రతి మండల స్థాయి అధికారి, సేవావిభాగం ఒక కుటుంబమును గుర్తించాలి. వారిని ప్రేరేపించి బాల కార్మికులను పాఠశాలకు వెళ్ళునట్లు ప్రోత్సహించాలి. అన్ని అభివృద్ధి శాఖల అధికారులు, యన్.జి.ఓ.లు, తల్లుల కమిటీ (మదర్ కమిటీ)లు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, యస్.సి., యస్.టి., స్థానిక స్వయం సంఘాల వారి ప్రమేయం ఉండేట్లు చేయాలి.

3. ప్రతిమండలంలోను ఇద్దరులేదా ముగ్గురు ప్రేరకులను గుర్తించాలి. ప్రేరకులు కనీసం యస్.యస్.సి. (పదవ తరగతి) విద్యార్హత కలిగి ఉండాలి. ప్రేరణ సామర్థ్యాలు, సాంస్కృతిక విషయాలలో నైపుణ్యం కలిగి ఉండాలి.

4. నివాస, గ్రామ, మండల స్థాయిలలో అవగాహన సదస్సులను, జానపద కళలు, స్థానిక సమావేశాలు, ఇంటింటికీ తిరిగి చైతన్య యాత్రల నిర్వహణ, ర్యాలీలు, పాదయాత్రలు మొ|| వాని ద్వారా నిర్వహించాలి.

5. బాలకార్మిక వ్యవస్థను సూచించే చిహ్నాన్ని సమాజానికి మాయని మచ్చ అని సూచించేలా గృహాల తలుపులపై అతికించాలి.

6. స్థానిక సమావేశాలలో కార్మిక శాఖ, పోలీసు అధికారులను భాగస్వాములను చేయాలి. బాలలను పాఠశాలకు పంపని తల్లిదండ్రులపై తీసుకొనే చర్యల గురించి బాలకార్మికుల తల్లిదండ్రులను చైతన్యపరచాలి.

7. బాలమేళాలను నిర్వహించాలి. బాలలలో విద్యాభ్యాసాన్ని ప్రేరేపించాలి. అభ్యసన ఒక ఆహ్లాదకరమైన అనుభవంగా ఉండే వాతావరణం సృష్టించాలి.

8. పూర్వవిద్యార్థులతో జానపద కళలను ఈ క్రింది విషయాలలో నిర్వహించాలి.

## విద్య ప్రాధాన్యత - బాలల హక్కులు

బాలల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర

- బాలల జీవితం, అభివృద్ధిపై వెట్టిచాకిరీ ప్రభావం.

- బాలికల విద్య ప్రాధాన్యత

- వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజంపై నిరక్ష్యరాస్యత ప్రభావం

- యుక్తవయస్సు రాకముందే జరిగే వివాహములు, మహిళల జీవితాలపై వాటి ప్రభావం.

- కళాజాతరలు అయిపోయిన తర్వాత వానికి అనుక్రమ శిబిరాలు నిర్వహించాలి. కుటుంబ స్థాయిలో, సమూహస్థాయిలో ప్రేరణ సమావేశాలు నిర్వహించి బాలకార్మికులను గుర్తించాలి. వారి తల్లిదండ్రులను ప్రేరేపించుట ద్వారా వారి పిల్లలను విద్యావంతులను చేయాలి.

## మధ్యాహ్న భోజనం

## ఉదయం 9 గం|| నుంచీ సా|| 4 గం|| వరకు పాఠశాలలు:-

స్థానికంగా బడి మానివేసిన పిల్లలు, పాఠశాలలలో పేర్ల నమోదు చేసుకోని పిల్లలను 50 మందిని ముగ్గురు ఉపాధ్యాయులతోను, 30 మంది పిల్లలను ఇద్దరు ఉపాధ్యాయులతోను పాఠశాలను నిర్వహించాలి.

30 మంది, అంతకన్నా ఎక్కువ పిల్లలు పాఠశాలకు వెళ్ళకుండా ఉన్నట్లు గుర్తిస్తే ఆ గ్రామంలో పగటి పాఠశాలలను నడపాలి (డే స్కూల్)

## నివాస అనుసంధానిత శిబిరాలు (రెసిడెన్షియల్ బ్రిడ్జి కాంపులు):-

పాఠశాల మానివేసిన, ఎక్కువ వయస్సుగల, బాలలున్న కుటుంబాలు ఉన్నచోట పాఠశాలల స్థాపనకు వీలులేకపోతే నివాస కాంపుకు వారిని తీసుకురావాలి. తరగతులను నిర్వహించటం ద్వారా వారిని కనీసస్థాయిలో అభ్యసన చేసేలా చేసి సాధారణ పాఠశాలలో చేరి జనజీవన స్రవంతిలోకి వచ్చేలా చేయాలి. 50 మంది లేదా 100 మంది బాలల కొరకు రెసిడెన్షియల్పాఠశాలలను నిర్వహించాలి. బాలికలకు 50 మంది తోకూడి, ప్రత్యేక సదుపాయాలను కల్పించుట ద్వారా వారికి ప్రత్యేక కాంపులు నిర్వహించాలి. ఈ కాంపులను ఒక సంవత్సరం పాటు నిర్వహించటం ద్వారా, బాలలను మానసికంగా, విద్యాపరంగా సాధారణ పాఠశాలల వాతావరణమునకు అలవాటు పడునట్లు వారిని సన్నద్ధం చేయాలి.

## పర్యవేక్షణ - పునరుద్ధరణ:-

జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు యొక్క ప్రాజెక్టు అధికారి, క్షేత్ర అధికారి కలసి కనీసం నెలకు రెండుసార్లయినా ప్రతి పాఠశాలను సందర్శించేలా తమ ప్రణాళికను రూపొందించుకోవాలి. ప్రభావవంతమైన పర్యవేక్షణ, మార్గదర్శకత్వం ఉండేలా చూడాలి.

మండల విద్యాధికారి, యం.యల్.ఓ., యం.ఆర్.పి.లు ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వటానికి, ప్రాజెక్ట్ మరింత మెరుగుగా అమలు పరచుటకు వారి సూచనలు గ్రహించటానికి పాఠశాలలను సందర్శించాలి. మండల విద్యాధికారి, (యం.ఇ.ఓ), మండల పరిషత్ అభివృద్ధి అధికారి (యం.పి.డి.ఓ), మండల రెవిన్యూ అధికారి (యం.ఆర్.ఓ), స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కూడా పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల సుస్థితిని పెంచాలి.

## శిక్షకులకు శిక్షణ

రాబోయే సంవత్సరంకోసం శిక్షకులకు విద్యాపరంగా, మానసికంగా సన్నద్ధులను చేసేందుకు జులై నెలలో 7 రోజుల పాటు శిక్షణను నిర్వహించాలి.

బాలలు సాధారణ పాఠశాల విధానమునకు అమరేలా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులను అక్టోబర్, నవంబర్ మాసాలలో రెండవ శిక్షణా కార్యక్రమంగా నిర్వహించాలి.

## మూల్యాంకన

మాసాంతపు పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధసంవత్సర, సంవత్సర పరీక్షలను రూపొందించి నిర్వహించాలి. వారి ప్రతిభను కార్డులపై నమోదు చేయాలి. వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలి. వారిని మిగతా వారితోపాటు సమానంగా తీసుకొని వచ్చుటకు ప్రత్యేక ప్రయత్నాలు చేయాలి.

## పాఠశాల కమిటీలు, స్వయం సహాయక సంఘాలు

డ్వాక్రా, స్వయం సహాయక గ్రూపులు, యువజన సంఘాలు, తల్లుల సంఘాల(మదర్ కమిటీలు)తో గ్రామ బాలకార్మిక విమోచన సంఘం ఏర్పాటు చేయాలి. ఈ సమూహాలను వ్యవస్థీకరించి అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేట్లుగా ప్రోత్సహించాలి. ఈ క్రింది పనులకు వారిని బాధ్యులుగా చేయాలి.

1. బాలకార్మికులను గుర్తించుట

2. పాఠశాలలకు వసతి కల్పనలో సమన్వయం.

3. బోధకులను గుర్తించటం.

4. మధ్యాహ్నభోజన పథకం సరిగా నిర్వహిస్తున్నారో లేదో పరిశీలించటం

5. బడి మానివేయుటను నివారించుట

6. ముఖ్య దినాలలో జరిగే కార్యక్రమాలపై నియంత్రణ.

## బాలలను ప్రధాన జీవన ప్రవంతిలోనికి తెచ్చుట

బాలలకు పాఠశాలవాతావరణమునకు అలవాటు పడాలంటే, అభ్యసన పద్ధతులు అలవడాలన్నా, జీవన విధానం అలవాటు పడాలన్నా కనీసం ఒక సంవత్సరం పాటు పాఠశాలకు హాజరు కావాలి. బాలలకు జీవన ప్రమాణాలు పెరగాలన్నా, విద్య పట్ల ఆసక్తి పెరగాలన్నా ప్రత్యేక పద్ధతులను ఉపయోగించాలి.

ఒక సంవత్సరం తర్వాత 3,4,5వ తరగతులలో పాఠశాల మానివేసిన వారిని దూరవిద్యా విద్య (ఓపెన్ చేసిన స్కూల్ సొసైటీ) పుస్తకాల ద్వారా బ్రిడ్జ్ కోర్స్ చదివించి 6 వ తరగతి ప్రవేశమునకు సన్నద్ధం చేయాలి. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఈ బాలలను సిద్ధం చేయటానికి ప్రయత్నాలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికులు పని చేయుటకు వ్యతిరేకంగా వర్తక సంఘాలు - ముఖ్య ప్రయత్నాలు

1. ఆరు ముఖ్య యూనియన్‌లతో వారి కార్యాలయాలలోనే ప్రత్యేక సమావేశాల ద్వారా లాంఛనప్రాయంకాని సంప్రదింపులు.

2. ఆరు యూనియన్ల సభ్యులతో రాష్ట్ర స్థాయిలో రెండు రోజుల 'వర్క్‌షాపు' నిర్వహించుట.

3. కార్మికమంత్రి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ప్రిన్సిపల్ సెక్రెటరీ), కార్మికశాఖ సంచాలకుడు, కార్మికశాఖలోని ఇతర ముఖ్య అధికారులతో రెండు రోజుల వర్క్‌షాపు నిర్వహించిన ఆ కార్యక్రమానికి ప్రభుత్వ మద్దతు ఉంది అనే విషయం తెలుస్తుంది.

4. యస్.ఎ.ఎ.టి ప్రత్యేక ఉద్యోగి (స్పెషలిస్ట్) ద్వారా ఉద్యోగుల పనులను పర్యవేక్షణ.

5. ట్రేడ్ యూనియన్‌ల స్వేచ్ఛకు నిర్ణయం తీసుకోవడం.

6. సమాఖ్య ఏర్పాటుకు ఒక రూపం తెచ్చుటకు ఐ.యల్.ఓ. కార్యాలయంలో సమావేశాల నిర్వహణ.

7. ఐ.యల్.ఓ. కార్యాలయంలో నిర్వహించబడే రాష్ట్రస్థాయిలోని ఆరు సమూహాలు నాయకుల ప్రత్యేక సమావేశం నుంచీ ఆఫీసు బేరర్‌లను ఎన్నుకోవాలి.

8. కార్మిక సంఘాల సమాఖ్య నమోదు.

9. ఆరు కార్మిక సంఘాల ఆఫీసు బేరర్లు, కార్మిక సంఘ సమాఖ్య తోకూడిన ఉమ్మడి సమావేశం, విడిగా ప్రత్యేక సమావేశాలలో ప్రాజెక్టు అధికార పత్రాన్ని (డాక్యుమెంట్) అభివృద్ధి చేయాలి.

10. బాలకార్మిక వ్యవస్థ అంతం చేయడానికి కనీస వేతనాలు అమలును ఒక దృక్పథంగా చేసుకోవాలి. నూతన ఆలోచనలు (సి.ఐ.టి.యు ఆలోచన) అమలు

చేయాలి.

11. శ్రీ సంజీవరెడ్డి, శ్రీ మిట్టల్, శ్రీ లక్ష్మారెడ్డి వంటి కేంద్ర కార్మిక సంఘాలకు చెందిన జాతీయ నాయకులతో సంప్రదింపులు చేయాలి.

12. పి.యస్.సి.కు కార్మిక సంఘ ప్రతినిధులను వంతుల వారీగా నియమించటానికి సమ్మతి పొందాలి.

13. పి.యస్.సి.కార్యవ్యవహారాలు ఇతర బాలకార్మిక విషయాలలో కార్మిక సంఘాలు చురుకైన పాత్ర నిర్వహించాలి.

14. ఐ.యల్.ఓ. తో ఒప్పందంపై సంతకం చేయుట

15. సమాఖ్య బాలకార్మిక సమస్యపై రాష్ట్ర స్థాయి వ్యాపార సంఘ నాయకులకు టి.వో.టి. శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

16. శ్రీ కె.యల్. మహేంద్ర, ఎ.ఐ.టి.యు.సి., శ్రీ సంజీవరెడ్డి, ఐ.యన్.టి.యు.సి., శ్రీ మిట్టల్, హెచ్.యం.యస్., శ్రీ వరదరాజన్, సి.ఐ.టి.యు. వంటి అన్ని వర్గాలకు చెందిన కేంద్ర కార్మిక సంఘనాయకులను వ్యాపార సంఘాలనుద్దేశించి మొదలు పెట్టటం జరిగింది.

17. ప్రభుత్వ పూర్తి సహకారంతో కార్మిక శాఖ మంత్రి శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలి. ప్రభుత్వ మద్దతులను వివరించాలి.

18. కార్మికమంత్రి చేత సమాఖ్య ఆఫీసు ప్రారంభింపచేయాలి.

19. కేంద్రీకృత జిల్లాలలో అన్ని సమూహాలు కలిపి పనులను ఇవ్వబడి ఉండటం.

20. పి.యస్.సి., బాహ్య పరిసరాలలోని ఉద్యోగులతో పరిచయం.

21. ఉద్యోగులను ప్రేరేపింపచేసి బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడునట్లు చేసి ఇతరులకు దీనిని ఒక ప్రత్యక్ష నిరూపణద్వారా ప్రదర్శనగా చూపాలి.

## ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక వ్యవస్థ - యజమానుల చర్యలు

-బాలకార్మిక వ్యవస్థ పై పనిచేయుటకు, 10-11 ఆగష్ట్ 2001న వర్క్‌షాప్‌నకు 22 యజమాన సంఘాలను ప్రేరేపించుట.

- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు యజమాన సంఘాలతోకూడిన ఒక సహాయతా సంఘం (కన్సార్టియం) ఏర్పాటు చేయటం.

- అక్టోబర్ 2001న సహాయతా సంఘమును సొసైటీగా నమోదు చేయుట, కార్యవర్గ సభ్యుల (ఆఫీసు బేరర్ల)ను ఎన్నుకోవటం.

- 12 మంది సభ్యుల ప్రాతినిధ్యంతో సహాయతా సంఘ పాలకవర్గం ఏర్పాటు చేయుట. వీరు అధ్యక్షుడు, ఒక ఉన్నతఉపాధ్యక్షుడు, ఐదుగురు ఉపాధ్యక్షులు, ఒక సాధారణ కార్యదర్శి, ముగ్గురు వ్యవస్థీకృత కార్యదర్శులు, ఒక కోశాధికారి.

- బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా చర్య తీసుకొనుటకు ఒక అధికారపత్రము (ప్రాజెక్ట్ డాక్యుమెంటును) తయారు చేయుట.

- విత్తన ఉత్పత్తి కంపెనీల విత్తన క్షేత్రాలలో బాలకార్మికులను పని చేయకుండా చేయుటకు విత్తనఉత్పత్తి సంఘము చొరవ తీసుకొని వారి సభ్యులలో ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వటం

-భూతుర్పార్ మండలంలో విత్తన ఉత్పత్తి దారుల సంఘం బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిస్తామని నిర్ణయం తీసుకుంది.

- విత్తన ఉత్పత్తి దారుల సంఘం ఈ కార్యక్రమానికి నిధులు సమకూరుస్తోంది.

- బాలకార్మిక వ్యవస్థపై ప్రభుత్వంతో యజమానుల చర్చల ఫలితంగా విద్యాశాఖ మంత్రి భూతుర్పార్ నందు బ్రిడ్జ్ కోర్సులను ప్రారంభించుటకు అంశీకరించెను. విత్తన ఉత్పత్తి దారుల సంఘాలు బాలకార్మికుల తల్లిదండ్రులను ప్రేరేపిస్తాయి. విత్తన పెంపకందారులు బాలకార్మికులను తమవద్ద పని మాన్పించి పాఠశాలలో చేర్చాలి.

- యాజమాన్య సమాఖ్యలు, వ్యాపార సంఘాలు పోటీ స్ఫూర్తితో పనిని

చేపడతాయి.

- హోటల్ అసోసియేషన్, బీడీ తయారీ దారుల సంఘం, చర్మాల ఉత్పత్తిదారుల సంఘం, ఆటో సాంకేతికనిపుణుల సంఘం, విత్తన ఉత్పత్తి దారుల సంఘాలు కలసి బాలకార్మిక వ్యవస్థలోని ప్రత్యేక ఉద్యోగితపై పనిచేయుటకు ఒక వేదిక ఏర్పాటు చేయటం.

- బాలకార్మికవ్యవస్థపై యజమానులలో చైతన్యం పెంపొందించేందుకు సమాచార విధానాలు మెరుగు పరచటం.

-ప్రతి సంస్థలో ఒక కీలక వ్యక్తిని గుర్తించి బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కేంద్ర బిందువుగా చేయాలి.

- బాలకార్మిక వ్యవస్థపై కేంద్రబిందువులను సమర్థవంతంగా అభివృద్ధి చేయటం.

- బాలకార్మిక వ్యవస్థపై 9000 మంది ఉద్యోగులకు అవగాహన కల్పించటం.

- బాలకార్మిక వ్యవస్థపై 2000 మంది మానవవనరుల అభివృద్ధిలో ప్రత్యేక పరిజ్ఞానం గల వ్యక్తులకు అవగాహన కల్పించటం.

- బ్రిడ్జి కార్యక్రమాలు ప్రారంభానికి మద్దతు ఇవ్వటం.

- మాన్ శాంటో, సిన్‌జిన్‌టా, ఇకేపో వంటి ఇతర బహుళ జాతి కార్పోరేషన్‌లు యజమానులు చేస్తున్న పని పట్ల ఆసక్తి చూపాయి.

-జాతీయ మానవవనరుల అభివృద్ధి వ్యవస్థ సభ్యులకోసం మొదటిసారిగా బాలకార్మిక వ్యవస్థపై అవగాహనా గోష్ఠిని ఏప్రిల్ 2, 2002 న ఏర్పాటు చేయాలని ప్రణాళిక సిద్ధం చేశారు.

- బాలకార్మిక వ్యవస్థపై జాతీయ సిబ్బంది సంస్థ సభ్యులకు మొదటి అవగాహనా గోష్ఠి 3, ఏప్రిల్ 2002 న.

- దక్షిణ భారతదేశ యజమానుల సమాఖ్య సభ్యులకు బాలకార్మిక వ్యవస్థపై మొదటి అవగాహన సదస్సు 4 ఏప్రిల్ 2002 న,

- బీడీ తయారీ దారుల సంఘ సభ్యులకు బాలకార్మిక వ్యవస్థపై మొదటి అవగాహన సదస్సు జులై 2002 న ఏర్పాటు చేయాలని ప్రణాళిక సిద్ధంచేశారు.

- యాజమాన్య సంఘాల లెటర్ హెడ్‌లపై బాలకార్మిక వ్యవస్థను నిరుత్సాహపరిచే విధంగా సూక్తులను పొందుపరచుటకు (దక్షిణ భారతదేశ యాజమాన్య సమాఖ్య

వారి లెటర్ హెడ్‌లో **"బాలలను కార్మికులుగా మార్చటం పాపము"** అని ముద్రించింది.)

-యాజమాన్య సంఘాలు బాలల చేత పని చేయటం మాన్పించాలని నిర్ణయించాయి. బాలలు పనిలోకి వెళ్ళకూడదని బోర్డులలో వ్రాయటం, నోటీసులలో పేర్కొనటం చేయాలి.

- పరిశ్రమలలో బాలకార్మికులకు బదులుగా సాంకేతిక పరిజ్ఞానమును అభివృద్ధి చేయాలి. (మహబూబ్‌నగర్ జిల్లాలోని సంకర ప్రత్తి విత్తన ఉత్పత్తి విభాగాలు)

- ఉత్పత్తిదారులతో, ఉపగుత్తాదారులతో (సబ్ కాంట్రాక్టర్‌లు) ఏజంట్లు, వ్యవసాయదారులు మొదలైన వారితో చర్చలు జరుపుట ద్వారా బాలలను పనినుంచి మాన్పించి వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపటం (సంకర ప్రత్తి విత్తన కర్మాగారాలు)

- కాంట్రాక్టర్లు, ఉద్యోగులతో జరుపు ఒప్పందాలలో వారు బాలలను పనిలోకి తీసుకోమని ఒక నిబంధన ఉండేలా యాజమాన్య సంఘాలు చూడాలి. (బీడీ ఉత్పత్తి దారుల సంఘాలు)

- బాలకార్మిక వ్యవస్థ అంతం చేస్తామని యాజమాన్య సంఘాలు, కార్మిక సంఘాల చర్చలలో స్థానిక సమావేశాలలో తీర్మానాలను ఆమోదించాలి. (నెల్లూరు బియ్యం మిల్లుల సంఘం, హోటల్ సంఘాలు)

- ప్రభుత్వం యజమానులను బాలకార్మిక వ్యవస్థపై సామర్థ్య భాగస్వాములుగా గుర్తించాలి (వారి వారి ప్రాంతాలలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, యజమానులు నిర్ణీత కార్యక్రమాలతో రావాలని విద్యాశాఖ మంత్రి విజ్ఞప్తిచేయటం)

- వారి జాతీయ పాలకమండలి (ఇసి) సమావేశంలో ఇ.ఎఫ్.ఐ. చర్చలు

- వారిమేగజైన్‌లో ఇ.ఎస్.ఐ. కు సంబంధించిన వార్తలు వేయటం.

- వారి మేగజైన్‌లో ఎఫ్.ఎ.పి.సి.ఐ.ఐ.కు సంబంధించి బాల కార్మిక వ్యవస్థకు సంబంధించిన వార్తలను ప్రచురించటం.

## సిద్ధాంతం 5 ఆధారంగా అభ్యసనను మననం చేసుకొనేందుకు కొన్ని ప్రశ్నలు

1. బాలకార్మిక సమస్యకు సంబంధించి శాసన సంబంధ అంశాలు ఏవి?
2. బాలకార్మిక వ్యవస్థపై చట్టమును పటిష్టంగా అమలు చేయుటకు తోడ్పడే అంశాలు ఏవి?
3. బాలకార్మిక వ్యవస్థ పరిధిలో న్యాయవ్యవస్థ పాత్ర ఏమిటి?
4. బాలకార్మిక వ్యవస్థకు సంబంధించి ముఖ్యమైన న్యాయశాఖ తీర్పులేవి?
5. బాలకార్మిక వ్యవస్థకు సంబంధించి రాజ్యాంగ పర ఏర్పాట్లు ఏవి?
6. బాలల విద్యకు సంబంధించి రాజ్యాంగ వివరణ ఏమిటి?
7. జాతీయ బాలకార్మిక విధానం 1987 లోని ముఖ్య అంశాలు ఏమిటి?
8. బాలలు పనిచేయుటపై వివిధ కమిటీలు, కమీషన్‌లు ఏ అంశాలపై దృష్టి కేంద్రీకరించాయి?
9. బాల కార్మిక సమస్యకు సంబంధించి ఈ కమిటీల యొక్క వివిధ సిఫారసులు ఏవి?
10. ప్రభావవంతంగా మార్పును అమలుచేయుటలో వివిధ సాంఘిక కార్యకర్తల పాత్ర ఏమిటి?
11. బాలకార్మిక సమస్యను వివరించుటలో నున్న వివిధ సాంప్రదాయాలు ఏమిటి?
12. ఈ ఆచారములు ముఖ్యంగా దేనిపై దృష్టి సారించాయి?
13. బాలకార్మిక సమస్యనెదుర్కోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉన్న విధానాలు, బాధ్యతలు ఏమిటి?
14. ఈ బాద్యత తెలుసుకోవటంలో వివిధ సాంఘీక భాగస్వాముల ప్రయత్నాలు ఏమిటి?
15. మీజిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు నీవు ఎలాంటి విధానాన్ని అనుసరిస్తావు?

## ఇతివృత్తం - 7

# విద్య - బాల కార్మిక సమస్య

## 7.1 విద్య - బాలకార్మిక సమస్య

బాల కార్మిక సమస్యను అంతం చేయటానికి నిర్బంధ ప్రాథమిక విద్య ఒక ముఖ్యమైన విధాన ఉపకరణంగా బలంగా సిఫారసు చేయబడుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యావంతులవ్వాలనే కోరుకుంటారని తరచుగా వినబడుతుంది. ఉదాహరణకి ప్రోబ్ నివేదిక (భారత్) ఇలా అంటోంది. "ఆశ్చర్యకరంగా తల్లదండ్రుల నిర్లిప్తత అనే పుక్కిటి గాథ చాలా ప్రచారంలో వుంది. భారతదేశంలో పాఠశాలల్లో నమోదు నత్తనడక నడవడాన్ని హేతుబద్ధంగా వివరించడాన్ని ఇదొక సాకుగాక ముఖ్యంగా అధికార వర్గాల్లో, బాగా ప్రభావితమయివుంది."

అలా ఐతే మరి అంతమంది పిల్లలు పాఠశాలకు, బయటనే ఎందుకుంటున్నారు. చదువు పూర్తికాకుండానే బడి ఎందుకు మానేస్తున్నారు ? దీనికి సామాన్యంగా చెప్పే కారణం విధాన పరమైన నిర్బంధం లేక పోవడం ఒకటైతే, విద్యాబోధనలో నాణ్యత లోపించడం లక్షలాది మంది పిల్లలు బడిలో చేరకపోవడానికి కారణమవుతోంది.

అయినా, నిజానికి నిర్బంధ ప్రాంథమిక విద్య వున్నంత మాత్రాన అది తనంత తానుగా బాలకార్మికసమస్యను నిర్మూలించలేదు.

బాలలు పని చేస్తున్నారంటే అందుకు కారణం వారి తల్లిదండ్రుల క్రూరత్వం కాదు. చాలా సందర్భాల్లో పిల్లలు, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితికి చేదోడుగా మాత్రమే పని చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో మొత్తం కుటుంబానికి రక్షణ కల్పిస్తేనే, పిల్లలకు రక్షణ అనే కల నిజమవుతుంది. అందువల్ల నిర్బంధ ప్రాథమిక విద్యా చట్టం ఒంటరిగా సాధించేది ఏమీ వుండదు. చట్టాల అమలు సామాజిక - ఆర్థిక చర్యలు చట్టాపట్టాలు వేసుకుని సాగాలి.

"కేరళలోని రాజకీయ సంస్కృతికి, పునాది అయినది అక్షరాస్యత, ప్రజాభిప్రాయ నిర్మాణంలో కీలకమైనది కేరళలోని సామాజిక వ్యక్తిగత, రాజకీయ హక్కుల పట్ల కొట్టవచ్చినట్లు కనబడే స్పృహకు అత్యావశ్యకమైనది. కేరళలో సార్వజనిక అక్షరాస్యత ఇటీవలి పరిణామం. 1956లో కేరళ రాష్ట్రం అవతరించినపుడు మొదటి ప్రభుత్వం ముందున్న ప్రాథమ్యాలు భూసంస్కరణలు, ఆహార భద్రత, విద్య, ఆరోగ్యం, భూసంస్కరణలు, గ్రామాల్లోని పేదలకు సాధికారత కల్పించి చదువు వారికి అందుబాటులోకి రావడానికి వీలు కల్పిస్తాయి. ఈ కాలంలోనే అక్షరాస్యత, రాష్ట్రంలోని వెనుక బడిన జిల్లాలకు సైతం నిశ్చయంగా వ్యాపించింది". (వి. కే. రామచంద్రన్ విచారణ సంఘు నివేదిక)

ఉదాహరణకు సైకియా కమిటీ నివేదిక (1997) ప్రకారం భారత్‌లోని 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో స్థానిక సంస్థల ద్వారా ఉచిత నిర్బంధ విద్య నందించాలని ఉద్దేశించే చట్టాలున్నాయి. ఈ 14 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికసమస్య అత్యధికంగా వుంది. మధ్యలో బడిమానేసే వారిలో అధికశాతం బీహారులో వున్నారు. (1991 జనాభా లెక్కలు). ఈ రెండు రాష్ట్రాలలోనూ ఉచిత నిర్బంధ విద్య కోసం చట్టాలున్నప్పటికీ ఇలా వుండడం విశేషం.

సామాజిక-ఆర్థిక చర్యలు, విద్యకు సంబంధించిన చట్టాలు చెట్టాపట్టాలు వేసుకుని పాగి సార్వజనీన ప్రాథమిక విద్య సాధనకు దారితీయడం జరిగిన కేరళ ఇందుకు మినహాయింపు.

రెండవ అంశం ప్రాథమిక విద్యనందించడం ఒక్కటే. బాలకార్మిక సమస్యను తగ్గించలేదు. రాష్ట్రాలలోని అత్యధిక ప్రాంతాలలో ఉన్నత, ప్రాథమిక/ సెకండరీ విద్యకు గల అవకాశాలు చాలా పరిమితం. గ్రామీణ ప్రాంతాలలో ఇది మరో గడ్డు సమస్య, కేవలం అయిదేళ్ళ ప్రాథమిక విద్యాభ్యాసం భవిష్యత్తులో తమ పిల్లల ఉపాధి అవకాశాలను గానీ, ప్రాథమికోన్నత విద్యకు గల అవకాశాలను కానీ మెరుగుపరచలేదని చాలా మంది తల్లిదండ్రులు భావిస్తుంటారు. విద్యకు అవకాశాలున్న చోట్ల తల్లిదండ్రులకు అందుకు కావలసిన పెట్టుబడులు పెట్టే సామర్థ్యం వుండక పోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక సమస్యకు సంబంధించి లభ్యమవుతున్న సాక్ష్యాధారాలు పరిశీలిస్తే బాలకార్మికుల్లో ఎక్కువ మంది (80 శాతం) పదకొండేళ్ళకు పైబడిన వారే, ప్రస్తుతం భారత్‌లో సార్వజనిక ప్రాథమిక

విద్య (6-11) నందించడం పైన, అదే సమయంలో 14 ఏళ్ళలోపు పిల్లలను హానికరమైన పనుల్లో బాలకార్మికులుగా వినియోగించడాన్ని నిషేధించడంపైన దృష్టి కేంద్రీకృతమై వుంది.

12-14 మధ్య వయసు పిల్లలకు ఉన్నత ప్రాథమిక విద్యకు స్పష్టమైన ఇతర ప్రత్యామ్నాయాలు లేకపోవడం వల్ల, వారు పనిలోకి దిగక తప్పడం లేదు. వారా గోతిలో పడిపోతున్నారు. ఆ విధంగా చట్టాలకే కార్యక్రమాలకు మధ్య పొంతన లేకుండా పోతోంది.

విద్య విషయాలలో అవలంబించే వివిధ పద్ధతులు పిల్లలలో భిన్న వర్గాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవి-

1. పనిని, బడిని ఒకటిగా చూసే పిల్లలు అంటే బడికి వెళ్ళడం కోసం పనిలోకి వెళ్ళేవారు.
2. బడికి వెళ్ళే స్తోమతు అవకాశం వున్నా, దానివల్ల ఏ ప్రయోజనం లేదని భావించి బడి మానివేసే పిల్లలు
3. కుటుంబంలో ఆర్థికపరమైన ఇబ్బందులు, ఇతర వత్తిడులు చాలా ఎక్కువగా వుండడం వల్ల లేదా అందుబాటులో పాఠశాల లేకపోవడం వల్ల బడికి వెళ్ళలేని పిల్లలు. ఇంకా ...
4. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు, వలస వచ్చిన వారి పిల్లలు, బాలికలు, మారుమూలల్లో, అక్కడికి చేరుకోవడం కష్టమైన ప్రాంతాల్లో నివసించే షెడ్యూల్డు తెగలు, ఇతర జాతి పరంగా అల్పసంఖ్యాకులైనవారి పిల్లలు.

ఈ పిల్లల్లో మూడవ, నాల్గవ వర్గాలకి చెందినవారు మరింత బలహీనులు. వీరి సమస్యల పరిష్కారానికి ఇతర సామాజిక - ఆర్థిక ప్రమేయాలను కూడా కలిపి కృషి చేయాల్సిన అవసరం వుంది. అవసరమైన నైపుణ్యాలు నేర్చుకోవడంలోను, భవిష్యత్తులో పిల్లలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించడంలోను, మరింత భద్రతతో జీవించే విధంగా అభివృద్ధి చేయడంలోనూ విద్య ఎంతవరకు సఫలమైందనేది అత్యంత కీలకమైన అంశం.

## విద్య - పిల్లలు

ఉన్ని కృష్ణన్ జె.పి. వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేసులో 21 వ రాజ్యాంగ అధికరణాన్ని వివరిస్తూ సుప్రీంకోర్టు వారి ఈ అర్థవివరణ వివిధ ఒప్పందాలు, సిఫారసుల్లో ప్రతిబింబిస్తున్న అంతర్జాతీయ అవగాహనకు అనుగుణంగా వుంది. ఈ పత్రాలన్నిటిలో విద్యకు ఇంత ప్రాముఖ్యం ఇచ్చినప్పటికీ పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను సమాజం అందించలేకపోతుంది. ఈ సవాళ్ళను ఎదుర్కోవడానికి, పాఠశాలలకు పంపటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దార్శనికతతో ఉద్యమిస్తుంది. ఎవరైతే ఈ బాలకార్మిక సమస్య మీద శ్రద్ధ చూపుతున్నారో, వారు ప్రభుత్వం తీసుకున్న ఈ ముఖ్యమైన విధాన నిర్ణయంలోని సూచనలను గ్రహించి, ఈ మానవత్వపు లక్ష్యాన్ని సాధించటానికి సమర్థవంతంగా కృషి చేయాలి. ఆ ప్రకారం ఈ సమావేశం ముఖ్యోద్దేశాలు:-

- పిల్లల విద్యకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజన్ గురించి మిషన్ గురించి శిక్షణ పొందేవారిని పరిచితులను చేయాలి.
- ఈ విధానాలు వివిధ అంశాలగురించిన విమర్శనాత్మక అవగాహన కలిగి వుండాలి.
- ఈ లక్ష్య సాధనలో సామాజిక కార్యకర్తల పాత్రను నిర్వహించాలి.
- సమాజంలోని వివిధ వర్గాలకు చెందినవారి కృషిని ఏ విధంగా సమీకరించి లక్ష్య సాధనలో ఏకీకృతం చేయాలో పరిశీలించాలి.

### శిక్షణ విధానం

- ముఖాముఖి చర్చా పద్ధతిలో బోధన సాగుతుంది.
- ఈ విజన్ మిషన్ గురించి శిక్షణ పొందేవారి అవగాహనను ఇతరులతో పంచుకోవాలని శిక్షణనిచ్చేవారు కోరతారు.
- పిల్లలకు విద్య అన్న అంశం మీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి వారికున్న ప్రస్తుత అవగాహనను విశ్లేషించడానికి తిరిగి చర్చలు

జరపడానికి శిక్షణ పొందేవారు ఒకరితో ఒకరు పంచుకున్న సమాచారాన్ని రికార్డుచేసి తిరిగి ఉపయోగిస్తారు.

- ఆ తరువాత శిక్షణనిచ్చేవారు తనకున్న పరిజ్ఞానాన్ని అవగాహనని శిక్షణ పొందిన వారితో పంచుకొని తమలోతాము చర్చించుకొని శిక్షణనిచ్చేవారు విమర్శనాత్మక చర్చను చేపట్టడానికి ప్రోత్సహిస్తారు.
- విజన్‌ను, మిషన్‌ను అమలు పరచుటలో ప్రమేయం వున్న అంశాల మీద సమిష్టి అవగాహనని పెంపొందించటం కోసం శిక్షణనిచ్చేవారు ఈ చర్చలు కొనసాగిస్తారు.

## ఫలితాలు

- పాఠశాలల్లో పిల్లల నమోదు గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్యలపై విమర్శనాత్మక అవగాహన
- బాలకార్మిక సమస్య నిర్మూలన పట్ల సానుభూతి

## సామర్థ్యాలు

- విద్యకున్న ప్రాముఖ్యం గురించి, బాలకార్మిక సమస్యని నివారించటంలో దాని పాత్ర గురించి లోతైన అవగాహన
- పిల్లలకు విద్యను అందించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వ్యూహాల గురించిన పరిజ్ఞానం, అవగాహన.

## బాల కార్మిక వ్యవస్థపై డాక్యుమెంటరీ యం.వి. ఫౌండేషన్ ప్రయత్నము

**కాలము: 60 నిముషాలు**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు వివిధ సాంఘిక భాగస్వాముల ప్రేరణచే అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలను ఒక క్రమ పద్ధతి ప్రకారం నమోదు చేయాలి. ఎందుకంటే వారి అభిప్రాయాలను ఎక్కువమందితో పంచుకోవాలి. ఈ విధమైన ప్రయత్నం బాల కార్మిక సమస్యకు సంబంధించిన వ్యక్తులందరికీ విజయవంతమైన, విజయవంతం కాని అనుభవాల నుంచీ పాఠాలు నేర్చుకోవటానికి విజయ సాధనకు, విఫలానికి గల కీలక కారణాలు ఏమిటో గుర్తించటానికి ఉపయోగ పడుతుంది. ఈ అభ్యసనలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమేననే నమ్మకం కలిగిస్తాయి.

అదేవిధంగా "బాలకార్మిక వ్యవస్థ: యం.వి. ఫౌండేషన్ ప్రయత్నాలు" అనే డాక్యుమెంటరీ రూపొందించబడుతోంది.

### విధానము:-

- డాక్యుమెంటరీని రూపొందించబోయే ముందుగా శిక్షకుడు, శిక్షణకు వచ్చినవారితో సంబంధిత అంశంలో జోక్యం చేసుకోవడం వల్ల విజయం లేదా విఫలమునకు కారణమవుతుంది, అందుకు దోహద పడుతున్న ముఖ్య కారణాలు ఏమిటి? అనే విషయం జాగ్రత్తగా పరిశీలించవ[illegible]

- నమోదు చేయడం అయిపోయిన తర్వాత శిక్షణకు వచ్చిన వారిని వారి పరిశీలనలను ఇతరులతో పంచుకోవలసినదిగా కోరాలి.

- ఈ పరిశీలనలను నమోదు చేయాలి. వానిని ప్రదర్శించాలి. ఇదేవిధమైన

అనుభవాలు వచ్చినప్పుడు కీలక అంశాల గుర్తింపునకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలి.

## ఫలితము:-

- బాలకార్మిక సమస్యకు సంబంధించి అవగాహన పెరుగును.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం నిబద్ధత, ఆసక్తి ఏర్పడతాయి.
- ఏ ఏ కారణాల విజయానికి, వైఫల్యాలకు కారణమౌతున్నామో తెలుసుకోగల పరిజ్ఞానం వస్తుంది.

## సామర్థ్యం:-

బాలకార్మిక సమస్యకు సంబంధించి దృశ్య శ్రవణ డాక్యుమెంట్లు విమర్శనా దృష్టితో చూడగల సామర్థ్యం

- ఇచ్చిన సంఘటనకు అనువుగా తగిన డాక్యుమెంటరీని ఎన్నుకోవటం.

## శిక్షణా తరగతుల

- శిక్షణకు వచ్చిన వారికి యం.సి.మెహతా వర్సెస్ తమిళనాడు రాష్ట్రం 1996 SCC756 కేసులోని సుప్రీంకోర్టు తీర్పు కాపీలు ఇవ్వబడతాయి.
- శిక్షణకు వచ్చినవారిని పై కేసు అధ్యయనం చేసి, దానిపై నోట్స్ తయారు చేయమని చెప్పాలి. తర్వాత రోజు దానిపై చర్చ జరపాలి.

పఠనం I

## విద్యద్వారా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడం 1998-2002

## ఆంధ్రప్రదేశ్ అజెండా

| మౌలిక కార్యకలాపం వాదం | కార్య భారాలు |
|---|---|
| 1. రక్షణ, అభివృద్ధి అనే పిల్లల హక్కులు ముఖ్యంగా ఆడపిల్లల హక్కుల కొరకు పాటు పడడం | * రాష్ట్ర రాజకీయ, విధానాల అజెండాలో పిల్లలను అత్యున్నత స్థానంలో ఉంచడం<br><br>* బాలకార్మిక వ్యవస్థకు సంబంధించిన అంశాల గురించి ప్రముఖ రాజకీయ పార్టీలతో పేరున్న వారితో విధానాల నిర్ణయాలు తీసుకునేవారితో, ఒత్తిడి వర్గాలతో ప్రభుత్వేతర సంస్థలతో, యువతతో, ఎన్నికైన స్థానిక సంస్థ సభ్యులతో చర్చలు జరిపి వారి ప్రమేయం కలిగించాలి<br><br>* బాలకార్మిక సమస్య మీద, ఇతర రక్షణ అంశాల మీద సమాచార ప్రాతిపాదికను అభివృద్ధి చేసి, విధానాల ముసాయిదా పత్రాన్ని తయారు చేయటం |
| బాలకార్మిక సమస్యను బేరీజు వేసి చర్యలు తీసికునేందుకు, ఆ సమస్యతో ప్రమేయం వున్న వారి గురించి విశ్లేషించటం | * పనుల్లో వున్న పిల్లలను గుర్తించడానికి రాష్ట్ర కార్యక్రమాల్లోని వివిధ స్థాయిల సూక్ష్మ స్థాయి, ప్రణాళికల్లో తత్సంబంధిత అంశాలను |

| | |
|---|---|
| | ప్రవేశపెట్టడం<br><br>*మానవ ఆసక్తిని ఆకట్టుకునే విషయాలకు క్రమబద్ధంగా అందించటానికి స్థానిక ప్రచార సాధనాల ప్రమేయం<br>* బాల కార్మికులపై ఒక ఆచరణీయమైన సమాచారవ్యూహాన్ని తయారుచేయడం. |
| 2.ఒక నిర్ధిష్ట భౌగోళిక ప్రాంతంలో చేరలేని వారిని చేరడంకోసం వివిధ రంగాల వారిని స్వచ్ఛంద సంస్థలని సమైక్యంగా పనిచేసేలా ప్రోత్సహించడం | * నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాల్లోవున్న పిల్లల గురించి కళ్ళకు కట్టినట్టు చిత్రించడం<br><br>* సమిష్టిగా పనిచేసే అంశాల (బాలకార్మిక వ్యవస్థ, ఆరోగ్యం, విద్య, పౌష్టికత, ఐ.సి.డి.ఎస్, పర్యావరణం) పై ఒక ఏకీకృత అజెండాని పరస్పర ఆలోచనా సమావేశాలను వివిధ స్థాయిలలో<br><br>* ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ విషయాల్లో సమాజ ప్రమేయాన్ని పటిష్ఠం చేయడం<br>*సమాజము-కార్యక్రమాల కార్యనిర్వాహక సంబంధాలను ధృఢ పరచడం.<br><br>* సమిష్టి చర్యలు, వాటి ఫలితాలను, పర్యవేక్షించడానికి రాష్ట్ర స్థాయి సమన్వయం తీరుతెన్నులను పటిష్ఠం చేయడం. |

| | |
|---|---|
| 3. బాలల హక్కుల మీద వివిధ సమాచార సాధనాలు / ఛానళ్ళ ద్వారా సమాజానికి ఎల్లప్పుడూ సమాచారం అందుబాటులో ఉంచడం | నియోజక వర్గాలను బాలకార్మిక రహితంగా విద్యకు నిలయాలుగా వుండేలా చూసుకోవాలని ఎన్నికైన సభ్యులను, యువతను, వివిధ రాజకీయ పార్టీలలోని స్త్రీ సంఘాలను ప్రేరేపించడం |
| | * వివిధ న్యాయస్థాన తీర్పుల్లో బాలల హక్కుల ప్రకటనకు సంబంధించిన నిబంధనలను ఉపయోగించుకోవటానికి రక్షణ అంశాలమీద న్యాయ వ్యవస్థతో చర్చించడం |
| **శిక్షణ సమర్థతను పెంచడం** | |
| 4. విశేషాంశాలలో, అందరు కార్యకర్తలు పాల్గొనేవిధంగా (ప్రభుత్వ, ఎన్.జి.ఓలు) పంచాయితీరాజ్, నగర పాలికల్లోని ఎన్నికైన స్త్రీలు, వీరితో పాటు (సమాజ ప్రేరేపకులు/ ఉద్యోగులు) అందరినీ సమీకృతం చేసి నియత అనియత శిక్షణా కార్యక్రమాల్లో సమీకృతపర్చడం | * సంబంధిత శిక్షణ / పునశ్చరణ/ సామర్థ్యాభివృద్ధి అంశాలను రూపొందించి అభివృద్ధి పరచటం<br>* వివిధ స్థాయిల్లో శిక్షకులకు శిక్షణ నివ్వడం<br>* నైపుణ్యాభివృద్ధికోసం, ప్రముఖ అధికారులకు శిక్షణ<br>* సమాజ బృందాలలో అవగాహన కలిగించటానికి శిక్షణ నివ్వటం (యువ ప్రేరేపకులు) (మహిళాబృంద నాయకులు)<br>* అవగాహన పెంపొందించటానికి/ మెరుగైన సేవలు అందించటానికి సమన్వయ పరచటం |

| | |
|---|---|
| | * వ్యక్తిగత, గృహ సమాజ పరిశుభ్రత రక్షణలో శిక్షణ<br>* బాలకార్మిక సమస్యను ఎదుర్కోవటానికి వికేంద్రీకరణ ప్రణాళికలో, సమర్థవంతమైన సమాజ భాగస్వాముల తయారీలో శిక్షణ |
| 5. ప్రణాళిక అమలు, పరివేక్షణ, కార్యక్రమాలు సేవలు, పర్యావరణ వనరుల్లో ట్రిపుల్ ఎ విధానాన్ని ఉపయోగించటానికి స్త్రీలను, ఇతర సమాజ సభ్యులకు శిక్షణ ఇవ్వడం | * ప్రణాళిక, అమలు, పరివేక్షణ సేవలు, పర్యావరణ వనరుల్లో PRA ఉపయోగాన్ని గురించి స్త్రీలకు/సమాజ సభ్యులకు/యువతకు/ఎన్.జి.ఓ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం |
| 6. మార్పుకి సాధనాలుగా పిల్లలలో యువతలో సామర్థ్యాలను పెంపొందించటం | బాలకార్మిక సమస్యకు వ్యతిరేకంగా విద్య అనే అంశానికి సంబంధించిన పునశ్చరణ తరగతులలో పిల్లలు, యువత, యుక్తవయస్కులైన బాలికలు పాల్గొనడం. |
| **కార్యక్రమాన్ని రూపొందించటం** | |
| 7. ఎన్.జి.ఓలు, ప్రైవేటు రంగంతో సహా గల వీరిలోపౌరసమాజాన్ని మార్పుకు సాధనాలుగా వినియోగించుకోవడానికి వ్యూహం అభివృద్ధి చేయడం | * అంతర్జాతీయ ద్వైపాక్షిక సంఘాలతో పని చేయటానికి వ్యూహాన్ని రూపొందించటం.<br>* ఎన్.జి.ఓ.లు, పిల్లలు, స్త్రీ కార్యకర్తలతో పనిచేయడానికి నమూనా వ్యూహాన్ని రూపొందించడం.<br><br>*న్యాయవ్యవస్థ, పోలీసు వర్గాలతో భాగస్వామ్యాలను అభివృద్ధి చేసుకోవటానికి వ్యూహాన్ని రూపొందించటం<br>* పిల్లల అత్యధిక ప్రాధాన్యతను తీర్చడానికి గల ప్రత్యామ్నాయాలను సోదాహరణంగా నిరూపించండి. |

| కార్యక్రమాల అమలు-విధానాల అభివృద్ధి | |
|---|---|
| 8. వైఖరులను, ప్రవర్తనలను అలవాట్లను మార్చడానికి మహిళా యువజనులను వర్గాలతో సంఘాలను నెలకొల్పడం | * సమాజంలో తేరుకోలేని పిల్లల దగ్గరికి చేరుకోవడం కోసం సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమీకృత సమాజిక చర్యా విధానాలను అనుసరించడం.<br><br>* సమాజ స్థాయిలో పరిజ్ఞానాన్ని, వైఖరులను, అలవాట్లను అధ్యయనం చేసి తమకు తామే సహాయం చేసుకునేటట్లు చేయాలి.<br><br>* సమాజ స్థాయిలో ప్రవర్తనల్లోని మార్పులను ప్రభావితం చేయడానికి బాగా పరిశోధించి సముచితంగా రూపొందించిన IEC సామగ్రిని ఉపయోగించటం. |
| 9. పర్యవేక్షించటం<br>స్థానిక నిర్ణయాలను తీసుకోవటంలో సమాచార భోగట్టాను సేకరించి విశ్లేషించి ఉపయోగించడానికి సమాజ సామర్థ్యాన్నిఅభివృద్ధి చేయటం | సమాజ స్థాయిలో ప్రస్తుతం వున్న పర్యవేక్షణ సామర్థ్యాన్ని అంచనా వేసి తగిన పర్యవేక్షణ రీతిని రూపొందించడం<br><br>* జన్మభూమి కార్యక్రమంలో సమాజ పర్యవేక్షణలను ఒక ప్రత్యేక ప్రమేయాంశంగా ప్రవేశపెట్టడం |
| 10. సమాజం నుండి ఉత్పత్తి అయిన సమాచారాలతో ప్రజాభిప్రాయంతో సహా మెరుగైన అనుసంధానం ద్వారా ప్రస్థుతం వున్న పర్యవేక్షణలను వ్యవస్థలను | బాలకార్మిక సమస్యమీద గ్రామీణ స్థాయిలో సమాచార సేకరణను ఒక ప్రాతిపదికగా ప్రోత్సహించటం. |

| | |
|---|---|
| మెరుగు పరచటం | * క్షేత్ర స్థాయి కార్యకర్తల ద్వారా ప్రస్తుతంవున్న పర్యవేక్షణ పునశ్చరణ విధానాన్ని బలపర్చటం<br><br>* సంఘాల్లో ఎన్.జి.ఓలు, పంచాయితీరాజ్ సభ్యుల్లోని స్త్రీ యువతద్వారా నిఘావిధానాన్ని బలపరచటం |
| 11. పౌర సమాజం ప్రభుత్వం దగ్గర వున్న సమాచారపర్యవేక్షణలో విశ్వసనీయతను మాన్యతను బలపరిచే మద్ధతు చర్యలు | * సామాజికులు, కార్యకర్తల ప్రమేయంతో నియత కాలిక సమిష్టి సమీక్షల ద్వారా పర్యవేక్షణ<br><br>* భాగోళిక మ్యాపింగ్ ద్వారా అభివృద్ధిని పర్యవేక్షించటం<br><br>* బహు సూచిక క్షేత్ర పరిసరాల సర్వేలు, ఇతర అధ్యయనాల ద్వారా పర్యవేక్షణ. |

# విద్య | ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.జి.ఓ.ల పాత్ర

మన దేశంలో 100 మిలియను పిల్లలు పాఠశాలలకు వెళ్ళడంలేదు. నియత విద్య తదితర పద్ధతుల్లో విద్యావకాశాలకు కూడా వారు అవతలేవుండి పోతున్నారు. వేరే మాటల్లో చెప్పాలంటే, పాఠశాలలు అందుబాటులో లేనందువల్ల, ఈ పిల్లలు కార్మిక దళాల్లో నైపుణ్యంలేని పనివారిగా, అత్యధికంగా అవ్యవస్థీకృత విభాగాల్లో బలవంతంగా చేరవలసివస్తోంది.

దీని పర్యవసానం, వంచింపబడి అతిహీనస్థితిలో ఉన్న ఈ దుర్బల వర్గాలు మరింత మారుమూలలకు నెట్టివేయబడుతున్నాయి. ఇప్పటికే పేద పిల్లలని పాఠశాలలకు పంపే అవసరం గురించి విద్యావేత్తలలో, విధానాలను రూపొందించేవారిలో ఎన్.జి.ఓ.లలో వాగ్వివాదాలు జరగటం చాలా దురదృష్టకరం. ఒకవైపు పగటిపూట పనిచేస్తున్న పిల్లలను రాత్రిపూట పాఠశాలలకు పంపటానికి కృషిచేస్తుంటే మరోవైపు కొద్దిసంఖ్యలో ఉన్న పిల్లలకు ప్రత్యామ్నాయ విద్యను అందించటానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ''పిల్లలందరికీ పాఠశాలలు''- అన్న అంశం మీద ఒక ఏకాభిప్రాయానికి రావడం ఎంతో అవసరం. ఏ పిల్లలైతే పాఠశాలలకు వెళ్ళటం అనేది వారి అందుబాటులో లేని పని అని, వారి ఊహకందని విషయంగా భావిస్తున్నారో, అటువంటి పిల్లలు బడికి వెళ్ళటం అనేదే నిజంగా ఏదో సాధించటమే అవుతుంది.

అంతేకాక ఈ విధానం పిల్లల పట్ల తల్లిదండ్రుల వైఖరిని మారుస్తూ, పిల్లల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియకు దీనివల్ల, తమ పిల్లలు పెద్దవారు బాధ్యతలను పనులను నెత్తికెత్తుకుని తిట్లుతింటూపడి ఉండే కార్మికులు ఎంతమాత్రమూ కాదని, వారిని పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులు అనుకుంటున్నారు. పాఠశాలలకు పోయే ఈ పిల్లలని లాలించి మురిపెంగా చూసుకోవాలి. ఇక పిల్లల విషయానికివస్తే వారు ఎప్పుడు కూడ తమ కుటుంబాల ఆదాయాన్ని పెంచటానికో, ఆస్తులను వృద్ధిచేయటానికో, లేక ఇతరులను ఉద్ధరించటానికో పనిచేయనక్కరలేదు. వారు తమ శక్తి సామర్ధ్యాలను పెంచుకునేమార్గంలో పయనించాలి. ఈ విధానం తరతరాలుగా వస్తున్న నిరక్షరాస్యత నుండి, గతం నుండి విముక్తిని సూచిస్తుంది. ఈ విధానం, 'కొత్తప్రపంచంలోకి' అడుగిడటాన్ని ప్రకటిస్తుంది. ఈ గుణాత్మక మార్పుని బలహీనపరచడానికి వీలుకాదు. అలాగే, క్రమబద్ధంగా పాఠశాలలకు వెళ్ళే పిల్లలకు ఎన్నో సమస్యలున్నాయని గుర్తించాలి. ఇళ్ళల్లో వాతావరణం అనుకూలంగా ఉండటంలేదు. పాఠశాలలు కూడా ఈ పిల్లలకి స్వాగతం పలకడానికి సిద్ధంగా లేవు. బోధనాంశాలలు కూడా ఏ మాత్రం

ఆసక్తికరంగా లేవు. అధ్యాపకులు చాల నిర్లిప్తంగా వుంటారు. అన్ని అవాంతరాలను ఎదుర్కొనే ఈ పిల్లల ప్రతి అడుగూ ఓ సంఘర్షణే.

ఖచ్చితంగా చెప్పాలంటే చాలా పాఠశాలలు వాటి పరిధిలో, అదనపు సిబ్బంది లేకుండా అదనపు వసతి లేకుండా నిరక్షరాస్యులయిన బాలలందరినీ చేర్చుకోలేవు. ఒక విధంగా ఈ పరిస్థితి ప్రాథమిక విద్యను విశ్వజనీనం చేయాలన్న ప్రభుత్వ కార్యక్రమంలోని కనీస పరిమితులను బహిర్గతం చేస్తుంది. ఎందుకంటే నేటి వరకు, ఏ పాఠశాలలోనూ మౌలిక సదుపాయాలు లేవు. ఒకవేళ పిల్లలందరినీ పాఠశాలలకు వెళ్ళాలని ప్రేరేపించినా అందరినీ చేర్పించటానికి వీలుకాదు. అధికసంఖ్యలో వున్న పిల్లల నందరినీ చేర్పించటానికి వీలుకాదు. అధికసంఖ్యలో వున్న పిల్లలు చదువుకు సంబంధించిన సమస్య పరిష్కారం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడంతో సాధ్యపడదు. ప్రభుత్వసంస్థలను సంఖ్యను సిబ్బందిని విస్తృతపరచాలి.

ఈ కొరతలను పూరించడంలో ఎన్‌జిఓలు చాలా కీలకమైన పాత్రను వహించాలి. అదెలాగంటే.

1. మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేయాలని డిమాండు చేస్తున్నపుడు ఎన్.జి.ఓ.లు పాఠశాలలు సమర్థవంతంగా పనిచేయాలని ఒత్తిడి చేయాల్సిన అవసరం వుంది.
2. తమపిల్లలకు విద్యను అందించాలని తల్లిదండ్రులలో అంతర్లీనంగా వున్న అభిలాషను ఎన్.జి.ఓ.లు వ్యక్తంచేయాలి. ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు కల్పించే సంస్థలన్నిటినీ బలపరచటం ఎంతో అవసరం.
3. మెరుగైన పాఠశాలలను, పాఠ్యాంశాలను రూపొందించటానికి ప్రయత్నించిన ఎన్.జి.ఓ.ల వనరులను అనుభవాలను ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలల్లో వినియోగించుకోవాలి.
4. పిల్లలకు విద్యను అందివ్వటంలో ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా ఎన్.జి.ఓలు ఒత్తిడితేవాలి. వారికున్న పరిమితమైన వనరులతో సమాంతర స్వరూపాలను నిర్మించటానికి ప్రయత్నించకూడదు.
5. పిల్లలందరూ పాఠశాలలకు వచ్చేలా ఎన్.జి.ఓలు చూసుకోవాలి.
6. ఉచితమైన నిర్బంధ ప్రాథమిక విద్య అన్న చట్టంకోసం ఎన్.జి.ఓలు ఒత్తిడి తేవాలి.

**ఆధారం ఎమ్.వి.ఫౌండేషన్, సికింద్రాబాదు.**

## 7.2 అంతర్జాతీయ కార్మికసంఘం బాలకార్మిక వ్యవస్థా నిర్మూలన అంతర్జాతీయ కార్యక్రమం (IPEC) ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు (APSBP)

అంతర్జాతీయ కార్మిక సంఘం ప్రారంభించిన బాలకార్మికవ్యవస్థను నిర్మూలించటానికి అంతర్జాతీయ కార్యక్రమంలో (IPEC) మొదటచేరిన దేశాల్లో, భారతదేశం ఒకటి. బాలకార్మిక సమస్యను ఎదుర్కోవటం కోసం జాతీయ సామర్థ్యాలను బలపర్చటం ధ్యేయంగా ఈ కార్యక్రమం పనిచేస్తుంది. బాలకార్మికవ్యవస్థ మీద దేశ పరిధిలో సామర్థ్యాలను పెంపొందించటానికి రూపొందించిన వ్యూహంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బాలకార్మిక సమస్యను నిర్మూలించటంలో పటిష్ఠమైన చర్యలను చేపట్టడంపైన IPEC దృష్టి కేంద్రీకరించింది. సాంఘీక భాగస్వాములకు ఈ కార్యక్రమం గురించి సమాచారాన్ని అందించటం ధ్యేయంగా ఈ అభ్యాసన తరగతి సాగుతుంది. అదెలాగంటే

- జాతీయ స్థాయిలో, ఆంధ్రప్రదేశ్‌లో, IPEC, దాని కార్యకలాపాల గురించి మెరుగైన అవగాహనను కల్గించటం.

### శిక్షణావిధానం

- పరస్పర చర్చలతో ఈ అభ్యాసన తరగతులు చేపడతారు. ILO-IPEC ఉద్దేశ్యాల గురించి భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ సాంఘీక భాగస్వాముల ప్రమేయాలగురించి శిక్షణనిచ్చేవారు వివరిస్తారు.
- ILO-IPEC APSBP లోని వివిధ అంశాల మీద లోతైన అవగాహనకోసం ప్రశ్నలు వేయటానికి, సందేహాలు తీర్చుకోవటానికి శిక్షణనిచ్చేవారిని శిక్షణపొందేవారిని ఈ ప్రక్రియలో అభ్యర్థులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా నిక్కచ్చిగా కలబోసుకోవడానికి వీలు కల్పిస్తారు.

### ఫలితాలు

- కార్యక్రమాల అమలులో సమర్థవంతమైన భాగస్వామికావడం కోసం కార్యక్రమ లక్ష్యాలు, ఉద్దేశాలను అంతర్గతపరచటం.
- కార్యక్రమంలోని వివిధ భాగాల గురించి వాటి అంతరార్థాల గురించి స్పష్టమైన అవగాహన

### సామర్థ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆధార ప్రాజెక్టులో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాలలోను ఆంధ్రప్రదేశ్‌లోను నిర్మూలన కోసం అమలవుతున్న అంతర్జాతీయ కార్యక్రమంలోని వివిధ అంశాల మీద సరైన పరిజ్ఞానం, అవగాహన .

## బాలకార్మిక సమస్య నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆధార ప్రాజెక్టు చేపట్టిన చర్యలు

తన ప్రకటనలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించటం కోసం ILO, తన సభ్యదేశాలకు సాంకేతిక సహాయాన్ని అందిస్తూవస్తోంది. 1992నుండి ఈ సాంకేతిక సహకారం బాలకార్మి వ్యవస్థకు మద్దతు కూడ గట్టేందుకు దోహదం చేసింది. ఈ స్ఫూర్తికి ఆలంబనగా (IPEC) ప్రపంచవ్యాప్త కార్యక్రమంగా రూపుదిద్దుకుంది.

బాలకార్మికులకు సంబంధించి ప్రపంచంలోని అతిపెద్ద సాంకేతిక సహకార కార్యక్రమమే ఇది (ILO-IPEC) విధానాలను రూపొందించటంలో ప్రత్యక్ష చర్యలు తీసుకోవడంలో ఈ కార్యక్రమం జాతీయ చొరవను ప్రేరేపించి, సమర్థిస్తుంది.

బాలకార్మిక నిర్మూలన కోసం, ప్రభుత్వంతో దాని అనుబంధసంస్థలతో, ఎన్.జి.ఓలతో, కార్మిక సంఘాలతో, యజమాని సంఘాలతో పనిచేస్తూ, భారతదేశంలో వివిధ రకాల మార్గాలని, విధానాలనీ, పరీక్షించింది. బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టటానికి సంఘాల, సంస్థల సామర్థ్యాలని పెంచింది. ఈ ప్రక్రియలో భాగంగా 1,00,000 పిల్లలను ప్రత్యక్షంగాను, దీనికి ఎన్నోరెట్లు పరోక్షంగాను పునరావాసం కల్పించింది.

పనుల నుండి మాన్పించి, తమ పిల్లలని పాఠశాలల్లో పునరావాసం కల్పించిన తల్లిదండ్రుల, కుటుంబాల ఆదాయానికి అనుబంధంగా అదనపు ఆదాయకల్పనకు తగిన వ్యూహాలను రూపొందిస్తూ దేశంలో కొన్ని ప్రాథమిక చర్యలను కూడ చేపట్టింది.

IPEC బాలకార్మిక సమస్యను ఎదుర్కోవటానికి జాతీయ సామర్థ్యాలను పటిష్టం చేస్తూ దశలవారీగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పనిచేస్తోంది. రక్షణ శాసనాల అభివృద్ధినీ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, బాలకార్మిక సమస్యని నివారించటానికి భాగస్వామి సంఘాలు అభివృద్ధి చేసి అమలుచేస్తున్న చర్యలకు మద్దత్తునిస్తోంది. బాలకార్మిక సమస్యలని సాంఘిక ఆర్థిక అభివృద్ధి విధానాలలో క్రమబద్ధంగా సమీకృతం చేయటానికి IPEC విజయవంతమైన ప్రాజెక్టులను పునర్నిర్మించి విస్తరిస్తోంది.

## APSBP గురించి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆధార ప్రాజెక్టు (**APSBP**),అంతర్జాతీయ అభివృద్ధి శాఖ, న్యూఢిల్లీ కార్యాలయం గ్రేట్ బ్రిటన్ లోని యునైటెడ్ కింగ్‌డమ్ ప్రభుత్వం, ఉత్తర ఐర్లాండ్, ILO-IPEC కార్యాలయం, న్యూఢిల్లీ వారి సహయోగ, సంబంధాలతో 1999లో ఆవిర్భవించింది. ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి 1999 ఆగస్టు 23న DFID ILO అవగాహన పత్రంపై సంతకాలు చేసాయి.

## బాలకార్మిక సమస్య వ్యవస్థ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యూహం

బాలకార్మిక నిర్మూలన పాఠశాలల్లో 14ఏళ్ళ వయస్సు లోపు పిల్లల పూర్తి నమోదు, వారు పాఠశాలల్లో కొనసాగడం వల్ల కలిగే సహజ పరిణామం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. కాబట్టి బాలకార్మిక వ్యవస్థను అంతమొందించటానికి 14ఏళ్ళ వయస్సు వచ్చేవరకు విద్యను సార్వజనీనం చేయటం పిల్లలందరు పాఠశాలల్లో తప్పనిసరిగా చేరి కొనసాగేలా చూడడం, ప్రభుత్వవిధానంతో ప్రధాన అంశంగా వుంది.

2004కల్ల రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరుస్తూ మార్చి 2001న రాష్ట్రశాసనసభ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

## ప్రాజెక్టు వ్యూహం:

APSBP ప్రాజెక్టు ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులకు, వాతావరణానికి అనుగుణంగా పనిచేస్తుంది. బహువిధప్రభావాన్ని చేకూర్చటానికి 3స్థాయిల్లో అంటే స్థూల (మాక్రో) మధ్యమ (మెసో), సూక్ష్మ (మైక్రో) స్థాయిల్లో పనిచేడం దాని వ్యూహంగా వుంది.

## స్థూల దశ:

ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలను ఇతర ప్రయత్నాలను సంపన్నంచేసేందుకు వాటిలో మొదటిదయిన స్థూలలేదా,మాక్రోస్థాయిలో, ప్రాజెక్టు ద్వారాగడించిన అనుభవాలను చొప్పించేందుకు ప్రయత్నం జరుగుతుంది. 2004 కల్ల బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్న రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసేందుకు బాలకార్మిక సమస్య మీద విధానాలను కార్యక్రమాలను రూపొందించటానికి ప్రభుత్వంతో కలిసి పనిచేయటమే ఇందులో వ్యూహంగా వుంటుంది.

## మధ్యమ దశ:

ప్రేరేపించేవారిని ప్రేరేపించటమే రెండవదయిన మధ్యమదశ వ్యూహం. పౌరసమాజంలో ఉన్న భాగస్వాములు, వర్గాలు ఎవరైతే ప్రభుత్వ ఆలోచనలని, విధానాలని ప్రేరేపించగలరో అట్టివారిని గుర్తించి, బాలకార్మిక సమస్య మీద, దాని పర్యవసానాల మీద సాంఘిక, ఆర్థిక నష్టాలమీద వారికున్న అవగాహనను మరింత అభివృద్ధి చేయడం. విధానాలను, నిర్ణయాలను తీసుకునే అధికారం ఉన్నవారిని ప్రేరేపించటానికి వారిని ప్రోత్సహిస్తారు. బాలకార్మిక వ్యవస్థ గురించి ప్రభుత్వాన్ని ప్రేరేపించగల వర్గాలు 4 ఉన్నాయని ప్రాజెక్టు గుర్తించింది. అవి కార్మిక సంఘాలు, యజమానుల సంఘాలు, పౌరసమాజ సంఘాలు, పత్రికారంగం.

ఈ వ్యూహంలో భాగంగా రాష్ట్రంలో బాలకార్మికసమస్యను ఎదురించటానికి ఈ ప్రాజెక్టు ఆరు పెద్ద కార్మిక సంఘాలను సంఘాల సమాఖ్యగా సంఘటితపరిచింది. ఆ సమాఖ్య పేరు బాలకార్మిక సమస్య నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల సమాఖ్య. ఐదు జిల్లాలో ఐదు సంఘాల ద్వారా చర్యలు చేపట్టాలని సమాఖ్య తలపెట్టింది. ఈ 5జిల్లాల్లోని ప్రతి జిల్లాలో అక్కడి సంఘాలు, తమకు చెందిన 25మంది కార్మికనేతలకు నిర్వాహకులుగా, ప్రేరేపితులుగా (O&M) శిక్షణ ఇచ్చాయి. ఈ O&M కార్యకర్తలు తాము పనిచేస్తున్న ప్రదేశాల్లో బాలకార్మికులు లేకుండా కట్టుదిట్టం చేసేందుకు 10,000 మంది క్షేత్రస్థాయి కార్యకర్తలను ఈవిధంగా మొత్తం 5000 కార్యకర్తలను కలిసి ఒక కార్మిక సంఘశక్తిగా రూపొంది, బాలకార్మిక వ్యవస్థకి వ్యతిరేకంగా పనిచేస్తారు. దాన్నే అవగాహన కలిగిన శ్రామికశక్తి [ఇన్‌ఫార్మ్‌డ్ వర్క్‌ఫోర్స్ (IWF)) అంటారు.

బాలకార్మిక సమస్యని ఎదుర్కోవటానికి 22 రాష్ట్రస్థాయి యజమానుల సమాఖ్యలు, ఆయా రంగాల వర్తకసంఘాల, మానవవనరుల నిపుణుల సంఘాలతో కూడిన "బాలకార్మిక నిర్మూలన కోసం, యజమానుల సంఘాల సమాఖ్యను" (సీజ్ చైల్డ్ లేబర్) ఏర్పాటుచేయటంలో , ప్రాజెక్టు సహాయపడింది. బాలకార్మికులను ప్రోత్సహిస్తున్న నిజమైన యజమానులను వ్యాపారసంస్థలతో వారి పట్ల సానుభూతిరేకెత్తించడానికి CEASE తగిన చర్యలను చేపడుతుంది. 22 యజమాని సంఘాల ద్వారా ఇందుకు కృషిచేస్తున్నారు. ప్రభుత్వం 2004 కల్లా బాలకార్మికుల పూర్తి నిర్మూలనకై చేస్తున్న ప్రయత్నాలని, ప్రాథమిక విద్యను విశ్వవ్యాప్తి పరచటానికి తీసుకుంటున్న చర్యలని వీరు సమర్థిస్తారు. పౌరసమాజ సంఘాల విషయానికొస్తే, రాష్ట్రస్థాయిలోను, జిల్లాలోను ప్రభుత్వేతర సంస్థలు, రోటరీక్లబ్,

యువజన సంఘాలు, స్త్రీ సంఘాలు, లయన్స్‌క్లబ్, మతసంఘాలు, కార్మిక సంఘాలు, యజమానుల సంఘాలు, వృత్తిపరమైన సంఘాలు ప్రచారసాధనాలు, సాంస్కృతిక సంఘాలు, పంచాయితీ సంఘాలను కలుపుకుని పౌరసమాజ సంఘాల వ్యవస్థలోనెట్‌వర్క్ ఏర్పడ్డాయి. ఈ వ్యవస్థల ద్వారా, పౌరసమాజ సంఘాలు బాలకార్మిక వ్యవస్థ మీద సమిష్టిగా పనిచేయగలుగుతారు. బాలకార్మికుల్లోకి కొత్త వర్గాలను తీసుకువస్తారు. బాలకార్మిక వ్యవస్థ మీద సమిష్టి ప్రచారాలని చేపడతారు. విధానాలను, ప్రేరేపిస్తారు. ఈ విధంగా ప్రభుత్వాన్ని ప్రేరేపించటానికి వీటన్నిటి సామర్ధ్యాలను కలిపి కలిసికట్టుగా పనిచేస్తారు.

## సూక్ష్మదశ

వ్యూహంలో మూడవస్థాయి, అట్టడుగు సూక్ష్మ స్థాయిలో అనగా క్షేత్రస్థాయిలో ఉంటుంది. రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో తిరిగి తిరిగి చేపట్టదగ్గ మార్గదర్శిక ప్రమేయాలను రూపొందించి అమలుచేయాలని ఈ ప్రాజెక్టు తలపెట్టింది. ప్రభుత్వ విధానానలని మాక్రోస్థాయిలో ప్రేరేపించటానికి, మెసో స్థాయిలో ప్రేరేపించేవారిని ప్రేరేపించటానికి ఈ ప్రమేయాలు ముఖ్యమైన అనుభవ పూర్వకమైన ఉత్ప్రేరకాలుగా రూపొందుతాయి.

ఈ మైక్రోస్థాయి ప్రాజెక్టు ముఖ్యంగా 5 విభాగాల మీద లేదా విషయసంబంధ ప్రమేయాల మీద గాని కేంద్రీకృతమైంది. ప్రముఖ సమస్యలు, రంగాలు ఏవంటే:

- బాలకార్మిక వ్యవస్థను నివారించటం
- బాలకార్మికుల కుటుంబాలకు అదనపు ఆదాయపు అవకాశాలను కలిగించటం
- బాలకార్మిక వ్యవస్థను నిర్మూలనకు స్ఫూర్తికలిగించి సామర్ధ్యాన్ని పెంచటం.
- బాలకార్మికుల పట్ల అవగాహనను కలిగించటం.బాలకార్మికుల ప్రాజెక్టుల మీద భాగస్వామ్యంతో కూడిన పరివేక్షణ నమూనాని, పర్యాలోచన నమూనాని రూపొందించటం.
- పటిష్టమైన స్థానిక ఎన్.జి.ఓల ద్వారా 5 జతల కార్యక్రమాలు (చొరవలు) అమలవుతున్న 4 మార్గదర్శక ప్రాంతాల్లోని, అంటే హిందూపూర్, కుప్పం, మార్కాపూర్, విశాఖపట్నం నగరాల్లో 5[సెక్టార్ల] వ్యూహాల రంగాల పై ఈ ప్రాజెక్టు దృష్టి కేంద్రీకరిస్తుంది.

మరో వ్యూహాన్ని ఆడ బాలకార్మికుల సమస్యల మీద ప్రత్యేక శ్రద్ధతో, మహబూబ్‌నగర్ జిల్లాలోని మల్దేకల్, తాడూర్, మండళ్ళలో అమలవుతోంది. ఇక్కడ ఆడ బాలకార్మికులు ఎక్కువసంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా సంకర జాతి పత్తి గింజల పొలాల్లో వీరి సంఖ్య మరీ ఎక్కువ.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మార్కాపూర్ ప్రాంతంలో పలక గనుల్లో , కార్ఖానాల్లో హానికరమైన పనులు చేస్తున్న బాలకార్మికులువున్నారు. శ్రమను దోపిడి చేసే హానికరమైన బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఒక సమీకృత నిర్దిష్ట ప్రాంతవిధానం అమలులో ఉంది (IASP). APSBP లో ఒక అంశంగా ఉన్న IASP అక్టోబరు 1999 నుండి మార్కాపూర్ లో అమలవుతోంది. బాలలహక్కులవైపు , ప్రత్యేకించి బాలకార్మికుల పట్ల సమాజికుల వైఖరిని మార్చడంలో ఇదెంతో విజయవంతమైంది. పిల్లల విద్య పట్ల తల్లిదండ్రుల్లోనూ, సమాజంలోనూ అవగాహన ఎక్కువయింది. ఫలితంగా పాఠశాల పూర్వ సంస్థల్లోనూ, ప్రాథమిక పాఠశాలల్లోనూ నమోదు స్థాయిలు గణనీయంగా పెరిగింది. మార్కాపుర్ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలు పిల్లలతో కిటకిటలాడుతున్నాయి. కొన్ని గ్రామాల్లో సామాజికులు అదనంగా ఇంకా పిల్లలను చేర్చుకోవాలని, అధ్యాపకుల సంఖ్య పెంచాలని కోరుతున్నారు.

సాంఘికవిద్య పట్ల తల్లిదండ్రుల్లోను సమాజంలోను పెరుగుతున్న అవగాహన వల్ల పనులనుండి వైదొలగించిన పిల్లలకు బ్రిడ్జికోర్సు విద్యను అందించే పరిణామ విద్యాకేంద్రాలను (Transitional Educational Centes) పూర్తిగా వినియోగించుకుంటున్నారు. TECల్లోను బడిమానేసే పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.

**ఏడవ ఇతివృత్తం కింద, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు, సమాధానాలు నేర్చుకున్నారా?**

1. బాలకార్మిక సమస్యకు బడికి వెళ్లడానికి సంబంధం వుందని ఎలా చెప్పగలరు?
2. నిర్బంధ ప్రాథమిక విద్యనందిస్తే, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించవచ్చునంటారా?
3. బడికి వెళ్ళే వయసులో వున్న పిల్లలందరిని బడులలో చేర్చాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 'విజన్'లో ముఖ్యాంశాలేమిటి?

4. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎజెండాలో వున్న మౌలిక కార్యక్రమాలు ఏవి?

5. పిల్లలకు చదువు నేర్పించేందుకు ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రభుత్వేతర సంస్థలు చేస్తున్న కృషిని వివరించండి.

6. ILO-IPECల ఉద్దేశ్యాలు, లక్ష్యాలు ఏమిటి?

7. జాతీయ స్థాయిలో ILO-IPECల శ్రీకారం చుట్టిన కార్యక్రమాలేమయినా మీకు తెలుసా?

8. ఆంధ్రప్రదేశ్ బాలకార్మిక సమస్యను అంతం చేయడానికి ILO-IPEC అవలంబించిన వ్యూహాలు ఏవి?

    1. మైక్రోస్థాయిలో (సూక్ష్మ దశ)
    2. మెసోస్థాయిలో (మధ్యమ దశ)
    3. మాక్రోస్థాయిలో(స్థూల దశ)

9. ILO-IPEC-APSB ప్రాజెక్టు కార్యక్రమాలకు మీరే విధంగా మద్దతునివ్వగలరు?

*****

# ఇతివృత్తం - 8 క్షేత్రస్థాయిలో నేర్చుకోవడం

8.1 క్షేత్రస్థాయిలో పనికి సిద్ధంకావడం

8.2 క్షేత్రస్థాయిలో పనికి మార్గదర్శకాలు

8.3 క్షేత్రస్థాయి నుంచి అందే సమాచారం

## 8.1 క్షేత్రస్థాయి పనికి సిద్ధంకావటం

ఇప్పటిదాకా ఇచ్చిన శిక్షణ ఈ కింది వాటి మీద దృష్టిసారించింది:-

- బాలకార్మిక సమస్య పట్ల సానుభూతిని పెంపొందించటం.
- సమస్యలోని వివిధ కోణాలను వివరించటం
- బాలకార్మిక వ్యవస్థను ఎదుర్కోవటానికి ప్రస్తుతం ఉన్న జాతీయ అంతర్జాతీయ విధానాల ప్రతిస్పందల గురించి అవగాహన

ఈఅభ్యాసనలను వాస్తవాలకు అన్వయించినపుడు, వారు సమర్థవంతమైన శిక్షణనిచ్చేవారు అవుతారు. ఈ దృక్పధంతోనే శిక్షణ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఒక అవిభాజ్య అంశంగా పరిగణించడమైంది. ఆ ప్రకారమే, బాలకార్మికులను ముందుగా చెప్పని ఓ ప్రదేశానికి శిక్షణ - అభ్యర్థులను క్షేత్రస్థాయిలో పనికోసం తీసుకువెళ్తారు. 'ఈ అధ్యయనంలో' శిక్షణ-అభ్యర్థులు ప్రయోజనాత్మక క్షేత్రస్థాయి పని చేయటానికి సన్నద్ధులౌతారు.

### ఉద్దేశ్యాలు

- క్షేత్రస్థాయి పనికి శిక్షణపొందేవారిని సిద్ధం చేయటం
- తరగతిలో అనుభవాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు అన్వయించడం

### క్షేత్రస్థాయి పనికి సిద్ధంకావడం

- ఎటువంటి పీడిత వర్గాల్లోనైనా వ్యక్తుల మధ్య 'మేము' 'వాళ్ళు' అన్న తేడాచూపే మనస్తత్వం అభివృద్ధి చెందుతుందని శిక్షణనిచ్చేవారు శిక్షణపొందేవారికి వివరిస్తారు.
- తమలాంటి ఆహారపు అలవాట్లు, వేషభాషలతో తమలాగే మాట్లాడేవారంతా "మేము" అని మిగిలిన అందరు 'వాళ్ళు' అని అర్థం. అందుకే బాలకార్మికుల వంటి అణిచివేతకు గురైన వర్గాలతో పనిచేయాలని అనుకుంటున్న వారంతా 'మనవాళ్ళు'గా భావించేవారిలో ఒకరుగా వుండేందుకు సిద్ధపడాలి.
- ఈప్రకారమే క్షేత్రస్థాయిలో జరుగుతున్నపుడు శిక్షణపొందేవారు ఈ మార్గదర్శకాలను అనుసరించాలి.

## 8.2 క్షేత్రస్థాయి పనికి మార్గదర్శకాలు

- శిక్షణ పొందుతున్నవారు బాలకార్మికులతోకాని, వారి కుటుంబసభ్యులతో కాని వ్యవహరించేటప్పుడు తాము వేసుకునే బట్టల్లోకానీ, ప్రవర్తనలో కానీ ఎబెట్టుగా వుండకూడదు.
- పిల్లలు, వారి తల్లిదండ్రులతో సావకాశంగా మాట్లాడేందుకు వీలుగా శిక్షణపొందే వారు సాధ్యమయినంత వరకు పనివేళకన్న ముందుగానే వారుండే చోటుకి చేరుకోవడానికి ప్రయత్నించాలి.
- పిల్లలు, వారి తల్లితండ్రులు పనిలో వున్నప్పుడు, శిక్షణపొందేవారు వారిని గమనించి, యేర్పరచుకొన్న అభిప్రాయాలను మనసులో నమోదు చేసుకోవాలి.
- సాధ్యమైనంతవరకు శిక్షణపొందేవారు చిన్న చిన్న బృందాలుగా వేరు వేరు చోట్లకు పోవాలి.
- శిక్షణపొందేవారికి పిల్లలపట్ల సహానుభూతి వుండాలి.
- శిక్షణపొందేవారు వీలయినంతవరకు పిల్లలతో కాని వారితల్లిదండ్రులతో కాని విడివిడిగా ఒక్కొక్కరితోనే మాట్లాడాలి.
- పిల్లలతోనూ, వారి తల్లిదండ్రులతోనూ వ్యవహరిస్తున్నంతసేపు వారు నిస్సంకోచంగా, స్వేచ్ఛగా వుండేలా చూసుకోవాలి
- శిక్షణ పొందేవారు వారిలో ఒకరుగా కలిసిపోవాలి.
- బాలకార్మికులను, వారు పనిచేసేచోట గల పరిసరాలను చూసి ముఖంచిట్లించుకోకూడదు.
- పిల్లలతోను, వారి తల్లిదండ్రులతోనూ వ్యవహరించేటపుడు వారి శరీర విన్యాసాలను, సంజ్ఞలను గమనిస్తూవుండాలి.
- పిల్లలతో మాట్లాడుతున్న సమయంలో, తాము గమనించిన అంశాలను నమోదు చేసుకోకూడదు.
- వీలయినంతవరకు సమయస్ఫూర్తితో, సహజంగా ప్రవర్తించాలి వీలయినంతవరకు పిల్లలు వారి తల్లిదండ్రులతో భేటి యజమానులు లేదా కాంట్రాక్టర్లు అక్కడ లేని సమయాల్లో జరిగేలా చూసుకోవడం ముఖ్యం.

శిక్షణనిచ్చేవారు శిక్షణపొందేవారిని దిగువ ఇచ్చిన అంశాల ఆధారంగా ప్రశ్నలు అడగమని కోరాలి.

1. బాలకార్మికసమస్యకు కారణమవుతున్న అంశాలు
2. పిల్లలను బడికి పంపడంలో అవరోధంగా వున్న సామాజిక సాంస్కృతిక అంశాలు
3. ఉపాధికోసం, మనుగడకోసం ప్రజలు అవలంభిస్తున్న వ్యూహాలు
4. బాలకార్మికసమస్య పట్ల ప్రజలలో వున్న అవగాహన
5. బాలకార్మిక సమస్య పట్ల యజమానులకున్న అవగాహన
6. ఏ విధమైన ప్రమేయాలు బాలకార్మికసమస్య నరికట్టగలవు?

## పద్ధతి:

క్షేత్రస్థాయిలో పనికి చేసిన ఏర్పాట్లను గురించి శిక్షణనిచ్చేవారు వివరిస్తారు.

## ఫలితాలు:

- క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలిసివస్తాయి.
- సానుభూతి పెంపొందుతుంది.

## సామర్ధ్యాలు

- శిక్షణనిచ్చేవారికి క్షేత్రస్థాయిలో వాస్తవాలేమిటో తెలిసివుండాలి.
- క్షేత్రస్థాయి పనిలో అనుభవాలను, శిక్షణావసరాలకు అన్వయించగల సామర్ధ్యం వుండాలి

## 8.3 క్షేత్రస్థాయిలో అనుభవాలనుంచి పొందే సమాచారం

ఉమ్మడి మార్గదర్శకాలు, ఇంతవరకు పొందిన శిక్షణ ఎంతబాగున్నా శిక్షణపొందేవారు క్షేత్రస్థాయిలో సంఘటనలనీ, అసాధారణ సంగతులను భిన్నరీతుల్లో గమనించే అవకాశంవుంది. వారి ఆలోచనా విధానంలోనూ, అనుసరించే విలువలలోనూ, వైరుధ్యం అందుకుకారణం. శిక్షణపొందేవారిలో విలువలు పెంపొందడానికీ, బాలకార్మికుల పట్ల సహానుభూతి మరింత పెరగడానికీ క్షేత్రస్థాయిలో తాము గమనించిన అంశాలను, అనుభవాలను కలబోసుకుని, అందరూ కలిసి సవిమర్శగా వాటిని గురించి చర్చించడం తోడ్పడుతుంది.

అదే సమయంలో ఈ ప్రక్రియ వారినైపుణ్యాలకు సానపెడుతుంది. అవి-

- పరిశీలన
- కమ్యూనికేషన్
- విషయ సమర్పణ
- ప్రజాభిప్రాయల పంచుకోవడం

- **అందుకోసం**

### ఈ సమావేశ లక్ష్యాలు:

- క్షేత్రస్థాయి అనుభవాలనుంచి సమస్య లోతుపాతులు తెలిసికోవడం
- అర్థవంతమైన అనుభవాలలోని విభిన్న అంశాలను గుర్తించడం
- క్షేత్రస్థాయి అనుభవాలను శిక్షణకు అన్వయించడం
- బాలకార్మిక సమస్యకు సంబంధించి, తమలోని విలువలకు సున్నితమైన స్పందనలు పెంపొందించుకోవడం.

### పద్ధతి:

- అనుభవ పూర్వకమైన అభ్యాసం
- ప్రతి ఒక బృందం క్షేత్రస్థాయిలో పొందిన అనుభవాలను ఇతరులతో పంచుకోవలసిందిగా శిక్షణనిచ్చేవారు , శిక్షణ పొందేవారిని ఆహ్వానిస్తారు.

- ఎవరు ఎప్పుడు మాట్లాడాలన్న విషయాన్ని శిక్షణనిచ్చేవారు శిక్షణ పొందేవారి ఇష్టానికి వదిలివేస్తాడు.
- విషయసమర్పణ ముగిసిన ప్రతిసారీ శిక్షణనిచ్చేవ్యక్తి శిక్షణపొందేవారిని, ఆవిషయమై వ్యాఖ్యానించవలసిందిగా కోరతాడు.
- శిక్షణ పొందేవారిలో ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో తమ అనుభవాను ఇతరులతో పంచుకోవడం పూర్తయేవరకూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది.
- ఆ తరువాత శిక్షణనిచ్చేవారు తాను గమనించినవి వివరించి, ఆసమావేశంలో నేర్చుకున్న వాటిని క్రోడీకరిస్తాడు.

## ఫలితాలు:

- బాలకార్మిక సమస్య పట్ల సానుభూతి ప్రగాఢమవుతుంది.
- బాలకార్మికసమస్యకు సంబంధించి తమ విలువల పట్ల సున్నిత స్పందన ఏర్పడుతుంది.

## సామర్థ్యాలు

- క్షేత్రస్థాయిలో అనుభవాలను, శిక్షణకు అన్వయించే నైపుణ్యాలు
- తాము గమనించిన అంశాలు, విషయ సమర్పణ ప్రక్రియలను స్వీయ అనుభవాలుగా చేసుకొనే నేర్పు

# ఇతివృత్తం : 9

బాలకార్మికవ్యవస్థ నిర్మూలనా వ్యూహాలు


9.1 బాలకార్మికవ్యవస్థ నిర్మూలనకు బహుముఖ వ్యూహాలు
9.2 విజయవంతమైన వ్యూహాలు

## 9.1 బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు బహుముఖ వ్యూహాలు

సంబంధిత నైపుణ్యాలు పరిజ్ఞానాన్నిపొందిన తరువాత శిక్షణ పొందేవారు బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ఉద్దేశించిన వివిధ వ్యూహాలను మూల్యాంకన చేయడానికి, అర్థంచేసికోవడానికి సామర్థ్యం కలిగి వుండాలి.

అందుకనుగుణంగా ఈ సమావేశ లక్ష్యాలు ఇవి:

- రూపొందించి అమలు చేస్తున్న వివిధ వ్యూహాలను శిక్షణ పొందుతున్నవారికి తెలియజేస్తారు.
- బాలకార్మికుల సమస్య పరిష్కరించడంలో ఈ వ్యూహాలకున్న సామర్థ్యాలను విమర్శనాత్మకంగా అంచనా వేయడం.

### పద్ధతి:

- చర్చా పద్ధతిలో సాగేబోధన
- బాలకార్మికుల నిర్మూలనకు, నిరోధానికి రూపొందించిన, అమలవుతన్న వివిధ వ్యూహాలపై తమకు వున్న పరిజ్ఞానాన్ని, అవగాహనను ఇతరులతో పంచుకోవలసిందిగా శిక్షణనిచ్చేవారు శిక్షణపొందుతున్న వారిని కోరతాడు.
- శిక్షణనిచ్చేవారు శిక్షణపొందేవారు అందించే సమాచారానికి తాను కొంత జోడించి, అర్థవంతం చేస్తూ దానిని బోర్డు మీద రాస్తాడు.
- శిక్షణనిచ్చేవారు వివిధ వ్యూహాలను ఆర్థిక, విద్యావిషయక అంశాలప్రాతిపదికన వర్గీకరిస్తాడు.
- ఏకోన్ముఖమైన వివిధ అంశాలు వ్యూహం ప్రయోజనంకావడానికి ఏవిధంగా ఉపయోగపడగలవో అదేవిధంగా సమీకృతం కానపుడు అవే అంశాలు ఏవిధంగా నిష్ప్రయోజనకరమౌతాయో శిక్షకుడు వివరిస్తాడు.

### ఫలితం:

ప్రస్తుతమున్న వ్యూహాల ప్రభావాన్ని విశ్లేషనాత్మకంగా అంచనా వేసే సామర్థ్యం

## సామర్థ్యాలు

- బాలకార్మిక సమస్య నిర్మూలన, నిరోధంలో వివిధ వ్యూహాల గురించి అవి అమలవుతున్న తీరుగురించి సమగ్ర అవగాహన
- వివిధవ్యూహాల ప్రభావాన్ని విశ్లేషణాత్మకంగా అంచనా వేసే సామర్థ్యం

## సమావేశం తరువాత

శిక్షణనిచ్చేవారు ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి వివిధ వ్యూహాల గురించి సమాచారాన్ని పంచిపెట్టాలి.

# బాలకార్మిక సమస్య నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవలంబించిన వ్యూహాలు

## I. బాలకార్మిక సమస్య నిరోధానికి

- పాఠశాల పూర్వవిద్య/బాలవ్యవస్థలో విద్యపై దృష్టి
- అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాల పూర్వ విద్యా కేంద్రాలుగా గుర్తించడం
- 3-6 సంవత్సరాలలోపు పిల్లలకు ఆనందదాయకమైన విద్యనందించడం, పాఠశాలకు వెళ్ళే సంస్కృతిని అలవరచడం.
- 5-6 సంవత్సరాల వయస్సు పిల్లలను నేరుగా ప్రాథమిక పాఠశాల్లో చేర్పించడం.
- ప్రాథమిక పాఠశాలల్లో విద్యాసంవత్సం పొడవునా చేర్చుకునే అవకాశం. అంటే అడ్డంకుల్లేకుండా చేర్చుకోవడం/నమోదుచేయడం
- అదనపు తరగతిగదులు, ఎక్కువమంది ఉపాధ్యాయులు, మెరుగైన పరికరాలతో ప్రాథమిక పాఠశాలలను బలోపేతంచేయాలి.
- సమాజానికి, పాఠశాలకు మధ్య అంతరం లేకుండా వుండేందుకు గ్రామ విద్యా కమిటీలను ఏర్పరచడం.
- బాలకార్మిక సమస్య కు సంబంధించిన సమస్యలపై పాఠశాల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతరులకు శిక్షణ
- జిల్లాప్రాథమిక విద్యా పథకం కింద చదువు మధ్యలో నిలిపివేసిన పిల్లలు, ఆలస్యంగా నమోదు చేసుకున్న వారి కోసం 630 అదనపు కేంద్రాలు ఏర్పాటుచేశారు.

## II. పని నుంచి బాలకార్మికులకు విముక్తి

- కార్మిక శాఖ, పోలీసు శాఖ, రెవిన్యూ అధికారులు, ఫ్యాక్టరీ పరిశ్రమల శాఖల ద్వారా బాలకార్మిక చట్టాల అమలు
- బాలకార్మిక సమస్య వల్ల కలిగే చెడు ఫలితాలు, పాఠశాల విద్య వల్ల ఒనగూడే ప్రయోజనాలపై చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలి.
- నిర్బంధ పాఠశాల విద్య, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై సందేశం పై విస్తృతంగా ప్రచారం జరిగేందుకు కళాజాతులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ

- బాలకార్మికులను గుర్తించి పని ప్రదేశాల నుంచి ఉపసంహరించేందుకు పాఠశాలల్లో నమోదు చేసేందుకు/బ్రిడ్జికోర్సు శిబిరాలల్లో చేర్చేందుకు తగిన రీతిలో శిక్షణ పథకాలు నిర్వహణ శిక్షకులకు శిక్షణ.
- బాలకార్మిక సమస్యకు సంబంధించిన సమస్యల విషయంలో ప్రభుత్వశాఖల మధ్య సమన్వయ సాధన
- బాలకార్మికుల సమస్యపై కార్మిక సంఘాలను చైతన్య పరచడం
- బాలకార్మిక పథకాలు అమలుకోసం యూనిసెఫ్, యు.ఎన్.సి.పి. అంతర్జాతీయ కార్మికసంస్థ, యాక్షన్-ఎయిడ్ తదితర అంతర్జాతీయ సంస్థల జోక్యాన్ని ఆహ్వానించడం

## II. బాలకార్మికుల పునరావాసం

- ప్రతియేటా 60వేల మంది బాలకార్మికులకు జాతీయ బాలకార్మిక పథకం కింద 1066 పాఠశాల్లో పునరావాసం కల్పిస్తారు. దాదాపు 20కోట్ల రూపాయలను ఈ పథకం కింద వ్యయం చేస్తున్నారు. పిల్లలకు పౌష్టికాహారం, పుస్తకాలు, వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతినెలా ఒక్కొక్క బిడ్డ పేరిట వంద రూపాయలు డిపాజిట్ చేస్తారు.
- మహిళా సహకార ఆర్థిక సంస్థ అమలుచేస్తున్న సమగ్ర బాలికా,కార్మిక పథకం ద్వారా ప్రతియేటా 2,300మంది బాలికలకు పునరావాసం కల్పిస్తున్నారు.
- సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మళ్ళీ బడికి పథకం కింద దాదాపు 1,00,000 మంది పిల్లలకు బ్రిడ్జికోర్సు విద్య అందజేస్తున్నారు.
- జంటనగరాల్లో ప్రతియేటా పోలీసుశాఖ, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ 1000 మందికి పునరావాసం కల్పిస్తున్నాయి.
- భారత ప్రభుత్వ కార్మిక శాఖ ద్వారా అందే సహాయక నిధులతో ప్రభుత్వేతర సంస్థలు కూడా బాలకార్మిక పునరావాస కేంద్రాలను నిర్వహిస్తున్నాయి.
- పాఠశాలకు వెళ్ళని, మధ్య బడిమానివేసిన, పిల్లల కోసం జిల్లా ప్రాథమిక విద్యా పథకం కింద బ్రిడ్జికోర్సుల నిమిత్తం సంధానశాలలు చేస్తున్నారు.

పాఠ్యాంశం - 2

# జాతీయ బాలకార్మిక పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో బాలకార్మికుల పునరావాసం

## జాతీయ బాలకార్మిక పథకాల ద్వారా

భారతప్రభుత్వం ప్రమాదకరమైన వృత్తుల్లో, ప్రక్రియల్లో పనిచేసే బాలకార్మికుల పునరావాసాన్ని దృష్టిలో పెట్టుకొని దేశంలోని వంద జిల్లాల్లో జాతీయ కార్మిక పథకం (ఎన్.సి.ఎల్.పి.) అమలు చేస్తోంది. ఈ బాలకార్మిక జాతీయ పథకం ప్రధానలక్ష్యం ప్రమాదకరమైన వృత్తుల్లో పనిచేసే బాలకార్మికులకు విముక్తి కల్పించివారికి ప్రత్యేక పాఠశాలల్లో చదువు చెప్పించడం ద్వారా పునరావాసం కల్పించడం. అక్కడ వారికి వృత్తిపరమైన శిక్షణ, ఉపకార వేతనం, పౌష్టికాహారం తదితర సదుపాయాలను కల్పిస్తారు.

## ప్రక్రియ

పనులనుంచి తప్పించిన పిల్లల అవసరాలు సాధారణంగా పాఠశాలకు పోయే విద్యార్థుల అవసరాలకు భిన్నంగా వుంటాయి. వారు సాధారణంగా ఎక్కువ వయస్సు కలిగివుండి, భిన్న అనుభవాలు, నైపుణ్యం కలిగినవారై వుంటారు. అందువల్ల వారిని నేరుగా ప్రధాన స్రవంతిలోని పాఠశాలల్లో చేర్చలేము. కనుక వారి కోసం ఈ పథకం ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక పాఠశాల్లో చేర్పించాలి. ఈ మధ్యంతర ఏర్పాటుతో వారు అనియత పద్ధతిలో చదువు నేర్పుతారు. ఈ ప్రత్యేక పాఠశాలల్లో మూడు సంవత్సరాలపాటు శిక్షణ పొందడంవల్ల వారు 5వ/7వ తరగతి విద్యాస్థాయిని పొందగలరని అంచనా. ఈ ప్రత్యేక పాఠశాలల్లో విద్యాభ్యాసం పూర్తిచేసిన పిల్లలు ఆ తరువాత ప్రధాన స్రవంతిలో విద్యనభ్యసించవచ్చు. లేదా ఏదైనా వృత్తిని చేపట్టవచ్చు.

ఈ పథకంలోని మరో అంశం పిల్లలు పనుల్లో చేరకుండా నిరోధించడం. పిల్లలు పనిలోచేరడానికి ప్రధానంగా ఆర్థికపరమైన చిక్కులే కారణం. ఈ పిల్లల తల్లిదండ్రులను జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఎ) వంటి పేదరికనిర్మూలన, ఉపాధి కల్పన పథకాల పరిధిలోకి తేవడం డైరెక్టర్ల బాధ్యత. పనుల్లో పిల్లల ప్రవేశాన్ని నిరోధించేందుకు బాలకార్మిక సమస్య వల్ల కలిగే దుష్పరిణామాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరో వ్యూహం.

## లక్షిత బృందం

ప్రమాదభరితమైన వృత్తుల్లో పనిచేసే 14 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలే లక్షిత బృందం. బాలకార్మికుల (నిషేధం, క్రమబద్ధీకరణ) చట్టం, 1986 ప్రత్యేకంగా పేర్కొన్న ప్రమాదకరమైన వృత్తులు సంఖ్యలో కొన్నే వుంటాయి. అందులో పేర్కొన్న వృత్తులలో ప్రమాదకరమైన అంశాలను సహేతుకంగా నిరూపించగలిగితే ప్రమాదకరమైన క్షేత్ర వృత్తులను గుర్తించవచ్చును. ఏదేమైనప్పటికీ పిల్లల్లో సహాయం పొందడానికి అర్హులైన ఈ పిల్లల ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా ప్రమాదకర వృత్తులను గుర్తించే ప్రక్రియను కొనసాగించకూడదు. 14 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలు చేస్తున్న పని బాలకార్మిక చట్టంలో గుర్తించినదైనా కాకున్నా అది వారి ఆరోగ్యంపై, మనసుపై దుష్ప్రభావాన్ని కలిగించేదైతే మనలక్ష్యం పిల్లలను ప్రమాదకరమైన వృతుల్లో నుంచి ఉపసంహరించి వారికోసమే వున్న ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించి, ప్రధాన స్రవంతి పాఠశాలల్లో చేరేందుకు అనువుగా తయారు చేయడం లేదా పిల్లలకు 14సంవత్సరాల వయసు నిండిన తరువాత ఏదైనా వృత్తిని చేపట్టేందుకు అనువైన శిక్షణ ఇప్పించడం.

## భౌతిక, ఆర్థిక ప్రాతిపదికలు:

ప్రత్యేక పాఠశాలల్లో రెండు రకాలున్నాయి. 50 మంది విద్యార్థులు వుండేవి. 100మందివిద్యార్థులు వుండేవి. జిల్లా స్థాయిలో ఒక ప్రాజెక్టు సొసైటీ వుంటుంది. అది మొత్తం పథకం కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. జిల్లాకలెక్టర్ ప్రాజెక్టు సొసైటి ఛైర్మన్‌గా, ప్రాజెక్టు డైరెక్టరు ప్రధానకార్యనిర్వాహకునిగా వ్యవహరిస్తారు. ఈ ప్రత్యేక పాఠశాలల పనితీరును పరిశీలించడం, ప్రాజెక్టు సొసైటీ నిర్వహణను చూసే బాధ్యత ప్రాజెక్టు డైరక్టరే చూస్తారు. కనుక వారు ప్రాజెక్టు కార్యకలాపాలకే పూర్తి సమయం కేటాయించి పనిచేసే కార్యకర్తలై ఉంటారు. ఒక్కొక్క ప్రాజెక్టు సొసైటికి నిర్ధాంతసంఖ్యలో పాఠశాలలను కేటాయిస్తారు. వాటిని ప్రాజెక్టు సొసైటి ఆధ్వర్యంలో స్వయంగా కాని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా కాని నడుపుతారు. ప్రాజెక్టు సొసైటీకి కార్మిక శాఖ నిధులు విడుదల చేస్తుంది. అది ప్రత్యేక పాఠశాలలు నడిపే ప్రభుత్వేతర సంస్థలకు నిధులు మంజూరుచేస్తుంది. ప్రాజెక్టు సొసైటీ పనిలో భాగమైన ఈ అంశానికి ప్రభుత్వేతర సంస్థలు బాధ్యత వహిస్తాయి. ఇందుకు అవసరమైన సిబ్బంది, వారి వేతనాలు, సంక్షేమానికి నిర్ణీత ఆర్థిక పరిమితులున్నాయి. ప్రాజెక్టు ఆమోదానికి ముందే ఆమోదిత బడ్జెట్ వార్షిక బడ్జెట్ ఎంత అందులో ఏఅంశంపై ఎంతవ్యయం చేయవచ్చు అనేది తెలియచేస్తారు. ఆమోదిత బడ్జెట్‌లో సూచించిన మొత్తానికి మించి అదనంగా వ్యయం చేయరాదు. ఈ పథకంలో సూచించిన ఆర్థిక పరిమితులు గురించిన సమాచారం ప్రాజెక్టు సొసైటీలో అందుబాటులో వుంటుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో NCLP ప్రాజెక్టులు

రాష్ట్రంలో 22 జాతీయ బాలకార్మిక పథకాలున్నాయి. మహబూబ్‌నగర్, అదిలాబాద్ జిల్లాల్లో 63131మంది పిల్లలకోసం1044 పాఠశాలలో పనిచేసే మరో రెండు NCLP ప్రాజెక్టులను మంజూరు చేశారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం బాలకార్మికుల సర్వే నిర్విహించారు. వాటి వివరాలివి.

### ఎ) సర్వేప్రకారం ప్రమాదకర పరిశ్రమల్లో పనిచేస్తున్న బాలకార్మికుల సంఖ్య 46,769.

| | | బాలురు | బాలికలు | మొత్తం |
|---|---|---|---|---|
| I) | ప్రమాదకరమైనవి | **943** | **6826** | **7769** |
| II) | ప్రమాదకరం కానివి | 30960 | 8040 | 39000 |
| III) | మొత్తం | 31003 | 14886 | 46769 |

భారత ప్రభుత్వం జాతీయ బాలకార్మిక పథకాలకు సంబంధిత జాతీయ బాలకార్మిక పథకం నిధులను చైర్మన్/జిల్లాకలెక్టరు ద్వారా మంజూరు చేస్తారు.

పాఠ్యాంశం - 3

## ఆంధ్రప్రదేశ్‌లో సృజనాత్మక చర్యలు

రాష్ట్రంలోని బాలకార్మికుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి బాలకార్మిక పునరావాస -సంక్షేమ నిధి - జాతీయ బాలకార్మిక సంఘాల్ని ఏర్పాటుచేసింది. జిల్లా కలెక్టరు ఈ సంస్థకు అధ్యక్షులు, బాలకార్మికుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.21 లక్షల నొకసారి రూ.46 లక్షలు మరోసారి విడుదల చేసింది.

దీనికి తోడు ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర, బాలికల బాలకార్మిక పథకాల ప్రారంభించి 2 తెలుగుబాల మహిళా ప్రగతి ప్రాంగణాలలో 2100 మంది బాలికలకు పునరావాసం కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమగ్ర బాలికల బాలకార్మిక పునరావాస పథకం కోసం 1997-98 సంవత్సరానికి కోటి రూపాయలను కేటాయించింది. అంతేకాక ప్రభుత్వం షెడ్యూలు తెగల బాలికల్లో బాలకార్మికుల పునరావాసం కోసం విశాఖపట్నం జిల్లాలోని అరకులోయ (పాడేరు) వద్ద 100మందికి వసతి కల్పించే పునరావాస పథకాన్ని చేపట్టింది.

బాలకార్మికుల పునరావాసం కోసం అదనంగా మరికొన్ని రాష్ట్రప్రభుత్వ శాఖలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి.

1. హైదరాబాద్ పోలీసు, ఉత్తరవిభాగం 45 మంది పిల్లలకు పునరావాసం కల్పిస్తోంది.
2. మళ్ళీ బడికి పథకం కింద సాంఘిక సంక్షేమశాఖ ఇప్పటికి మూడులక్షలమంది పిల్లలను పనినుంచి తప్పించి పాఠశాలలకు చేర్పించింది.

**బాలకార్మికుల పునరావాసంలో ప్రధానంగా**

1. ప్రత్యేక పాఠశాలు, ఇతర సంస్థలద్వారా ఉచిత విద్యను అందజేయడం
2. ప్రతిపిల్లవాడికి నెలకు రూ.100 చొప్పున ఉపకారవేతనం అందజేయడం.
3. మధ్యాహ్న భోజనాన్ని అందించడం, వుంటాయి.

మనరాష్ట్రంలో చేపట్టిన బాలకార్మికుల పునరావాస కార్యక్రమంలో విద్య, కార్మిక, ఆరోగ్యం సాంఘిక సంక్షేమ శాఖలు, ప్రభుత్వేతర సంస్థలను కలుపుకుని సాగే సమగ్ర విధానం అంశంగా వుంది.

ప్రభుత్వశాఖలైన మహిళాభివృద్ధి. సాంఘిక సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఇతర శాఖలకు తోడుగా అనేక ప్రభుత్వేతర సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు బాలకార్మికులు సమస్యపై పనిచేస్తున్నాయి. బాలకార్మికుల సమస్య తీవ్రతను, వారి సంఖ్యను గుర్తించి భారత ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను జాతీయ బాలకార్మిక పథకం కింద 22 ప్రాజెక్టులను మంజూరు చేసింది.

బాలకార్మిక సమస్య నిర్మూలించేందుకు అక్షరాస్యత శాతాన్ని పెంచడం, మన పాఠశాలలు, విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం ఒక్కటే మార్గమని నిర్ధారణ అయింది. దీనికి తోడు ఎక్కువ వయస్సున్న పిల్లలు పాఠశాలలను వదిలిపెట్టిన తర్వాత తమకు జీవనాధారం చూపించే వృత్తిని ఎంచుకునేందుకు వీలుగా వారికి వృత్తిపరమైన శిక్షణనిచ్చే సదుపాయం కల్పించాల్సిన అవసరం వుంది.

ప్రస్తుతం ప్రభుత్వం వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న కార్యకలాపాలను సమన్వయపరచి, బాలకార్మికులకు సంబంధించిన సమస్యలపట్ల సమగ్ర దృష్టితో వ్యవహరించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ దిశగా ప్రాధమిక విద్యాశాఖ చెప్పుకోదగిన కృషిచేస్తోంది. పెద్దసంఖ్యలో పిల్లలను మళ్ళీబడికి రప్పించేందుకు, సాధారణ విద్యను అందించేందుకు దీక్షతో కృషిచేస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పిల్లలను ప్రమాదకర వృత్తుల్లో, ప్రక్రియల్లో నుంచి తప్పించే దిశగా అనేక ప్రభుత్వేతర సంస్థలు పనిచేస్తున్నాయి. ఈ పిల్లలను సాధారణ పాఠశాలల్లో చేర్చి పునరావాసం కల్పిస్తున్నారు. వీరు పిల్లలను పాఠశాలలో చేర్చి పునరావాసం కల్పించడానికి పోలీసుశాఖతోను యజమానులతోను పనిచేస్తున్నారు.

కార్మికశాఖ కమీషనర్ కూడా ఈ దిశగా బృహత్ కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ వృత్తులలో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించి వెట్టిచాకిరీ నుంచి వారికి విముక్తి కల్పించేందుకు వివిధ చట్టాల కింద అందుబాటులో వున్న పలు న్యాయచట్టపరమైన అంశాలను వినియోగిస్తున్నారు. బాలకార్మికులతో పనిచేయిస్తున్న యజమానులను కఠినంగా శిక్షించే పద్ధతులు కూడా అనుసరిస్తున్నారు.

## జాతీయ బాలకార్మిక పథకం పరిధిలో

| | మంజూరైన పాఠశాలలు | పిల్లల సంఖ్య | పనిచేస్తున్న పాఠశాలలు | చేరిన పిల్లలు |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ (22) | | | | |
| అనంతపురం (19/1900 + 22/1100) | 41 | 4000 | 40 | 2000 |
| చిత్తూరు | 40 | 2000 | 40 | 2000 |
| కడప | 40 | 2000 | 40 | 2000 |
| తూర్పుగోదావరి (జగ్గంపేట) | 40 | 2000 | 40 | 2000 |
| గుంటూరు | 20 | 1500 | 29 | 1500 |
| హైదరాబాద్ | 70 | 12600 | 189 | 22099 |
| కరీంనగర్ (40+10) | 50 | 2500 | 34 | 1700 |
| ఖమ్మం (17+10) | 27 | 1350 | 27 | 1350 |
| కర్నూలు (48+45) | 93 | 4650 | 93 | 4650 |
| మెదక్ (40+10) | 50 | 2500 | 37 | 1850 |
| నల్గొండ (13+10) | 23 | 1150 | 13 | 650 |
| నెల్లూరు (10/1000+10/500) | 20 | 1500 | 22 | 1250 |
| నిజామాబాద్ | 34 | 1700 | 30 | 1413 |
| ప్రకాశం (మార్కాపురం) | 40 | 3500 | 30 | 1500 |
| రంగారెడ్డి (30+40) | 40 | 3500 | 30 | 1500 |
| ఎం.వి.ఫౌండేషన్ | 25 | 2500 | 25 | 2619 |
| శ్రీకాకుళం | 40 | 2000 | 40 | 2000 |
| విజయనగరం | 40 | 2000 | 40 | 2000 |
| విశాఖపట్నం (40+30) | 70 | 3500 | 70 | 3500 |
| అదిలాబాద్ | 40 | 2000 | - | - |
| మహబూబ్‌నగర్ | 40 | 2000 | 40 | 2000 |
| వరంగల్ (40+20) | 60 | 3000 | 60 | 3000 |
| పశ్చిమగోదావరి, ఏలూరు | 22 | 1100 | 21 | 1050 |
| మొత్తం ఆంధ్రప్రదేశ్ | 945 | 62050 | 976 | 63131 |

ఆధారం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పాఠ్యాంశం - 4

# ఆంధ్రప్రదేశ్‌లో బాలికా కార్మికుల పునరావాసం

ఆంధ్రప్రదేశ్‌లో 16.61 లక్షల మంది బాల కార్మికులన్నారు. ఈ సమస్య తీవ్రతను గ్రహించి 1997 అక్టోబరులో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ "బాలికా కార్మికుల సమగ్ర పథకాన్ని "రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ లోని 23 జిల్లాల్లో 1997 నుంచి ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థికసంస్థ అమలుచేస్తోంది.

హైదరాబాద్‌లోని కుషాయిగూడ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, మహబూబ్‌నగర్‌లోని స్టేట్ హోం కేంద్రాలుగాఈ పథకం అమలవుతోంది. మిగిలిన 21జిల్లాల్లో ఈ పథకం టి.బి.ఎం.పి.పి.లు కేంద్రంగా పనిచేస్తున్నాయి. విశాఖపట్నంలోని అరకులో గిరిజన బాలికల (100)తో ఒక ప్రత్యేక పాఠశాల నడుస్తోంది.

## కార్యక్రమాల లక్ష్యాలు

- వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న 14వసంవత్సరాల లోపు వయస్సున్న బాలికలను విముక్తి కలిగించి వారిని బ్రిడ్జి కోర్సులలో నమోదు చేయడం.
- బాలికల విద్యకోసం తల్లిదండ్రులను ప్రోత్సహించడం
- బాలికా విద్య ప్రాధాన్యాన్ని వివరించి, బాలకార్మిక విధానాలు విడనాడేట్లు సమాజాన్ని జాగృతపరచడం.
- బాలకార్మిక సమస్యలపై, పిల్లల హక్కులపై చైతన్యాన్ని కలిగించడం.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు మానవ వనరులను అభివృద్ధిపరచడం, పునరావాస పథకాలు చేపట్టడం
- జంటనగరాల్లో ప్రతియేటా పోలీసుశాఖ, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ 1000 మందికి పునరావాసం కల్పిస్తున్నాయి.
- బాలకార్మికుల పునరావాసం కోసం ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల మధ్య సమర్థమైన సమన్వయాన్ని ఏర్పరచడం.

## పునరావాస పథకాలు

- ప్రమాదకరమైన/ప్రమాదకరం కాని పరిశ్రమలు, వ్యవసాయం, మొదలైనచోట్ల బాలకార్మికులగా వున్న బాలికలను అపనుల్లోనుంచి తప్పించి వారికి టి.బి.ఎం.పి.పిలలో (వందమందికి) పదినెలలపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు.
- జిల్లా కలెక్టర్లు చైర్మన్లుగా ప్రతిజిల్లాలో ప్రాంగణం కమిటి ప్రధాన ఏజెన్సీగా పనిచేస్తుంది. అలాగే ఆరోగ్యం, విద్య కార్మిక, జాతీయ బాలకార్మిక పథకం. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా, ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ జిల్లా మేనేజరు అమలు అధికారిగా వ్యవహరిస్తారు.
- ఈ ప్రాంగణాలలో చేర్చే బాలకలందరికీ పౌష్టికాహారం, సాధారణ విద్య, వృత్తి పరమైన శిక్షణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తారు.
- సాధారణ విద్యతో పాటుగా ప్రధాన సమస్యలైన ఆరోగ్యం, పారిశుధ్యం, మహిళ, శిశుహక్కులు మొదలైనవి బోధనాంశాలుగా వుంటాయి.
- బాలికల్లో ఆత్మవిశ్వాసం, శక్తి పెరిగేందుకు విద్యేతర కార్యకలాపాల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తారు.
- కార్యకలాపాలపై ఆధారపడే బోధనతో పాటుగా సృజనాత్మకమైన, ఆసక్తికరమైన బోధనా పద్ధతులతో అధ్యయన ప్రక్రియ వుంటుంది.
- పిల్లల హక్కులు/మహిళల హక్కులు, ఆరోగ్య సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయాలి.
- బాలికలను/యుక్తవస్సువచ్చిన వారిని వివిధ రకాల దోపిడి నుంచి రక్షించి వారిని సాధికారత వైపు నడిపించాలి.
- వర్క్‌షాపులు, సెమినార్లు ప్రచారసాధనాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంచాలి. బాలకార్మిక సమస్యను నిరోధించేందుకు సమాజాన్ని జాగృతపరచాలి. బాలికల విద్య, ప్రాధాన్యతను వివరించాలి.

- 1997-98 సంవత్సరంలో ప్రాంగణాలలో చేర్చిన 2507 మంది బాలికా, బాలకార్మికుల్లో 1487మంది బ్రిడ్జికోర్సు పూర్తిచేశారు. 1128 మంది బాలికలను వసతి గృహాల్లో/సాధారణ పాఠశాలల్లో చేర్చారు. ఇందుకోసం కోటిరూపాయల నిధులు విడుదల చేశారు.
- ఆరోగ్యకరమైన, ప్రశాంత వాతావరణంకల పరిసరాల్లో నెలకొల్పిన, బాలికల సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన ఆశ్రమపథకం ఇది. 1998 - 99 లో 2507 మందిని చేర్చుకున్నారు. 1985మంది బ్రిడ్జి కోర్సు పూర్తిచేశారు. ఇందులో 1621 మందిని పాఠశాలల్లో చేర్చారు.

యూనిసెఫ్ సహకారంతో సమాజాన్ని జాగృతం చేసేందుకు 12 ప్రాంతీయ వర్క్‌షాపులను నిర్వహించారు. బాలకార్మికుల సమస్యలపై అధికారులు, ప్రభుత్వేతర సంస్థలను జాగృతం చేసేందుకు నిర్వహించిన ఈ వర్క్‌షాపుల కోసం రు1.80 లక్షలు వ్యయమైంది.

బాలికా కార్మిక పునరావాస పథకం కింద 1998, నవంబరు 14,15 తేదీల్లో **'బాలికా ఉత్సవ్'** నిర్వహించారు. రాష్ట్రం మొత్తం నుంచి వచ్చిన దాదాపు 200 మంది బాలికా కార్మికులు ఇందులో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని శాప్ ఫుట్ బాల్ స్టేడియంలో వారి కోసం ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## బాలకార్మికులు లేని సమాజంకోసం జనసమీకరణ

పిల్లలకు మంచి భవిష్యత్తు యివ్వాలి. బాగా చదివించాలి. తమ ఆర్థికస్థితి ఎలావున్నప్పటికీ పిల్లలు బాగుపడాలనే తల్లిదండ్రుల అభిప్రాయాలను రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు సొసైటీ విజయవంతంగా వెలుగులోకి తేగలిగింది. ఆ ప్రాంతంలో పనిచేస్తున్న వ్యక్తులు, ఉపాధ్యాయుల సమర్థతను మరింతగా పెంచేందుకు శిక్షణ యివ్వాల్సిన అవసరం వుందని సొసైటీ నమ్ముతోంది. ప్రాజెక్టు తొలిదశలో వి.వి. జాతీయ కార్మిక సంస్థలో రిసోర్స్ పర్సన్స్, శిక్షణనిచ్చేవారికి శిక్షణ పథకం కింద శిక్షణ పొందారు. బాలకార్మిక సమస్య పరిష్కరించే దిశగా సమర్థత పెంచి ఒక అవగాహన కలిగించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడింది.

రంగారెడ్డి సొసైటీ తల్లిదండ్రులకు వారి పిల్లలకు పునరావాస కేంద్రాల్లో బాగాచూసుకుంటామని హామీయిచ్చింది. తమ పిల్లలను పాఠశాలల్లో కొనసాగించేందుకు వారు విలువైన కాలాన్ని సొమ్మును త్యాగంచేసారు. బాలకార్మికులు, నిరక్షరాస్యత అనే జంట సమస్యలను ఎదుర్కొనేందుకు వినూత్నమైన, శక్తివంతమైన విధానాన్ని సొసైటీ అభివృద్ధి చేసింది. తన కార్యకలాపాలు 500 గ్రామాలకు విస్తరించింది. అందులో 400 గ్రామాల్లోని 5-11సంవత్సరాలలోపు పిల్లలందరూ పాఠశాలలకు వెళుతున్నారు. మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ వివిధ వర్గాల ప్రతినిధులతో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. 8000 నుంచి యువకులు, స్వచ్ఛందసేవకులు, 1600 మంది విద్యా కార్యకర్తలు 150 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, 500 మహిళా బృందాలు, లెక్కలేనంతమంది ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాకమిటీల సహకారంతో ఫౌండేషన్ తన కార్యకలాపాలను నిర్వర్తిస్తోంది. దాదాపు 1,50,000 మంది పిల్లలను పాఠశాలల్లో నమోదు చేసి చదువు కొనసాగించేలా చేసింది. 4000 మందికి పైగా వెట్టి కార్మికులకు విముక్తి కల్పించింది. ఇప్పుడు 168 గ్రామాల్లో బాలకార్మికులు మచ్చుకైనా కనిపించరు.

ఎం.వి.ఫౌండేషన్ అనుసరించిన వ్యూహాల నవలంబించి గ్రామాలను బాలకార్మికరహితంగా తయారుచేసేందుకు యూనిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఇతర భాగస్వాముల సహకారంతో పనిచేస్తోంది. ఈ గ్రామాల్లో పిల్లల హక్కుల పట్ల అవగాహన పెరిగి బాధ్యత తెలిసివచ్చింది. వారిపుడు

తమ పిల్లలను చూసి గర్వపడుతున్నారు. తరచుగా బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యలపై గ్రామాల్లో అర్ధవంతమైన చర్చలు జరగడంలో బాలికలు సొసైటీ పాఠశాలల్లో చేరి ఎక్కువకాలం కొనసాగుతున్నారు. దీనివల్ల వ్యవసాయదారులు భూస్వాములు పంటలు వేసే పద్ధతిలో మార్పువచ్చింది. అంతేకాక ఆ ప్రభావం బాలకార్మికుల తల్లిదండ్రుల జీవన ప్రమాణాలలో ప్రతిబింబిస్తోంది.

సొసైటీ వయోజన కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం రాబట్టుకునే సామర్థ్యం పెంచింది. సొసైటీ కార్యక్రమాలను సమాజం తమ కార్యక్రమాలుగా భావించడం వల్ల బాలలకు పాఠశాలలు, వారి హక్కులను సంపూర్ణంగా అందించే చురుకైన సంస్థలుగా రూపొందాయి. సొసైటీ ఆధ్వర్యంలో బాలకార్మికుల సమస్యపై గ్రామస్థాయిలో చైతన్యం వచ్చింది. స్థానిక వనరులు సామాజిక భాగస్వాముల సమీకరణ వల్ల బాలకార్మికుల సమస్యను విజయవంతంగా వెలుగులోకి తేగలిగింది. బాలకార్మికుల సమస్యపై భారతదేశంలో పనిచేస్తున్న అనేక ఇతర సంస్థలు బాలకార్మిక సమస్యపై భారతదేశంలో పనిచేస్తున్న అనేక ఇతర సంస్థలు బాలకార్మిక సమస్యపై ఎం.వి.ఫౌండేషన్ అనుసరిస్తున్న వైఖరిని, ఈ వ్యూహాలనే అవలంభిస్తున్నాయి. బాలకార్మికులు లేకుండా చేసేందుకు సొసైటీ చూపుతున్న చొరవవిభిన్న ప్రాంతాల్లో సంస్కృతులకు అతీతంగా మారుమూల గిరిజన ప్రాంతాలనుంచి పట్టణాల వరకు అన్ని రకాల పరిస్థితులకు అనుగుణంగా, ప్రయోజనకరంగా వుంది.

# ఆహార అభద్రత బాలకార్మికులు: మార్కాపురం అనుభవం

## బాలకార్మిక సమస్యకు ఆహార అభద్రత ఒక కారణం

పేదకుటుంబాలలో తీవ్రమైన అభద్రతవల్ల బాలకార్మిక సమస్య ప్రారంభమవుతుంది. పేదరికం వల్లనేకాక ఆహారభద్రత వల్ల లేదా ఆహార అభద్రత అనే భయం వల్ల అనేక కుటుంబాలు తమ పిల్లల్ని పనుల్లోకి పంపుతున్నాయి. ఆహారభద్రత కరువవుతుందనే భయంవల్లగూడా వారు తమ పిల్లల్ని పనుల్లోకి పంపిస్తున్నారు. చదివించే సామర్థ్యం ఉన్న కుటుంబాలు కూడా పిల్లల్ని పనుల్లోకి పంపేందుకు భవిష్యత్తులో కరువు, కాటకాలు వల్ల ఆహార అభద్రత కలుగుతుందన్న భయమే కారణం.

మార్కాపురంలో అనుసరించిన సమీకృత ప్రత్యేక ప్రాంత పద్ధతి ఈ ప్రాంతంలోని బాలకార్మికలపై గమనించవీలైన ప్రభావాన్ని చూపించి బాలకార్మికుల పట్ల ఆ ప్రాంత ప్రజలధోరణిలో మార్పు కనిపించింది. ఈ పథకం వల్ల కలిగిన ప్రభావాన్ని స్థూలంగా ఐదు తరగతులుగా విభజించవచ్చు.

i) ప్రస్తుతమున్న,కొత్త విద్యావకాశాలను మెరుగ్గా వినియోగించుకోవడం

ఈ పథకం ప్రారంభించిన పిదప విద్యా పథకాలను మెరుగ్గా వినియోగించుకోవడంవల్ల దానివల్ల కలిగిన ప్రభావాన్ని కింది ధోరణలు ప్రతిబింబిస్తున్నాయి.

(ఎ) ప్రభుత్వ పాఠశాల్లో ఒకటో తరగతిలో నమోదవుతన్న వారి శాతం పథకం ప్రారంభానికి ముందున్న పరిస్థితితో పోల్చి చూస్తే గణనీయంగా పెరిగింది. ఈ పథకం ద్వారా 5-7 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలను పాఠశాలల్లో చేరే వారి తల్లిదండ్రులను ఒప్పించగలిగారు. లేకుంటే ఆ పిల్లలు ఇంటి వద్ద ఖాళీగా వుండి క్రమంగా పాఠశాలలకుపోయే బదులు పనుల్లో కూరుకుపోయేవారు.

బి) ఒక్క యేడాది లోపుగానే చదువు మధ్యలో నిలిపివేసే వారిశాతం 17నుంచి 6కు తగ్గింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అంగన్‌వాడీల్లో 3-5 సంవత్సరాలలోపు వయసుండే పిల్లల సంఖ్య బాగా పెరగడాన్ని బట్టి లేతవయస్సు పిల్లల్లో బడికి వెళ్ళాలనే అలవాటు పెరుగుతున్నట్లుగా అర్థమవుతోంది.

సి) ప్రస్తుతం అంతర్జాతీయ బాలకార్మిక నిర్మూలనా పథకం ఆధ్వర్యంలో నడిచే మధ్యంతర విద్యా కేంద్రాలు నిర్ణీత లక్ష్యంకంటె ఎక్కువ మందితో నడుస్తున్నాయి. ఈ కేంద్రాల్లో మధ్యలో బడిమానేస్తున్న వారి సంఖ్య ఒక శాతం కంటే తక్కువగా వుంది. చేరుతున్న వారిసంఖ్య 25 నుంచి 30 శాతానికి పెరిగింది.

ii) లక్షిత బాలల్లో భౌతిక, మానసిక, సామాజిక, పోకడలు మెరుగుపడ్డాయి.

ఈ మధ్యంతర విద్యాకేంద్రాల్లో చదువుకునే పిల్లల శారీరకస్థితి (బరువు, ఎత్తు, ఆటల్లో పాల్గొనే సమర్థత, రోగాలను తట్టుకునే శక్తి తదితరాలు) అదే వయస్సులో వుండి క్వారీలలో పనిచేస్తున్న వారికంటే మెరుగ్గా వుంది. మంచి భోజనం, క్రీడలు, ఆటల సదుపాయాన్ని కల్పించడంతోపాటు మధ్యంతర విద్యాకేంద్రాల్లో మంచి ఆరోగ్య అలవాట్లను నేర్పడంవల్ల ఈ కేంద్రాలలోని పిల్లల శారీరకస్థితి సాధారణ పాఠశాలల్లో చదువుకునే వారి స్థాయికి చేరుకుంటుంది. ఫ్యాక్టరీ లేదా పరిశ్రమ యజమానులు, గనుల యజమానులు, ఫ్యాక్టరీ యజమానుల నుంచి సానుకూల స్పందనవుంది. ప్రభుత్వ అధికారులు, అమలు అధికారులు, కార్మిక సంఘాలు, ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులతో తరచు జరిగే సమావేశాలలో పాల్గొన్న అనుభవం వారికివుంది. ఫ్యాక్టరీలలో బాలకార్మికుల సంఖ్య తగ్గిపోవడం దీనిని ప్రతి ఫలిస్తోంది. ఒక్క ఏడాదిలోనే ఫ్యాక్టరీలలో పనిచేసే బాలకార్మికుల సంఖ్య 9నుంచి 0.5శాతానికి తగ్గిపోయింది. దీనికి తోడు ఫ్యాక్టరీలు, పరిశ్రమల యజమానులు బాలకార్మికుల వినియోగానికికి వ్యతిరేకంగా ఉద్యమించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాంతంలో కార్యాచరణ కార్యక్రమ ప్రభావం స్పష్టంగా కనిపించింది. త్రైపాక్షిక సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పిల్లలు పనిచేయని పనిప్రదేశాల్లో ఫ్యాక్టరీలు, పరిశ్రమల బయట 'బాలకార్మికులు లేరు' అని బోర్డులు దర్శనమిచ్చాయి. పిల్లల తల్లిదండ్రులు, స్థానికులైన నాయకులతో కార్మిక సంఘాలు, ఇతర సంస్థలు నిర్వహించే సమావేశాలు, సెమినార్లు, వర్క్‌షాపులు వారి నిబద్ధతకు నిదర్శనం.

III) బాలకార్మిక సమస్య తమ అందరి మౌలిక సమస్య అని స్థానిక ప్రభుత్వశాఖలన్నీ గుర్తించాయి.

బాలకార్మిక నిర్మూలన లేదా తగ్గింపు లక్ష్యంగా ఈ ప్రాంతంలో అమలవుతున్న శాఖాపరమైన కారక్యక్రమాలలో ప్రభుత్వశాఖలన్నీ ఏకోన్ముఖంకావడం కనిపిస్తుంది. ఈ

పథకాల ప్రభావం పరోక్షంగా కూడా వుంది. వివిధ రంగాలలో కార్యక్రమాలు క్రమంగా బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా చేపట్టే చర్యలుగా మార్పుచెందడం దీనికి తార్కాణం. ఈ ప్రాంతంలో ప్రభుత్వం ఈ ఏడాది అనుమతించిన వివిధ సేవలలో రాసిపరంగాను, వాసి పరంగానూ చెప్పుకోదగ్గ మెరుగుదలవుంది.

iv బాలకార్మికులు, బాలల సంరక్షణపట్ల సమాజంలో అవగాహన (ప్రత్యేకించి మహిళలలో) మెరుగుపడింది. ఈ ప్రభావం మూడు స్థాయిల్లో కానవస్తుంది.

ఎ) శిశు సంరక్షణకు మహిళలు అనుసరించే పద్ధతుల్లో గమనించదగిన మార్పు కనిపించింది. వారు తమ పిల్లలను పనులకు పంపడం మానేసి మధ్యంతర విద్యా కేంద్రాలకు (TEC) , అంగన్‌వాడీలకు పంపడం ప్రారంభించారు. పిల్లలకు ప్రయోజనకరమైన ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటిస్తున్నారు. పిల్లలకు ఆహారం ఇచ్చే పద్ధతులుకూడా మెరుగయ్యాయి.

బి) సేవలన్ని ఏకోన్ముఖం కావడం కుటుంబ ఆదాయాన్ని పెంచుకునేందుకు సదవకాశంగా కనిపిస్తుంది. ప్రస్తుతం IPEC కింద అమలులో వున్న సూక్ష్మస్థాయి ఔత్సాహికుల అభివృద్ధి కార్యక్రమం, పునరావాసం పొందిన పిల్లల తల్లులకు 'ఔత్సాహికుల అభివృద్ధికి శిక్షణ ఇచ్చే తరహా కార్యక్రమాల్లో మొట్టమొదటిది కుటుంబ ఆదాయవృద్ధి కోసం కొత్తకార్యక్రమాలు చేపట్టేందుకు వారికది అవకాశం కల్పిస్తోంది.

సి) బాలకార్మికుల విషయంలో ఎవరైనా సమాజం చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు వీలుగా, కార్యాచరణ కార్యక్రమంలో అన్ని సమాజాల ప్రతినిధులతో కూడిన సర్వోన్నత వ్యవస్థతో అనుసంధానం అనేది వినూత్నమైన అంశం.

v) యజమానులు కార్మికసంఘాల ధోరణిలో మార్పు IPEC కార్యాచరణ కార్యక్రమం కింద సిబ్బందితో సహానుభూతి కలిగించే కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. మార్కాపూర్‌లో రెండు రకాల సిబ్బంది వున్నారు. ఇటీవల కాలంలో బాలకార్మికుల గురించి అధికార సమావేశాలు నిర్వహిస్తుండటం అధికారిక వర్గాలు ఈ అంశానికి యిస్తున్న ప్రాధాన్యతను స్పష్టంగా సూచిస్తున్నాయి.

ఈ కార్యక్రమం కింద లక్ష్యంగా చేసుకున్న పిల్లలను TEC లలో చేర్చి, నిలిపి వుంచలేకపోయినట్లయితే, పైన వివరించిన ప్రభావం కనపడేదికాదని అర్థంచేసుకోవడం అవసరం. ఇలా బడిలో చేర్చడం, నిలిపి వుంచడం అనేవి ముఖ్యంగా పథకం కింద అందించిన ఆహారభద్రతా వ్యవస్థ మూలంగానే సాధ్యపడ్డాయి.

మార్కాపురం అనుభవం కేవలం ఆహారభద్రత మాత్రమే బాలకార్మికుల నిర్మూలనకు హామీ ఇవ్వలేదని తెలుపుతోంది. బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ఆహార భద్రత ఒక ముఖ్యమైన, అవసరమైన అంశమే అయినా ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఆ ఒక్క అంశమే మార్గంకాదు. మర్కాపురం విజయంలో ప్రాధాన్యత గల అంశం నేరుగా ఆమార భధ్రతను కల్పించడానికి అధికప్రాముఖ్యం ఇవ్వడం. అంతేకాక పరోక్షంగా పైన వివరించిన సమగ్రమైన చొరవల ఫలితంగా భవిష్యత్తులో ఆహారధాన్యాల సరఫరా ఈ ప్రాంతంలో పెరుగుతుందనే భావన కలిగించింది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన వ్యూహంలో ఆహార భద్రతను భాగంచేసినపుడు దానిని సామాజిక సమీకరణ, సామాజిక చైతన్యం, నాణ్యమైన విద్య తదితర అంశాలలతో సమన్వయపరచడం ఎంతో అవసరం.

*****

## సరైనదిశగా ముందడుగు - 'బాలజ్యోతి' అనుభవం

**బాలజ్యోతి పథకంలో** - రాష్ట్రస్థాయిలో జాతీయ బాలకార్మిక పథకం జాతీయ ఎం.వి.ఫౌండేషన్ పథకాన్ని యథాతథంగా అమలు చేశారు. హైదరాబాద్ నగరంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి, పిల్లలను పాఠశాలల్లో నమోదు చేయడం 1995లో మొదలైంది. నగరంలో బాలకార్మికుల సంఖ్య ఎక్కువేకాక వీధిపిల్లలు కూడా ఏవేవో పనుల్లో ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తుంటారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం విద్యావ్యాప్తికోసం బాలజ్యోతి పథకం వివిధ వర్గాల ప్రజలను విజయవంతంగా సమీకరించగలిగింది. అవసరాన్ని గురించేలా చేయడమేకాక అందువల్ల ఏర్పడిన గిరాకీకి తగినట్లు పాఠశాలలు లేని ప్రాంతాలలో విద్యార్థులకోసం ఐదవ తరగతి వరకు సాధారణ పాఠశాలల్ని ఏర్పాటు చేసింది. సామాజికులలో నుంచి వచ్చిన స్వచ్ఛంద విద్యా కార్యకర్తలకు శిక్షణయిచ్చి బాలజ్యోతి పాఠశాలలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు వుండి సక్రమంగా పనిచేయని చోట ఈ పథకం కింద వాటిని పునరుజ్జీవింపచేసి, అదనంగా విద్యా కార్యకర్తలకు శిక్షణయిచ్చి బాలజ్యోతి పాఠశాలలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు వుండి సక్రమంగా పనిచేయని చోట ఈ పథకం కింద వాటిని పునరుజ్జీవింపచేసి, అదనంగా విద్యా కార్యకర్తలను, మౌలిక సదుపాయాల కల్పన కోసం కొద్దిపాటి నిధులను మంజూరుచేస్తూ మద్ధతునిస్తోంది. హైదరాబాద్ నగరంలో ఇప్పటికి 169 బాలజ్యోతిపాఠశాలలను 25,000 మంది విద్యార్థుల అవసరాలు తీర్చేవిధంగా నెలకొల్పారు. ఈ పథకం అనూహ్య విజయం ప్రస్తుతమున్న విద్యాసదుపాయాలు విద్యకు అపారంగా వున్న డిమాండును తీర్చలేవని ప్రభుత్వానికి స్పష్టంగా తెలిజేసాయి. తప్పనిసరిగా విద్యకోసం అదనపు వనరులను సమకూర్చడం అవసరం. గ్రామీణ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఎం.వి.ఫౌండేషన్ బాలజ్యోతి పథకం నమూనా పట్టణ ప్రాంతాల్లో అమలుచేసినా అదేస్థాయిలో విజయం సాధించవచ్చు.

# వేసవి పాఠశాలలు: ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన స్రవంతికి చెందిన సాధారణ పాఠశాలల్లోని పిల్లల అనుభవం

పాఠశాలకు వెళ్ళని 6-8 సంవత్సరాల వయసుగల పిల్లల కోసం నిర్వహించే బ్రిడ్జి కోర్సులను వేసవి పాఠశాలల్లో నిర్వహిస్తారు. ఇవి ప్రతి గ్రామంలోని స్థానిక సాధారణ పాఠశాలలో వేసవి సెలవుల్లో జరుగుతాయి. స్కూలుకు వెళ్ళని 6-8 సంవత్సరాల లోపు పిల్లలు కనీసం 20 మంది వున్న ఎక్కడైనా వేసవి పాఠశాల ప్రారంభించవచ్చు. కోర్సు పూర్తయ్యాక వారి ప్రతిభను బట్టివారిని ప్రధాన స్రవంతిలోని సాధారణ పాఠశాలల్లో చేరుస్తారు. కోర్సు పూర్తయ్యే సరికి కొందరు పిల్లలు ఆస్థాయికి చేరుకోకపోయినట్లయితే వారు సిద్ధమయ్యేవరకూ వేసవి పాఠశాల కొనసాగుతుంది. ఈ పాఠశాల్లో పనిచేసే ఉపాధ్యాయులను విద్యావాలంటీర్ అంటారు. 1999 వేసవిసెలవుల్లో 16412 పాఠశాలలు నడిపి దాదాపు 4లక్షల మందికి పైగా పిల్లలను ప్రధాన స్రవంతిలోకి తెచ్చారు.

## మూలం/హేతుకత

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు పలు చర్యలను చేపట్టింది. అయినా ఇంకా పెద్దసంఖ్యలో 6-11 సంవత్సరాల వయసు మధ్యగల పిల్లలు పాఠశాలలకు వెళ్ళడంలేదు. వారిలో ఎక్కువమంది వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు తెగలకు చెందినవారే. ఈ పిల్లలు సంఘటిత రంగంలోనో, ఆసంఘటిత రంగాలోనో పనిచేస్తున్నారు. కొందరు తమ కుటుంబ ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో పాల్గొంటున్నారు.

బడిలో పిల్లల నమోదుకు సంబంధించిన గణాంకాలు పరిశీలిస్తే ఎక్కువ మంది పిల్లలు రెండవ లేదా మూడవ తరగతిలో మధ్యలో చదువుమాని వేస్తున్నట్లు తెలుస్తోంది. నమోదుకాని,మధ్యలో చదువు నిలిపివేసిన వారిని, ప్రత్యేకించి 6-8సంవత్సరాలలోపు వయస్సున్న పిల్లలను మళ్ళీ బడికి తెచ్చేందుకు అనువైన వ్యూహాన్ని రూపొందించాల్సివుంది. 1999 మేనుంచి వేసవి పాఠశాలల వ్యూహాన్ని అమలు పరుస్తున్నారు.

## పరిధి

మొత్తం 16412 వేసవి పాఠశాలలు 412950 మంది పిల్లలతో పనిచేసాయి.

## నిర్వహణనియమాలు:

ఈ పథకం సాధారణ పాఠశాలలున్నప్పటికి పాఠశాలలకు వెళ్ళని పిల్లలు ఉన్న నివాసిత ప్రాంతాల్లో అమలవుతుంది. కనీసం 20మంది పిల్లలకు ఒక విద్యావాలంటీరును నియమిస్తారు. ఆ పిల్లల సంఖ్య 40కి మించితే మరో అదనపు ఉపాధ్యాయుని నియమిస్తారు.

## లక్షణాలు

వేసవి పాఠశాల అంటే పూర్తి పగలు పనిచేసే పాఠశాల ఆశ్రమ పాఠశాలకాదు. వేసవిలో దాదాపు 60రోజుల పాటు పనిచేస్తుంది. ఒకవేళ నమోదు చేసుకోని పిల్లలు మిగిలివుంటే ఆ వేసవి పాఠశాల ఆగస్టు 15వ తేదీ వరకు పిల్లలందరు సాధారణ పాఠశాలలో నమోదయ్యే వరకు కొనసాగుతుంది.

పాఠశాల కమిటి డ్వాక్రా బృందాల సహాయంతో పాఠశాలకు వెళ్ళని 6-8 సంవత్సరాల వయస్సున్న పిల్లల జాబితాను తయారుచేస్తుంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాబితాల తయారీలో సహకరిస్తారు.

సాధారణ పాఠశాల భవనంలో లేదా అంగన్ వాడీ కేంద్రాల్లో లేక సామాజిక మందిరాల్లో లేకపోతే పాఠశాల కమిటి ఏర్పాటు చేసిన చోట వేసవి పాఠశాలను నిర్వహిస్తారు.

## ఉపాధ్యాయులు:

ఉపాధ్యాయులు స్థానికులై ఉండాలి. స్థానిక యువజన బృందం సభ్యులు విద్యావలంటీర నిరంతర విద్యాకార్యక్రమంలో ప్రేరక్‌గా పనిచేసేవ్యక్తి, చురుకైన టి.ఎల్.సి. కార్యకర్త లేదా అ విద్యా బోధకుల్లో ఒకరై వుండాలి.

## ఎంపిక, నియామకం

పాఠశాల కమిటి ఉపాధ్యాయుని ఎంపిక చేసి పేరును మండల విద్యాధికారికి సిఫార్సు చేస్తారు. మండల విద్యాధికారి పాఠశాల ప్రారంభించేందుకు అవసరమైన అనుమతిని యిచ్చి ఉపాధ్యాయుని శిక్షణకు అవసరమైన ఏర్పాటు చేస్తారు.

## ఉపాధ్యాయుని శిక్షణ:

ఆ ఉపాధ్యాయునికి ఏడు రోజులపాటు శిక్షణ యిస్తారు. ఆశిక్షణ పై స్థాయి నుంచి దిగువ స్థాయికనే పద్ధతిలో అమలవుతుంది. ప్రతి జిల్లా నుంచి ఆరుగురు సభ్యుల రిసోర్స్ బృందానికి రాష్ట్ర విద్యా పరిశోధన , శిక్షణ సంస్థ (ఎస్.సి.ఇ.ఆర్.టి) లో రెండు రోజుల శిక్షణ యిస్తారు. జిల్లా రిసోర్స్ బృందం మండల రిసోర్స్ పర్సన్స్‌తోపాటుగా ఎంపిక చేసిన సాధారణ పాఠశాల ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు మూడు దశల్లో శిక్షణయిస్తారు. వీరు మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ యిస్తారు.

## విద్యా సహకారం, పర్యవేక్షణ:

రిసోర్స్ పర్సన్స్ ప్రధాన బృందం వేసవి పాఠశాలల పర్యవేక్షణకు బాధ్యత వహిస్తుంది. పర్యవేక్షణ నిమిత్తం ప్రతిమండల రిసోర్స్ పర్సన్‌కు కొన్ని వేసవి పాఠశాలలను కేటాయిస్తారు. వేసవి పాఠశాలలకు హాజరయ్యే పిల్లలందరూ వేసవి పాఠశాల ముగిసిన నాటికి సాధారణ పాఠశాలలో నమోదు అయ్యేందుకు ఉపాధ్యాయునితోపాటు, మండల రిసోర్స్ పర్సన్, సాధారణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలిసి కృషి చేయాలి.

## పిల్లలకోసం సామగ్రి :

పిల్లలకు 'ఆటల బాట'లో బోధిస్తారు. మొదటి ఏడురోజుల్లో పిల్లల్ని పాఠశాలకు సిద్ధంచేసేందుకు పలురకాల ఆటలతో పాటు వివిధ కార్యక్రమాలను చేపడతారు. బోధనాంశాలు ప్రాథమిక విద్యాపథకం, రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థతో కలిసి అధికారులు అభివృద్ధి చేసినవై వుంటాయి. వేసవి పాఠశాలల్లో ఎం.వి.ఫౌండేషన్ ఉపయోగించిన ఉపకరణాలు సాధారణ పాఠశాలల్లోని 1,2వ తరగతి పుస్తకాలు అనియత విద్యా పథకం సామగ్రిని, భోదనకు వినియోగిస్తారు.

******

## బాలకార్మికులు లేని జిల్లాల నిర్మాణ దిశగా యత్నాలు: శ్రీకాకుళం దృష్టాంతం

శ్రీకాకుళంజిల్లాలో 5నుంచి 14 సంవత్సరాలలోపు గల పిల్లలందరినీ పాఠశాల్లో చేర్చడమే కాక అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు జిల్లాలో ఒక బృందాన్ని ఏర్పాటుచేసారు. ఆబృందంలో ఐ.టి.డి. సీతం పేట ప్రాజెక్టు అధికారి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటి డైరక్టర్, జాతీయ బాలకార్మిక పథకం ప్రాజెక్టు డైరెక్టరు, డి.పి.ఐ.పి. ప్రాజెక్టు అధికారి, డి ఆర్ డి.ఎ. ప్రాజెక్టు అధికారి కార్మికశాఖ అసిస్టెంట్ కమీషనర్, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరక్టర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, ఎం.వి.ఫౌండేషన్, ఇతర ప్రభుత్వేర సంస్థ ప్రతినిధులు సభ్యులుగా వున్నారు. పాఠశాలలు ఎ.ఎల్.ఎస్. మాబడి, సామూహిక చైతన్య పథకాలు, ఆర్.బి.సి. శిబిరాల ప్రారంభించడం నాణ్యమైన విద్యనందించేందుకు రిసోర్స్ బృందాల ఏర్పాటు, పాఠశాలలకు దూరంగా వున్న నివాసిత ప్రాంతాలలో విద్యా వలంటీర్లు/ మొబిలైజర్లను ఏర్పాటుచేయడం ఈ జిల్లా అనుసరించిన వ్యూహం. ఈ జిల్లాలో 92 ఎ.ఎల్.ఎస్, 60 గ్రామీణ విద్యావికాస కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రాథమిక పాఠశాలల స్థాయికి పెంచి క్రమబద్ధం చేశారు. 120 నివాసిత ప్రాంతాల్లో గ్రామసభలను నిర్వహించి1273 మంది పిల్లలతో 10 ఆర్.బి.సి.శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యకలాపాల ఫలితంగా 400 మంది పిల్లలు ప్రధాన స్రవంతిలోనికి వచ్చిచేరారు. 9-14 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలు 2600మందికి వసతి గృహాల్లో వుండే సౌకర్యం కల్పించారు. బడికి రాని పిల్లలకోసం మళ్ళీబడికి పథకాన్ని 31 కేంద్రాల్లో నిర్వహించారు. అక్కడే వుంటూ చదువుకునే బ్రిడ్జికోర్సు శిబిరాలు 10 నడిపారు. 1200 మంది బడికి వెళ్ళని పిల్లలను ఐ.టి.డి.ఎ.లో చేర్చుకున్నారు. 40 బాలకార్మికుల ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించి 2000 మంది చేర్చారు. జిల్లా విద్యాపథకం అభ్యాసం పుస్తకాలు అందజేసింది. శిక్షణనిచ్చేవారికి శిక్షణ, జాతీయ బాలకార్మిక పథకం కింద పిల్లలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం, 2500 మంది మహిళా బృందాలు స్వయం సహాయక బృందాలను చైతన్య పరచడం చేశారు. 2,500 మంది పిల్లలను 1వ తరగతిలో చేర్చారు. 7000 మంది పిల్లలను ఇంట్లో పిల్లలను చూసుకునే పనినుంచి విముక్తం చేశారు. 2,97,000 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 26 మండలాల్లో బాలకార్మిక విమోచన కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

బాలకార్మికులు లేని జిల్లాగా రూపొందించేందుకు ఈ జిల్లాలోని సాంఘిక సంక్షేమశాఖ, డిపిఇపి, ఐ.టి.డి.ఎ, ఎన్.సి.ఎల్.పి, డిపిఐపి, డిఆర్ఒఎ, కార్మిక, వికలాంగుల సంక్షేమం, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమం, బాలకార్మిక సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖలు సమైక్యంగా పనిచేశాయి.

## వేల్పూర్ అనుభవం - 100శాతం నమోదు లక్ష్యం:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5-14 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలందరికి విద్యా సౌకర్యం కల్పించడమనే లక్ష్యానికి కట్టుబడివుంది. ఈ మహత్తర లక్ష్యసాధనకు జిల్లా ప్రాథమిక విద్యాపథకం నోడల్ ఏజన్సీగా పనిచేస్తుంది. రాష్ట్రస్థాయి డిపిఇపి ఆదేశాల మేరకు జిల్లా ప్రాథమిక విద్యా పథకం ద్వారా నాలుగు మండలాలను గుర్తించారు. రెంజల్, ఎడపల్లి, నందిపేట, వేల్పూర్ మండలాలను యుఇఇ పథకం కింద 5-14 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లల్ని 100 శాతం నమోదు చేయడానికి నిర్ణయించారు.

జిల్లాకలెక్టరు (జిల్లా ప్రాథమిక విద్యాపథకం ఛైర్మన్ ) ఆదేశాల మేరకు 5-14 సంవత్సరాలలోపు వయస్సున్న పిల్లల్ని బాలకార్మికులు కాకుండా చేయడానికి బడిలో చేర్పించడం లక్ష్యంగా వయిల్‌పూర్‌లో ప్రయోగాత్మక పథకం నిర్వహించాలని నిరంతర కృషి, పట్టుదలతో ఏకాగ్రదృష్టితో కార్యక్రమాలను ముమ్మరంగా అమలుచేసి పర్యవేక్షించిన ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లోని నిజామాబాద్ జిల్లా, వేల్పూరు మండలం 100 శాతం నమోదు సాధించిన మొదటి మండలం అయింది. 2001 అక్టోబరు 2 నాటికి ఈ మండలాన్ని 8-14 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలు బాలకార్మికులుగా లేని మండలంగా ప్రకటించారు.

2001 డిసెంబరు 9న కొన్ని వ్యూహాలను అవలంబించారు. జిల్లా ప్రాథమిక విద్యా పథకం ఆధ్వర్యంలో మండలస్థాయి అధికారులు ఉపాధ్యాయ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. 2001 ఫిబ్రవరి మొదటి తేదీనాడు ప్రగతి భవన్‌లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన వారిని చైతన్యపరిచి విద్య ప్రాముఖ్యతను సార్వజనీన విద్యగురించి వివరించడానికి, బాలకార్మిక సమస్య నిర్మూలన అవసరాన్ని తెలపడానికి జిల్లా కలెక్టర్, ఛైర్మన్ వారినుద్దేశించి మాట్లాడారు.

- 04-02-2001 నుంచి 05-02-2001 వరకు మండల విద్యాధికారి, మండల రిసోర్స్‌పర్సన్స్ రంగారెడ్డి జిల్లాలో ఎం.వి.ఫౌండేషన్ నిర్వహించిన బ్రిడ్జి శిబిరాలకు హాజరయ్యారు.
- 10-02-2001న మండల బృందం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.
- 05-03-2001 నుంచి 23-04-2001 వరకు ప్రజాసహకారం పొందేందుకు నివాసిత స్థాయిలో "అవగాహన సదస్సులు" నిర్వహించారు.

- నమోదుకాని, మధ్యలో చదువునిలిపి వేసిన పిల్లల తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు నమోదు ప్రక్రియను అంచనావేసేందుకు 16-06-2001న ప్రధానోపాధ్యాయులు గ్రామీణుల సమావేశం నిర్వహించారు.

- సర్వే ప్రకారం 398 మంది పిల్లల్ని బాలకార్మికులుగా గుర్తించారు.

- 100 శాతం నమోదును సాధించడానికి వేల్పూరు మండలంలో 25-06-2001న ముమ్మర ప్రయత్నం చేశారు. జిల్లా కలెక్టర్, ఛైర్మన్ జి.అశోక్ కుమార్ మార్గదర్శకత్వంలో డి.పి.ఇ.పి అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ బి.ఆర్.జగదీశ్వర్ నాయకత్వంలో సవివరమైన కార్యాచరణ ప్రణాళికను, వ్యూహాలను సిద్ధంచేశారు. సామాజిక సమీకరణ అధికారి పి.సుధాకరరావు బాలికా అభివృద్ధి అధికారి, జి.నిర్మలాకుమారి, వేల్పూరు మండల రిసోర్స్ పర్సన్స్‌లయిన ప్రకాష్, లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డిలతో కూడిన బృందాన్ని విస్తృత ప్రచార నిమిత్తం మండలానికి పంపారు. ఆ బృందం మండలంలో వరుసగా 50 రోజులపాటు పర్యటించి మండలంలోని ప్రతి గ్రామాన్ని పలుమార్లు సందర్శించారు. మండలంలోని ప్రతి కుటుంబాన్ని అన్ని కులాలవారిని ప్రతి గ్రామంలోని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను వ్యక్తిగతంగా పలకరించి ఉత్సాహపరచి వారి ప్రమేయంతో పాఠశాల వెళ్ళే వయస్సున్న పిల్లల్లో 100 శాతం నమోదు చేయించారు.

- 09-07-2001న జిల్లా కలెక్టర్, డి.పి.ఇ.పి ఛైర్మన్ జి.అశోక్ కుమార్. ఐ.ఎ.ఎస్, ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యాకమిటి సభ్యులు, మండల ప్రధాన బృందం సభ్యుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాకలెక్టరు స్వచ్ఛందంగా బాలకార్మికులను తమ వ్యాపారాల నుంచి విముక్తం చేసిన యజమానులను సత్కరించారు.

- 19-07-2001 నుంచి 22-07-2001 వరకు నివాసిత స్థాయిలో ప్రజా సహకార సమీకరించే ప్రయత్నం చేశారు.

- 08-08-2001న వేల్పూరు గ్రామాభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు కూడా పాల్గొన్నారు.

- 01-08-2001న జిల్లా కలెక్టరు బాలుర కోసం బ్రిడ్జి క్యాంప్ ప్రారంభించారు. అదేరోజున నమోదు కానివారు/మధ్యలో చదువు నిలిచిపోయినవారు 25మంది పిల్లలను నమోదు చేసుకున్నారు.

- 11-08-2001న జిల్లాకలెక్టర్, డి.పి.ఇ.పి చైర్మన్ పేరిట మహిళా ప్రాంగణంలో బాలికల నివాసిత బ్రిడ్జి కోర్సు శిబిరాన్ని ప్రారంభించారు. 76మంది బాలికలను చేర్చుకున్నారు.

- వివిధ వర్గాల తల్లిదండ్రులు, పిల్లలను చైతన్య పరిచేందుకు నిష్ణాతులైన వారితో కళాజాతరలు నిర్వహించేవారు.

- సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడంలో బాలల్లోని ప్రజ్ఞను వెలికి తీసేందుకు "బాలకళాబృందాలు" ఏర్పాటు చేశారు. బడుల్లో నమోదుకాకుండా మిగిలిపోయిన పిల్లలకు ఆసక్తి కలిగించేందుకు బ్రిడ్జిక్యాంప్ పిల్లల చేత వీధినాటకాలు ప్రదర్శింపచేయడం పిల్లలే తోటి పిల్లలను ప్రోత్సహించడం వంటి పద్ధతులు ఉపయోగించారు.

- ఏ సందర్భంలో కూడా పసి పిల్లలతో గ్రామంలో పనిచేయించమని కులపెద్దలచేత ప్రతినలు చేయించారు. అన్ని గ్రామకమిటీలను జాగృతం చేసి గ్రామ పంచాయితీలు, గ్రామ అభివృద్ధి కమిటీల చేత తీర్మానాలు ఆమోదింపచేశారు. ముస్లి నాయకులతో కలిసి శుక్రవారం, సమావేశాలు నిర్వహించి తమ పిల్లల్ని బడికి పంపే విధంగా వారిని ప్రోత్సహించారు.

- 2001 సెప్టెంబరులో గ్రామపంచాయతీల నుంచి 5-14 సంవత్సరాలలోపు వయసున్న పిల్లల్ని 100 శాతం నమోదు చేస్తామని, గ్రామంలో బాలకార్మికులు లేకుండా చూస్తామని తీర్మానాలు చేయించారు.

- 12-10-2001 వేల్పూరు గ్రామాభివృద్ధి కమిటి బ్రిడ్జిక్యాంప్ పిల్లలకు 40 స్టీలు బాక్సులను విరాళంగా ఇచ్చింది.

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వేల్పూర్ శాఖ వేల్పూరు ప్రెస్ క్లబ్ పిల్లలకోసం టూత్‌పేస్టులు, బ్రష్‌లు, సబ్బులు విరాళంగా ఇచ్చాయి. జిల్లా విద్యాపథకం అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఒక బ్లాక్ అండ్ వైట్ టెలివిజన్‌ను అందజేశారు.

- 27-10-2001న జరిగిన ఉపాధ్యాయుల సదస్సు ఎంతో కష్టాలకోర్చి సాధించిన 100 శాతం నమోదును నిలబెట్టుకోవాలని నిర్ణయించింది.

- నివాసిత ప్రాంతాలు మండల స్థాయిల్లో బడిలో నమోదును నిలిపే కమిటీలను నిర్వహించారు. అన్ని వయస్సుల పిల్లలను బడిలో నిలిపే బాధ్యతను ఈ కమిటీలకు అప్పగించారు.

- ఆంధ్రప్రదేశ్ నిర్బంధ ప్రాథమిక విద్య చట్టం, 1982 కింద అన్ని గ్రామాల సర్పంచ్‌లు 100 శాతం నమోదు, నిలిపి వుంచుతామని తీర్మానాలు చేశారు.

  ఈచట్టంలోని అంశాల ప్రాతిపదికన గ్రామాల సర్పంచ్‌లు, జిల్లా విద్యాశాఖాధికారితో ఒక అవగాహనా పత్రం పై సంతకాలు చేశారు. జిల్లా కలెక్టరు రాష్ట్ర ప్రభుత్వం తరపున సంతకం చేశారు. ఈ మేరకు పంచాయితీ పరిధిలో 100 శాతం నమోదుకు పంచాయితీ హామీ ఇస్తే, పాఠశాల, విద్యార్థులు తదితర అవసరాలకు సహకరించేందుకు జిల్లా విద్యాధికారి హామీయిచ్చారు.

## ఇతివృత్తం 9 నుంచి నేర్చుకున్న అంశాలు

1. బాలకార్మిక సమస్య నిర్మూలనకు అనుసరించిన విభిన్న వ్యూహాలు ఏవి?
2. వ్యూహాల మూల్యాంకలనకు అనుసరించిన విధానాలేవి?
3. బాలకార్మిక సమస్య తగ్గించటానికి, నిర్మూలించుటకు సమర్థవంతంగా తోడ్పడే దృక్పదమును రూపొందించుటకు తోడ్పడే కారకాలు ఏవి?

## ఇతివృత్తం - 10

### సమర్థవంతమైన శిక్షణా కార్యక్రమం రూపకల్పన

10.1 బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సర్వసమగ్రమైన పద్ధతి
ఆంధ్రప్రదేశ్ గురించి ప్రత్యేక ప్రస్తావన
10.2 సమర్థమైన శిక్షణ పథకానికి రూపకల్పన

## 10.1 బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సర్వసమగ్రమైన పద్ధతి ఆంధ్రప్రదేశ్ గురించి ప్రత్యేక ప్రస్తావన

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించేందుకు ముందుగా ప్రాధాన్యంగల అంశాలను గుర్తించాలి. ఆ భౌగోళిక ప్రాంతంలో ఈ సమస్య నివారణకు అనుసరిస్తున్న వ్యూహాల గురించి తెలిసి వుండాలి. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్‌లో రూపొందించిన, అమలవుతున్న వివిధ వ్యూహాలకు గురించిన పరిజ్ఞానాన్ని అందిస్తుంది. రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో వాటి ప్రయోజనం పై అవసరమైన అవగాహనను పెంచుతుంది.

**పద్ధతి:** ఈ సమావేశం పరస్పరాభిప్రాయాలు మార్చుకునే పద్ధతిలో, సామూహిక కృషిగా లేదా చర్చాగోష్ఠి పద్ధతిలో కొనసాగుతుంది.

**ఫలితం** అమలులో వున్న వ్యూహాలను, వాటి సమర్ధతను విశ్లేషణాత్మకంగా అంచనా వేసే సామర్థ్యం.

**సమర్ధతలు**

- ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ వ్యూహాల వ్యవస్థ / పట్ల పూర్తి అవగాహన ఏర్పడుతుంది. బాలకార్మికత నిర్మూలన, నిరోధానికి సంబంధించి అమలు తీరు పరిస్థితి అర్థమవుతుంది.
- వివిధ వ్యూహాల ప్రభావాన్ని విశ్లేషణాత్మకంగా అంచనావేసే శక్తి వస్తుంది.

## విజయవంతమైన ఎం.వి.ఫౌండేషన్ వ్యూహాలు, ఆంధ్రప్రదేశ్

మామిడిపూడి లోని వెంకటరంగయ్య ఫౌండేషన్ [ఎం.వి.ఫౌండేషన్] దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో వుంది. ఈ సంస్థ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, నిరక్షరాస్యత అనే జంట సమస్యలను బలమైన రీతిలో ఎదుర్కొనేందుకు అనువైన పద్ధతిని అభివృద్ధి చేసింది. ఈ సంస్థ 1991 నుంచి తన కార్యకలాపాలను ప్రారంభించి వెట్టి నుంచి 30మంది పిల్లల్ని విముక్తం చేసింది. ఈ చిన్న విజయంతో ప్రారంభమై క్రమంగా విస్తృతమైన వ్యూహాల రూపకల్పనతో ఎంతగానో ఎదిగింది. తమ కార్యకలాపాలను 500 గ్రామాలకు విస్తరించింది. అందులో 400 గ్రామల్లో 5-11 సంవత్సరాల వయస్సున్న పిల్లలు ప్రతి ఒక్కరు పాఠశాలకు పోతున్నారు. ఎమ్.వి.ఫౌండేషన్ లో 8000మంది యువవాలంటీర్లు 1600మంది విద్యాకార్యకర్తలు, 1500 మంది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, 500 మహిళా బృందాలు, లెక్కలేనంతమంది ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యా కమిటి సభ్యులు చురుకుగా సంస్థ కార్యకలాపాలలో పాల్గొంటున్నారు. దాదాపు 1,50,000 మంది పిల్లలు పాఠశాలల్లో నమోదు చేసుకొని నిలిచివున్నారు. 4000 మందికి పైగా వెట్టినుంచి విముక్తులయ్యారు. ప్రస్తుతం 168 గ్రామాల్లో బాలకార్మికులు కనిపించరు.

### విధి, విధానాలు

ఎం.వి.ఫౌండేషన్ బాలకార్మికులు, విద్యకు సంబంధించినన అంశాలపై ఎదురయ్యే సవాళ్ళను ఎప్పటికప్పుడు స్వీకరిస్తూనే వుంటుంది. బాలకార్మికులు కావడానికి ప్రధానంగా పేదరికం కారణమనే అంశాన్ని ఖండిస్తోంది. ఏదో ఒక దశలో యధాపూర్వస్థితిని సవాలుచేసి మరోదశలో ప్రతి బిడ్డా పాఠశాలలో వుండాలనే అంశం పై ఏకాభిప్రాయాన్ని సాధించాలి. అంతేకాక బాలకార్మిక విధానం కొనసాగడం పై ఆగ్రహం పెల్లుబకాలి. ఈ తాత్విక చింతన ప్రాతిపదికన సంస్థ పనితీరుకు ఈ కింది ప్రాథమిక సూత్రాలు మార్గదర్శకంగా నిలిచాయి.

- ఏ బిడ్డయినా సాధారణ, పూర్తిస్థాయి పగటి పాఠశాలకు హాజరుకావాలి.
- బడికి పోని ప్రతిబిడ్డ బాలకార్మికునిగా గుర్తించాలి.
- ఏ పనైనా /శ్రమైనా పిల్లల సమగ్రాభివృద్ధికి, సర్వతో ముఖాభివృద్ధికి హానికరమైంది.
- బాలకార్మికులను సంపూర్ణంగా నిషేధించాలి.
- బాలకార్మికుల కొనసాగింపును సమర్పించే ఏ వాదననైనా ఖండించాలి.

ఈ లక్ష్యాల సాధనకు ఒకదానికొకటి అనుసంధానమైన వ్యూహాలను అభివృద్ధి పరిచారు. ఈ కార్యక్రమం పేదవారిలో ఒక అవగాహన చదువుపట్ల ఆసక్తిని రేకెత్తించడంతో ప్రారంభమవుతుంది. ఈ కోర్కె కేవలం పేద పిల్లల తల్లిదండ్రులకు మాత్రమే పరిమితం కాదు. వివిధ వర్గాలైన ఉపాధ్యాయులు, పిల్లల యజమానులు, యువజన బృందాలు, మహిళా బృందాలు, ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా రాష్ట్రస్థాయి ప్రభుత్వ అధికారులు ఈపరిధిలోకి వస్తారు. ఎం.వి.ఫౌండేషన్‌కు ప్రత్యమ్నాయ పాఠశాల విధానాన్ని ఏర్పాటు చేయడంపట్ల నమ్మకం లేదు. ప్రస్తుతమున్న ప్రభుత్వ పాఠశాల విద్యా విధానాన్ని మరింత బలోపేతంగా రూపుదింపొందుకు వీలుగా పని చేస్తోంది.

పిల్లలను కార్మికుల నుంచి విద్యార్థులుగా మార్చేందుకు ఎం.వి.ఫౌండేషన్ ఎంచుకున్న ప్రధాన వ్యూహం బ్రిడ్జి క్యాంపులు. ఇవి నివాసిత శిబిరాలు. ఒక్కడ చేరిన పిల్లలు పాఠశాల ముఖం చూడనివారు. వారి వయస్సుకు తగిన తరగతిలో సాధారణ పాఠశాలలో చేరేందుకు వీలుగా ఇక్కడ తయారుచేస్తారు. మొట్టమొదటి గా ఈ పిల్లలకు వారి సొంతానికి ఒక చోటువుంటుంది. సమయంపై ఎటువంటి ఆంక్షలు లేకుండా చదువుకోవడానికి వీలైనంత అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియ చివరకు వచ్చేసరికి ఈ బాలకార్మికులు పాఠశాల విద్యావిధానంలో అర్థవంతమైన సరిపడే రీతిలో ఇమిడిపోయేందుకు సిద్ధమవుతారు. బాలికలను చేర్చేందుకు, నిలిపేందుకు ప్రత్యేక కృషి అవసరం. చేరడానికి కష్టమైన వర్గానికి కూడా పరిష్కారాలు కనుగొంటున్న దశలో సమాజిక జోక్యాన్ని పెంచాలి.

ఒకసారి పిల్లలు నమోదైన పిదప వారిని ఆ పాఠశాలల్లో నిలిపి వుంచడం చాలా కష్టమైనపని. ఎం.వి.ఫౌండేషన్ ఈ కష్టాన్ని అధిగమించడానికి పాఠశాలకు పోయే పిల్లలకు అన్ని వైపుల నుంచి చుట్టుముట్టే సమస్యలను గుర్తించి, వారు మధ్యలో నిలిచిపోకుండా ఆపేందుకు వ్యూహాల శ్రేణిని రూపొందించింది. పిల్లలు శాస్త్రంలో శిక్షణ పొంది సమీకరణ, చైతన్యపరిచే పద్ధతులు తెలిసిన అదనపు ఉపాధ్యాయులను ఫౌండేషన్ కృషి ఫలితంగా నమోదైన విద్యార్థుల తాకిడి తట్టుకునేందుకు వీలుగా పాఠశాలలకు పంపుతారు. మొత్తం గ్రామప్రజల్లో ఈ పాఠశాల మనది అనే భావనను కలిగించడానికి తగినంత దృష్టివుంచుతారు. వీరంతా చేరి సమిష్టిగా పాఠశాల అవసరాలను గుర్తించి, అందుకు అవసరమైన నిబంధనలను సమీకరించి అదనపు ఉపాధ్యాయుని వేతనం చెల్లించి, బోధనాంశాలు, పాఠశాల మరమ్మతులను చేపట్టడాన్ని ప్రోత్సహించాలి.

## మార్పుకోసం ప్రజాఉద్యమం:

భారతదేశంలో బాలకార్మికుల పరిస్థితి, నిరక్షరాస్యతలను పరిశీలించి చూస్తే రంగారెడ్డి జిల్లా, ఎం.వి.ఫౌండేషన్ చేస్తున్న కృషి సముద్రంలో నీటి బొట్టే అయినా ఎంతో విలువైంది. కొద్దికాలంలోనే ఈపథకం 500 గ్రామాల్లో వేళ్ళూనుకుని క్రమంగా విస్తరిస్తోంది. ప్రజలనుంచి స్పందన కూడా ఎక్కువగానే వుంది. ఒక గ్రామం తరువాత మరో గ్రామం 'బాలకార్మికులులేని' గ్రామంగా ప్రకటించుకుంటోంది.' బడిలో నూటికి నూరుశాతం నమోదు దిశగా పయనిస్తున్నాయి. ఫౌండేషన్ "పిల్లలు పనిప్రదేశాల్లో కాదు. పాఠశాల్లో వుండాలనే భావన" పట్ల ఏకాభిప్రాయం కలిగించగలిగింది. ఎం.వి.ఫౌండేషన్ విజయానికి చాలావరకు కార్యక్రమ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యమే కారణం. ప్రతి గ్రామంలో స్థానిక స్వచ్ఛంద కార్యకర్తలు ఈ పథకం తమదనే భావనను పెంచుకొని పనిచేస్తున్నారు. కార్యకర్తల్లో నెలకొని వున్న బలమైన అభిప్రాయాల ఫలితంగా ఎం.వి.ఫౌండేషన్ విజయవంతంగా తమ సందేశాన్ని విద్యారంగంలోని అధికారులకు, రాజకీయ నాయకులకు చేరవేయగలుగుతోంది. ఫలితంగా ప్రభుత్వ విధానాల్లో పథకాల్లో చెప్పుకోదగిన మార్పులు కన్పిస్తున్నాయి. ఈ మార్పులు కంటికి కనిపించేవే . స్థానిక విద్యాధికారులు బాలకార్మికుడు, అతని కుటుంబంతో స్వయంగా కలుసుకుని మాట్లాడితే రాష్ట్ర వ్యాప్త విధానాల స్థాయిలో కూడా మార్పువస్తుంది.

రంగారెడ్డి జిల్లాలో ప్రారంభమైన ఈ పథకం ఇతరప్రాంతాలకు విస్తరిస్తోంది. ఎం.వి.ఫౌండేషన్ తమ కార్యక్రమ వ్యూహాలను అనుసరించడంలో దేశవ్యాప్తంగా వున్న ప్రభుత్వేతర సంస్థలకు శిక్షణ, తోడ్పాటు చురుగ్గా అందిస్తోంది. అది తమ ప్రాంతంలో మార్పుతీసుకురావాలని ప్రయత్నించే వ్యక్తులకు అట్టడుగుస్థాయి ఇతర స్వచ్ఛంద ప్రయత్నాలకు సహకారం అందిస్తోంది.

బాలకార్మికసమస్యకు వ్యతిరేకంగానూ సార్వజనీన విద్యకు అనుకూలంగాను స్థానికంగా జరిగే ప్రయత్నాలతో అనుసంధానం చేసిన ఉద్యమం ఎంతో శక్తివంతమైన ప్రభావం కలిగిస్తుంది. ప్రస్తుతం అనేక సంస్థలు సమర్థంగా ప్రస్తుత విద్యావసరాలకోసం సమీకరణలు, ప్రచారాలు చేస్తున్నప్పటికీ కొందరు మాత్రమే ఒక పథకంగా బాలకార్మికుల, వారి విద్య గురించిన విధానాన్ని ప్రభావితం చేస్తున్నారు.

## 10.2 సమర్ధమైన శిక్షణ పథకానికి రూపకల్పన

శిక్షణనిచ్చేవారిగా తయారయ్యేందుకు అవసరమైన సమాచారం, నైపుణ్యం పొంది తరువాత ఆ పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని శిక్షణరూప కల్పన చేసేందుకు వినియోగించాలి. కనుక ఈ సమావేశంలో శిక్షణ రూపకల్పనకు అవసరమైన అభ్యాసం చేయిస్తారు.

**పద్ధతి:**

- ప్రయోగాత్మక అధ్యయనం
- ఈ సమావేశంలో శిక్షణనిచ్చేవారి పాత్ర శిక్షణ రూపకల్పనలో శిక్షణతో పాల్గొనేవారు ఎక్కడ ఆగితే అక్కడ వారికి తగిన సహాయం అందించాలి.
- శిక్షణనిచ్చే వ్యక్తి శిక్షణలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమ రూపకల్పన ఏవిధంగా అడుగడుగునా సాగాలో చెప్పమంటాడు.
- శిక్షణ రూపకల్పనలో వివిధ లక్ష్యాలను అవగాహన చేసుకునేందుకు చిన్న బృందాలుగా ఏర్పడి చర్చించుకోవాలి. ఈ కార్యక్రమానికి శిక్షణనిచ్చేవ్యక్తి 45 నిముషాలు సమయం ఇస్తాడు.
- చిన్న బృందంలో శిక్షణ రూపకల్పనకు చర్చించిన వివిధ అంశాల గురించి ప్రతి బృందం నుంచి ఒక్కో ప్రతినిధి తాము చర్చించిన అంశాలను వివరిస్తారు.
- సమర్ధమైన శిక్షణ రూపకల్పనను అన్ని అంశాలలో వుండేట్లు చూడడానికి వారు సమగ్రమైన అవగాహన పొందేందుకు శిక్షణనిచ్చేవారు బృందాలు నిర్వహించే చర్చల్లో పాల్గొని సహకరిస్తాడు.

**ఫలితం**

శిక్షణ రూపకల్పనలో సమర్ధత, ఆత్మవిశ్వాసం

**సమర్ధత**

విభిన్న శిక్షణ పద్ధతులు, రూపకల్పనలో నైపుణ్యం, పరిజ్ఞానం పెరుగుతుంది. ఏ పరిస్థితిలోనైనా శిక్షణ రూపకల్పనకు తమ పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని వినియోగిస్తారు.

## శిక్షణ రూపకల్పనలో సోపానాలు

(ఎ) **శిక్షణ అవసరాన్ని సేకరించడం/నిర్ధారించడం**

శిక్షణావసరాలను నిర్ధారించటం స్వతంత్రమైన కార్యక్రమం అయినప్పటికీ ఆ అవసరాలు శిక్షణ కార్యక్రమం రూపకల్పనకు ముందు వాస్తవికతకు చేరువగా వుండేట్టు గుర్తించాలని ఈ మాటలు అనడం జరిగింది. అవసరాలను గుర్తించడానికి వివిధ రకాల పద్ధతులున్నాయి. సరైన దాన్ని ఎంపిక చేసుకునుందుకు ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.

- ఖర్చు
- కోరుకుంటున్న నిర్దుష్టత
- అందుబాటులో వున్న సమయం
- నైపుణ్యం అందుబాటులో వుండాలి.

అవసరాలను గుర్తించటంవలన శిక్షణకు హాజరైన వారి ఉత్పాదకత స్థాయి నైపుణ్యం, పరిజ్ఞానాన్ని సమర్థతలు (ధోరణిలు, విశిష్ఠత తదితరాలు) అత్యంత ఉపయుక్తమైన పద్ధతిలో సామర్థ్యం వీలవుతుంది. సామర్థ్యాల్లోని తేడాలను నిర్ధారించుకునేందుకు వీలవుతుంది. ఒకవేళ అప్పటికే అవసరాలు గుర్తిస్తే, శిక్షణ రూపకల్పనకు వెళ్ళుబోయేముందు ఆజాబితాను సేకరించాలి.

(బి) **పటిష్ఠపరచడం/సారూప్యతగల వాటిని వేరు చేయడం:** శిక్షణ, అవసరాలు, అభివృద్ధి పరిచేందుకు వున్న అపారమైన సమాచారం నుంచి కొంత ప్రాధాన్యత పటిష్ఠపరుచుకోవడం అవసరం. ఇది శిక్షణనిచ్చేవారికి, శిక్షణ పొందేవారితో కలిసి సంయుక్తంగా కాని చేయాలి. శిక్షణలోని వివిధ విభాగాలు, అభివృద్ధి అవసరాలు శిక్షణ రూపకల్పన అమలుకు తోడ్పడే విధంగా రూపొందించాలి.

* పార్థసారధి, మహా వీర్ జైన్ అభివృద్ధి పరచింది.

సి) **స్థూల రూపకల్పన సిద్ధంచేయడం**

ఈ దశలో విస్తృత ప్రాతిపదికన శిక్షణ వివరాలు మున్ముందు దశలలో ప్రణాళిక రచనకోసం స్థూలంగా నిర్ణయించాలి.

- విస్తృత అధ్యయనాంశాలు (అంటే శిక్షణ పొందడం వల్ల ఎటువంటి మార్పులను ఊహిస్తున్నామో?)
- లక్షిత అభ్యర్థులు
- విస్తృత ప్రాతిపదికన విషయాలు గుర్తించడం
- శిక్షణ కాలం అంచనా
- సమయం, స్థలం నివాసిత / నివాసేతర
- అవసరమైన బడ్జెట్/ అందుబాటులోని బడ్జెట్
- శిక్షణ దుర్వినియోగం చేసేందుకు గల ఏవైనా అవకాశాలు.

డి) **శిక్షణ లక్ష్యాలను నిర్వచించడం**

శిక్షణ ఇచ్చే పథకాల లక్ష్యాలు రెండు భాగాలుగా నిర్వచించవచ్చు.

**ప్రవర్తన [తుది] కు సంబంధించిన లక్ష్యాలు**

ప్రవర్తన లక్ష్యం పాల్గొనేవారు (శిక్షణ పొందేవారు) శిక్షణ పూర్తిచేసుకునే నాటికి ఏం చేయగలరనే అంశాన్ని గుర్తించాలి. ఈ లక్ష్యం చేయడం అనే క్రియతో ప్రారంభమవుతుంది. (అవి చెప్పడం నియమించడం, లెక్కించడం, గుర్తించడం, నెలకొల్పడం, పోటీపడడం, నిరోధించడం, పరిష్కరించడం, ప్రారంభించడం, మార్చడం తదితరాలు) కొన్ని సందర్భాలలో 'తెలుసుకోవడం' అనే క్రియను ఉపయోగించినప్పటికీ అది బలహీనమైన లక్ష్యంగానే పరిగణించటమౌతుంది.

ప్రవర్తనా లక్ష్యాలు, 'ఫలితాలను' పరిశీలించేందుకు' వీలైన పద్ధతిలో నిర్వచించాలి. ప్రవర్తనా లక్ష్యాలను మరింత స్పష్టంగా రూపొందించేందుకు ప్రమాణాల ప్రాతిపదికన అమోదయోగ్యమైన పరిస్థితులను వివరించాలి.

ప్రవర్తనా లక్ష్యాలను లిఖిత పూర్వకంగా నమోదుచేసేందుకు వరుసగా ఈ అంశాలను పాటించాలని సూచించారు. (డి.ఎఫ్.మి చలాక్, ఇ.జి.యాగర్‌లు చేసిన కృషి ప్రాతిపదికన)

I) శిక్షణ పూర్తయిన పిదప ఏ లక్ష్యం/పని చేయబోతున్నదీ రాయాలి [ప్రధానమైన కార్య కలాపం మాత్రమే]

II) ప్రవర్తనా లక్ష్యాలకు వర్తించేందుకు అనువుగా పరిమాణ ప్రమాణాలను లేదా ప్రాధాన్యతను చేర్చాలి.

III) ప్రవర్తనా లక్ష్యాలకు వర్తించేందుకు అనువుగా నాణ్యత ప్రాధాన్యాన్ని చేర్చాలి.

IV) పరిసరాలను (అంటే పరిస్థితులు, అడ్డంకులు,సౌకర్యాలు తదితరాలు) పురస్కరించుకుని పాల్గొనేవారు (శిక్షణపొందేవారు లక్ష్యాలు/ కార్యకలాపాలను నిర్వర్తించవలసి వుంటుందో ఆ అంశాన్ని చేర్చాలి.

## అధ్యయన లక్ష్యాలు

శిక్షణ కార్యక్రమాన్ని అభివృద్ధి పరచడంలో , రూపకల్పన చేయడంలో, అవగాహన చేసుకోవడంలో శిక్షణనిచ్చేవారు మరొకొన్ని ముఖ్యమైన అంశాలను ఉపలక్ష్యాలుగా గుర్తించాలి. వీటిని అధ్యయన లేదా మధ్యంతర లక్ష్యాలంటారు.

శిక్షణ కార్యక్రమాలలో అధ్యయన లక్ష్యాలను స్పష్టంచేసుకునేందుకు, ఈ తుది లక్ష్యాన్ని చేపట్టబోయే ముందు శిక్షణ పొందే వ్యక్తి (పాల్గొనేవారు) ఏమి తెలియడం అవసరం అనేది సమాధానం ఇవ్వవలసిన ప్రధానమైన ప్రశ్న.

ఇ) ప్రధానమైన ప్రశ్న

శిక్షణ లక్ష్యాన్ని 'పరిజ్ఞానం' 'నైపుణ్యం' 'సామర్థ్యం' అనే విభాగాలుగా గుర్తించివేరు చేసి చూడాలి. ఈ ప్రవర్తనా అధ్యయన లక్ష్యాలను వేరుచేసి , గుర్తించి పరిజ్ఞానం, నైపుణ్యం సామర్థ్యం అనే అంశాలను తగిన అభ్యర్థులను అవసరమైన రీతిలో గుర్తించి సరిపడే శిక్షణ పద్ధతులను పాటించేట్లు చూడాలి. లిన్‌టన్, పరీక్‌లు వివరించిన ఆరు శిక్షణ విధానాలు శిక్షణలో విభిన్న లక్ష్యాలను గుర్తించి వేరు చేసేందుకు ఎంతగానో తోడ్పడుతాయి. ఈ పద్ధతిలో 'విషయం', 'ప్రక్రియ' అనే రెండు అంశాలు ఒకే కోణానికి భిన్న పార్శ్వాలు. 'ధోరణి' 'ఆచరణ' మరోకోణానికి భిన్న పార్శ్వాలు. విషయం ప్రత్యేక లక్ష్యాల అధ్యయనానికి సూచిక లేదా పరిజ్ఞానం పొందడం. 'ప్రక్రియ' అంటే వ్యక్తులు, యంత్రాలు, సామగ్రి, తదితరులు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవడం. సారంగ్రహించటమే అధ్యయన లక్ష్యం. చేస్తున్న పనిని మెరుగుపరచటం కోసం లేదా ఒక కార్యాన్ని నెరవేర్చటానికి ఈ పనితీరును సూచిస్తుంది. చేసే అధ్యయనాన్ని అభ్యాసం అంటారు.

| కోణం (1) | కోణం (2) | రెండుకోణాలలో అంతర్గతంగా వున్న దిశలు |
|---|---|---|
| విషయం | భావం | విద్యాపరంగా సిద్ధాంతపరంగా , భావనాపరంగా |
| విషయం | ఆచరణ | కార్యకలాపం, నైపుణ్యాల ఆచరణ |
| ప్రక్రియ | భావం | ప్రయోగశాల, అధ్యయనంనేర్చుకునే ప్రక్రియ |
| ప్రక్రియ | ఆచరణ | వ్యక్తిగత అభివృద్ధి, సంస్థ అభివృద్ధి |

# ఇతివృత్తం - 11

అభ్యసన క్రోడీకరణ

11.1 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన

11.2 అభ్యసన క్రోడీకరణ

11.3 పునర్భరణ సమావేశం

11.4 బాలకార్మిక వ్యవస్థ నిరోధించటానికి, నిర్మూలించటానికి మీరు ఏమి చేయగలరు?

## 11.1 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన

వ్యక్తి ఒక పనిచేసేముందు దానికి సంబంధించిన పూర్తి ప్రణాళికను తన మనసులో ఊహిస్తాడు. లక్ష్య సాధన దిశలో గల అన్ని సోపానాలు ఉండేట్లు వానిని వరుస క్రమంలో చేరేట్లు ఊహించటం జరుగును. వివిధ సోనానాల మధ్య సంబంధరాహిత్యం లేకుండా జాగ్రత్త పడుతూ ఒక సోపానం తర్వాత సోపానానికి దారి తీసేట్లు చూస్తారు. ప్రతి సోపానము యొక్క ఫలితం అతిమ లక్ష్యాని కనుగుణంగా ప్రణాళికకు వనరుల కేటాయింపులు జరుపుతారు. కాలము ఇతర వనరులు సాధ్యమైనంత తక్కువ ఖర్చు అయ్యేలా వివిధ కార్యకలాపాలను ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం ఉండేలా కలుపుతారు. దాని ప్రకారం ఈ సమావేశలక్ష్యము. శిక్షకునికి ప్రభావంతమైన కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు కావలసిన నైపుణ్యమును అందించుట.

**పద్ధతి:**

- శిక్షకుడు శిక్షణకు వచ్చిన ప్రతి వ్యక్తిని ఈక్రింద విషయాలలో తయారయిఉండాలని చెప్పాలి.
  - ఈ శిక్షణా కార్యక్రమంలో నేర్చుకొన్న విషయాల ఆధారంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించటం
  - తర్వాత 6నెలల కాలంలో నిర్వహింపబోయే శిక్షణా కార్యక్రమ కార్యచరణ ప్రణాళిక
- శిక్షితులు తయారుచేసిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించవలసినదిగా శిక్షకుడు ఆహ్వానించాలి.
- సమర్పిత కార్యాచరణ ప్రణాళిలో కాలము, మానవ ఇతర వనరుల ఆధారంగా తయారుచేసిన లక్ష్యాల యొక్క సాధ్యాసాధ్యాల ఆధారంగా ఆ కార్యాచరణ ప్రణాళిక పై శిక్షకునితో పాటు శిక్షణకు వచ్చిన ఇతర వ్యక్తులు కూడా పునర్భరణం (ఫీడ్ బాక్) ఇవ్వాలి.
- కార్యాచరణప్రణాళికలో అందుబాటులోనున్న వనరులను తగిన విధంగా ఉపయోగించారా అనే దానిపై వ్యాఖ్యానాలు చేయవచ్చు.

## ఫలితం

- కార్యాచరణకోసం నిబద్ధత
- దేనినైనా ఒక పద్ధతి ప్రకారం చేయటం అనే అవసరాన్ని తెలుసుకోవటం

## సమర్థతలు

- పద్ధతి ప్రకారం ఆలోచించగల సామర్థ్యం
- ఆలోచనలను ప్రణాళికలుగా రూపొందించే సమార్థ్యం
- ఆలోచనలను కార్యాచరణలోకి మార్చే సామర్థ్యం

## 11.2 అభ్యాసన క్రోడీకరణ

శిక్షణను లాంఛనప్రాయంగా నిర్వహింపబోయే ముందు శిక్షణకు వచ్చువారు మొత్తం అభ్యసన ప్రక్రియను గూర్చి సమగ్రంగా తెలుసుకొని ఉండాలి. అందువల్ల ఈ సమావేశం అభస్యసన క్రోడీకరణ పై దృష్టి సారించింది.

**పద్ధతి:**

- వ్య క్తిగత, సామూహిక అభ్యసనాన్ని (తిరిగి గుర్తు) చేసుకోవటం
- మొత్తం కార్యక్రమం నుంచీ నేర్చుకున్న అభ్యసనను మననం చేసుకొని రాయవలసినదిగా శిక్షకుడు శిక్షణ పొందినవారిని అడగవలెను.
- మూడు చిన్న సమూహాలుగా ఏర్పడి అభ్యసనపై వారు రాసిన అంశాలను పరస్పరం మార్చుకోవాలి.

**ఫలితం**

అభ్యసన అంతర్గతీకరణ

**సమర్థత**

అభ్యసనను మననం చేసుకోనుటకు కావలసిన పరిస్థితులను నెలకొల్పే సామర్థ్యం

## 11.3 పునర్భరణ

శిక్షణకార్యక్రమంలో పునర్భరణను తీసుకోవటం అనేది ప్రతి క్రిందివానికి సంబంధించి ఉండాలి.

- శిక్షణ యొక్క సంబద్ధత
- శిక్షణ నమూనా యొక్క ప్రభావశీలత
- శిక్షణలో పొందుపరచిన విషయాల సంబద్ధత
- శిక్షణాంశాలు తగినట్లుగా ఉన్నవా?
- శిక్షకుల, వనరుల సమీకరణవేత్త (రీసోర్స్‌పర్సన్) ల సామర్థ్యం పనితీరు
- శిక్షణ సదుపాయాలు తగినట్లుగా ఉన్నవా
- శిక్షణా కార్యక్రమానికి సంబంధించి భోజన, వసతి సదుపాయాలు ఇతర ఏర్పాట్లు
- మెరుగుదలకు సూచనలు

**పద్ధతి:**

పునర్భరణ ఈ క్రింది విధానం ద్వారా పొందవచ్చు.

- ముందుగా రూపొందించబడని చర్చలు-
- శిక్షకుణకు వచ్చిన వ్యక్తులు తమ పునర్భరణను లాంచన ప్రాయంకాని విధంగా పంచుకొనేలా ప్రోత్సహించటం
- పద్ధతి ప్రకారం పొందుపరచిన పునర్భరణ ప్రశ్నావళిని రూపొందించటం

**ఫలితం:**

బాలకార్మిక సమస్య అంశంలో శిక్షణ నిర్వహణలో సదుపాయకులుగా శిక్షకులలో నమ్మకాన్ని తిరిగి పెంపొందిస్తుంది.

**సమర్థత:**

శిక్షణకు వచ్చినవారి నుంచి యదార్థమైన, నిష్కపటమైన పునర్భరణను పొందటం ద్వారా వ్యక్తిగత వఅభివృద్దేగాక సదుపాయకునిగా అభివృద్ధిచెందే సామర్థ్యం

## 11.4 బాలకార్మికసమస్యను నిరోధించడానికి, నిర్మూలించడానికి మీరు ఏమిచేయగలరు

బాలకార్మిక సమస్య నిరోధించడానికి,నిర్మూలించడానికి చేయగలిగినది ఎంతో వుంది. అందుకు ఎన్నో మార్గాలున్నాయి. వాటిలో కొన్ని

**వ్యక్తి స్థాయిలో/ఒకవ్యక్తిగా**

- ఇంట్లో పిల్లలను పనిలో పెట్టుకోకపోడం. పెద్దవారినే ఇళ్లలో పనికి పెట్టుకొమ్మని ఇతరులను ప్రోత్సహించడం
- మీ సహోద్యోగులకు లేక తోటి పనివారికి పిల్లలను పనిలో పెట్టుకోవద్దని నచ్చచెప్పడం
- పిల్లలను పనిలో పెట్టుకోకుండా యజమానులకు నచ్చచెప్పడం
- సహోద్యోగులను, లేదా తోటి పనివారి కుటుంబాలను వారు తమ పిల్లలను బడికి పంపించేందుకు ప్రోత్సహించడం
- మీరుండే ప్రాంతంలోని బడి సక్రమంగా పనిచేసేలా చూసేందుకు బడిని సందర్శిస్తూ వుండడం.
- మీరుండే ప్రాంతంలో పిల్లలను బడికి పంపని కుటుంబాల జాబితా తయారుచేసి, వారిని కూడా బడిలో చేర్చేలా చూసేందుకు ఆ జాబితాను జాతీయ బాలకార్మిక పథకాలు విద్యాశాఖ మొదలైన వారికి పంపవచ్చు.
- మీరుండే ప్రాంతానికి, గ్రామానికి సంబంధించిన విద్యా పరమైన సమస్యల గురించి చర్చించడానికి స్థానిక విద్యా సంఘాలను ఏర్పాటు చేయాలి.
- పిల్లలకోసం విద్యాభ్యాసానికి ఉపకరించే సాధన సామగ్రిని సమకూర్చేందుకు వనరులను సమీకరించాలి.
- పిల్లలను పనిలోకి పంపడం వల్ల కలిగే పరిణామాలేమిటి. అనే విషయమై చర్చను ప్రారంభించాలి.
- పని విరామ సమయంలో సహోద్యోగులు/తోటి పనివారు తమతో తాము బాల కార్మిక సమస్య గురించి చర్చించేలా చూడాలి.
- మీ ప్రాంతంలో ఎక్కడైనా బాలకార్మికుల దోపిడీ జరుగుతుంటే ఆ విషయాన్ని పత్రికల ద్వారా బహిరంగం చేయాలి.

## పని ప్రదేశాల్లో

- బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం మానుకునేలా సంస్థల యాజమాన్యాలను ఒప్పించాలి.
- ఫ్యాక్టరీల్లోని ఫలహారశాలలు, ఇతర ప్రదేశాలలో పిల్లలను ఏ పనిలో పెట్టుకోకుండా నిరోధించాలి.
- మీరు పనిచేసే సంస్థలోని కార్మిక సంఘంద్వారా కాంట్రాక్టు సబ్-కాంట్రాక్టు పనుల్లో పిల్లలను వినియోగించుకోకుండా నిరోధించాలి. అందుకు కాంట్రాక్టు ఒప్పందంలో చేపట్టిన పనులు పూర్తిచేయడంలో పిల్లలను పనిలో పెట్టుకోకపోవడమన్నది ఒక నిబంధనగా చేర్చేలా చూడాలి. యాజమాన్యాలలో బాలకార్మిక వ్యవస్థ పట్ల సానుభూతి కలిగించాలి.
- బాలకార్మికత సమస్యకు, వ్యతిరేకంగా పోస్టర్లను నినాదాలనూ, ఉపన్యాసాలను, చర్చలను, పోటీలను అనుమతించేలా యాజమాన్యాన్ని ప్రభావితం చేయాలి.
- భోజన సమయంలోనూ, టీ తాగేటప్పుడు పిల్లల గురించి వారి చదువు గురించి చర్చను లేవనెత్తి వారు తమ పిల్లలను బడికి పంపేలా ఒప్పించాలి.

## చట్టాలద్వారా

- వివిధ సంస్థలలో బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం గురించి సమాచారాన్ని (చట్టాలను) అమలు పరిచే యంత్రాంగానికి తెలియచెయ్యాలి.
- చట్టం అమలు చేయడంలో అమలు యంత్రాంగానికి తోడ్పాడాలి.
- సంబంధిత న్యాయస్థానాల్లో బాలకార్మికవ్యవస్థకు వ్యతిరేకంగా కేసులు నమోదయ్యేలా చర్యలు ఆరంభించాలి.

## ప్రభుత్వం ద్వారా

- జిల్లా బాలకార్మిక వ్యవస్థ సంఘంలో సభ్యులుగా చేరి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రక్రియలో నిర్మాణాత్మకమైన పాత్రవహించాలి.
- విద్యను ప్రాథమిక హక్కుగా చేయాలని, 14 ఏండ్లలోపు పిల్లలందరికీ ఉచితనిర్బంధ విద్య అందించాలని ఉద్యమించాలి.

- ఆవాసాలు, ఆరోగ్యసేవలు, పౌష్టికాహారం, వృత్తి విద్యలో శిక్షణ వినోద కార్యక్రమాలు విస్తృతంగా సలహాసంప్రదింపులకు చాలినన్ని వనరులకోసంఉద్యమించాలి.
- దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాల కోసం ఆదాయాన్నిచ్చే ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేదుకు ఉద్యమం చేపట్టాలి.
- వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరే ప్రయోజనాలు, బాల కార్మికుల కుటుంబాలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలి.
- ప్రజల్లో చైతన్యంకోసం ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, వాటిని మరింత అర్థవంతమైనవిగా తయారుచేయాలి.
- బాలకార్మికుల సంఖ్యను ఖచ్చితంగా నిర్ధారించుకునేందుకు ప్రభుత్వం నిర్వహించే సర్వేల్లో క్రియశీలమైన పాత్ర వహించాలి.
- బాలకార్మికుల పునరావాసానికి, మీ ప్రాంతంలో నడుపుతన్న ప్రత్యేక పాఠశాలలు సజావుగా సమర్థంగా పనిచేసేందుకు క్రియాశీలమైన పాత్ర వహించాలి.

## 11.5 ముగింపు

ముగింపు సమావేశమును లాంచనప్రాయంగానైనా, లాంఛనప్రాయం కాని విధంగానైనా జరుపవచ్చు

ముగింపు సమావేశంలో అనేక భాగాలున్నాయి అవి.

- స్వాగతవచనాలు
- కార్యక్రమ సంక్షిప్తీకరణ - శిక్షకుడు(లు)
- కార్యక్రమ సంక్షిప్తకరణ - శిక్షితులు
- ముగింపు వచనాలు
- జ్ఞాపికలు, సర్టిఫికెట్‌ల పంపిణీ
- వందన సమర్పణ

## అనుబంధ భాగాల జాబితా

i) బాలకార్మిక సమస్యపై IPEC-APSBP క్రింద రక్షణ పొందే శిక్షణనిచ్చేవారు విషయ నిపుణుల నుంచి ఆశించే ఫలితాలు

ii) సమర్ధుడైన శిక్షకుడు

iii) బాలకార్మిక సమస్య గురించి తరచూ తలెత్తే ప్రశ్నలు

iv) నిషేదించిన వృత్తులు

v) నిషేధించిన తయారీ ప్రక్రియలు

vi) రిజిష్ట్రేషన్ పత్రం నమూనా

vii) అభిప్రాయసేకరణ ప్రశ్నావళి నమూనా

viii) ప్రయాణ ఖర్చుల చెల్లింపు పత్రం నమూనా

ix) శిక్షణనిచ్చేవారి పరిశీలన మార్గదర్శిని

x) బాలకార్మిక వ్యవస్థ; ప్రపంచ అంచనాలు

xi) శిక్షణనిచ్చేవారు రాసుకునేందుకు చోటు

******

## శిక్షణనిచ్చేవారు విషయనిపుణుల నుంచి ఆశించే ఫలితాలు

**శిక్షణ ముగిసేటప్పటికి, శిక్షణనిచ్చేవారు, విషయనిపుణులు ఈ క్రింది సామర్ధ్యాలను గడించి వుండాలి.**

నియత పాఠశాలల ద్వారా బాలకార్మిక నిర్మూలనకు అమలు జరిగే కార్యక్రమంలో వివిధ అంశాలు, వాటి మధ్య సంబంధాలపై స్పష్టమైన అవగాహన

సాంఘిక చైతన్యం రావలసిన అవసరం, ఏబాలుడు/బాలిక పనిచేయరాదన్న సాంఘిక నిబంధన గురించి డిమాండ్, వత్తిడి కలిగించడం.

భాగస్వాములందరినీ చేర్చుకోవలసిన అవసరం, పిల్లలను పనిమానిపించి పాఠశాలలో చేర్పించడంలో ప్రతి ఒక్క భాగస్వామికి వున్న ప్రాముఖ్యతను గుర్తించడం.

**బాలల హక్కులకు మద్దతుగా స్థానిక సంస్థలను అభివృద్ధి పరచడం, గ్రామపంచాయితీలను ఈ విషయంలో పటిష్ట పరచడం.**

- ఏమాత్రం రాజీకి వీల్లేని సూత్రాల ఆధారంగా కార్యక్రమాన్ని అమలుచేయవలసిన అవసరం, 'బడికి వెళ్ళని పిల్లలందరూ బాలకార్మికులే' అన్న నిర్వచనం గురించి స్పష్టత సాధించడం.
- 'బాలకార్మిక వ్యవస్థ ఎందుకు? అనే చర్చలోకి దిగకుండా శిక్షణనిచ్చేవారు, విషయ నిపుణులు 'పిల్లలను పనిమానిపించి, పాఠశాలలో ఎలా చేర్పించడం అనే ప్రశ్నలు అడగాలి.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు వినియోగించగలిగే చట్టాలన్నీ శిక్షణనిచ్చేవారికీ విషయనిపుణులకు తెలిసివుండాలి. ప్రస్తుతం వున్న చట్టాల్లో పరిమితులేవో కూడా వారికి తెలియజేయాలి.
- పిల్లలకు విద్యను అందించడంతో పాటు, పాఠశాలలు నిర్వహించే విస్తారమైన పాత్ర గురించి శిక్షణనిచ్చేవారు విషయనిపుణులకు స్పష్టమైన అవగాహన వుండాలి.
- ఆంధ్రప్రదేశ్‌లో పిల్లలకు సంబంధించిన కేటాయింపులు ఖర్చులను విశ్లేషించగలిగే పరిజ్ఞానం శిక్షణనిచ్చేవారికి విషయనిపుణులకూ వుండాలి.
- ప్రభుత్వేతర సంస్థలు, ప్రభుత్వం నిర్వహించే పాత్రల గురించి స్పష్టత వుండాలి.
- తాము పొందిన శిక్షణ మాదిరిగా, తమ తమ ప్రాంతాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఒక శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించే సామర్థ్యం వారు కలిగి వుండాలి.

అనుబంధం 2

# సమర్ధుడైన శిక్షకుడు

శిక్షణనిచ్చేవారికి తన గురించి వుండే అభిప్రాయాలు

- అభ్యాసకుడు
- పట్టు, విడుపు వున్న వ్యక్తి
- ఇతరుల దృక్కోణాల పట్ల సహనం
- కుతూహలం వున్న వ్యక్తి
- నేర్పరితనం లేకపోవడం
- సమస్య లెదురయ్యే అవకాశం వున్నా ముందుకి సాగే ఉత్సాహం సృజనాత్మకత గలవ్యక్తి
- ఉత్సాహం
- సహాయకారి
- ప్రతిస్పందనను ప్రోత్సహించడం
- వివిధ స్థాయిల్లో భావ ప్రసరణ సామర్ధ్యం
- వివిధ పరిమాణాల్లో ఇతరులను నిర్మాణాత్మకంగా నడిపించడం
- ఇతరులకు అర్ధమయ్యే పద్ధతిలో వివరించగలగడం
- తాను పొరపాటు చేసినట్లు, తనకు జ్ఞానం లేదన్న విషయాన్ని అంగీకరించగలగడం
- ఇతరులు చేసే పనిలో ఆసక్తి
- ఇతరులు ఎక్కడ ప్రారంభిస్తున్నారో గుర్తించగలగడం
- అభివృద్ధి ఫలితాలు, ప్రభావాలను గుర్తించగలగడం
- కొత్త విషయాలు నేర్చుకోవాలన్న సరదా
- చొరవ చూపడం
- సాధికారత
- ఇతరులపట్ల గౌరవం
- సానుకూల అంశాలను చూడడం
- ఊహించడం కాక స్వయంగా పరీక్షించడం

- చిత్తశుద్ధితో ప్రభావితం చేయగలగడం
- ఇతరులను ఇష్టపడడం
- గుర్తింపు ఇవ్వడం
- ప్రత్యామ్నాయ వ్యూహాలు కలిగి వుండడం
- వ్యక్తుల అవసరాలను గుర్తించడం
- తమని తాము మరింత మెరుగుపరచుకునే అవకాశాలను సదాగ్రహించడం.
- తాము చేస్తున్నది ఫలితాలను ఇవ్వకపోతే, భిన్నమైన మరో దాన్ని ప్రయత్నించేందుకు ఆసక్తి
- తాము చెప్పేది ఇతరులకు అర్థమయ్యేలా చూస్తామని బాధ్యత వహించడం

**పాల్గొనేవారి గురించి శిక్షణనిచ్చే వారి అభిప్రాయాలు**

- ఆక్షణంలో తమకి అందుబాటులో వున్న అత్యుత్తమ ప్రత్యామ్నాయాన్ని ప్రతివారు ఎంచుకుంటారు.
- వారివద్ద అన్ని వనరులు వున్నాయి
- సహజంగా స్వతహాగా అభ్యసన ప్రతిభకలవారు. తమ శక్తి సామర్థ్యాలను పెంపొందిచుకోవాలనుకుంటారు
- భోదన ద్వారా కాక అనుభవం, ఉదాహరణ ద్వారా నేర్చుకుంటారు.
- నేర్చుకోవలసిన అవసరం వున్నవారు.
- సరదాగా వున్నప్పుడు మరింత నేర్చుకుంటారు
- అన్నివేళలా అభ్యసన కొనసాగుతుంటుంది.
- చొరవ తీసుకోవడం విషయంలో భద్రతాభావం కల్పిస్తే చొరవ తీసుకుంటారు.
- ఏదైనా పని చేస్తుండగా, అదే పనిని ఇంకా బాగా ఎలా చేయవచ్చునని ఆలోచించగలుగుతారు.
- నేర్చుకోవడానికి అత్యుత్తమ పద్ధతి ఏదోవారే నిర్ణయించుకోగలరు.
- ప్రతివారికీ కొన్ని ప్రత్యేక ప్రతిభలు వుంటాయి
- నేర్చుకొనేలా ప్రోత్సహించడంలో వ్యక్తిగత ప్రయోజనం పొందవలసిన అవసరం.

## పరివర్తన కారకులుగా శిక్షణాధ్యాపకులు పొందే ప్రయోజనాలు

- సవాల్‌ను, కష్టతరమయ్యే ప్రమాదాన్ని ఇష్టపడడం
- ప్రపంచంలో మార్పులు ఎదుర్కోవడానికి సిద్ధపడడం
- చాలా ఎక్కువగా నేర్చుకోవడం
- ప్రయోగాలు చేసేందుకు, కొత్త పనులు ప్రయత్నించేందుకు అనుమతి ఇవ్వడం
- పనిని మరింత ఆసక్తికరంగా ప్రయోజనకరంగా తీర్చిదిద్దడం
- ప్రతిస్పందించేందుకు మరింత విస్తృతమైన పద్ధతులను రూపొందించడం.

*****

# అనుబంధం - III

## బాలకార్మిక వ్యవస్థ గురించి తరచూ తలెత్తే ప్రశ్నలు

- బాలకార్మికులంటే ఎవరు?
- భారతదేశంలో ఎంతమంది బాలకార్మికులున్నారని అంచనా?
- ప్రపంచంలో ఎంతమంది బాలకార్మికులున్నారని అంచనా?
- బాలకార్మిక వ్యవస్థకు కారణాలేమిటి?
- తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి ఎందుకు పంపుతారు?
- యజమాని పిల్లలనే పనిలో పెట్టుకోవాలని ఎందుకు అనుకుంటాడు?
- పనిచేసే శక్తి ఉన్న పెద్దవారెవరూ లేని కుటుంబంలో పిల్లలను పనిఎలా మాన్పించగలం?
- బాలకార్మికుల వల్ల వారి కుటుంబానికి, దేశానికి ప్రయోజనం వుంటుందా? వుండదా?
- బాలకార్మికవ్యవస్థ నిర్మూలనలో న్యాయవ్యవస్థ పాత్ర ఏమిటి?
- బాలకార్మిక వ్యవస్థలను అంతం చేయడం సాధ్యమా?
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఏం చేయవచ్చు?
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో కార్మిక సంఘాలకు పాత్ర ఎందుకు కల్పించాలి?
- బాలకార్మిక వ్యవస్థ విషయంలో ప్రభుత్వం ఏం చేస్తోంది.
- బాలకార్మికులకు, వారి తల్లిదండ్రులకు ప్రయోజనం కలిగించేలా భారతప్రభుత్వం జిల్లాస్థాయిలో ఏ ఏ పథకాలను నిర్వహిస్తోంది.
- జాతీయ బాలకార్మిక విధానం ప్రధానలక్ష్యాలేమిటి?
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రక్రియలో అంతర్జాతీయ సంస్థల నుంచి ఏదన్నా మద్దతు పొందారా?
- బాలకార్మికుల విషయంలో కార్మికసంఘాల సభ్యులు ఏ చర్యలు తీసుకోవాలి.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో కార్మికసంఘాలను ఏ పాత్ర కల్పించాలి?
- జాతీయ బాలకార్మిక పథకాలు ఏమిటి?

## బాలకార్మికుడంటే ఎవరు?

పధ్నాలుగవ సంవత్సరం పూర్తి చేసుకోని వ్యక్తి ఎవరైనా అంటే 13 సంవత్సరాల 364రోజుల వయస్సు వరకూ, బాలుడు/బాలిక అని వ్యవహరిస్తారు. తీరిక, ఆటలు, చదువుకు వీలులేక పక్కదారి పట్టించే పనిలో నిమగ్నమైన పిల్లలను బాలకార్మికులు అంటారు. 14 సంవత్సరాల వయస్సు పూర్తికాకుండా, వేతనాలకు కానీ, వేతనాలు లేకుండా కానీ ఎవరి వద్దన్నా పనిచేసే పిల్లలను బాలకార్మికులంటారు.

**"పూర్తిస్థాయిలో బడికి వెళ్ళని పిల్లలందరూ బాలకార్మికులే"నని ప్రభుత్వేతర సంస్థలు అభిప్రాయం.**

## భారతదేశంలో ఎంతమంది బాలకార్మికులున్నారని అంచనా?

1991 జనాభా లెక్కల ప్రకారం, మనదేశంలోని బాలకార్మికుల సంఖ్య 1.13కోట్ల దరిదాపుగా వున్నది. ప్రభుత్వేతర సంస్థల అంచనా ప్రకారం, బాలకార్మికులు 5కోట్ల నుంచి 14కోట్లవరకు వున్నారు.

## ప్రపంచంలో బాలకార్మికులు ఎంతమంది వున్నారని అంచనా?

ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 5-14 మధ్య వయస్కులైన బాలకార్మికులు 27 కోట్లున్నారు. వీరిలో 61శాతం ఆసియాలోను, మిగిలినవారు ఆఫ్రికా దేశాల్లోను ఉన్నారు బాలకార్మికుల సమస్య అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే అసాధారణ విషయంగావుందనడానికి వీలులేదు. అభివృద్ధిచెందిన అమెరికావంటి దేశాలలో కూడా ఈ సమస్య ఉన్నది. ఇది ప్రపంచంలో సామాన్యమైన విషయమే అభివృద్ధి చెందుతున్న ఎన్నో దేశాలతో పోలిస్తే మనదేశంలో మొత్తం కార్మికులలో బాలకార్మికుల నిష్పత్తి, ఎంతో తక్కువగానే వున్నది. (10-14 మధ్య సంవత్సరాలు గల బాలల్లో ఆర్థికంగా చైతన్యంగా వున్న వారి శాతాల అంచనా - 1995)

## బాలకార్మికవ్యవస్థ కారణాలేమిటి?

మనదేశంలో కుటుంబంలోని సంప్రదాయమైన వ్యాపారం లేక నైపుణ్యాన్ని తమ పిల్లలకు, బాల్యంలోనే నేర్పించటమనేది ఆచారంగా వస్తున్న అలవాటు. ఆదిమానవ యుగంలో, మనిషి అడవుల్లో వేటాడుతూ తిరిగేటప్పుడు, తన పిల్లలకు వెంటబెట్టుకుని పోయేవాడు. గురుకులాల్లో పిల్లలు చదువుతోబాటు, వ్యయం పోషకత్వం సాధించడం. ఎట్లాగో కూడా నేర్చుకునేవారు. చిన్న చితకపనులు చేస్తూ ఆశ్రమాన్ని శుభ్రంచేయడం, నీరు తీసుకొనిరావడం, గురువుగారికి సేవలు చేసేవారు. వ్యవసాయంలో కూడా పిల్లలు తమ తల్లితండ్రులకు ఆసరాగా పనిచేసేవారు. అయితే ఆకాలంలో ఈ విధంగా పనిచేస్తున్న పిల్లలను, బాలకార్మికులుగా పరిగణించేవారుకాదు. వాడు చేస్తున్న పనికూడా ప్రత్యక్షానుభవ పూర్వకమైన విద్యగా భావించేవాడు. పారిశ్రామిక విప్లవంతో బాటుగా తత్కారణంగా పిల్లలను చౌక కూలీలుగా పెట్టి పెద్దవారైన కార్మికులతోబాటుగా నియమించే పద్ధతి వచ్చింది. క్రమేపి, బాలకార్మిక నియామకం అనేది సామాన్యమైపోయింది. కొన్ని కొన్ని వ్యాపకాలలో పనియావత్తూ పిల్లలే చేస్తుంటారు.

## ప్రస్తుత కాలంలో, బాలకార్మిక వ్యవస్థ ప్రధాన కారణాలేమిటి?

- కుటుంబ వృత్తి వ్యాపారాన్ని పిల్లలకు నేర్పే ఆచారం
- బాలకార్మికులున్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులు
- 14ఏళ్ళ వరకు, ఉచిత నిర్బంధ విద్య లేకపోవడం
- నిరుత్సాహకరమైన, విసుగు కల్గించే చదువు.
- బాలకార్మికులు పనిచేయడాన్ని సమాజాలు ఆమోదించడం, దాన్ని గురించి సున్నిత స్పందన లేకపోవడం
- తల్లిదండ్రుల నిరక్ష్యరాస్యత, పిల్లలకు పనిలో పెట్టడం వల్ల కఠిన దుష్ఫలితాలు వారికి తెలియకపోవడం
- వయోజనుల నిరుద్యోగస్థితి
- పెద్దవారికి కనీసం వేతనం లభించకపోవడం
- బాలాకార్మిక నిషేధ చట్టాలను ఖచ్చితంగా అమలు జరుపకపోవడం
- ఈ దురాచారాన్ని అంతంచేయాలని రాజకీయ సంకల్పం, ప్రభుత్వాధికారుల గట్టి పట్టుదల లేకపోవడం.

## తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి ఎందుకు పంపిస్తారు

- పిల్లలు పనిచేస్తే తమ ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందని, బాలకార్మికుల తల్లిదండ్రులు అనుకొంటారు.
- పెద్దవారైనాక ఎప్పటికైనా తమ పిల్లు పని చేయాలిగదా అనుకుంటారు తల్లిదండ్రులు. చిన్నతనం నుంచే పనిచేయడం ఆరంభిస్తే, తమ పిల్లలు గొప్ప నైపుణ్యం గలవారు అవుతారని అనుకుంటారు. పిల్లలను పనిలో పెట్టడం వినా మరో పద్ధతిలో వారిని నిమగ్నులను చేయడమేలా తల్లిదండ్రులు ఆలోచించలేరు.
- తమ పిల్లలు చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనమేమీ తల్లిదండ్రులకు కనబడదు. ఎందుకంటే చదువుకున్న వారు నిరుద్యోగులుగా తిరుగుతుండడం వారు చూస్తూంటారు. ఇలాంటి పరిస్థితిలో, పిల్లల్ని చదువుకోవడానికి బడికి పంపడానికి తోడుగా సంసిద్ధ ఫథి. ''పిల్లల్ని చదువుకుని ప్రోత్సహించడానికి కూడా వారికి చేతకాదు.
- తల్లిదండ్రులు పూర్తికాలానికి పనిదొరకదు. కనీస వేతనాలు కూడా వారికి దొరకవు. ఈ కారణాల వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను పనిలో పెట్టడం తప్పనిసరి.
- వారికి సరైన సలహా ఇచ్చేవాడుండడు. తమ పిల్లల భవిష్యత్తు బాగుచేసే వారుకూడా ఉండరు. తక్షణం దొరుకుతున్న చిన్నలాభం నుంచి, తమ పిల్లల భవిష్యత్తునే పణంగా పెడతాడు.

## ఒక యజమాని పిల్లలను నియమించడానికి ఎందుకు యిష్టపడతాడు?

**పెద్దవారికంటే పిల్లలనే కార్మికులుగా నియమించడానికి ఒక యజమాని ఎందుకు యిష్టపడతాడంటే:**

- వయోజన కార్మికుల కంటే అతి తక్కువ వేతనాలకు పిల్లలు పనిచేస్తారు.
- అతితక్కువ విషయంలో ఒక పనిని చురుగ్గా, వేగంగా పూర్తిచేసే గొప్ప శక్తి పిల్లలకి వుంటుంది.పెద్దవారైన కార్మికులకు ఆలక్షణాలుండవు.
- పిల్లలు ఏపనినైనా ఎంతో వేగంగా నేర్చుకుంటారు. ఈశక్తి వల్ల యజమానికి లాభం చేకూరుతుంది.

- పిల్లలకు వక్కలు నమలడం, బీడీలు కాల్చడం టీ తాగడం వంటి దురవాట్లు వుండవు. పెద్దవారికి సాధారణంగా యిటువంటి అలవాట్లుండడంవలన వారు పనిలో ఎన్నో విరామాలు తీసుకుంటూ, తమ పనిని అలక్ష్యం చేస్తారు. దీనివల్ల సమయం వృధా అవుతోంది. అది యజమాని ప్రయోజనాలకు ఎంతమాత్రం సరిపోడు.

- ఒకే విధమైన విసుగు కలిగించే పనిచేయడానికి పిల్లలు చికాకుపడరు. కానీ పెద్దలు నిరంతరాయంగా ఒక పనిని చేయడానికి విముఖంగా వుంటారు.

- బాలకార్మిక వ్యవస్థ పట్ల కార్మిక సంస్థల ఉపేక్ష ధోరణివల్ల, అపరిమితంగా తమకు పనిచేయించుకోవడానికి పిల్లలు అతి తేలికగా పోతున్నారు.

- పిల్లల్ని నియమించుకోవడం ద్వారా, యజమానులు రికార్డులు వ్రాయడం వంటి నియమాలనుండి తప్పించుకోవడమేకాక, ఎన్నో చట్టపరమైన చిక్కులనుంచి తమను తాము కాపాడుకొంటున్నారు, తమ ఉద్యోగుల పట్ల తమకున్నన్న బాధ్యతలను నెరవేర్చకుండానే తమ వ్యాపారాలు కొనసాగించుకుంటున్నారు.

- పిల్లలకు బేరమాడే శక్తిలేదు. తమ యూనియన్లు ఏర్పాటుచేసుకోడు. ప్రస్తుతమున్న కార్మిక సంఘాల వద్దకు పోయే శక్తి కూడా వారికి లేదు. ఆర్ధికంగాను ఇతర విషయాలలోను తమని దోపిడీ చేయడాన్ని పిల్లలు వ్యతిరేకించలేరు.

- పిల్లలను పనిలో పెట్టుకోవడం ద్వారా, వారి తల్లిదండ్రుల మనస్సులపై వత్తిడి తెచ్చి మంచిమాటాడే ప్రమాదమున్నది. తమ బిడ్డకు పనియిచ్చి, కుటుంబం ఆకలితో మాడి పోకుండా రక్షించిన దైవస్య రూపంగా, యజమానిని వాడు భావించుకుంటాడు.

- మానసిక పరిణతి లేకపోవడం పిల్లలు, పెద్దలు చేయడానికి అయిష్టంగా వుండే అతి ప్రమాదకరమైన పనిని కూడా ఆటపాటగా చేసి పడేస్తారు. ఆ పని చాల ప్రమాదకరమైనదని వాడు తెలిసికొనేసరికి, సమయం మించిపోతుంది.

- ఆసక్తి కలిగించలేని బోధన, దారీ తీరు లేని విద్యావిధానం, పాఠశాలలు కనీసఅవసరాలు లేకపోవడం, ఉపాధ్యాయుల్లో కర్తవ్య దీక్ష శ్రద్ధ లోపించడం వంటి వాటివల్ల పిల్లలు బడిని వదిలేసి కార్మికరంగంలో చేరిపోవడం జరుగుతున్నది.

**కుటుంబంలోని పెద్దలు అశక్తులైతే ఆ కుటుంబాలలోని పిల్లలను పనినుంచి వైదొలగించడం ఎలా?**

కుటుంబాలలో పెద్దలే లేకపోవడం గానీ వున్నవారుకూడా వికలాంగులు కావడం అశక్తులు కావడం చేతనో జీవనోపాధికై సంపాదించలేకపోతే, పిల్లలు పనిచేయకతప్పడం లేదని చాలాకాలంగా, ఒక సామాన్య అభిప్రాయం వున్నది.

ఈ మాదిరి ఆలోచన ఎంత లోతుగా పాతుకున్నదంటే, ఇంతకు మించి ఎప్పుడు ఆలోచించడానికి ప్రత్నించడు. వాస్తవ పరిస్థితి ఏమిటంటే, అతి తక్కువ సంఖ్య కుటుంబాల్లోనే, పనిచేసే శక్తిలేని పెద్దపాడులేని సందర్భం వుంటుంది. ఉజ్జాయింపు అంచనాల ప్రకారం అటువంటి కుటుంబాలు ఒక్కశాతం మాత్రమే వుండవచ్చును. ఈ ఒక్కశాతం కుటుంబాల గురించి తెగపట్టించుకుంటూ, బాలకార్మికులను పంపే మిగిలిన 99 శాతం కుటుంబాల గురించి సంఘటిత ఆలోచనకూడా లేకపోవడం ఎంతో విచిత్రం. పనిచేసే సామర్థ్యంగల పెద్దలున్నప్పటికీ, పిల్లలు పనిచేస్తుండే అత్యధిక శాతం కుటుంబాలను గురించి మనం ఆలోచించాలి.

సంపాదించే శక్తిలేని పెద్దలు లేని, అసలు పెద్దలే ఎవరూ లేని కుటుంబాల వారికి, వారికి సాయపడే ప్రత్యేక పథకాల గురించి తెలియజెప్పి వాటి ద్వారా సహాయం అందించాలి. కుటుంబంలో సంపాదించే శక్తిగల సభ్యుడు ఎవరూ లేని కుటుంబాలోని వయోవృద్ధులకు, ప్రభుత్వము ఇతర స్థానిక ప్రయత్నాల ద్వారా ఆరంభమైన పథకాల ప్రయోజనం పొందేట్లు సాయపడాలి. బాలకార్మికులకు వారి కుటుంబాలకు తగిన మార్గాలు చూపే ప్రయత్నం జరగాలి.

# నిషేధించిన వృత్తి వ్యాపకాలు

1. రైల్వేద్వారా ప్రయాణీకులు, వస్తువులు, తపాలాల రవాణా
2. రైల్వే ఆవరణలో నిప్పు, బూడిద గుంటలు శుభ్రంచేయటం, భవన నిర్మాణం పనులు చేయడం
3. ఒక ప్లాటుఫారం పై నుండి, మరొకదానికి, కదులుతున్న రైలు లోంచిగానీ, బయటకు గానీ ఫలహారాలు అయిన లేదా యితర కదలికలు, ఫలహార సరఫరా లేక రైలు స్టేషన్‌లో పనిచేయడం.
4. రైలు స్టేషనులో భవన నిర్మాణానికి సంబంధించిన పనులు, లేదా రైలు పట్టాల దగ్గరలో, లేదా మధ్యలో జరిగే అటువంటి పనులు.
5. ఓడరేవు పరిధిలోని ఓడరేవు అధారిటీలు
6. తాత్కాలిక లైసెన్స్‌లు ఉన్న దుకాణాలలో టపాకాయలు, మందుసామగ్రి అమ్మకాలకు సంబంధించినపని.
7. వధ్యశాలలు
8. మెటారువర్కు షాపు, గారేజీలు
9. ఫౌండ్రీలు
10. విషపూరితం మండే ప్రమాదం కల పదార్థాలు ప్రేలుడు పదార్థాలతో పనిచేయడం
11. చేనేత, మరమగ్గాల పరిశ్రమ
12. గనులు (భూగర్భం, సముద్ర గర్భం) కాలరీలు
13. ప్లాస్టిక్, ఫైబర్‌గ్లాస్ కర్మాగారాలు.

అనుబంధం - 5

## నిషేధిత ప్రక్రియలు

1. బీడీల తయారీ
2. తివాచీ నేత,. తివాచీల తయారీకి సంబంధించిన ఉపప్రక్రియలు
3. సిమెంట్‌ను సంచుల్లో నింపడంతో సహా సిమెంట్ ఉత్పత్తి
4. వస్త్రాలపై అద్దకం, రంగులు, నేత - సంబంధిత ఉప ప్రక్రియలు
5. అగ్గిపెట్టెలు, ప్రేలుడు పదార్థాలు, టపాసుల తయారీ
6. మైకా కోత, చీలిక
7. లక్క తయారీ
8. తోలు పరిశ్రమ
9. సబ్బుల తయారీ
10. ఉన్ని శుద్ధి చేయడం
11. భవన నిర్మాణ పరిశ్రమ
12. పలక పెన్సిళ్ళ తయారీ (ప్యాకింగ్‌తో సహా)
13. ఉత్పత్తుల తయారీ
14. సీసం, మెర్క్యురీ, మాంగనీస్, క్రోమియం, కాడ్మియం, బెంజీన్, పురుగుల మందులు, ఆస్‌బెస్టాస్, మొదలైన విషపూరితమైన లోహాలు పదార్థాలు ఉపయోగించే తయారీ ప్రక్రియలు
15. 1948 కర్మాగారాల చట్టంలో సెక్షన్ 87 క్రింద రూపొందించిన నిబంధనల్లో ప్రమాదకరమైన పనులనీ - సెక్షన్ 2 (c.b)లో హానికరమైన ప్రక్రియలనీ, నిర్వచించిన కార్యకలాపాలు.
16. 1978, ఫ్యాక్టరీల చట్టంలో సెక్షన్ 2 (కె) (iv)లో నిర్వహించిన ప్రకారం ముద్రణ పనులు
17. జీడి,జీడిపప్పు తయారీ
18. ఎలక్ట్రానిక్ పరిశ్రమల్లో సోల్డరింగ్ ప్రక్రియ
19. అగరువత్తుల తయారీ

20. మోటారు వాహనాల మరమత్తు, నిర్వహణ వెల్డింగ్, లేథ్ పని, సొట్టల తీత, రంగు పూయడంతో సహాతత్సంబంధిత ప్రక్రియలు

21. ఇటుక బట్టీలు, పై కప్పు పెంకుల తయారీ

22 పత్తి గింజలు తీయడం,

23. బట్టల సబ్బుల తయారీ

24. ఇనుము, ఇనుముకాని పదార్థాలతో నిర్మాణ కర్మాగారాలు

25. విలువైన రాళ్ళ కోత, సానపట్టడం

26. క్రోమైట్లు, మ్యాంగనీస్ ఖనిజాలతో పని

27. జనపనార వస్త్రాల ఉత్పత్తి, పీచు తయారీ

28. సున్నం బట్టీలు, సున్నం ఉత్పత్తి

29. తాళాల తయారీ

30. 'సీసం' వల్ల వచ్చే ప్రమాదానికి దోహదంచేసే, ప్రాథమిక, రెండవదశ కరిగింపు ప్రక్రియలకు సీసపు పూత పూసిన లోహాల అతుకులు, కోతల పనికి, తగరపు, ఇసుక రాయి కళాయిపూతలు, అతుకులు పెట్టే పనులకు పాలీవినిల్‌క్లోరైడు, స్ఫటిక గాజు ముక్కలను చేతితో కలపడం. సీసపు గనులలోపని, కుళాయిల పని, లోహపుతీగెల తయారీ, వైర్లు పేనడం సీసపు రంగు పూతను గరుకు కాగితంగానీ, చేత్తోగానీ గీకడం, ఎనామిల్ చేసే వర్క్‌షాపుల్లో సీసం తగలబెట్టడం, సీసపు గనులలోపని కుళాయిల పని, లోహపుతీగెల తయారీ , వైర్లు పేనడం, సీసం మూసలోపోయడం, ముద్రణాలయాల్లో అచ్చుఅక్షరాలు పోతపోయడం, టైపు సెట్టింగు నిలువ, కార్యభాగాలకు కూర్చడం, తుపాకీ గుండ్ల తయారీ, సీసపు గాజు వస్తువులలో గాలిపంపటం.

31. సిమెంటు గొట్టాల తయారీ, సిమెంటు వస్తువులు, అందుకు సంబంధించిన పనులు

32. గాజు, చేతిగాజులతో సహా గాజు వస్తువులు తయారుచేయడం, ఫ్లోరెసెంటు గొట్టాలు, బల్బులు, తదితర గాజు వస్తువులు.

33. అద్దకాల రంగులు, తత్సంబంధ సరుకు తయారీ

34. క్రిమిసంహారకాలు, తెగులు నివారణ మందుల తయారీ, వాటిని ఏ దశలోనైనా తాకడం

35. చర్మాన్ని కాల్చి హరింపచేసేటువంటి విషపూరితమైన పదార్థాలను తాకడం, ఉత్పత్తి ప్రక్రియ లోహాలను పరిశుద్ధం చేయడం. ఫోటోలపై చెక్కడమూ, ఎలక్ట్రానిక్ పరిశ్రమలో టంకపొడితో లోహాలను అతకడం.

36. కర్రబొగ్గు, బొగ్గు పొడి దిమ్మల తయారీ

37. కృత్రిమ పదార్థాలకు, రసాయనాలు, తోలు వీటికి దుష్టఫలితాలకు ఎడమిచ్చేక్రీడా వస్తువుల తయారీ

38. ఫైబరు గ్లాసు, ప్లాస్టికు, ఉత్పత్తి, ప్రక్రియ, మలుచుట

39. నూనె వూటలు పరిశుద్ధ ప్రక్రియలు

40. కాగితం తయారీ

41. కుండలు, కుమ్మరిపని పరిశ్రమలు

42. ఇత్తడి వస్తువులు ఏరూపంలోనైనా పాలిష్, మూసపోయడం, కత్తిరించడం అతుకు పెట్టడం

43. ట్రాక్టరు, గడ్డికోత, పంటకోతల నూర్పిడి యంత్రాలు ఉపయోగించే వ్యవసాయ పనులు

44. రంపపుపని

45. పట్టుపురుగుల పరిశ్రమ

46. తోలు, తోలువస్తువుల ఉత్పత్తిలో తోలు వలచడం, రంగులు పట్టించడం వంటి ప్రక్రియలు

47. రాళ్లుకొట్టడం, రాతినుసి, కంకరపని

48. టైర్ల తయారీ, మరమ్మతు,టైర్ల రిట్రెడింగ్, నల్లసీసం, శుద్ధిపరచడం.

49. పుగాకు విడదీయడం, పుగాకు ఉత్పత్తి, పుగాకు చూర్ణం, పుగాకు ఏ రూపంలో గానీతాకి పనిచేయడం

50. పాత్రల తయారీ, నగిషీ, తోలుతో లోహవస్తువులకు నగిషీ

51. జరీ తయారీ (ఉత్పత్తి దశలన్నిటిలో)

52. విద్యుత్తుతో కళాయి పెట్టడం

53. గ్రాఫైటు పొడి చేయడం, దానిని సంబంధించిన ప్రక్రియలు

54. లోహాలను సానబట్టడం, లేక గాజుతో నున్నగా చేయడం

55. వజ్రాలు కోత పాలిషు

56. గనుల్లోంచి పలకలను వెలికితీయడం

57. చెత్తను ఏరడం, మురుగుదొడ్లు శుభ్రపరచడం.

## నమూనా రిజిస్ట్రేషన్ ఫారం

సంస్థపేరు :

స్థలము :

కార్యక్రమం శీర్షిక :

కార్యక్రమం వ్యవధి :

కార్యక్రమం జరిగేచోటు :

## పాల్గొనేవారు నింపవలసిన వివరాలు

(పెద్దఅక్షరాలతో వ్రాయండి)

వ్యక్తిగత వివరాలు :

పేరు :

వయస్సు :

స్త్రీ/పురుషుడు :

విద్య/అధికారానికి సంబంధించిన వివరాలు:

సంస్థపేరు :

పాల్గొనేవారి హోదా :

ఆఫీసుచిరునామా :

టెలిఫోన్ నెంబరు :

ఫాక్స్‌నెంబరు :

ఈమెయిల్ :

ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా

టెలిఫోన్ :

ఫాక్స్ :

ఈ-మెయిలు :

సంతకం

తేదీ

# సమూనా ప్రయాణ ఖర్చుల భర్తీ ఫారం

సంస్థపేరు :

శిక్షణ కార్యక్రమం శీర్షిక :

శిక్షణ తేదీ :

శిక్షణ స్థలం :

1. పేరు,చిరునామా : శ్రీ/ శ్రీమతి ---------------------------------------------------టెలిఫోన్ నెంబరు ఎస్.టి.డి.కోడ్‌తో సహా -----------ఫాక్స్‌నెం.--------------------------- జీతం బేసిక్ --------- ఎగువకు

2. ప్రారంభ ప్రయాణం వివరాలు :

| తేదీ సమయం | నుండి | వరకు | ప్రయాణ పద్ధతి | టిక్కెట్టు ధర | స్థానిక రవాణాకు | టిక్కెట్టునెం. పి.ఎన్.ఆర్. నెం. |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

**తిరుగు**

**3. ప్రారంభ ప్రయాణం వివరాలు :**

| తేదీ సమయం | నుండి | వరకు | ప్రయాణ పద్ధతి | టిక్కెట్టు ధర | స్థానిక రవాణాకు | టిక్కెట్టునెం పి.ఎన్.ఆర్. నెం. |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

పైన చూపిన /సమాచారం నాకు తెలిసినంతవరకు విశ్వాసము మేరకు, నిజమని ధృవీకరిస్తున్నాను.

తగిన అధికారి సంతకం

పాల్గొనేవారి సంతకం

తేదీ

## శిక్షణాలయం వారు నింపవలసినది

1. రైలు/బస్సు చార్జీలు　　రూ-------------------------------------
2. స్థానికరాకపోలఖర్చు　　రూ-----------------------------------

మొత్తం　　రూ -----------------------------------

సంబంధిత ఉద్యోగి సంతకం

చెల్లింపుకై ఆమోదించబడినది రూ ------------------- (అక్షరాలలో) రూపాయ------------------).

అకౌంట్స్ అధికారి　　తగిన అధికారి

రూ.మొత్తం ---------------------(అక్షరాలలో) ---------------------ముట్టినవి------------

పాల్గొన్నవారి సంతకం

అక్కౌంట్సు అధికారి　　తగిన అధికారి

రూ.మొత్తం---------------------(అక్షరాలలో) ---------------------ముట్టినవి-------------------------)

పాల్గొన్నవారి సంతకం

# అభిప్రాయ సేకరణకు నమూనా ప్రశ్నావళి

నిర్వహిస్తున్న సంస్థ పేరు

శిక్షణ శీర్షిక

శిక్షణ తేదీలు

శిక్షణ ప్రదేశము.

కార్యక్రమాన్ని బేరీజు వేయుటకు ఈ కింది ప్రశ్నలు సంబంధించివున్నవి. మీ అభిప్రాయాన్ని నిక్కచ్చిగా, మొహమాటం లేకుండా చెప్పండి. ఈ అభిప్రాయం ముఖ్యమైనది. కార్యక్రమాలో అవసరమైన మెరుగులు దిద్దటానికి, విడివిడిగా బోధనధ్యాపకులతో, వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధికోసం పరిజ్ఞానం పొందడానికి మీకు తోడ్పడుతుంది.

ఈ ప్రశ్నావళిపైన మీ పేరుగానీ సంతకం గాని వుండవలసిన అవసరం లేదు.

ప్రతి ఒక్క అంశానికీ మీ స్పందన తెలుపండి. మీరు ఏ ఒక్కతరగతికైనా హాజరుకాకపోతే అది మినహాయించాలి.

ప్రతి ఒక్క అంశానికీ మీ స్పందన తెలుపండి- మీరు ఏ ఒక్క తరగతికైన హాజరుకాకపోతే అది మినహాయించాలి.

1. (ఎ) ఈకార్యక్రమంలో చేర్చిన సమస్యలు
   - సందర్భసహితమే ( )
   - కొంతవరకు సందర్భము గలవి ( )
   - ఏ విధంగాను సంబంధించినివి ( )

   బి) పై విధంగా మీరు ఎంచుకోవడానికి కారణాలు వివరించండి

2 (ఎ) మీరు అత్యధికంగా లాభపడిన సమావేశాలు ఏమిటో, వాటి నాణ్యత వరుసక్రమాలు పేర్కొనండి.

I

II

III

బి) మీరు అలా భావించడానికి కారణాలను క్లుప్తంగా వివరించండి

3) కొన్ని సమావేశాల కాలపరిమితి అవసరమైన దానికంటె ఎక్కువగా వున్నదనుకుంటున్నారా? దయచేసి వివరించండి

4) కొన్ని తరగతుల కాలవ్యవధి అవసరమైన దానికంటె తక్కువగా వున్నదనుకుంటున్నారా?

5) మీ అభిప్రాయంలో ఏ సమావేశాలు, సంబంధించినవి కావనీ, కార్యక్రమం తొలగించవచ్చునని అనుకుంటున్నారు? (ఏవైనా వుంటె)

6) ఈ కార్యక్రమం గురించి మొత్తం మీద మీ అభిప్రాయం ఏమిటి? నిష్కర్షగా మీ అభిప్రాయం చెప్పండి.

7) మున్ముందు యీ కార్యక్రమంలో మెరుగులు దిద్దడానికై మీరిచ్చే అమూల్య సలహాలేమిటి?

8) గత కొద్దిరోజులలో అనేక అంశాలను ప్రస్తావించాము. సమావేశాల పట్టిక, ఆయావిషయాలకు బోధించిన అధ్యాపకుల పేర్లు వున్నాయి.

పట్టికలో చూపిన పరిమాణాల ప్రకారం మీ మదింపు నమోదు చేయండి
ఈకింది స్థాయిలలో మీ బేరీజు సూచించవచ్చును.
అ:అద్భుతం శ్రే:శ్రేష్ఠమైనది ఉ: ఉచితం నా:నాసి

| వ.సంఖ్య | విషయాలు | విషయాన్ని వక్తవివరించిన పరిధి | స్పష్టంగా భావప్రసరణకై వక్త సమర్థత | చర్యలు పాల్గొనేవారిని నిమగ్రముచేసే ప్రావీణ్యం |
|---|---|---|---|---|
| | | | | |

9 ఏర్పాట్లు

1. భోజన, వసతి సౌకర్యాలకు చేసిన ఏర్పాట్లను నాణ్యతపరంగా సూచించండి

| | | | | |
|---|---|---|---|---|
| భోజనం | అద్భుతం | శ్రేష్ఠం | ఉచితము | నాసి |
| వసతి | అద్భుతం | శ్రేష్ఠం | ఉచితము | నాసి |

10 కార్యక్రమం ఏర్పాట్లను గురించి మీరేవైనా సూచనలుంటే తెలియపర్చండి

11. మరే ఇతర వ్యాఖ్యలైనా

అనుబంధం IX

## శిక్షణనిచ్చేవారి పరిశీలనకోసం మార్గదర్శక సూత్రాలు

శిక్షణ పొందేవారు పరస్పరం సంభాషించకొనేటప్పుడు పరిశీలించడం శిక్షణనిచ్చే వారిపని. అతడు /ఆమె శిక్షణనిచ్చేవారు తన మనస్సులో (అతడే / ఆమె) పరిశీలించవలసినవి ప్రశ్నలు ఈ కింద ఇచ్చారు.

| ఆశయాలు / లక్ష్యాలు | పరిశీలన వివరాలు |
|---|---|
| శిక్షణ లక్ష్యాలు స్పష్టంగా వున్నాయా | ------------------------------------ |
| ఈ లక్ష్యాలు ఏవిధంగా నిర్ధారింపబడినాయి? | ------------------------------------ |
| వ్యక్తికీ - వ్యక్తికీ మధ్య ఎంతవరకు సామరస్యం వున్నది | ------------------------------------ |
| వ్యక్తికీ శిక్షణకు మధ్య ఒకటికి మించిన శిక్షణ | ------------------------------------ |
| లక్ష్యాలకు మధ్య / ఈ లక్ష్యాలు | ------------------------------------ |
| సాధించడం సాధ్యమేనా? | |

| సమాచార, భావ ప్రసరణ | |
|---|---|
| ఎవరితో ఎవరు మాట్లాడుతున్నారు | ------------------------------------ |
| సభ్యులు స్పష్టపరచుకొనుచున్నారా, | ------------------------------------ |
| పద్ధతు ఏమిటి? ఎవరిని ఎవరు వింటున్నారు; | ------------------------------------ |
| మనుష్యులు ఒకరు చెప్పేది | ------------------------------------ |
| మరొకరు వింటున్నారా? ఎవరికి ఎవరు | |
| మధ్యలో అంతరాయం కలిగిస్తున్నాడు? | ------------------------------------ |
| మాటద్వారాను, యితరత్రాను సమాచారం, | ------------------------------------ |
| భావాలు పంచుకోవడం లో సాదృశ్యమువులోన్నదా; | ------------------------------------ |
| మాటద్వారానే కాక యితర చేష్టలద్వారా | ------------------------------------ |
| వ్యక్తపరుస్తున్నప్పుడు మనుష్యులు | ------------------------------------ |
| పట్టించుకుంటున్నారా; సభ్యులు ఒకరినొకరు | ------------------------------------ |
| అర్థంచేసికుంటున్నారా; అర్థంచేసికోవడంలో | ------------------------------------ |
| కొందరికి యితరుల కంటె అధికంగా యిబ్బంది | ------------------------------------ |
| వుంటున్నదా; మాటలు సాగేటప్పుడు మనుష్యులు | ------------------------------------ |
| ఎవరివంక సూక్ష్మ పరిశీలన దృష్టితో చూస్తున్నారు; | ------------------------------------ |
| కొందరు సభ్యుల వంకనా, ఎవరివంకా లేదా? | ------------------------------------ |

## వాగ్రూపంగా భాగస్వామ్యం

ప్రతి ఒక్క సభ్యుడూపాల్గొంటున్నాడా; ------------------------------------------
కొందరు ఇతరుల కంటే ఎక్కువ ------------------------------------------
మాట్లాడుతున్నారా; భాగం తీసుకోవడంలో ఎవరికి ------------------------------------------
ఎక్కువ కష్టంగా వుంటున్నది; ------------------------------------------
సభ్యులు ఒకరికొకరు వారిని పాల్గొనకుంటు అడుగుతున్నారా; ------------------------------------------
వయస్సు, స్త్రీ,పురుష, జాతి, హోదాల పరంగాను మాటలద్వారా ------------------------------------------
కార్యక్రమాలు భాగం తీసుకొవడానికీ ------------------------------------------
మధ్య ఏమైనా సంబంధం వున్నదా. ------------------------------------------

## శక్తి లేక పరపతి

కొందరి అభిప్రాయాలలో యితరులకంటే తూకం ఎక్కువ ------------------------------------------
వున్నట్లు అనిపిస్తున్నదా? ఎవరి అభిప్రాయాలను ------------------------------------------
వింటున్నారు, ఉపేక్షిస్తున్నారు; ------------------------------------------
జాతి, స్త్రీ/పురుష, హోదా, వయస్సులను బట్టి ప్రభావం ------------------------------------------
చూపగల స్థాయిలలో ఏమైనా లంకె తోస్తున్నదా; ------------------------------------------
ప్రభావితం చేస్తున్న శక్తి , ఏవిధంగా విస్తరించబడివున్నది; ------------------------------------------
ఎవరిపై ఎవరు తమ పరపతి చూపిస్తున్నారు; విషయనైపుణ్యత ------------------------------------------
హోదాను, వయోధిక్యత, మాటకారితనం మొదలైన ------------------------------------------
వాటిల్లో ఏది ఆధారంగా ------------------------------------------

## నిర్ణాయక విధానము

నిర్ణయాలు ఏవిధంగా తీసుకుంటున్నారు ------------------------------------------
ఓటుద్వారానా, ఊరుకుండిపోవుట ద్వారానా ------------------------------------------
ఏకాభిప్రాయముద్వారానా,నిర్ణయము తీసుకునే ------------------------------------------

ముందు జరిగిన ప్రక్రియ ఎటువంటిది ------------------------------------

సుదీర్ఘచర్యలా, ఎన్నో ఆలోచనలు - ఉదహరణకు ------------------------------------

ఒక్కభావం చెప్పడం, నిశ్శబ్దంగా వూరుకోవడం, విషయాన్ని ------------------------------------

మార్చడం మొదలైనవి. తీసుకున్న నిర్ణయంతో సభ్యులు ------------------------------------

ఎంతవరకు సంతృప్తి చెందారు; నిర్ణయం తీసికున్న పద్ధతితో ------------------------------------

నిర్ణయాన్ని అమలుపరిచే వారిలో, కొద్దిగానే, ఎక్కువగానో ------------------------------------

నిబద్ధత ఎంతవరకు వున్నది; బృందం ఏమితీర్మానం ------------------------------------

చేసింది లేదా ఏదీచేయలేదా. నిర్ణయం విషయాలు ------------------------------------

ఎవడు అత్యధికంగా ప్రభావం చూపారు ------------------------------------

## అభిప్రాయ భేదాలను నిర్ణయించడం

ఏ విధమైన ఘర్షణలు వున్నాయి. భావాలలో, చర్యలలో ------------------------------------

లక్ష్యాలలో, విలువలు మిగిలిన వాటిల్లో కొందరు వ్యక్తులు ------------------------------------

ఈ తగాదాల్లో మిగిలిన వారికంటె ఎక్కువగా నిమగ్నమై వున్నారా?

బృందంపైన ఈ ఘర్షణలు ప్రభావం ఎలా వుంటున్నది ------------------------------------

అభిప్రాయభేదాలు వచ్చినపుడు వాటిని ఎలా నిర్ణయిస్తారు ------------------------------------

చర్చలద్వారానా, ఓటింగు పెట్టడం వగైరాల మార్గాలలోనూ ------------------------------------

ఘర్షణల సమయంలో వ్యక్తులు ఎల్లా ప్రవర్తిస్తున్నారు- ------------------------------------

జట్లుగా విడిపోతునా, వినిపించుకోకుండానా ------------------------------------

-ఉపసంహరించుకుంటున్న తలపడిన ఎదుర్కొంటున్నా ------------------------------------

వాయిదావేస్తూనా సామర్ధ్యానికి ప్రయత్నిస్తునా తగాదాలకు ------------------------------------

ముందు.ముగిసిన తర్వాత వాతావరణం ఎలావున్నది - ------------------------------------

ఉద్రిక్తంగానా? శాంతియుతంగానా? హాస్యాలాడుతూ వగైరాలుగానా? ------------------------------------

## నియమాలు, పద్ధతులు

నియమాలు, పద్ధతులు, నిర్ధారణగా వున్నాయా.
మనుషులకు శిక్షణ నియమాలు తెలుసునా,
అవి ఏవిధంగా ఏర్పాటు చేశారు. పద్ధతిగానా,
మామూలుగానా, అతివివరంగానా, బుద్ధిపూర్వకంగా
కాక బాధ్యతరహితంగానా మొదలైనవి. నియమాలు,
పద్ధతులు వాటి ప్రాముఖ్యత తెలియకుండానే పనిచేస్తున్నాయా.
విషయాలు పరిశీలించాధా, మార్చారా, మార్చడానికి,
పరిశీలించడానికి నిమయాలు ఎంత అనువుగా వున్నాయి.
ఎంత క్లిష్టంగా వున్నాయి. నియమాలు మార్చడానికి,
పరిశీలించడానికి పద్ధతులున్నాయా. ఇవిఎట్లా చేస్తున్నారు.
ప్రస్తుతం ఉన్న నియమాలకు పద్ధతులకు మధ్య వైరుధ్యం వున్నదా?
ఈ వైరుధ్యాన్ని ఎల్లా నిభాయిస్తున్నారు. నియమాలు ఏర్పాటు
చేయడంలో అతడు ఇతరులకంటే ఎక్కువ పలుకుబడి
కల్గివున్నారా?

## పరిసరాలు /వాతావరణం

బహిరంగత సభ్యులు ఒకరితో ఒకరు నిక్కచ్చిగా వున్నారా?
తమ ఆందోళనలను యితరులతో పంచుకొంటున్నారా;
విభేదాల విషయంలో బహిరంగంగా తలపడుతున్నారా?
కొత్త భావాలకు కొత్తసభ్యులకు కార్యాలను నిర్వ ర్తించడంలో
కొత్త, విభిన్న విధానాలకు సభ్యులు స్వాగతం పలుకుతున్నారా?

## సున్నిత స్పందన:

ఇతరుల అవసరాలు ఆందోళనల గురించి సభ్యులకు తెలుసునా?
వాటికిస్పందిస్తున్నారా; ఏఏభావాలు మాటద్వారా,
వాక్కుకాని యితర పద్ధతులద్వారా ప్రకటిస్తున్నారు.
తమ అవసరాలు కోరికలు ఇతరులతో పంచుకుంటున్నారా?
సభ్యులు వెలిబుచ్చిన భావాలకు అవసరాలకు ఇతరులు
ఏవిధంగా స్పందిస్తున్నారు.స్వేచ్ఛ, తమకు తోచిన పని

చేయడానికి అనుకున్నమాట చెప్పడానికి వ్యక్తులకు

ఎంత స్వేచ్ఛవుంది. భావప్రకటన ఇతర చర్యలకు పాల్పడే

స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించే వాతావరణం వుందా?

లేక అందుకు వ్యతిరేక పరిస్థితా?

సభ్యులు ఆ వాతావరణాన్ని ఎలా నిలబెడుతున్నారు.

ఈ వాతావరణం ఇలాగే కొనసాగుతున్నదా? మారుతున్నదా?

ఈ మార్పులన్నీ ఎందుకల్లా జరుగుతున్నాయనుకుంటున్నారు.

## సహనం

విభేదించడాన్ని అనుమతిస్తూ ప్రోత్సహిస్తూండే వాతావరణం

వున్నదా? విభేదాలనేవి ఉన్నాయని అంగీకరించి ఆమోదిస్తున్నారా

ఏభేదాలు వచ్చినప్పుడు బృందంలోనివారు ఏవిధంగా దానిని

ఎదుర్కొంటున్నారు. దెబ్బలాడా, పారిపోయా? ఒప్పేసుకోనా?

ఏ మాదిరి ప్రవర్తన వల్ల ఒక సహనపూర్వక వాతావరణం లేక

అసహనం వుంటుంటాయి.

## పరిసరవాతావరణం/వాతావరణం

వత్తిడి/సడలింపు, వత్తిడినిండిన వాతావఠణం వున్నదా;

ఏ సందర్భంలో; వినోదంగా, వుల్లాసపూరిత

వాతావరణం వున్నదా? అది ఎప్పుడు? మనుష్యులు

ఎప్పుడు కులాసాగా వుంటు తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ

ఒకరిపట్ల ఒకరు శ్రద్ధ వహిస్తున్నారు. ఇది కూడా బృందం వెలుపల

వుండ బృందంలో? ఇతరులు అంటే క్రమబద్ధమైన ఇష్టాగోష్ఠి

పూర్వకమైన, క్రమబద్ధమైన /ఇష్టాగోష్ఠి పూర్వకమైన,

స్నేహపూర్వకమైన మైత్రీవిరుద్ధమైన ?

## సందర్భశుద్ధి, పొందిక

బృందం ఐకమత్యంగా వున్నదా; లేక ఉపబృందాలుగా విడిపోతున్నాదా; జంటలుగాను వ్యక్తులుగాను, బృందం గురించి, బృందం కార్యకలాపాలను గురించి సభ్యులు ఎంతవరకు ఆసక్తి చూపుతున్నాడు. ఎంత విశ్వసనీయత చేరువ మొదలైనవి. పరస్పరం కలిగివున్నారు? సహాయం విషయం మొదలైన వాటికి అనుగుణంగా మార్పులకు సందర్భానుసారంగా ఐక్యతాభావంతో ప్రతిస్పందిస్తున్నారా? వయస్సు, హోదా, లింగభేదం, జాతి మొదలైన వాటికీ, ఐక్యతకూ మధ్య సంబంధం కనిపిస్తోందా? ఉపబృందాలు ఏ? అవి శాశ్వతమా లేక మారుతున్నాయా? ఉపబృందాలు ఏ విధంగా ఆవిర్భవిస్తాయి. ఏ విధంగా విచ్ఛిన్నమౌతున్నాయి.

## పాత్రలు

బృందంలో ఎవరైనా సంక్షేపించడం, స్పష్టీకరణ ఇవ్వడం, శ్రీకారం చుట్టడం, అభిప్రాయాలు కోరడం, తెలియచేయడం మొదలైనవి చేశారా? బృందంలో సంఘీభావం నెలకొనేలాగు, ఇతరులకు మద్దతునిచ్చి, వారు పాల్గొనేందుకు, వారి భావాలను వ్యక్తపరచేందుకు సహాయకంగా ఎవరైనా వ్యవహరించారా? బృందానికి సహాయకరంగానో లేదా ఆటంక పరచేవిగానో వున్న ప్రవర్తనలను ఎవరైనా ఎదుర్కోవడం లేదా పెంపొందించడం చేశారా. పాత్రలను పంచడం జరిగిందా, లేదా ఒకరిద్దరి మధ్యలో అదే వ్యక్తుల మధ్యనో మారుతూ వచ్చాయా?

# బాలకార్మిక వ్యవస్థ : ప్రపంచస్థాయి అంచనాలు

బాలకార్మిక వ్యవస్థ గురించి పరిజ్ఞానం పెంచే ప్రయత్నంలో భాగంగా అంతర్జాతీయ కార్మిక సంస్థ, పనిచేస్తున్న పిల్లల మొత్తం పరిమాణం విస్తరణకు సంబంధించి ప్రపంచస్థాయిలో కొత్త అంచనాలు రూపొందించింది.

ఆర్థిక సంపాదనలో చురుగ్గా వున్న పిల్లలు, నిర్మూలించవలసిన బాలకార్మిక వ్యవస్థ లో కూరుకుపోయిన పిల్లలు, ప్రమాదకరమైన పనిలో మగ్గిపోతున్న ఇతర తరహానికృష్ట చాకిరీలు మొదలైన వాటి అంచనాలు కూడా ఇందులో చేరివుంటాయి.

ఆర్థిక కార్యకలాపాలలో వున్న బాలలు: 2000 సంవత్సరంలో ప్రపంచంలో 5-14 మధ్య వయస్సు గల పిల్లలు 211బిలియన్లు వుంటారని అంచనా. ఈ వయస్సుల మధ్యవున్న యావన్మంది పిల్లల్లో వీరు ఐదవవంతు వుంటారు. పని చేసే బాలల్లో 73 మిలియన్లు పది ఏళ్ళలోపువారే. 5-17 సంవత్సరాల మధ్యలో ఉన్న పిల్లల జనాభాలోఆర్థికంగా చైతన్యవంతంగా వున్న వారు 352 మిలియన్లని అంచనా. ప్రపంచంలో బాలకార్మికుల ఉనికి విషయంలో బాలుడు/బాలికల మధ్య ఏమంత చెప్పుకోదగిన తేడాలేదని ఈ అంచనాలు చూపుతున్నాయి. 5-9 మధ్య వయస్సులోను 10-19 మధ్య వయస్సులలోను బాలుడు/బాలికలల్లో ఖిద్దరూ సరిసమానంగా ఆర్థిక కార్యకలాపాలలో నియమించే అవకాశం వుంది. వీరి వయస్సుల పెరుగుతున్న కొద్దీ, ఒక తేడాగమనిస్తాం. అది ఏమిటంటే అమ్మాయిల కంటే అబ్బాయిలు ఎక్కువ పనిచేస్తుంటారు. ఆర్థిక కార్యకలాపాల్లో బాలలు అనేది చాలా విశాలమైన సంగతి. ఇంటిలో పిల్లలు చేసే అత్యంత అధిక ఉత్పాదకత పనులేకాక వేతనములేని, న్యాయ నిషిద్ధమైన పనులు, అనియత రంగంలోని పనికూడా చేరివుంటుంది. ఐతే ఇది ఐ.ఎల్.ఓ కనీస వేతన ప్రకటన 1973 (నెం.182) క్రింద పేర్కొనబడిన, నిర్మూలించవలసిన బాలకార్మిక వ్యవస్థ కాదు.

**ఆర్థికంగా చైతన్యవంతులైన5 - 17 మధ్య వయస్సు గల పిల్లలు 2000 సంవత్సరంలో ప్రపంచస్థాయి అంచనాలు**

| వయస్సు | మొత్తం జనాభా (000s) | పనిలో వున్నవారి సంఖ్య (000s) | పనినిష్పత్తి |
|---|---|---|---|
| 5 -9 | 600,200 | 73,100 | 12.2 |
| 10-14 | 599,200 | 137,700 | 23.0 |
| 5-14 | 1199,400 | 210,800 | 17.6 |
| 15-17 | 332,100 | 140,900 | 42.4 |
| మొత్తం | **1,531,100** | **351,700** | **23.0** |

ప్రాంతాలవారిగా విస్తరణ

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 5-14 మధ్య వయస్సు గలవారిలో మొత్తం 127.3 మిలియన్లు అంటే అత్యధిక సంఖ్యలో బాలకార్మికుల నెలవుగా వున్నది. 'దీనివెనువెంటనే సబ్ సహార, లాటిన్ అమెరికా, కరేబియన్ 48 మిలియన్లు, 17.4 మిలియన్లు జనాభాలతో ఉన్నాయి. అభివృద్ది చెందిన ఆర్థిక వ్యవస్థలోను పరివర్తనం చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోను అతితక్కువ సంఖ్యలో బాల కార్మికులుంటారు. అంకాలు సరిపోల్చి చూసినట్లయితే, సబ్,సహారన్ ఆఫ్రికాలో అత్యధిక మోతాదులో బాలకార్మికులున్నారు. ఆప్రాంతంలో 15 ఏళ్ళలోపు వున్న పిల్లలు, ముగ్గురిలో ఒక్కరు బాలకార్మికులుగా ఆర్థిక కార్యక్రమాలలో పాల్గొంటున్నాడు. ప్రపంచంలోని ఇతర ప్రవర్తన ప్రాంతాలన్నిటిలో గల బాలకార్మికుల నిష్పత్తి 20 శాతానికి తక్కువగానే వున్నట్లు తెలుస్తోంది. ఆసియా పసిఫిక్లాటిన్ అమెరికన్, రేబియన్ ప్రాంతాలలో 19, 168 వరుసవుండగా, మధ్యప్రాచ్య ఉత్తర ఆఫ్రికా ప్రాంతాల్లో 15శాతం వున్నది.

## 2000 సంవత్సరంలో 5 -14 మధ్య వయస్కుల్లో

### ఆర్థికంగా చైతన్య వంతులైన పిల్లల (ప్రాంతీయ) అంచనాలు

| ప్రాతం: | పిల్లలసంఖ్య (మిలియన్లలో) | కార్మికశక్తిలో నిష్పత్తి |
|---|---|---|
| అభివృద్ధిచెందిన దేశాలు | 2.5 | 2 |
| పరివర్తన దశలోని ఆర్థిక వ్యవస్థలు | 2.4 | 19 |
| ఆసియా - పసిఫిక్ | 127.3 | |
| లాటిన్ ఆమెరికా & కరేబియన్ | 17.4 | 16 |
| సబ్-సహారన్ ఆఫికా | 48.0 | 29 |
| మధ్యప్రాచ్యం & ఉత్తర ఆఫ్రికా | 13.4 | 15 |
| మొత్తం | 211 | 18 |

**బాలకార్మిక వ్యవస్థ** బాలకార్మిక వ్యవస్థ అనేది 'ఆర్థికంగా చైతన్యవంతమైనపిల్లలు అనే నిర్వచనం కంటే కొంత సంకుచితమైంది. ఇందులో 12 ఏండ్ల అంతకంటే తక్కువ వయస్సు వుండి వారంలో కొన్ని గంటలపాటు మాత్రమే అనుమతించబడిన తేలికపాటి పనిచేస్తున్న వారు, 15ఏండ్లు, అంతకుమించి వయస్సువారై 'ప్రమాదకరం' అనే తరగతిలో చేర్చబడని పనిచేస్తున్నవారు. నిర్వచనం పరిధిలోకి రారు. 2000 సవవత్సరంలో, 15ఏళ్ళ లోపు పిల్లలు 186మిలియన్లు వున్నట్లు అంచనా. వీరిలో 110 మిలియన్ల వారు 13 ఏళ్ళ లోపువారే. ఆ పైన వయోవర్గంలో 5-17 మధ్య వయస్కులలో కూడా 246 మిలియన్లు బాలకార్మిక వర్గంలో ఉన్నారు. సగటున బాలిక కంటే బాలలు సంఖ్యాపరంగాను తులనాత్మకంగా కూడా బాలకార్మిక వ్యవస్థ బాధకు లోనవుతుంటారు.

## ఆర్ధిక కార్యకలాపాల్లోను కార్మికవ్యవస్థలోను, ప్రమాదకరమైన పనుల్లోను 2000 సంవత్సరంలో బాలలు

| వయసుస్సులు | ఆర్ధికంగా చైతన్యవంతమైన (000S) | బాలకార్మికులు (000S) | ప్రమాదకరమైన పనులలో బాలలు (000S) |
|---|---|---|---|
| 5-14 | 210,800 | 186,300 | 111,300 |
| 15-17 | 140,900 | 59,200 | 59,200 |

ప్రమాదకరమైన పనుల్లో వున్న పిల్లలు: 2000 సంవత్సరంలో అంచనాల ప్రకారం 5-17 సంవత్సరాల మధ్య వయసు పిల్లలు 171 మిలియన్లు మంది ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. మరోవిధంగా చెప్పాలంటే ప్రమాదకరమైన పనుల్లో వున్న పిల్లలసంఖ్య,ఆర్ధికంగా ఆర్జించుకుంటున్న మొత్తం పిల్లల సంఖ్యలో సుమారు సగభాగం, మొత్తం బాలకార్మిక సంఖ్యలో మూడింటి రెండు వంతులుగాను వున్నది. దిగ్భ్రాంతిని కలిగించే విధంగా అతి లేత వయస్సులోని (12ఏళ్ళలోపు వారు) పిల్లలు 55శాతం యిప్పటికే అతి ప్రమాదకరమైన వృత్తుల్లోను పరిస్థితుల్లోను పనిచేస్తున్నారు. అన్ని వయోవర్గాల్లోను అమ్మాయిల కంటే అబ్బాయిలే ఎక్కువమంది వున్నారు. సరిపోల్చి చూస్తే, మొత్తం బాలకార్మికుల్లో బాలురలో సగం మందికి పైగా ప్రమాదకరమైన పనులుచేస్తుండగా, బాలికల్లో ఐదింట రెండు వంతుల సంఖ్యలో పనిచేస్తున్న వారున్నారు.

అదుపు, అడ్డు లేని నికృష్టమైన కార్మికతలో బాలలు: ఐ.ఎల్.ఓ ప్రకటన 182. ప్రమాదకరమైన పనులు చేస్తున్నవారు ఆర్ధికలు లో నిర్దేశించిన (యితర నికృష్టమైన బాలల చాకిరీ రూపాలు) పనులలో సుమారు 8-4 మిలియన్ల మంది పిల్లలు నిమగ్నమైవున్నారని అంచనా. వీటిలల్లో 'మానవసారము (1.2 మిలియన్లు) బలవంతమైన వెట్టిచాకిరీ (5.7 మిలియన్లు) సాయుధ పోరాటాలు (0.3 మిలియన్) వ్యభిచారం, అశ్లీల ప్రచార సామగ్రి (1.8 మిలియన్లు) అక్రమ కార్యకలాపాలు (0.6 మిలియన్లు)

## అదుపు, అడ్డులేని నికృష్టమైన బాలకార్మిక రంగంలో వున్న పిల్లల అంచనాలు

| | ప్రపంచ స్థాయి అంచనా |
|---|---|
| బాలల రవాణా | 1200 |
| బలవంతపు, వెట్టిచాకిరీలలో బాలలు | 5700 |
| సాయుధ పోరాటాల్లో బాలలు | 300 |
| వ్యభిచారం, అశ్లీల వ్యాపారాల్లో బాలలు | 1800 |
| అక్రమకార్యకలాపాల్లో బాలలు | 600 |
| మొత్తం | 8400 |

రెండుమార్లు లెక్కించే పొరపాటుని నివారించడం కోసం ఈ మొత్తంలో 'మానవరవాణాకు' లోనైన పిల్లల సంఖ్య చేర్చలేదు.

# బాలకార్మిక సమస్య ..... పరిణామాలు

పిల్లలపై......

బాలకార్మిక సమస్య అనేది బాలల యొక్క అనేక హక్కుల ఉల్లంఘనకు ప్రబలనిదర్శనంగా పేర్కొనవచ్చు. చిన్న వయస్సులో అధికశ్రమ పడటం బాలలపై నేరుగా ప్రతికూల పరిణామాలకు దారితీస్తోంది.

* బాలలు చదువుకునే హక్కు కోల్పోతారు
* బాలలు ఆటలుఆడుకునే, విశ్రాంతిగానుండే ఆరోగ్యంగా పెరిగే హక్కులను కోల్పోతారు.
* పిల్లలు తమ వయస్సుకు మించిన పనిభారం వల్ల ప్రమాదకరమైన పనులలో ఉండటంవల్ల వారి బౌద్ధిక, భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక పెరుగుదల స్వేచ్ఛగా జరగటానికి అడ్డంకులేర్పడుతున్నాయి.

ఆ విధంగా 'బాల్యాన్ని కోల్పవటమే' బాలకార్మిక సమస్య వల్ల కలిగే ముఖ్యమైన పరిణామం

**విత్తనాలతో వంట**

గ్రామీణ ప్రాంతాలలో రైతులు తర్వాత సంవత్సరం విత్తడం కోసంధాన్యపు గింజలను నిలవచేస్తారు. కానీ ఒక్కోసారి పేదరికంవల్ల పస్తుండలేక విత్తులకై దాచిన ధాన్యాన్నే వండుకుతింటారు. అలా విత్తులను తినివేయటం భవిష్యత్తులో రైతుల సంక్షేమాన్ని దెబ్బదీస్తుంది. రేపటి ఆరోగ్యవంతమైన సమాజానికి బాలలు నేటి విత్తనాలవంటివారు. బాలలను కార్మికులుగా ఉపయోగించుకోవటం కూడా విత్తనాలతో వండుకోవటం వంటిదే ఫలితంగా వారి భవిష్యత్తు మసక బారతుంది.

## ఆరోగ్యానికి ముప్పు, వాటి ఫలితాలు

ప్రమాదకరమైన వ్యాపకాలలో పిల్లలు వుండడం వలన వారి ఆరోగ్యానికి కలిగే చేటు, ఫలితాలు ఎంతో విషమమైనవి. మొదట కార్మికుల భద్రతకు ఒక సవాలుగా మారుతుంది. రెండవది అతి చిన్న వయస్సులో ఏ పనీ చేయలేని అశక్తుడుగా చేసి దీర్ఘకాల పరిణామాలు కలిగించే అనారోగ్యానికి కారణమౌతుంది.

**ఆంధ్రప్రదేశ్‌లో ప్రమాదకరమైన పరిశ్రమలు:**

ఆంధ్రప్రదేశ్‌లో సున్నంబట్టీలలో, పలకలగనులలో చిన్న వయస్సులోనే పనిచేసే పిల్లలు బాల్యంలోనే శ్వాసకోశ వ్యాధులకు గురౌతున్నారు. ఎంతో చిన్నతనంలోనే వారిలో చాలామంది అశక్తులౌతారు. మార్కాపురంలోని పలకల పరిశ్రమపై జరిపిన ఒక పరిశీలనలో కార్మికుల సగటు వయస్సు 30-35సం॥మాత్రమే అని తెలిసింది. వారు ఆ వయస్సులోనే అశక్తులై పోవటమేగాక తమ బతుకు కోసం తమ పిల్లలను చిన్న వయస్సులోనే బలవంతంగా పనికి పంపటం జరుగుతోంది.

## మానవ వనరుల అభివృద్ధిపై....

బాలకార్మిక సమస్య వల్ల యావత్తు సమాజానికి కలిగే గొప్ప నష్టం దీర్ఘకాలికమైనది. అది మానవ సమాజ అభివృద్ధికి కలుగచేసే అపార నష్టం పిల్లల్లో చాలామంది తమ చదువును కోల్పోయి పనిచేస్తుంటారు. కనుక, వారి శారీరక, మేధా సంబంధమైన, మానసిక, అధ్యాత్మిక పెరుగుదలకు దూరమౌతారు. పనివాడుగా చాకిరీ చేయడంవల్ల వారి మెదడు వికసించడం కూడా కుంటుపడుతుంది. ఈనాటి బాలలు రేపటి సమాజానికి పెద్ద సంపత్తి కనుక, వారి అభివృద్ధి ఛిద్రమైతే, భవిష్యత్తులో మానవ వనరుల అభివృద్ధి కూడా భంగమైపోతుంది. అధిక సంఖ్యలో బాలకార్మికులున్న సమాజం, మరింతమందిని నిరక్ష్యరాస్యులైన పౌరులుగా తయారుచేస్తుంది. దానితో ఒక దేశాభివృద్ధికి కావలసిన నైపుణ్యాలు కొరవడతాయి. ఇది మానవ సమాజ అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తుంది.

## సమూహంలో

బాలకార్మిక సమస్య యొక్క ప్రధాన పర్యవసానం ఏమిటంటే ఇది బాలకార్మిక సమస్య - పేదరికం - బాలకార్మిక సమస్య అనే విషవలయాన్ని స్థిరపరచినది. బాలకార్మిక సమస్య అనేది సమాజంలో అసమానతలు, విస్తరించి ఉన్న పేదరికం కారణాలుగా ఉద్భవించింది. ఇది మరల పేదరికానికి దారితీసి దానిని స్థిరపరుస్తోంది. ఏవిధమైన ప్రాథమిక విద్య, పనిలో నైపుణ్యంలేక చిరుప్రాయంలో పనిలో చేరిన బాలలకు ఆర్థిక స్థితి పైకెదగటానికి కావలసిన నైపుణ్యంలేదు. చాలా సందర్భాలలో వారు కష్టమైనటువంటి, ఎంటువంటి ప్రత్యేకీకరణ లేని సాధారణ పనులనే పదే పదే చేస్తుండటం వల్ల వారికి ఎలాంటి ప్రత్యేక పరిజ్ఞానం లభించక వారి ఆర్థికస్థితి కూడా మెరుగవటం లేదు. వారు పెరిగి పెద్దయిన తర్వాత కూడా నిరక్ష్యరాస్యులుగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా అభివృద్ధి చెందటానికి కావలసిన ప్రత్యేక పరిజ్ఞానం సాధించలేకపోతున్నారు. ఫలితంగా వారు వయోజనులైన తర్వాత కూడా ఏ విధమైన ప్రత్యేక పరిజ్ఞానం లేని సాధారణ పనులలో అతి తక్కువ వేతనాలకే విధిలేక బలవంతంగా వారి పిల్లలను పనిలోకి పంపుతున్నారు. ఈ విధంగా బాలకార్మిక వ్యవస్థ - పేదరికం - నిరక్షరాస్యత - బాలకార్మిక వ్యవస్థ అనేవి ఒక వలయంలాగా కొనసాగుతున్నాయి.

### ఆంధ్రప్రదేశ్‌లో విషవలయం

ఆంధ్రప్రదేశ్‌లో బీడీ పరిశ్రమ అనేక జిల్లాలో విస్తరించింది. ఆయా జిల్లాలలో ప్రజల బ్రతుకుతెరువు మార్గాలలో బీడీ పరిశ్రమ ప్రధానమైనది. ఆంధ్రప్రదేశ్‌లో అధిక సంఖ్యలో బాలకార్మికులు పనిచేస్తున్న పరిశ్రమల్లో ఒకటిగా బీడీ పరిశ్రమ గుర్తింపుపొందింది. ఈ ప్రదేశాలలో బాలకార్మికులు, పేదరికం అనేవి ఒక విషవలయంలాగా తయారయ్యాయి. బీడీ పరిశ్రమల్లో మూడు తరాలకు పైగా బాలకార్మికులుగా పనిచేయటం సాధారణమైపోయింది. ఆవిధంగా బాలకార్మిక వ్యవస్థ, పేదరికం అనేవి చిరస్థాయిగా కొనసాగుతున్నాయి.

# శిక్షణనిచ్చేవారికోసం ఖాళీపేజీ

# శిక్షణనిచ్చేవారికోసం ఖాళీపేజీ

# శిక్షణనిచ్చేవారికోసం ఖాళీపేజీ

## శిక్షణనిచ్చేవారికోసం ఖాళీపేజీ

| APSB PROJECT TEAM | Dr. MCR HRD IAP TEAM |
|---|---|
| **Shri M.P.Joseph,**<br>*Project Manager,*<br>ILO-IPEC-APSBP<br>D-5A, Vikrampuri Colony,<br>Secunderabad - 500 009.<br>Phone : 040-27814762,<br>Fax : 040-27814784<br>e-mail : joseph@ilo.hyd.org.in<br><br>**Dr.M.Murali Krishna,**<br>*Project Officer,*<br>ILO-IPEC-APSBP<br>D-5A, Vikrampuri Colony,<br>Secunderabad - 500 009.<br>Phone : 040-27814762,<br>Fax : 040-27814784<br>e-mail : murali@ilo.hyd.org.in<br><br>**Dr. B.Srinivasa Reddy,**<br>*Project Officer,*<br>(Presently at ILO Office, New Delhi)<br>Ph. No. 011-24602101, Ext.: 259<br>e-mail : bsreddy@ilodel.org.in | **Shri P.V.R.K. Prasad,** IAS<br>Director General<br>Dr. MCR HRD Institute of AP<br>Road No. 25, Jubilee Hills.<br>Hyderabad - 500 033.<br><br>**Shri A. Chengappa,** IAS (Retd.)<br>Addl. Director General<br>(Training Coordination)<br>Dr. MCR HRD Institute of AP<br>Road No. 25, Jubilee Hills, Hyderabad - 500033.<br><br>**Shri M.P. Sethy,**<br>Joint Director General<br>Dr. MCR HRD Institute of AP<br>Road No. 25, Jubilee Hills, Hyderabad - 500033.<br>Phone No. 040-23540857<br>e-mail: sethy_mp@hrdiap.gov.in<br><br>**Dr. C. Vijaya Raghavacharyulu**<br>Project Manager<br>Dr. MCR HRD Institute of AP<br>Road No. 25, Jubilee Hills,<br>Hyderabad - 500 033.<br>Phone No. 23548487 Ext.: (O) 201, (R) 277,<br>Direct : 040-23546638, Resi.: 040-23546638<br>e-mail : vijayaraghava_c@hrdiap.gov.in |